ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కర్నూలు
శుక్రవారం 11 ఆగస్టు 2017 | 16

నంద్యాలకు బాలయ్య

- ప్రచారానికి రానున్న హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ 9
- మూడు రోజుల పర్యటనకు పార్టీ వర్గాల కసరత్తు
- 13న నందమూరి అభిమాన సంఘాల సమావేశం





పసురుపాడులో జగన్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న గ్రామస్థులు

జగన్ వ్యాఖ్యలపై మంత్రులు ఫైర్

సీఎం చంద్రబాబుకు ఉరిశిక్ష వేసినా తప్పులేదన్న వైఎస్ జగన్ వ్యాఖ్యలపై మంత్రులు మండిపడ్డారు. స్కాంలు మాత్రమే తెలిసిన జగన్‌కు.. స్కీంలు తెలియవని ఎద్దేవా చేశారు. నంద్యాలలో గురువారం సాయంత్రం మంత్రులు ఆది నారాయణరెడ్డి, నక్కా ఆనందబాబు, అఖిలప్రియ జగన్ వైఖరిని తప్పుబట్టారు. ఎన్నికల సంఘం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నంద్యాలలోని గుడిపాటిగడ్డ వీధిలో ఇంటింటి ప్రచారంలో అఖిలప్రియ, పార్టీ కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించారు. గోస్పాడు మండలం పసురుపాడులో జగన్ దిష్టిబొమ్మను గ్రామస్థులు దహనం చేశారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి జగన్ వ్యాఖ్యలపై రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేశారు.

నంద్యాలలో మాట్లాడుతున్న మంత్రి అఖిల



- అబద్ధాలకోరు.. అభివృద్ధి నిరోధకుడు జగన్
- ప్రతిపక్ష నాయకుడిగా అస్సలు పనికి రాడు
- మంత్రి ఆదినారాయణ రెడ్డి ధ్వజం
- ఫ్యాక్షన్ నైజాన్ని బయటపెట్టుకున్నాడు 7
- అధికార దాహంతోనే ఈ వ్యాఖ్యలు
- సాంఘిక సంక్షేమశాఖ మంత్రి ఆనంద్‌బాబు
- తండ్రి వయసున్న చంద్రబాబుపై విమర్శలా?
- పర్యాటకశాఖ మంత్రి భూమా అఖిలప్రియ



గోస్పాడుపై గురి

9

పాతలెక్కలతో వ్యూహం.. భూమా గెలుపులో కీలకం ఈ మండలమే.. ఇప్పటికే సీఎం, ప్రతిపక్ష నేత పర్యటన

ఉప సమరంలో గెలుపు కోసం అధికార ప్రతిపక్షాలు పాత లెక్కలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నాయి. ఓటు ఓటునూ లెక్కగట్టి.. తమ ఖాతాలో వేసుకునేందుకు వ్యూహం అమలు చేస్తున్నాయి. గత ఎన్నికల్లో వెనుకబడ్డ చోట పట్టు సాధించడం కోసం, ఆధిక్యం ఉన్నచోట పట్టు నిలుపుకోవడం కోసం ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నాయి. ప్రత్యర్థి కోటను బద్దలు కొట్టడమే లక్ష్యంగా అధికారపార్టీ అడుగులు వేస్తుండగా.. చేజారకుండా విపక్షం రక్షణ కవచాన్ని ఉపయోగిస్తోంది. గోస్పాడు మండలంలో జరుగుతున్న ప్రచారం ఈ యుద్ధ తంత్రాన్ని ఆవిష్కరిస్తోంది. 2014 ఎన్నికల్లో భూమా నాగిరెడ్డి మెజార్టీ కేవలం మూడున్నరవేల పైచిలుకు. ఇందులో అత్యధికం గోస్పాడు మండలంలో సాధించినవే. పాత లెక్కల ఆధారంగా విశ్లేషిస్తే.. పార్టీ పరంగా వైసీపీకి, అభ్యర్థి పరంగా భూమా కుటుంబానికి అనుకూలం. గోస్పాడు ఓట్లు పార్టీ బలమా..? భూమా కుటుంబ బలమా..? అన్న ఆసక్తికర చర్చ కూడా సాగుతోంది. సీఎం, ప్రతిపక్ష నాయకుడు ఇద్దరూ ఇక్కడ ఇప్పటికే పర్యటించారు.

మహో రథోత్సవం

- అశేష భక్తజనం మధ్య ఊరేగిన ప్రహ్లాదరాయలు
- కన్నుల పండువగా వసంతోత్సవం 16

ఆశేష భక్తజనం.. వేద పండితుల మంత్రోచ్ఛరణలు.. మంగళవాయిద్యాలు.. యువతీ యువకుల నృత్యాలు.. భజన మండలి గీతాలాపన.. చిన్నారుల కోలాటాలు.. ఆకాశం నుంచి పూలవర్షం మధ్య రాఘవేంద్రుడు మహారథంపై పురవీధుల్లో ఊరేగాడు. రాఘవేంద్రస్వామి 346 ఆరాధన సప్తాహాన్ని పురస్కరించుకుని మహా రథోత్సవం గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.





మీ ఓటు మార్పునకు సంకేతం

6

రోడ్‌షోలో వైసీపీ అధినేత జగన్

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

వినూత్నరీతిలో అర్ధనగ్న ప్రదర్శన

కర్నూలు(ఎడ్యుకేషన్): విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఏఐఎస్ఎఫ్ - పీడీఎస్‌యూ నాయకులు విమర్శించారు. ఆ సంస్థల రాష్ట్ర శాఖలు ఇచ్చిన పిలుపు మేరకు గురువారం కర్నూలు జిల్లాలో విద్యాసంస్థలను బంద్‌చేసి స్థానిక సీపీఐ కార్యాలయం నుంచి వినూత్నరీతిలో విద్యార్థులు అర్ధనగ్నంగా నడుముకు ఆకులు కట్టుకొని ర్యాలీగా వచ్చి కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్-పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీరాములుగౌడ్, రంగన్న, రాజేష్, ఓంకార్ మాట్లాడుతూ పాఠశాల ల్లో, ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందనే సాకుతో మూసివేయడం దారుణమన్నారు. దీని వల్ల పేద విద్యార్థులు చదువుకు దూరమై బాల కార్మికులుగా, పశువుల కాపరులుగా మారే ప్రమాదం ఉందన్నారు. పాఠశాలలో విద్యార్థులకు సరిపడ తరగతి గదులు తాగునీరు, విద్యుత్ వంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం విడుదల చేస్తున్న అరకొర నిధులు ఏ మూలకూ సరిపోవడం లేదని విమర్శించారు. యూనివర్సిటీలను అభివృద్ధి చేయకపోగా విదేశీ యూనివర్సిటీలను అనుమతించడం శోచనీయమన్నారు. సెల్ఫ్ ఫైనాన్స్ ఇండిపెండెంట్ చట్టం-2017 వల్ల పేద, మధ్య తరగతి వర్గాలకు విద్యదూరమవుతుందని అన్నారు. ప్రభుత్వం కార్పొరేట్ శక్తులతో కుమ్మక్కై దోపిడీకి తెరలేపిందని విమర్శించారు.

ప్రభుత్వ విద్యాసంస్థల్లో వసతులు కల్పించకపోగా నాణ్యత పేరుతో డిటెన్షన్ విధానం తీసుకరావడం ఎంత వరకు సబబని ప్రశ్నించారు. కర్నూలు, కోడుమూరు, ఎమ్మిగనూరు, ఆదోని, మం త్రాలయం, ఆలూరు, పత్తికొండ, డోను, నంద్యాల, నందికొట్కూరు, శ్రీశైలం, ఆళ్లగడ్డ, బనగానపల్లెలో విద్యాసంస్థలను మూసివేయించి బంద్ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ నాయకులు ప్రతాప్, భరత్, శరత్, పరమేష్, పుల్లయ్య, రామాంజనేయులు పాల్గొన్నారు.

ఆర్‌యూలో సమస్యలు పరిష్కరించాలి

విశ్వవిద్యాలయంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో గురువారం ఆర్‌యూలో తరగతులు బహిష్కరించి వర్సిటీ పరిపాలనా భవనం ఎదుట విద్యార్థులు భిక్షాటన చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకుడు కె. శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు ఎం.మహేంద్ర, వీరేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్లకు ఊడిగంచేస్తూ ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తోందన్నారు. విశ్వవిద్యాలయంలో కనీస వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై 3 నెలలు గడుస్తున్నా పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనాలు, ఫీజులు విడుదల చేయకపోవడం అన్యాయమన్నారు.



అర్ధనగ్న ప్రదర్శన నిర్వహిస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

పత్తికి గులాబి పురుగు

అధికారులు రాకుంటే ధర్నా చేస్తామని హెచ్చరిక

కర్నూలు (అగ్రికల్చర్): జిల్లాలో వివిధ మండలాల్లో పత్తిపంటపై గులాబిరంగు పురుగు, కాయతొలుచు పురుగు వ్యాపిస్తోంది. అయితే వ్యవసాయాధికారులు మాత్రం పొలాల వైపు కన్నెత్తి చూడటం లేదని రైతులు మండిపడ్తున్నారు. బుధవారం కల్లూరు మండలం పందిపాడు తదితర గ్రామాల్లో పత్తిపంటపై గులాబి రంగు, కాయతొలుచు పురుగు వ్యాపించిన ట్లు రైతులు గుర్తించారు. ఈ విషయాన్ని వెంటనే ఏడీఏ కార్యాలయంలో ఉన్న ప్రధాన శాస్త్రవేత్త గోపాల్‌రెడ్డి డాట్ సెంటర్ శాస్త్రవేత్త రామకృష్ణశాస్త్రి, కర్నూలు ఏడీఏ రమణారెడ్డి, ఆగ్రానమి ఏడీఏ ఉమామహేశ్వరరెడ్డికి చూపించారు. ఈ సందర్భంగా సీపీఎం పాణ్యం డివిజన్ కార్యదర్శి సోమన్న గ్రామాలకు వ్యవసాయాధికారులు, వారి సిబ్బంది రా వడం లేదనీ ఫిర్యాదు చేశారు. ఏ మందు వాడితే ఈ పురుగులు నశిస్తాయో అధికారులు పొలాలకు వచ్చి రైతులకు సూచించాలని, లేకుంటే కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తామని సోమన్న హెచ్చరించారు.

13న నృత్య పోటీలు

కర్నూలు (కల్చరల్): కర్నూలు ఎస్వీ సుబ్బారెడ్డి ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో కొనసాగుతున్న జాతీయ స్థాయి సాంస్కృతిక మేళా-2017లో భాగంగా ఈనెల 13న స్వాతంత్ర్య సమర ఘట్టాలపై నృత్య రూపక పోటీలు నిర్వహిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు, కర్నూలు ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి, అధ్యక్షుడు రాయపాటి శ్రీనివాస్ తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేస్తున్న ఈ పోటీల్లో స్వాతంత్ర్య సమర ఘట్టాలపై నృత్యరూపకాలు, సమరయోధుల వేషధారణలు, ఏకపాత్రాభినయాలు పోటీ అంశాలుగా ఉంటాయని తెలిపారు. స్థానిక కృష్ణానగర్ రైల్వేగేటు సమీపంలోని శ్రీలక్ష్మి ఫంక్షన్ హాలులో ఉదయం 9 గంటలకు పోటీలు ప్రారంభం అవుతాయని వారు పేర్కొన్నారు. సబ్ జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో ఈ పోటీలు ఉంటాయని, ఆయా విభాగాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థాయి బహుమతులు, పాల్గొన్న ప్రతి కళాకారులకు ప్రశంసాపత్రాలు అందజేస్తామని తెలిపారు. ఆసక్తి గలవారు తమ పేర్లను స్థానిక శ్రీరామా థియేటర్ సమీపంలోని నైస్ కంప్యూటర్స్ కార్యాలయంలో నమోదు చేసుకోవాలని, వివరాలకు సెల్: 9396861308లో సంప్రదించాలని తెలిపారు.

ప్రత్యేక హోదా కాంగ్రెస్‌తోనే

● పీసీసీ అధ్యక్షుడు ఎన్ రఘువీరారెడ్డి

● గోస్పాడు మండలంలో కాంగ్రెస్ నాయకుల పాదయాత్ర



మాట్లాడుతున్న రఘువీరారెడ్డి

గోస్పాడు: ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని పీసీసీ అధ్యక్షుడు ఎన్. రఘువీరారెడ్డి అన్నారు. గోస్పాడు మండలం ఎం.చింతకుంట్ల, పసురుపాడు, గోస్పాడు గ్రామాల మీదుగా కాంగ్రెస్ నాయకులు ఉప ఎన్నికల ప్రచార పాదయాత్రను నిర్వహించారు. కేంద్ర మాజీ మంత్రి కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు లక్కసాగరం లక్ష్మీరెడ్డి తదితర ముఖ్య నేతల సారథ్యంలో పాదయాత్రను నిర్వహించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా కాంగ్రెస్‌తోనే సాధ్యమని అన్నారు. ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు అని, హోదాతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రత్యేక హోదా విషయంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని మోసం చేసిందని అన్నారు. అది ముగిసిన అధ్యాయమని చెప్పి నిరుద్యోగుల నోట్లో మట్టికొట్టిందని విమర్శించారు. అలాంటి బీజేపీ చేతుల్లో టీడీపీ, వైసీపీలు కీలుబొమ్మలుగా మారాయని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి రోజే రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తుందన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి అబ్దుల్ ఖాదర్‌ను గెలిపించాలని రఘువీరారెడ్డి పిలుపు నిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఆళ్ళగడ్డ కాంగ్రెస్ ఇన్‌చార్జి పుల్లయ్య, పాణ్యం భూపాల్ పాల్గొన్నారు.

మత్తుగా తాగి ఆఫీసులోనే గుర్రుపెట్టి..

ఎంపీడీవో కార్యాలయంలో గురక పెట్టిన సూపరింటెండెంట్

పెద్దకడుబూరు: ఆయన ప్రజలకు సేవ చేయాల్సిన ఓ ప్రభుత్వ ఉద్యోగి. అయితేనేం.. నిర్భీతిగా పీకల దాకా మద్యం తాగి విధులకు హాజరయ్యాడు. అంతేకాదు.. ఏకంగా కార్యాలయంలోని తన గదిలో గుర్రుపెట్టి నిద్రపోయాడు. ఈ సంఘటన గురువారం పెద్దకడుబూరు ఎంపీడీవో కార్యాలయంలో జరిగింది. కార్యాలయానికి వచ్చిన పలువురు ప్రజలు ఈ ఉద్యోగి నిర్వాకం చూసి అవాక్కయ్యారు.

కోసిగి ఎంపీడీవో కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న పార్థసారధి వారం రోజుల క్రితం పెద్దకడుబూరు ఎంపీడీవో కార్యాలయానికి బదిలీపై వచ్చాడు. వారం రోజులు సెలవుపై ఉన్న ఈయన రెండు రోజుల నుంచి విధులకు హాజరవుతున్నాడు. అందులో భాగంగానే గురువారం ఉదయం 11 గంటలకు ఎంపీడీవో కార్యాలయానికి వచ్చాడు. అప్పటికే తాగి ఉన్న ఆయన కార్యాలయంలో కొద్దిసేపు తన కుర్చీలో కూర్చుని, అటు తరువాత మద్యం మత్తు ఎక్కువ కావడంతో పక్కన ఉన్న బెంచీపై పడుకుని గురక పెట్టాడు. ఆ గదిలో ఈయనతో పాటు విధులు నిర్వహిస్తున్న సీనియర్ అసిస్టెంట్ సెలవులో ఉండగా జూనియర్ అసిస్టెంట్ సొంత పని నిమిత్తం బయటకు వెళ్లాడు. వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చిన ప్రజలు ఈ దృశ్యం చూసి అవాక్కయ్యారు. కొంతమంది పాత్రికేయులు అక్కడికి వెళ్లి పరిశీలించగా మద్యం మత్తులో అటుఇటు దొర్లుతూ సదరు అధికారి కనిపించాడు.. ఎంపీడీవో పద్మజ ఆయన వద్ద నుంచి వస్తున్న మద్యం వాసన భరించలేక అక్కడి నుంచి వెళ్లిపోయారు. అంతలోపే జూనియర్ అసిస్టెంట్ వెంకటరమణ పార్థసారధిని తట్టి లేపినా ఆయన లేచే పరిస్థితిలో లేరు. మద్యం మత్తులో కళ్లు తెరిచి చూశాడే తప్ప కంట్రోల్ కాలేకపోయాడు. అంతగా తాగి మత్తులో జోగుతూ కనిపించాడు. దీంతో చేసేది లేక వారు వదిలివేశారు. ఎట్టకేలకు మధ్యాహ్నం 4గంటల సమయంలో లేచి తాపీగా బీడీ వెలిగిస్తూ బయటకు వచ్చాడు. అంతేగాక వాంతులు చేసుకొని కార్యాలయమంతా దుర్గంధం చేశాడు. దీనిని చూసిన స్థానికులు అధికారి తీరుపై మండిపడ్డారు. ప్రభుత్వ అధికారై ఉండి ఇలా చేయడం ఏమిటని, ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపీడీవో పద్మజను వివరణ కొరగా సూపరిండెంట్ పార్థసారధి వ్యవహార శైలిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి అధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామన్నారు.



మద్యం సేవించి టేబుల్‌పై దర్జాగా నిద్రపోతున్న పార్థసారధి

డాక్టర్ వెంకటేశ్వర్లుకు 'అచ్యుత రత్న' పురస్కారం

కర్నూలు (కల్చరల్): కర్నూలుకు చెందిన డాక్టర్ వీపూరి వెంకటేశ్వర్లుకు హైదరాబాదుకు చెందిన తెలుగు భాగవత ప్రచార సమితి 'అచ్యుత రత్న' పురస్కారం ప్రకటించింది. డాక్టర్ వీపూరి 'పోతన భాగవతము-ప్రతీకాత్మ సౌందర్యము' అనే అంశంపై పరిశోధన గ్రంథం రాసి పీహెచ్‌డీ పట్టా పొందారు.

ఆయన కృషిని అభినందిస్తూ అచ్యుత రత్న పురస్కారానికి ఎంపిక చేసినట్లు సమితి ప్రతినిధి పేర్కొన్నారు. హైదరాబాదులోని రవీంద్రభారతిలో ఈనెల 14న సాయంత్రం జరిగే భాగవత జయంతి ఉత్సవాల్లో ఈ పురస్కారం అందజేస్తారని తెలిపారు.

చికిత్స పొందుతూ
గుర్తు తెలియని వృద్ధురాలి మృతి

శిరివెళ్ల: కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారిపై గోవిందపల్లె సమీపంలో ఈనెల 5వ తేదీన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన గుర్తు తెలియని వృద్ధురాలు చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు. గుర్తు తెలియని వాహనం ఢీకొన్న ఘటనలో వృద్ధురాలి రెండు కాళ్లకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు 108 వాహనాన్ని సమాచారం అందించి చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అయితే చికిత్స పొందుతూ కోలుకోలేక ఆ వృద్ధురాలు మృతి చెందారు. వృద్ధురాలి వివరాలు తెలిసిన వారు పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ సుధాకర్‌రెడ్డి కోరారు.


మృతి చెందిన వృద్ధురాలు

చికిత్స పొందుతూ మహిళ మృతి

జూపాడుబంగ్లా: భార్యపై అనుమానంతో రెండేళ్లుగా వేధిస్తూ చివరికి చీర కొంగుతో ఉరి వేశాడు. చనిపోయిందనుకుని ఇంట్లోనే వదిలి వెళ్లిపోయాడు. ఉదయం ఇంటిని వచ్చిన బంధువులు ఆమెను కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చారు. జూపాడుబంగ్లా మండలం తరిగోపులలో జూలై 30న వెంకటేశ్వర్లు తన భార్య జయమ్మ (50)పై అనుమానంతో చీర కొంగును గొంతుకు బిగించాడు. అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో చనిపోయిందనుకుని ఇంట్లో వదలి వెళ్లిపోయా డు. ఉదయం ఇంటికి వచ్చిన బంధువులు కొన ఊపిరితో ఉన్న జయమ్మను చూసి కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సుమారు 10రోజులు మృత్యువుతో పోరాడి బుధవారం రాత్రి చనిపోయింది. బంధువుల ఫిర్యాదు మేరకు వెంకటేశ్వర్లుపై కేసునమోదు చేసినట్లు ఎస్ఐ అశోక్ తెలిపారు.

పురుగుల మందు తాగి ఆత్మహత్య


మృతి చెందిన ఖాదర్

కోవెలకుంట్ల: వ్యసనాలు మానుకోలేక ఓ గౌండ పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. సంజామల మండలం కానాల గ్రామానికి చెందిన షేక్ రాజా సాహెబ్ గారి అబ్దుల్ ఖాదర్ (30) గౌండా పని చేసే ఇతను వ్యసనాలకు బానిసయ్యాడు. వాటిని మానుకోలేక గురువారం సాయంత్రం గుంజల పాడు- కోవెలకుంట్ల రహ దారిలోని ఎస్సార్బీసీ కాలువ వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. అపస్మారక స్థితిలో పడిఉండడంతో స్థానికులు వెంటనే కోవెలకుంట్ల ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ చనిపోయాడు. భార్య ఫరీదా ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మంజునాథ్ తెలిపారు.

రేపు హైకోర్టు బెంచ్ ఏర్పాటుపై న్యాయవాదుల రౌండ్‌టేబుల్ సమావేశం

కర్నూలు(లీగల్): కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుపై 12వ తేదీ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ లాయర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.ఓంకార్ ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక జిల్లా కోర్టు ఎదురుగా ఉన్న యునైటెడ్ క్లబ్‌లో జరిగే ఈ సమావేశానికి జిల్లా ప్రజాప్రతినిధులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, న్యాయవాద సంఘాల నాయకులు, ప్రజాసంఘాలు, మేధావులు పాల్గొనాలని కోరారు.

బస్సు ఢీకొని వృద్ధురాలి మృతి

శిరివెళ్ల: కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారిపై యర్రగుంట్ల వద్ద ఆర్టీసీ బస్సు ఢీకొని బత్తలూరు మజరా గ్రామమైన బృందావనం గ్రామానికి చెందిన లక్ష్మీదేవి (70) అనే వృద్ధురాలు మృతి చెందారు. తిరుపతి నుంచి గోదావరిఖనికి వెళ్తున్న తెలంగాణ ఆర్టీసీ బస్సు వేగంగా వెళ్తున్న సమయంలో యర్రగుంట్ల వద్ద రోడ్డు దాటుతున్న లక్ష్మీదేవిని ఢీకొంది. తీవ్రంగా గాయపడిన వృద్ధురాలిని ఆళ్లగడ్డ 108 సిబ్బంది ప్రథమ చికిత్స చేశారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం నంద్యాల ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రైలు కింద పడి విద్యార్థి ఆత్మహత్య

నంద్యాల (ఎడ్యుకేషన్): నంద్యాల పట్టణ శివారులోని లలితనగర్ రైల్వే ట్రాక్ వద్ద గురువారం రైలు కింద పడి విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. రైల్వే పోలీస్ రంగస్వామి తెలిపిన వివరాల మేరకు కడప జిల్లా పోరుమామిళ్లకు చెందన చెన్నయ్య కొడుకు దొల్లు చంద్రశేఖర్ (25) నంద్యాలలోని గురురాఘవేంద్ర బ్యాంక్ కోచింగ్ సెంటర్‌లో కొంత కాలం నుంచి శిక్షణ తీసుకుంటున్నాడు. బుధవారం అర్ధరాత్రి సమీపంలోని రైల్వే ట్రాక్ వద్దకు వెళ్లి రైలు కిందపడి మృతి చెందాడని చెప్పారు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉందన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఒంటికి నిప్పంటించుకున్న వృద్ధుడి మృతి

సంజామల: సంజామల మండలం ఆకుమళ్ల గ్రామానికి చెందిన మూలింటి పుల్లన్న (65) అనే వృద్ధుడు జీవితంపై విరక్తి చెంది ఈ నెల 6వ తేదీ ఒంటిపై కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. బంధువులు కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ గురువారం చనిపోయాడు. తెలిపారు. మృతుడి కుమార్తె ఓబులమ్మ ఫిర్యాదు మేరకు ఎస్ఐ విజయభాస్కర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

'జిల్లాలో ఎన్నికల కోడ్ ముగిశాకే పల్లె నిద్ర'

కర్నూలు(కలెక్టరేట్): ప్రభుత్వం చేపట్టిన పల్లె నిద్ర కార్యక్రమం జిల్లాలో నంద్యాల ఉప ఎన్నికల కోడ్ ముగిశాకే ప్రారంభం అవుతుందని జిల్లా కలెక్టర్ ఎస్.సత్యనారాయణ అన్నారు. గురువారం రాత్రి కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పల్లె నిద్ర కార్యక్రమంలపై జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టనున్న సీఎస్ నుంచి జాయింట్ కలెక్టర్ వరకు అధికారులు పల్లెల్లో, గ్రామాల్లో బస చేయాలన్న పల్లె నిద్ర కార్యక్రమం ప్రారంభం కాబోతుందన్నారు. అయితే జిల్లాలో నంద్యాల ఉప ఎన్నిక కోడ్ అమలులో ఉన్నందున ప్రారంభం కాలేదని, కోడ్ ముగిశాకే ప్రారంభిస్తామన్నారు. అందుకు సంబంధించిన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అధికారులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో గంగాధర్‌గౌడ్, సీపీఓ ఆనంద్ నాయక్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

రెండు చెక్‌బౌన్స్ కేసుల్లో నిందితులకు జైలు, జరిమానా

కర్నూలు(లీగల్): రెండు వేర్వేరు చెక్‌బౌన్స్ కేసుల్లో నిందితులకు ఏడాది కారాగార శిక్ష, ఒక్కొక్కరికి రూ. 3 వేల చొప్పున జరిమానా విధిస్తూ కర్నూలు స్పెషల్ మొబైల్‌కోర్టు తీర్పు చెప్పింది. వెల్దుర్తి మండలం మాదాపురం గ్రామానికి చెందిన బీవీ రమణయ్య అనే వ్యక్తి నుంచి కర్నూలు బి.క్యాంప్‌కు చెందిన టి.మద్దిలేటి తన వ్యక్తిగత అవసరాలకోసం 2016 ఫిబ్రవరి 15వ తేదీన రూ. 5 లక్షలు అప్పుతీసుకొని ఆ తర్వాత దానికి బదులుగా తన బ్యాంకు చెక్‌ను ఇచ్చాడు. ఫిర్యాది రమణయ్య ఆ చెక్కును తన బ్యాంకు ద్వారా వసూలుకోసం పంపగా ఆ చెక్ బౌన్స్ అయింది. దీంతో ఫిర్యాది కోర్టును ఆశ్రయించగా నిందితుడు మద్దిలేటికి ఏడాది జైలు, రూ. 3 వేలు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి ఎం.బాబు గురువారం తీర్పు చెప్పారు. మరో కేసులో ఇ.రామసుబ్బారెడ్డి అనే వ్యక్తి నుంచి నిందితుడు ఎస్.లక్ష్మీనారాయణ 2014 ఫిబ్రవరి 12న రూ. 4 లక్షలు అప్పు తీసుకొని దానికి బదులుగా 2015 సెప్టెంబరు 21న ఫిర్యాదికి తన బ్యాంకు చెక్ ఇచ్చాడు. బ్యాంకులో ఆ చెక్కుచెల్లక పోవడంతో ఫిర్యాది కోర్టును ఆశ్రయించగా నిందితునికి ఏడాది జైలు, రూ. 3 వేలు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పాడు.

నలుగురిపై బైండోవర్ కేసులు

కర్నూలు(న్యూసిటీ): గతంలో బెల్టుషాపులు నిర్వహించిన నలుగురిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పట్టణ సీఐ పద్మావతి ఒక ప్రటకనలో తెలిపారు. మునగాలపాడుకు చెందిన ఈడిక ప్రతాప్‌గౌడు, ఈడిగ నరేష్‌గౌడు, ఉల్చాల గ్రామానికి చెందిన బోయనాగరాజు, బోయ శ్రీనివాసులను బళ్లారి చౌరస్తా వద్ద అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేశామని పేర్కొన్నారు.

అభివృద్ధి నిరోధకుడు శిల్పాకు బుద్ధి చెప్పండి: ఎంపీ ఎస్పీవై రెడ్డి

నంద్యాల (ఎడ్యుకేషన్): పది సంవత్సరాల పాటు నంద్యాలను అభివృద్ధి చేయని శిల్పాకు ఉప ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలని నంద్యాల ఎంపీ ఎస్పీవై రెడ్డి అన్నారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని 37వ వార్డులోని నందమూరినగర్, వైఎస్ నగర్‌లలో ఎంపీ ఎస్పీవై రెడ్డి ప్రచారం నిర్వహించారు. నంద్యాలలో జరుగుతున్న అభివృద్ధిని చూసి టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ వాకా శివశంకర్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

సీఎం పదవి కోసం సంతకాలు చేయించుకున్నావు

జగన్‌పై నిప్పులు చెరిగిన మంత్రి సోమిరెడ్డి ● కేసుల మాఫీ కోసం యజ్ఞం: సాంఘిక, గిరిజన శాఖ మంత్రి నక్కా



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి నక్కా ఆనందబాబు

నంద్యాల టౌన్: 'జగన్.. నీ తండ్రి చని పోతే శవాన్ని పక్కన పెట్టుకొని సీఎం పదవి కోసం ఎమ్మెల్యేలతో సంతకాలు చేయించు కున్న చరిత్ర నీదే' అని వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి నిప్పులు చెరిగారు. ఏ అవినీతి మరకా అంటని చంద్ర బాబుపై విమర్శలు చేయడం హాస్యాస్పదమ ని ఆయన పేర్కొన్నారు. నంద్యాల రామకృష్ణ పీజీ కళాశాల ఆడిటోరియంలో దళిత గిరిజన సన్మాన సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, నక్కా ఆనందబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సోమి రెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ జగన్ చేసే ఆగడాలను తట్టుకో లేక రాజశేఖర్‌రెడ్డి జగన్‌ను బెంగుళూరుకు వెళ్లమని ప్రాదేయప డ్డారని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడును కాల్చి పారేయాలని చెప్పడం ఉన్మాది చర్య అని అన్నారు. జగన్ లాంటి వ్యక్తి అధికారంలోకి వస్తే అరాచకం నెలకొం టుందన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనందబాబు మాట్లాడుతూ జగన్ కేసుల మాఫీ కోసం స్వామి దయానంద తీర్థ స్వామితో యజ్ఞం చేయిస్తున్నారని ఆరోపిం చారు. దళితుల, గిరిజనుల అభివృద్ధికి టీడీపీ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. దళితుల సంక్షేమం కోసం అమరావతిలో అంబేద్కర్ భవనం కోసం 20 ఎకరాలు కేటాయించినట్లు తెలిపారు. 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. లోక్‌సభ స్పీకర్‌గా జీఎంసీ బాలయోగికి ఇప్పించిన మనత చంద్రబాబుదేనని అన్నా రు. రాష్ట్ర వ్యాప్తంగా దళితులు, గిరిజనులు టీడీపీ వైపు ఉన్నారని, నంద్యాలలో టీడీపీ విజయం సాధిస్తుందని పేర్కొన్నారు. దళిత, గిరిజన సంఘం నాయకులు వైసీ పుల్లయ్య, దేవన్న, సాలమ్మ, ఓబులేసు, లక్ష్మీనారాయణ, దేవాంతకుడు పాల్గొన్నారు.

టీడీపీలోకి భారీగా చేరికలు



టీడీపీలో చేరుతున్న యూసుఫ్, వైసీపీ కార్యకర్తలు

నంద్యాల (ఎడ్యుకేషన్): వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికల పరంపర కొనసాగుతోంది. గురువారం టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు అభిరుచి మధు నాయకత్వంలో పట్టణంలోని నడిగడ్డ వీధికి చెందిన వైసీపీ మైనార్టీ సెల్ పట్టణ కన్వీనర్ ఎస్ఎండీ యూసుఫ్‌తో పాటు 5వ వార్డులోని వైసీపీ కార్యకర్తలు 350 మంది టీడీపీలోకి చేరారు. అనంతపురం ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే హనుమంతరాయ చౌదరి, ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ కేఈ ప్రభాకర్, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ మల్లికార్జునరెడ్డి, మసాల గోపి సమక్షంలో వైసీపీ కార్యకర్తలు టీడీపీలో చేరారు. అంతకు ముందు స్థానిక గాంధీచౌక్ సెంటర్ నుంచి భారీ ర్యాలీ నిర్వహించి యూసుఫ్ కార్యాలయం వద్ద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అభిరుచి మధు మాట్లాడుతూ టీడీపీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, నంద్యాల అభివృద్ధితో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. ఉప ఎన్నికల్లో టీడీపీ విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎంకు నంద్యాల విజయాన్ని కానుకగా ఇద్దాం

టీడీపీ నాయకుడు ఇంతియాజ్ అహమ్మద్



మాట్లాడుతున్న డాక్టర్ ఇంతియాజ్ అహమ్మద్

నంద్యాల టౌన్: నంద్యాలలో విజయం సాధించి సీఎం చంద్రబాబు నాయుడుకు కానుకగా ఇవ్వాలని టీడీపీ నాయకుడు డాక్టర్ ఎస్. ఇంతియాజ్ అహమ్మద్ అన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో భాగంగా పట్టణంలోని ఉలేమాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంతియాజ్ అహమ్మద్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు నంద్యాలను అభివృద్ధి చేయడానికి దృఢ నిశ్చయంతో ఉన్నారన్నారు. కాబట్టి అభివృద్ధి కోసం ఓటు వేసి గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. ఎమ్మెల్సీ షరీఫ్ మాట్లాడుతూ నంద్యాల పట్టణాభివృద్ధికి ప్రభుత్వం రూ.1400 కోట్ల నిధులు ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్‌హాదీ, సలాం, రఫీసాహెబ్, అంజుర్‌బాషా, మస్తాన్, హనీఫ్, అక్బర్, మక్బుల్, హకీమ్ పాల్గొన్నారు.

'ఆర్యవైశ్యుల మనోభావాలను దెబ్బతీయొద్దు'

నంద్యాల (ఎడ్యుకేషన్): ఆర్యవైశ్యుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఆర్యవైశ్య నాయకులు ప్రవర్తించడం సరైందికాదని జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షుడు పత్తి ప్రసాద్ అన్నారు. గురువారం పట్టణంలోని జేవీసీ హోండా షోరూంలో నంద్యాల మండల ఆర్య వైశ్యుల సంఘం, ఆర్యవైశ్యుల హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో విలేఖరుల సమావే శంలో పత్తి ప్రసాద్ మాట్లాడారు. వైశ్య కులానికి వన్నె తీసుకురావాల్సిన ప్రస్తుత అధ్యక్షుడు జయంతి వెంకటేశ్వర్లు వ్యవహ రిస్తున్న తీరు ఆర్యవైశ్యుల మనోభావాలు దెబ్బ తీస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్యవైశ్య నాయకులు శ్యాంసుందర్‌గుప్త, శ్యాంసుందర్‌లాల్, ప్రసాద్, శ్రీకాంత్, మురళి, గోపాలకృష్ణ పాల్గొన్నారు.

ఆరుగురిపై కేసు నమోదు

గడివేముల: గడివేముల గ్రామానికి చెం దిన చింతలయ్య, పెద్దసుబ్బన్న, నాగేషులు, జయమ్మ, లక్ష్మి, తులసీలపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామాంజనేయరెడ్డి తెలిపా రు. వీరు గడివేముల గ్రామానికి చెందిన సలాంమియ్యా పొలంలోని పైపులు ధ్వంసం చేశారన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

మాదిగల ఓట్లు అడిగే హక్కు టీడీపీ, వైసీపీలకు లేదు

నంద్యాల (ఎడ్యుకేషన్): నంద్యాల ఉప ఎన్నికల్లో మాదిగల ఓట్లను అడిగే నైతిక హక్కు టీడీపీ, వైసీపీలకు లేదని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ అన్నారు. గురువారం పట్టణంలోని నిశాంత్ భవనంలో విలేఖర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భం గా బ్రహ్మయ్య మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేస్తానని సీఎం చంద్రబాబు మాదిగలను మోసం చేశాడని, మోసాన్ని నిలదీసి ప్రశ్నించాల్సిన ప్రతిపక్ష నేత జగన్ మౌనాన్ని ఎండగట్టేందుకే ఎమ్మార్పీఎస్ ఎన్నికల్లో పోటీ చేస్తోందన్నారు. ఈ నెల 13 నుంచి 19వ తేదీ వరకు నంద్యాల అసెంబ్లీ నియోజక వర్గంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని ఆయన పేర్కొన్నారు. మాదిగ ల జాతి చిహ్నం చెప్పుల గుర్తుకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో నాయకులు నరేంద్ర, సుధాకర్, విజయ్, బ్రహ్మయ్య, రాజేశ్వరరావు, పిచ్చయ్య, కోలా కళ్యాణ్, బాయికాటి బెనర్జి పాల్గొన్నారు.

బాబు, జగన్‌లకు బుద్ధి చెప్పండి: తులసిరెడ్డి



మాట్లాడుతున్న పీసీసీ ఉపాధ్యక్షుడు నర్రెడ్డి తులసిరెడ్డి

నంద్యాల (ఎడ్యుకేషన్): రాయల సీమ ద్రోహులు చంద్రబాబు, జగన్‌ల కు నంద్యాల ఉప ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని మాజీ రాజ్యసభ సభ్యుడు, పీసీసీ ఉపాధ్యక్షుడు నర్రెడ్డి తులసిరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం నంద్యాలలోని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీమ ప్రాంతానికి బీజేపీ, టీడీపీ, వైసీపీలు తీవ్ర అన్యాయం చేస్తున్నాయని విమర్శించారు. విభజన చట్టంలోని సెక్షన్ల ప్రకారం రాయ లసీమకు, ఉత్తరాంధ్రకు ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ కింద కేంద్రం నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. విభజన చట్టంలోని ఏ హామీలను బీజేపీ ప్రభుత్వం నెరవేర్చలేదని ధ్వజమెత్తారు. శ్రీబాగ్ ఒడంబడిక ఒప్పందం ప్రకారం రాయలసీమకు హైకోర్టు గానీ, రాజధానిని కానీ లేకుండా టీడీపీ చేసిందన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ, వైసీపీకి బుద్ధి చెప్పేందుకు కాంగ్రెస్‌కు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఏపీసీసీ కార్యదర్శులు గౌతమ్, ప్రభాకర్, జాతీయ ఎస్సీ కమిషన్ మాజీ సభ్యురాలు కమలమ్మ, కాంగ్రెస్ నాయకురాలు సుగుణమ్మ పాల్గొన్నారు.

● 'అనంత' ఎమ్మెల్యేల ప్రచారం



ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యేలు, నాయకులు

ఉప ఎన్నిక ప్రచారంలో టీడీపీ ఎమ్మెల్యేలు బిజీగా గడుపుతున్నారు. పట్టణంలోని బాలాజీ కాంప్లెక్స్, అష్టలక్ష్మి దేవాలయం ప్రాంతాల్లో అనంతపురం జిల్లా ఎమ్మెల్యేలు, నాయకులు గురువారం టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు. అనంతపురం ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే హనుమం తరాయ చౌదరి, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాయల్ మురళి, అనంతపురం కార్పొరేటర్లు నటేష్‌చౌదరి, కృష్ణకుమార్, శేఖర్, రమణ, బంగి సుదర్శన్, తాజ్ ఉద్దీన్, ఖాజా ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నంది టవర్, బాలాజీ హైట్స్, సాయి ప్యారడైజ్ అపార్ట్‌మెంట్లలో ప్రచారం చేశారు. - నంద్యాల

గోరుకల్లు రిజర్వాయర్ వద్ద మొసలి హల్‌చల్



రిజర్వాయర్ గట్టుపైకి వచ్చిన మొసలి

పాణ్యం: గోరుకల్లు రిజర్వాయర్ నుంచి దాదాపు ఎనిమిది అడుగుల పొడవున్న మొసలి గురువారం రాత్రి గట్టు పైకి చేరింది. దీనిని గమనించిన మత్స్యకారులు గ్రామస్తు లకు తెలియజేయడంతో వారు ఆందోళనకు గురయ్యారు. కొందరు యువకులు మొసలి జలాశయంలోకి వెళ్లేలా చేయడంతో గ్రామ స్థులు ఊపిరి పీల్చుకున్నారు. రిజర్వాయర్‌లో నిత్యం చేపలు పట్టే మత్స్యకారులు ఈ సంఘటనతో భయాందోళనలకు గురవుతు న్నారు. రిజర్వాయర్‌లో మూడు టీఎంసీల నీరు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ప్రత్యేక నిపుణుల సహాయంతో మత్స్యకారులకు రక్ష ణ కల్పించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

అభివృద్ధికి ఓటు వేయండి: ఏరాసు

నంద్యాల రూరల్: నంద్యాలలో జరిగే ఉప ఎన్నికల్లో అభివృద్ధికి ఓటు వేయాలని పాణ్యం మండల టీడీపీ ఇన్‌చార్జి, మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి ప్రజలను కోరారు. గురువారం మండలంలోని పోలూరు గ్రామంలో ఆయన తెలుగుదేశం పార్టీ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏరాసు మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధికి చంద్రబాబు అవిరామంగా కృషి చేస్తున్నారన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో ప్రజలు టీడీపీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో పెసరాయి ప్రతాప్‌రెడ్డి, ఎంపీపీ ప్రభాకర్, సర్పంచ్ సుధాకర్, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు జోజిరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధికి అండగా నిలవండి: కేఈ ప్రతాప్



ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న కేఈ ప్రతాప్

నంద్యాల: నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులకు ఓటర్లు అండగా నిలబడి అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని డోన్ టీడీపీ ఇన్‌చార్జి కేఈ ప్రతాప్ అన్నారు. గురువారం 15వ వార్డులో కౌన్సిలర్ అన్నం శశిరేఖ, మాజీ టీడీపీ ఫ్లోర్ లీడర్ ఏవీఆర్ ప్రసాద్ ఆధ్వర్యంలో గిరినాథ్ సర్కిల్, గోపాల్‌నగర్, రెవెన్యూ క్వార్టర్స్ ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఉప ఎన్నికల ప్రచార కార్యాలయాన్ని వార్డులో ప్రారంభించారు. ఈ సందర్భంగా కేఈ ప్రతాప్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి జరుగుతుంటే వైసీపీ నాయకులు అడ్డు పడాలని చూస్తున్నారని విమర్శించారు. ఎన్ని కుయుక్తులు పన్నినా వైసీపీ అభ్యర్థి భారీ తేడాతో ఓడిపోవడం ఖాయమని కేఈ ప్రతాప్ అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

సాంస్కృతిక పోటీల్లో గిరిజన విద్యార్థుల ప్రతిభ

పాణ్యం: ప్రపంచ 23వ ఆదివాసీ దినోత్సవ సాంస్కృతిక పోటీల్లో పాణ్యం గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపాల్ మేరీ సలోమి గురువారం తెలిపారు. ఈ నెల 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా కర్నూలు సునయన ఆడిటోరియంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన సాంస్కృతిక పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానం సాధించినట్లు తెలిపారు. విజేతలకు ఆల్ ఇండియా నంద్యాల సేవాసంఘ్ ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, డీటీడబ్ల్యూ సుభాషణ్ రావు విద్యార్థులకు బహుమతులు అందజేశారన్నారు. విద్యార్థులను పాఠశాల వార్డెన్ థామస్, సీఆర్‌టీ అసిస్టెంట్ బాషా, పీఈటీ రవికుమార్, సిబ్బంది అభినందించారు.

మన ఓటు మనకే: బైరెడ్డి



ప్రచారం నిర్వహిస్తున్న బైరెడ్డి

నంద్యాల టౌన్: రాయలసీమ వాసుల ఓటు రాయలసీమ అభివృద్ధి కోసం పాటుపడే రాయలసీమ పరిరక్షణ సమితి పార్టీకే వేయాలని పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో భాగంగా బైరెడ్డి పట్టణంలోని సాయిబాబానగర్‌లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బైరెడ్డి మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతానికి తీవ్ర అన్యాయం చేస్తున్న టీడీపీ, వైసీపీ అభ్యర్థులకు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. రాయలసీమలో అనేక సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరించడంలో టీడీపీ, వైసీపీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. రాయలసీమ జలదోపిడికి గురై కరువు సీమగా మారిందన్నారు. రాయలసీమ ప్రాంత వాసులుగా రాయలసీమ అభివృద్ధికి పాటుపడే ఆర్‌పీఎస్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో ఆర్‌పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

చినుకు పడితే బతుకు 'బస్టాండే'

బండిఆత్మకూరు బస్టాండ్‌లో నిలిచిపోతున్న వర్షపు నీరు



బండిఆత్మకూరు బస్టాండ్‌లో నిలిచిన వర్షపు నీరు

బండిఆత్మకూరు: మండల కేంద్రం బండిఆత్మకూరు బస్టాండ్ వద్ద చినుకుపడితే చాలు చిత్తడిగా మారుతుంది. కొద్దిపాటి చినుకులు రాలినా బస్టాండ్ ప్రాంతంలో రోడ్డుకు ఇరువైపులా వర్షం నీటి నిల్వతో కుంటలను తలపిస్తున్నాయి. శ్రీశైలం, మహానంది పుణ్య క్షేత్రాలకు ఈ రహదారి ప్రధానమైనది కావటంతో ప్రతిరోజూ వందలాది వాహనాలు వచ్చి పోతుంటాయి. వర్షం వచ్చినప్పుడల్లా రోడ్డుపైనా, పక్కన గుంతల్లో నిలిచిన నీరు ప్రజలపైకి వెదజల్లినట్లుగా పడుతోంది. ఇక్కడ నిలిచిన నీటి నుంచి రెండు రోజుల అనంతరం దుర్వాసన వెలువడుతుంది. ప్రతి రోజూ అన్ని శాఖల మండల స్థాయి అధికారులు ఈ నీటి నిల్వలను చూస్తారే తప్ప సమస్యలను ఏ మాత్రం పట్టించుకోవటం లేదు. ఎంపీడీవో, పంచాయతీ రాజ్ అదనపు అభివృద్ధి అధికారి (ఈవోపీఆర్‌డీ), పంచాయతీ రాజ్ ఇంజనీర్లు సమస్యను చూస్తున్నారే తప్ప పట్టించుకోవటం లేదని మండల ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా బండిఆత్మకూరు బస్టాండ్‌లో సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

నీటిని బయటకు పంపాలి: శ్రీనివాసరెడ్డి



బండిఆత్మకూరు బస్టాండ్‌లో నిలిచిపోయిన వర్షపు నీటిని బయటకు పంపాలి. ఏ కొద్దిపాటి చినుకులు రాలినా రోడ్డుకు ఇరువైపులా నీటి కుంటలను తలపించే విధంగా నీరు నిలిచిపోతోంది. వాహన రాకపోకల ధాటికి వర్షపు నీరు బురదమయమై ప్రజలపైకి వెదజల్లుతోంది. అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలి.

బైండోవర్ కేసుల నమోదు

గడివేముల: గడివేముల మండలం కొర్రపోలూరు గ్రామానికి చెందిన మూలింటి హుసేన్, ఉసేన్‌షా, రహమ్‌తుల్లా, అలిబాషా, సోమపురం గ్రామానికి చెందిన సయ్యద్ బాషా, జాకీర్ ఉసేన్, నూర్‌బాషాలపై బైండోవర్ కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ రామాంజనేయరెడ్డి గురువారం తెలిపారు. వీరు కొర్రపోలూరు రెవెన్యూ గ్రామంలోని పొలం విషయంలో తరచూ గొడవ పడుతుంటే బైండోవర్ కేసు నమోదు చేసి తహసీల్దార్ ముందు హాజరు పరిచినట్లు తెలిపారు.

ఏవీ సుబ్బారెడ్డి ప్రచారం



నంద్యాల టీడీపీ నాయకుడు, ఏపీఆర్‌పీ మాజీ చైర్మన్ ఏవీ సుబ్బారెడ్డి గురువారం పట్టణంలోని 22,23వ వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. అనంతరం మండలంలోని కొత్తపల్లె, బిల్లలాపురం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో శాలివాహన ఫెడరేషన్ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, రజక ఫెడరేషన్ చైర్మన్ రాజమండ్రి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

\- నంద్యాల రూరల్

'ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీలు భర్తీ చేయాలి'



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

నంద్యాల రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్‌ఎండీ రఫీ డిమాండ్ చేశారు. గురువారం పీడీఎస్‌యూ, ఏఐఎస్ఎఫ్ పిలుపు మేరకు పట్టణంలోని పాఠశాలలు, కాలేజీలు అన్నీ స్వచ్ఛంద బంద్ ప్రకటించాయి. ఈ సందర్భంగా రఫీ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మూసివేసిన సాంఘిక సంక్షేమ హాస్టళ్లను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు రావాల్సిన పెండింగ్ స్కాలర్‌షిప్‌లను వెంటనే మంజూరు చేయాలన్నారు. కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థల్లో అనామతుగా వసూలు చేస్తున్న అధిక ఫీజులను అరికట్టాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలన్నారు. బంద్ విజయవంతానికి సహకరించిన యజమానులకు ధన్యవాదాలు తెలిపారు.

'వినాయక చవితి మహోత్సవాలు విజయవంతం చేయాలి'



మంత్రి అఖిలకు కార్యక్రమం గురించి వివరిస్తున్న గణేష్ కమిటీ నాయకులు

నంద్యాల టౌన్: నంద్యాలలో ఈ నెల 25వ తేదీ నుంచి 29వ తేదీ వరకు నిర్వహించే వినాయక చవితి మహోత్సవాలను విజయవంతం చేయాలని కోరుతూ రాష్ట్ర మంత్రి అఖిలప్రియకు గణేష్ మహోత్సవ సమితి సభ్యులు కోరారు. టీడీపీ పార్టీ కార్యాలయంలో కలిసి మంత్రికి కార్యక్రమం గురించి వివరించారు. గణేష్ మహోత్సవ కార్యక్రమంలో తప్పకుండా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంగిశెట్టి విజయ్‌కుమార్, కృష్ణమాచార్యులు, సత్యనారాయణ, సుధాకర్, శంకర్, నాగేంద్ర పాల్గొన్నారు.

చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రానికి మార్కింగ్



మార్కింగ్ ఇస్తున్న దృశ్యం

గడివేముల: గడివేముల మండలంలోని కె.బొల్లవరం గ్రామంలో చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రానికి గురువారం ఎంపీడీవో శ్రీనివాసులు, ఈవోఆర్డీ జాస్టీన్ మార్కింగ్ ఇచ్చారు. త్వరగా నిర్మాణాన్ని పూర్తి చేయాలని నిర్వాహకులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుభద్రమ్మ, పీఎస్ అంకలాప్పనాయుడు పాల్గొన్నారు.

సమాచారం

బండిఆత్మకూరు మండల అధికారుల ఫోన్ నంబర్లు

గృహ నిర్మాణ శాఖ ఇంజనీర్	7093931284
పంచాయతీ రాజ్ ఇంజనీర్	8886111487
ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీర్	9642641846
మండల వ్యవసాయాధికారి	8886613103
ఎస్ఐ	9440795532 , 08514- 232433
వెలుగు ఏపీఎం	9177101437
బీసీ వసతి గృహ అధికారి	9908747425
తహసీల్దార్	8333988977
ఏఈ ట్రాన్స్‌కో	9440813402
పశువైద్యాధికారి	8790997527
ఈవోపీఆర్డీ	9866288704
ఏపీవో	7702074787
అటవీ రేంజ్ ఆఫీసర్	7093008664
కస్తూర్బా స్కూల్ స్పెషల్ ఆఫీసర్	9493548637
మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్	9966467780
మండల అభివృద్ధి అధికారి	9704234590
ఓంకారం క్షేత్ర ఈవో	9440323285
వైద్యాధికారి (నారాయణపురం)	9493353539
వైద్యాధికారి (బండిఆత్మకూరు)	7702299949
సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం	08514- 252840

మీ ఓటు మార్పునకు సంకేతం

● నంద్యాలలో వందల కోట్లు అవినీతి డబ్బు ఖర్చు పెడుతున్నారు ● ఎన్నికలు రాగానే ట్రాక్టర్లు, కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్నారు

● చిన్న చిన్న నాయకులను కొనుగోలు చేస్తున్నారు ● రోడ్‌షోలో వైసీపీ అధినేత జగన్



ప్రచారంలో మాట్లాడుతున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి

ఆంధ్రజ్యోతి-కర్నూలు: మీ ఓట్లు మార్పుకు సంకేతం కావాలి. రాబోయే ఎన్నికల విజయాలకు నంద్యాల నాంది కావాలి.. అని వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. నంద్యాల ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా వైసీపీ అభ్యర్థి శిల్పా చక్రపాణిరెడ్డితో కలిసి నంద్యాల మండలం చాబోలు, గోస్పాడు మండలం సాంబవరం, దీబగుంట్ల, కానాలపల్లె, కె.నాగులవరం, నెహ్రూనగర్, సత్యనారాయణపురం, జిల్లెల్ల, అయ్యలూరు, పెద్దకొట్టాల తదితర గ్రామాల్లో రోడ్‌షో నిర్వహించారు. ఈ గ్రామాల్లో జగన్‌కు వైసీపీ కార్యకర్తలు పూలమాలలతో మన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వైసీపీ అధినేత జగన్ మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలపై తీవ్ర విమర్శ ఎక్కుపెట్టారు. నంద్యాల ఉప ఎన్నిక రాగానే ఒక్కసారిగా చంద్రబాబుకు రైతులు గుర్తు వచ్చి ట్రాక్టర్ల పంపిణీ చేస్తున్నారని, మహిళలు గుర్తుకు వచ్చి కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్నారని విమర్శించారు. నంద్యాలలో వందల కోట్ల అవినీతి డబ్బు విచ్చలవిడిగా వెచ్చిస్తున్నారని అన్నారు. ఓటమి భయంతో చిన్న చిన్న నాయకులను కొనుగోలు చేస్తున్నారని, వివిధ సామాజిక వర్గాలను బుజ్జగిస్తున్నారని, అక్కడికీ మాట వినకపోతే బెదిరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. సీఎం చంద్రబాబు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ ఒక్కటి కూడా నెరవేర్చలేదని, నంద్యాల ఉప ఎన్నికలో తిరిగి అవే హామీలు వినిపించి మభ్యపెడుతున్నారని అన్నారు. ఓటుకు రూ.5వేలు ఇచ్చి కొనుక్కోడానికి వస్తారని, అధికార పార్టీ వారికి గుణపాఠం చెప్పాలని పిలుపు ఇచ్చారు. 2014 ఆగస్టు 15న గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మిస్తామని హామీ ఇచ్చి విస్మరించారని విమర్శించారు. ఇచ్చిన హామీలు మరిచిపోవడం చంద్రబాబుకు అలవాటేనని అన్నారు. వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ రోడ్‌షోలో వైసీపీ నాయకులు పీపీ నాగిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మొదటిసారి వీవీపీఏటీలను ఏర్పాటు చేస్తున్నాం

కలెక్టర్ సత్యనారాయణ

కర్నూలు(కలెక్టరేట్): నంద్యాల ఉప ఎన్నికల పోలింగ్ ప్రక్రియలో ఈవీఎంల తోపాటు వీవీపీఏటీ (ఓటర్ వెరిఫికేషన్ పేపర్ ఆడిట్ ట్రైల్)లపై కూడా అవగాహన కల్పిస్తున్నామని కలెక్టర్ ఎస్. సత్యనారాయణ వెల్లడించారు. గురువారం కలెక్టర్ కార్యాలయ సమావేశ భవనంలో ఈవీఎంల మొదటి ర్యాండమైజేషన్‌పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం జరిపారు. ఎన్నికల వ్యయ పరిశీలకులు ముకాంబికేయన్, ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్, జేసీ ప్రసన్న వెంకటేష్, ఎస్పీ గోపినాథ్‌జెట్టి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉప ఎన్నికల పోలింగ్‌లో మొదటిసారిగా ఈవీఎంలతో పాటు సిస్టమ్‌లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ అంశంపై మొదట రాజకీయ పార్టీల ప్రతినిధులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఇందులో అభ్యర్థికి ఓటు వేయాల్సిన బటన్ నొక్కితే అందుకు సంబంధించిన చిహ్నం బాక్స్‌లో పడిపోతుందన్నారు. ఒకవేళ ఓటరు అవగాహనా రాహిత్యంతో ఒక దానికి బదులు మరొక బటన్ నొక్కితే సంబంధిత ఓటరు నుంచి ఫారం-17లో ఫిర్యాదు తీసుకొని పరిశీలించి ఓటింగ్ చేసుకొనే అవకాశం కల్పిస్తామన్నారు. అయితే ఎన్నికల నిబంధన ప్రకారం మొదట వేసింది కరెక్ట్ అయినట్లయితే సంబంధిత ఓటరుపై క్రమశిక్షణ చర్యలు కూడా తీసుకుంటామన్నారు. రెండో దపా ఈవీఎంల ర్యాండమైజేషన్ ఈ నెల 12వ తేదీ నంద్యాలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు, సంబంధిత గుర్తులతో సహా అవగాహన కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. జేసీ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో ప్రత్యేక వాహనం ఏర్పాటు చేసి ప్రజలకు ఓటు వేసే విధానంపై అవగాహన కల్పిస్తామన్నారు. అలాగే ఏర్పాటు చేసిన 5 మోడల్ పోలింగ్ కేంద్రాల్లో కూడా ఈవీఎంల ద్వారా ఓటింగ్ వేసే విధానంపై అవగాహన కల్పిస్తామన్నారు. గ్రామాల్లో నిరక్షరాస్య ప్రజలు ఒకదానికి బదులు మరొక దానికి ఓటు వేసి పోలింగ్‌కు అంతరాయం లేకుండా సంబంధిత ఏర్పాట్లు చేయాలని వైసీపీ ప్రతినిధి తోట కృష్ణారెడ్డి కలెక్టర్‌కు నివేదించారు. ఈ సమావేశంలో డీఆర్వో గంగాధరగౌడ్, టీడీపీ ప్రతినిధి నాగేశ్వర యాదవ్, సీపీఎం, బీఎస్పీ, సమాజ్‌వాది పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సత్యనారాయణ

పోలింగ్ విధులు ప్రణాళికాబద్ధంగా నిర్వహించండి

పీవోలకు, ఏపీవోలకు కలెక్టర్ ఆదేశం

కర్నూలు(కలెక్టరేట్): నంద్యాల ఉప ఎన్నికల పోలింగ్ విధులు పక్కా ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని కలెక్టర్ ఎస్. సత్యనారాయణ ప్రిసైడింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లను ఆదేశించారు. గురువారం నగరంలోని టౌన్ మోడల్ జూనియర్ కళాశాలలో పీవో లు, అసిస్టెంట్ పీవోలకు ఎన్నికల పోలింగ్ విధులపై శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ సత్యనారాయణ, ఎన్నికల వ్యయ పరిశీలకుడు ముకాంబికేయన్, రిటర్నింగ్ ఆఫీసర్, జేసీ ప్రసన్న వెంకటేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి ప్రతి ఒక్క అధికారి అప్రమత్తంగా విధులు నిర్వహించాలన్నారు. ఎక్కడా ఎలాంటి పొరపాటు జరగకుండా, అధికారులపై విమర్శలు తలెత్తకుండా విధులు నిర్వహించాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు ఒకరోజు ముందుగానే చేరుకో వాలని సూచించారు. ఈవీఎంలు, వీవీపీఏటీల నిర్వహణపై పూర్తి స్థాయిలో అవగాహన పెంచు కోవాలన్నారు. అనంతరం పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? ముందస్తుగా ఎలా సిద్ధం కావాలి? అనే అంశాలపై ఆదోని ఆర్డీవో ఓబులేసు, జిల్లా పరిషత్ సీఈవో ఈశ్వర్ పీవో, అసిస్టెంట్ పీవోలకు శిక్షణ ఇచ్చారు.



మాట్లాడుతున్న కలెక్టర్ సత్యనారాయణ

కాంగ్రెస్ అభ్యర్థి సుడిగాలి పర్యటన



ప్రచారం చేస్తున్న గడ్డం అబ్దుల్ ఖాదర్

నంద్యాల (ఎడ్యుకేషన్): నంద్యాల ఉప ఎన్నికల బరిలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం అబ్దుల్ ఖాదర్ గురువారం ఎన్నికల ప్రచారంలో సుడిగాలి పర్యటన చేశారు. పట్టణంలోని మూలమఠం, ఆత్మకూరు బస్టాండ్ దర్గా, జగజ్జనని నగర్, నబీనగర్, నడిగడ్డ, మాల్‌దార్‌పేట, తెలుగు పేట, దళితవాడ, సంజీవపేట తదితర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి ఓట్లు అభ్యర్థించారు. అభ్యర్థి అబ్దుల్ ఖాదర్ వెంట ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు వైపీ రమణ, జిల్లా ప్రధాన కార్యదర్శులు మగ్బుల్ ఉసేన్, వాసు, ఫర్వేజ్, జిల్లా అధికార ప్రతినిధి ఓబులేసు, ప్రభాకర్‌రెడ్డి, విజయకుమార్ ఉన్నారు.

అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు

● 23న ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు

నంద్యాల: నంద్యాల ఉప ఎన్నికల బరిలో నిలిచిన 15 మంది అభ్యర్థులకు ఎన్నికల గుర్తులను కేటాయిస్తూ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రసన్న వెంకటేష్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో జాతీయ, రాష్ట్ర రిక్గ్నైజ్ రాజకీయ పార్టీలకు, రిజిష్టర్ రాజకీయ పార్టీల తరపు అభ్యర్థులకు, స్వతంత్రులకు గుర్తులు కేటాయించారు.

కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం అబ్దుల్ ఖాదర్‌కు హస్తం గుర్తు, టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డికి సైకిల్, వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డికి సీలింగ్ ఫ్యాన్, బీసీ యునైటెడ్ ఫ్రంట్ అభ్యర్థి జి.అబ్దుల్ సత్తార్‌కు టీవీ, రాయలసీమ పరిరక్షణ సమితి అభ్యర్థి భవనాశి పుల్లయ్యకు గ్యాస్ సిలిండర్, సమాజ్‌వాది పార్టీ అభ్యర్థి కె.రాఘవేంద్రకు కెమెరా, నవతరం పార్టీ అభ్యర్థి ఆర్ సుబ్రహ్మణ్యంకు ప్రెషర్ కుక్కర్, రాజ్యాధికార పార్టీ అభ్యర్థి వల్లిగట్ల రెడెప్పకు కప్ అండ్ సాసర్, అన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎస్. మహబూబ్ బాషాకు ట్రాక్టర్, స్వతంత్ర అభ్యర్థి ఎస్ఎల్ కాంతారెడ్డికి డిష్ యాంటీనా, స్వతంత్ర అభ్యర్థి పి. గురువయ్యకు ఎయిర్ కండీషనర్, స్వతంత్ర అభ్యర్థి బి.నరసింహులు మాదిగకు చెప్పులు, స్వతంత్ర అభ్యర్థి ఏ. బాలసుబ్బయ్యకు గ్యాస్ స్టౌ, స్వతంత్ర అభ్యర్థి ముద్దం నాగవదీన్‌కు ఎలక్ట్రిక్ పోల్, స్వతంత్ర అభ్యర్థికి ఎస్ రఘునాథ్‌రెడ్డికి రింగ్ గుర్తులను కేటాయిస్తూ రిటర్నింగ్ అధికారి ప్రసన్న వెంకటేష్ అధికారికంగా ప్రకటించారు.

23న ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు

నంద్యాల ఉప ఎన్నికల సందర్భంగా 23వ తేదీన పోలింగ్ జరగనున్నందుతో ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు ప్రకటిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నియోజకవర్గ పరిధిలోని నంద్యాల అర్బన్, నంద్యాల రూరల్, గోస్పాడు మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖల కార్యాలయాలకు సెలవు ప్రకటిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

నంద్యాల అభివృద్ధిని కాదనగలరా?

● శిల్పా 12 ఏళ్ళల్లో ఏం చేశారు..?

● కర్నూలులో ఉర్దూ యూనివర్శిటీ, ట్రిపుల్ ఐటీ కనిపించవా..?

● రోజా గారు..! చుడిదార్ జాతీయ డ్రస్ తెలుసుకో..

● ఓటమి భయంతోనే జగన్ బ్యాలెన్స్ తప్పి మాట్లాడుతున్నారు

● మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి



మాట్లాడుతున్న మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

ఆంధ్రజ్యోతి-కర్నూలు: 'భూమా నాగిరెడ్డి కలలు సాకారం కోసమే నంద్యాలను అభివృద్ధి చేస్తున్నాం.. ఈ అభివృద్ధి వద్దనగలరా?' అని వైసీపీ నేత జగన్‌మోహన్‌రెడ్డిని మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ప్రశ్నించారు. గురువారం మంత్రి విలేఖరులతో మాట్లాడుతూ నంద్యాలను అభివృద్ధి చేయాలని దివంగత భూమా నాగిరెడ్డి సీఎం చంద్రబాబుకు వినతి చేశారు. ఆయన ఆకాల మరణంతో ఆ కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. అందులో భాగంగానే రోడ్ల విస్తరణ, పట్టణ ఆధునికీకరణ, చామకాల్వ, కుందూనది విస్తరణ, 13వేల ఇళ్ల నిర్మాణం వంటి అభివృద్ధి పనులు ఎన్నో చేపట్టామని తెలిపారు. ఈ పనులు చూసి ఎక్కడ ఓడిపోతామో అనే భయంతో బ్యాలెన్స్ తప్పి ఆక్రోశంతో జగన్ మాట్లాడుతున్నారని విమర్శించారు. నంద్యాల ఉప ఎన్నికలు రాకపోయినా సీఎం చంద్రబాబు నంద్యాలను అభివృద్ధి చేసేవారని అన్నారు. వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి పదేళ్ల ఎమ్మెల్యే, మంత్రి, మూడేళ్ల అధికార పార్టీ ఇన్‌చార్జిగా ఉండి నంద్యాల అభివృద్ధికి ఏం చేశారని నిలదీశారు. కర్నూలులో ఉర్దూ విశ్వవిద్యాలయం, ట్రిపుల్ ఐటీ కళాశాల, ఓర్వకల్లు ఎయిర్ పోర్టుకు శంకుస్థాపన, ప్రపంచంలో అతిపెద్ద సోలార్ పవర్ యూనిట్లు మొదలైన అభివృద్ధి పథకాలు కంటికి కనిపించవా? అని ఆయన ప్రతిపక్షాన్ని ప్రశ్నించారు. ఎమ్మెల్యే రోజా మంత్రి అఖిలప్రియ డ్రస్‌ను విమర్శించారు.. చుడీదార్ జాతీయ డ్రస్ అని ఆమెకు తెలియదా..? అని విమర్శించారు.



ప్రచారం నిర్వహిస్తున్న
టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి

అభివృద్ధికి పట్టం కట్టండి

టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి

నంద్యాల(ఎడ్యుకేషన్): నంద్యాల అభివృద్ధికి పాటు పడుతున్న టీడీపీని గెలిపించాలని ఆ పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి కోరారు. నంద్యాల ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా ఆయన గురువారం పట్టణంలోని 12, 9 వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తనకు ఓటేస్తే నంద్యాలను మరింత అభివృద్ధి చేస్తామన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి విజయ్‌కుమార్ మాట్లాడుతూ అభివృద్ధిని విస్మరించి పదవుల కోసం, టికెట్ల కోసం పార్టీలు మారే శిల్పామోహన్‌రెడ్డికి ఓట్లు అడిగే హక్కు లేదని విమర్శించారు. నంద్యాలలో అభివృద్ధిని చూసి వైసీపీకి ఓటమి భయం పట్టుకుని ప్రలోభపెట్టేందుకు యత్నిస్తోందన్నారు. కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ హనీఫ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగన్‌పై భగ్గుమన్న మంత్రులు

● అబద్ధాల కోరు.. అభివృద్ధి నిరోధకుడు ● ప్రతిపక్ష నాయకుడిగా పనికి రాడు

● స్కీంలంటే తెలియవు.. స్కాంలే బాగా తెలుసు ● అభివృద్ధి చేస్తున్న చంద్రబాబును జగన్ ఎందుకు కాల్చాలనుకుంటున్నారు?



జగన్‌కు వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్న టీడీపీ నాయకులు

నంద్యాల: గోస్పాడు మండలం దీబగుంట్ల గ్రామంలో వైసీపీ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి గురువారం చేసిన వ్యాఖ్యలు మరో సారి వివాదాస్పదమయ్యాయి. దీబగుంట్లలో జగన్ మాట్లాడుతూ సీఎంను ఉరి తీసినా తప్పు లేదనే వ్యాఖ్యలపై నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో ఉన్న రాష్ట్ర మంత్రులు జగన్‌పై నిప్పులు కక్కారు. ఆయన అబద్ధాల కోరు.. అభివృద్ధి నిరోధకుడని రాష్ట్ర గిడ్డంగులు, మార్కెటింగ్ శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సంక్షేమ పథకాల స్కీంలు జగన్‌కు తెలియవని, వేల కోట్ల రూపాయలు దండుకునే స్కాంలు మాత్రం బాగా తెలుసునని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులు చూసి మిగతా రాష్ట్రాల పాలకులు, ఇతర దేశాల ప్రముఖులు అబ్బుర పడుతున్నందుకా.. సీఎంను ఉరి తీయాలని జగన్ అన్నది అని ధ్వజమెత్తారు. దిగజారుడు రాజకీయాలకు జగన్ మోడల్‌గా నిలిచాడని ఆయన విమర్శించారు. ప్రశాంత్‌కిషోర్ ఇచ్చిన స్క్రిప్ట్ చదువుతూ మధ్యలో మిస్ అయినప్పుడు ఏం మాట్లాడో తెలియక జగన్ సీఎంను కాల్చిపారేయాలని, ఉరి శిక్ష వేయాలని ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని, ఇలాంటి వ్యక్తి ప్రతిపక్ష నాయకుడిగా పనికి రాడని అన్నారు.

జగన్ వ్యాఖ్యలపై నిరసనల వెల్లువ

గోస్పాడు మండలం దీబగుంట్లలో సీఎంపై మరోసారి విమర్శలు గుప్పించిన జగన్ వ్యాఖ్యలను నిరసిస్తూ టీడీపీ శ్రేణులు ధర్నాలు, దిష్టిబొమ్మలు దగ్ధం చేశారు. పసురుపాడు గ్రామంలో వైసీపీ అధ్యక్షుడు జగన్ దిష్టిబొమ్మను స్థానికులు దగ్ధం చేశారు. మంత్రి ఆదినారాయణరెడ్డి, ఎమ్మెల్యేలు ఎస్వీ మోహన్‌రెడ్డి, బీసీ జనార్దన్‌రెడ్డి తదితరుల సమక్షంలో ఆందోళన జరిగింది. నంద్యాలలోని గుడిపాటిగడ్డ వీధిలో ఇంటింటి ప్రచారంలో ఉన్న మంత్రి అఖిలప్రియకు జగన్ చేసిన వ్యాఖ్యలు దృష్టికి రాగానే ప్రచారంలో ఉన్నవారంతా జగన్ వైఖరిని నిరసిస్తూ రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేశారు.

అధికార దాహంతోనే..



అధికార దాహంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబుపై జగన్ మాట్లాడుతున్నారని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనంద్ బాబు విమర్శించారు. టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫ్యాక్షన్ నేపథ్యం కలిగిన వైఎస్ కుటుంబం నైజాన్ని మరోసారి జగన్ స్వయంగా బయటపెట్టుకున్నాడని విమర్శించారు. నంద్యాల ఉప ఎన్నికల ప్రచారం నుంచి జగన్‌ను ఎన్నికల కమిషన్ వెంటనే బైటికి పంపించాలని డిమాండ్ చేశారు.

- మంత్రి నక్కా ఆనంద్‌బాబు

తండ్రి వయసున్న చంద్రబాబుపై హేయమైన విమర్శలు



తన తండ్రి వయసున్న ముఖ్యమంత్రి చంద్రబాబును ఉరితీసినా తప్పు లేదని జగన్ చేస్తున్న దిగజారుడు వ్యాఖ్యలు అత్యంత హేయమని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి భూమా అఖిలప్రియ అన్నారు. సీఎంను నడిరోడ్డుపై కాల్చి పారేయాలని జగన్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలకు ఎన్నికల కమిషన్ నోటీసులు జారీ చేసిందని అన్నారు. నంద్యాలతోపాటు రాష్ట్రంలో జరుగుతున్న అన్ని అభివృద్ధి పనులను అడ్డుకోవడమే ధ్యేయంగా జగన్ వ్యవహరిస్తున్నారని అన్నారు.

- మంత్రి అఖిలప్రియ

కాంగ్రెస్‌తోనే సుస్థిర పాలన

అసెంబ్లీ మాజీ స్పీకర్ నాదెండ్ల మనోహర్



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న నాదెండ్ల మనోహర్

నంద్యాల (ఎడ్యుకేషన్): జాతీయ కాంగ్రెస్ పార్టీతోనే సుస్థిర పాలన సాధ్యమని అసెంబ్లీ మాజీ స్పీకర్ నాదెండ్ల మనోహర్ అన్నారు. గురువారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణులతో ఉప ఎన్నికల వ్యూహంపై నాదెండ్ల మనోహర్ చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధిష్ఠానం నంద్యాల ఉప ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, కాంగ్రెస్ శ్రేణులతో శక్తి వంచన లేకుండా పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర, జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వివిధ గ్రూపులుగా ఏర్పడి కాంగ్రెస్ అభ్యర్థి అబ్దుల్ ఖాదర్ విజయానికి విస్తృత ప్రచారం చేసి విజయానికి కృషి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో అనంతపురం నగర కాంగ్రెస్ అధ్యక్షుడు దాదాగాంధీ, జాతీయ ఎస్సీ కమిషన్ మాజీ సభ్యురాలు కమలమ్మ, పీసీసీ ప్రధాన కార్యదర్శి ప్రసాద్ పాల్గొన్నారు.

అవకాశవాద రాజకీయాలను ఓడించండి

రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నారగోని



మాట్లాడుతున్న నారగోని

నంద్యాల (ఎడ్యుకేషన్): నంద్యాల ఉప ఎన్నికల్లో డబ్బు, వారసత్వం, అవకాశవాద రాజకీయాలను ఓడించడానికే రాజ్యాధికార పార్టీ తరపున వల్లిగట్ల రెడ్డప్పను బరిలోకి దించామని ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నారగోని అన్నారు. గురువారం పట్టణంలోని సంజీవ రెసిడెన్సీలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో నారగోని మాట్లాడుతూ ఎన్నికల్లో రెండు ప్రధాన పార్టీలు టీడీపీ, వైసీపీలు ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తున్నాయని విమర్శించారు. నంద్యాల ప్రజలు తెలివైన వారని, మార్పు కోసం కొత్త పార్టీలను ఆదరిస్తారనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఉప ఎన్నికల్లో రాజ్యాధికార పార్టీ అభ్యర్థికి కేటాయించిన టీకప్పు సాసర్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. శుక్రవారం స్థానిక సూరజ్ గ్రాండ్ సమీపంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి ప్రచార పాదయాత్ర పర్వం ప్రారంభిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు వల్లెపు సుబ్బరాయుడు వడ్డె, పట్టణ అధ్యక్షుడు షేక్ అమీర్, దళిత మహాసభ అధ్యక్షుడు నారాయణస్వామి పాల్గొన్నారు.

వలస కన్నీరు

పశ్చిమ కర్నూలులో కరువు తాండవిస్తోంది. ఖరీఫ్ మట్టిపాలైంది. మట్టిని నమ్ముకున్న రైతులకు భవిష్యత్ అగమ్యగోచరంగా తయారైంది. ఒక్కొక్కరు వేలాది రూపాయల పెట్టుబడులు నష్టపోయారు. ఆ అప్పులు తీర్చడానికి పెళ్లాంబిడ్డలతో వలసపోతున్నారు. అంతే కాదు.. వానలు లేకపోవడంతో పచ్చిక కరువైంది. పశుపోషణ భారమైంది. ప్రాణ ప్రదంగా చూసుకున్న పశువులను సంతలో వచ్చిన కాడికి విక్రయిస్తున్నారు.

- సంతకు తరలిపోతున్న పశువులు
- వలసపోతున్న రైతులు
- కరువు కోరల్లో పత్తికొండ సబ్ డివిజన్

పత్తికొండ: 90శాతం వర్షాధారమైన పత్తికొండ వ్యవసాయ సబ్ డివిజన్ కరువు కోరల్లో చిక్కుకొని విలవిలలాడుతోంది. మేచివర జూన్ ఆరంభంలో వర్షాలు కురిశాయి. ఇక ఆ తర్వాత చినుకు జాడలేదు. పంటలు మొలకదశలోనే ఎండిపోయాయి. రైతులు పెట్టుబడులు కోల్పోయారు. ఆ తర్వాత అడపా దడపా వర్షాలు కురిసినా పంటలు ఎండిపోయాయి. పశువులకు మేత కూడా దొరకడం లేదు. పంటల సాగు కోసం వేలాది రూపాయలు అప్పు చేసిన రైతులకు పశుపోషణ భారమై అయిన కాడికి వాటిని అమ్మేస్తున్నారు. పత్తికొండలో సోమ వారం జరిగిన ఎద్దులసంతలో ఎందరో రైతులు మూగజీవా లను అమ్మేందుకు వచ్చారు. పశువులను అమ్మేసి అప్పులు తీర్చేందుకు మూటాముల్లె సర్దుకొని వలసబాటకు సిద్ధమ వుతున్నారు. సబ్ డివిజన్ పరిధిలోని ఖరీఫ్‌సాగు కింద 84వేల హెక్టార్లలో పత్తి, వేరుశనగ, ఆముదం, కంది, కొర్ర, జొన్న, సజ్జ, టమోటా వంటి పంటలను రైతులు ఈ ప్రాంతంలో సాగు చేశారు. ఈ ఏడాది ముందస్తు వర్షాలతో మురిసిపోయిన రైతు లకు సకాలంలో బ్యాంకు రుణాలు అందలేదు. దీంతో అధిక వడ్డీలకు అప్పులు చేసి విత్తనం చేశారు. అయితే జూన్ 20 తరువాత సబ్ డివిజన్‌లో వర్షం జాడ లేదు. 10రోజుల మొలకదశలోనే పంట ఎండుముఖం పట్టింది. 30 శాతం సాగైన పంటలు అంటే.. సుమారు 25హెక్టార్ల పైచిలుకు భూముల్లో పంటలు మొలక దశలోనే ఎండిపోయాయి. వేరుశ నగ, పత్తి, ఆముదం పంటలు 15శాతం పూర్తిగా ఎండిపోగా, మిగిలినవి 10శాతం నేడోరేపో అంటూన్నాయి. నాలుగైదు రోజుల్లో వర్షం వస్తే ఆ పంటలు కనీసం పెట్టుబ డులైన అందిస్తాయని రైతులు చెబుతున్నారు.

దాటుతున్న అదును

ఖరీఫ్ సాగుకు అదను మించిపోతుండడంతో రైతులు ఆందోళనలో మిగిలిపోతున్నారు. ఇప్పటికే ముందస్తు వర్షాలకు సాగు చేసిన 35శాతం పంటలు ఎండిపోవడంతో సాగు చేయని 65శాతం మంది రైతులు ఖరీఫ్ సీజన్ ముగుస్తుం డడంతో ఈ ఏడాది పంటలు సాగు చేయకుండానే వదిలే యాల్సి వస్తుందని ఆందోళన చెందుతున్నారు.

వలస బాటలో

వర్షాభావంతో పంటలు ఎండిపోవడంతో రైతులు వలస వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. భార్యాబిడ్డలతో మూటాముల్లె సర్దుకుని ఎక్కడికి వలస పోతే బాగుంటుందో దారి వెతుక్కుం టున్నారు. గుంటూరు ప్రాంతంలో కూడా ఏడాదిపాటు పనులు దొరికే పరిస్థితి లేదని బెంగూళురు, హైదారాబాద్ వంటి నగరా లకు వలస వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ఏటా వర్షాభావం ఉన్నప్పటికీ ఎంతో కొంత ఆశ ఉండేదని, ఈ ఏడాది ఖరీఫ్ ఆరంభంలోనే పంటలు ఎండిపోయాయని ఇక వలస పోవాల్సిందేనని చాలా మంది రైతులు అంటున్నారు.


అమ్మకానికి సిద్ధంగా ఉన్న పశువులు

ఆదుకోలేకపోతున్న ఉపాధి హామీ

వలసల నివారణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ పథకం అమలు చేస్తున్నప్పటికీ ఆ పథకం అమలులో ఉన్న లోటుపాట్ల వల్ల రైతులు ఆ పనులపై ఆసక్తి చూపడం లేదని ఆరోపణలు ఉన్నాయి. కుటుంబానికి 100రోజులు పనులు కల్పిస్తున్నప్పటికీ.. ఆ కుటుంబంలో నలుగురు వ్యక్తులు ఉంటే 25రోజులకే పనులు ముగిసిపోతున్నాయి. పైగా కూలీ డబ్బులు ఎప్పుడు చేతికి వచ్చేదీ తెలియకపోవడంతో రైతులు ఆసక్తి చూపడం లేదు. అదే వలస పోతే ఒక్కొక్కరికి దినసరి కూలీ కింద రూ.200 నుంచి రూ.400 దాకా వస్తున్నాయి. దీంతో పోల్చుకుంటే ఉపాధి హామీ పథకం ద్వారా వచ్చేది అంతంత మాత్రమే. అందువల్ల కూడా ఉపాది పనులవైపు కూలీలు నిరాశక్తంగా ఉన్నారని అంటున్నారు.

8ఎకరాల్లో వేరుశనగ ఎండిపోయింది



8ఎకరాల్లో జూన్ నెలలో వేరుశనగ సాగు చేశాను. చినుకుజాడ లేకపోవడంతో పంట పూర్తిగా ఎండిపోయింది. సుమారు రూ.1లక్ష దాకా పెట్టుబడులు నష్టపోయాను. దీనికి తోడు పచ్చగడ్డి లేకపోవడం, వేలకువేలు డబ్బులు పెట్టి మేత కొనే పరిస్థితి లేకపోవడంతో అందినకాటికి ఎద్దులను అమ్మేందుకు సంతకు వచ్చాను. రూ.57వేల ప్రకారం కొన్నాను. ఇప్పుడు రూ.47వేలుకు ఇస్తామన్నా కొనే వాళ్లు కనిపించడం లేదు.

- బోయకొండ, రైతు, రామలింగాయపల్లె

లారీ మేత రూ.30వేలు

వర్షం లేకపోవడంతో పచ్చిగడ్డి కనిపించడం లేదు. దీంతో పశువుల మేత కష్టంగా మారింది. లారీ మేత రూ.30వేలు చెబుతున్నారు. అన్ని వేలు పోసి మేత కొన్నా రెండు పశువులకు పట్టుమని రెండు నెలలు కూడా రాదు. పశువులను అమ్మితే వచ్చిన సొమ్ముతో కొంత అప్పు తీర్చి భార్యా బిడ్డలతో వలసపోదామనే ఆలోచనతో ఉన్నా.

- రాజు, రైతు పులికొండ

అమ్మక తప్పడం లేదు

పొలం పనులకు ఎద్దులు ఎంతో అవసరం. వర్షాభావం వల్ల వాటిని పోషించలేకపోతున్నా. మేత దొరకడం లేదు. ఇక ఏం చేయాలి. అమ్ముకుంటున్నా.

- కృష్ణయ్య, రైతు, పుచ్చకాయలమాడ


మూగజీవాలను అమ్ముకుంటున్న రైతులు

వర్షాభావంతో పంటల కోసం పెట్టిన పెట్టుబడులు నేలపాలు కావడమేగాక పచ్చిక బైళ్లు కూడా లేక పశువుల పోషణ భారంగా మారింది. దీంతో రైతులు వాటిని సంతల్లో అమ్మేస్తున్నారు. లారీ మేత రూ.30వేలు పెట్టి కొనలేక పశువులను అమ్ముకుంటున్నామని వారు చెబుతున్నారు.


అమ్మకానికి పశువులమేత



కబేళాలకు తరలిస్తున్న మూగజీవాలు

ఏదీ హంద్రీ నీవా కళ?


ప్రస్తుతం నీటి విడుదల లేక కళతప్పిన 12 పంపులు

నందికొట్కూరు రూరల్: వరద గలగలల కృష్ణానది వల్ల గతేడాది హంద్రీ నీవాకు నీరు ఎత్తిపోశారు. కరువు ప్రాంతానికి నీరు ఇచ్చిన హంద్రీనీవా ప్రాజెక్టు నేడు వెలవెలబోతోంది. గత ఏడాది శ్రీశైలం రిజర్వాయర్ వెనుకతట్టు నీటి వల్ల హంద్రీనీవా ప్రాజెక్టుకు నిండుకుండలా కనిపించేది. అధికారులు, ప్రజా ప్రతినిధుల మల్యాల వద్ద హంద్రీనీవా మొదటి ఎత్తిపోతల పథకం నుంచి ప్రధాన కాల్వకు నీరు విడుదల చేశారు. ప్రస్తుతం వానజాడ కరువై, కృష్ణానది ఎగువ ప్రాంతంలో వర్షాలు లేక కృష్ణానది ఒట్టిపోయింది. వరదనీటి ప్రవాహం లేకపోవడంతో శ్రీశైలం ప్రాజెక్టు నీటిమట్టం 776 అడుగుల వద్ద 19టీఎంసీల నీటినిల్వ మాత్రమే ఉంది. ఆగస్టు చివరిలోగా వర్షాలు కురిసి కృష్ణానదికి వరదనీరు వచ్చి చేరుతుందనే ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. గతేడాది కృష్ణానది వరద నీరు వచ్చి చేరుకుని శ్రీశైలం జలాశయంలో 850 అడుగుల నీటిమట్టం చేరుకోవడం వల్ల ఆగస్టు 5వ తేదీ హంద్రీ నీవా ప్రాజెక్టుకు 700 క్యూసెక్కుల నీటిని రెండు పంపుల ద్వారా విడుదల చేశారు. రోజురోజుకూ కృష్ణానది నీటి ప్రవాహం పెరిగి శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులకు చేరుకుంది.

మల్యాల హంద్రీ నీవా ప్రాజెక్టువద్ద అడుగంటిన నీరు



- నీరులేక ఒట్టిపోయిన ప్రాజెక్టు
- పశ్చిమ రాయలసీమకు సాగు, తాగు నీరు కష్టమే

మల్యాల ఎత్తిపోతల నుంచి ఆరు పంపుల ద్వారా నీటిని ఎత్తి పోశారు. ఫిబ్రవరి ఆఖరు వరకు హంద్రీ నీవాకు 37టీఎంసీలు, కేసీ కాలువకు 5టీఎంసీల నీరు తరలించారు. హంద్రీ నీవా ప్రధాన కాల్వవెంట భూగర్భజలాలు పెరగడంతో బోరు, బావులు, చెరువుల కింద పంటలను పండించుకున్నారు.

కృష్ణానది ఎగువ ప్రాంతంలోఇప్పటి వరకు ఆశించిన స్థాయిలో వర్షాలు కురవక కృష్ణానది నీరు లేక అడుగంటి కళతప్పింది. దీంతో నదీ పరివాహక ప్రాంతంలోని ప్రధాన సాగునీటి ప్రాజెక్టులకు ఒట్టిపోయాయి. కృష్ణానదిలో వరద ప్రవాహం లేక మల్యాల వద్ద హంద్రీ నీవా మొదటి ఎత్తిపోతల పథకం కళా విహీనంగా మారింది. కర్నూలు, అనంతపురం జిల్లాల్లోని చెరువులు, రిజర్వా యర్లు కూడా బీటలువారి నోళ్లు తెరచుకున్నాయి. కృష్ణా నీటి కోసం పశ్చిమ రాయలసీమ ప్రజలు వెయ్యి కళ్లతో ఎదురు చూస్తున్నారు.



టీడీపీ అభ్యర్థి తరపున చంద్రబాబు ప్రచారం(ఫైల్)

గోస్పాడుపై గురి



గురువారం ప్రచారం చేస్తున్న వైఎస్‌జగన్

ఆంధ్రజ్యోతి-కర్నూలు: ఉప ఎన్నికలో గెలుపు 'లెక్కా'చారం మొదలైంది. గత ఎన్నికల గణాంకాలను విశ్లేషించుకుని ఆ మేరకు అధికార ప్రతిపక్షాలు వ్యూహం పన్నుతున్నాయి. ఏ ప్రాంతంలో వెనకబడ్డారో.. అక్కడ పట్టు సాధించడం కోసం, ఎక్కడ ఆధిక్యంలో ఉన్నారో.. అక్కడ పట్టు నిలుపుకోవడం కోసం ప్రయత్నాలు సాగిస్తున్నారు. టీడీపీ, వైసీపీ నేతల ప్రచార తీరుతెన్నులు ఈ లెక్కలను చెప్పకనే చెబుతున్నాయి. గత ఎన్నికల్లో వైసీపీ తరపున గెలిచిన భూమా నాగిరెడ్డికి కేవలం మూడు వేల పైచిలుకు ఓట్లు మాత్రమే వచ్చాయి. ఈ మెజార్టీలో అధికశాతం అందించిన మండలం గోస్పాడు. దీన్ని గుర్తించిన సీఎం చంద్రబాబు తన పర్యటనలో గోస్పాడుపై గురిపెట్టారు. వ్యూహకర్త పీకే సూచన మేరకు విపక్షనేత వైఎస్ జగన్ సైతం ఇక్కడ పర్యటిస్తుండటం ఆసక్తి కలిగిస్తోంది.

నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గంలో 2014 ఎన్నికల నాటికి 2,42,742 మంది ఓటర్లు ఉన్నారు. ఆ ఎన్నికల్లో 1,74,999 ఓట్లు పోల్ అయ్యాయి. టీడీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డికి 78,590, వైసీపీ అభ్యర్థి భూమా నాగిరెడ్డికి 82,194 ఓట్లు వచ్చాయి. 3,604 ఓట్లతో వైసీపీ అభ్యర్థి భూమా గెలుపొందారు. ఈ మెజార్టీ ఓట్లల్లో అత్యధికంగా గోస్పాడు మండలం నుంచే వచ్చాయన్నది వైసీపీ విశ్లేషణ. గెలిచిన రెండేళ్ల తరువాత భూమా టీడీపీలో చేరారు. 2017 మార్చిలో గుండె పోటు మృతిచెందారు. ప్రస్తుత ఉప ఎన్నికలో నాటి వైసీపీ అభ్యర్థి కుటుంబానికి చెందిన వ్యకత్తి టీడీపీ అభ్యర్థిగా బరిలో దిగారు. అప్పటి టీడీపీ అభ్యర్థి ఇప్పుడు వైసీపీ అభ్యర్థి అయ్యారు. భూమా బ్రహ్మానందరెడ్డి, శిల్పా మోహన్‌రెడ్డి ప్రధానంగా పోటీ పడుతున్న ఈ ఎన్నికలు రెండు పార్టీలకూ ప్రతిష్టాత్మ కమైనవి. గత ఎన్నికల గణాంకాలను రెండు పార్టీలూ విశ్లేషించుకున్నాయి. పట్టుకోసం ప్రయత్నాలు సాగిస్తున్నాయి.

పీకే వ్యూహం ఫలించేనా..!

గోస్పాడు మండలంలోని 21 గ్రామాల పరిధిలో 28 వేల మంది ఓటర్లు ఉన్నారు. యాళ్ళూరులో 6 వేల ఓట్లు, దీబగుంట్లలో 3 వేలు, జిల్లెల్లలో 3,300, గోస్పాడులో 3,200 మంది ఓటర్లు ఉన్నారు. ఈ గ్రామాలపై రెండు పార్టీలు దృష్టి పెట్టాయి. నంద్యాల పట్టణంలో భారీ అభివృద్ధికి శ్రీకారం చుట్టిన నేపథ్యంలో పట్టణ ఓటర్లు సహజంగానే టీడీపీవైపు ఉంటారని వైసీపీ భావిస్తోంది. అందుకే తమకు పట్టున్న గోస్పాడు మండలంలో మరింత బలం పెంచుకోవడానికి ప్రశాంత్ కిషోర్ (పీకే) వ్యూహాలను వైసీపీ అధినేత జగన్ అమలు చేస్తున్నట్లు సమాచారం. అందులో భాగంగానే తొలి విడత ప్రచారంలోనే గోస్పాడు మండలంలోని అన్ని గ్రామాలను చుట్టి వచ్చేలా ప్రణాళిక సిద్ధం చేశారని తెలిసింది. దీబగుంట్ల గ్రామంలో 3 వేలకుపైగా ఓటర్లు ఉన్నారు.


ఈ గ్రామానికి చెందిన పీపీ నాగిరెడ్డి గత ఎన్నికల్లో టీడీపీ వైపు ఉన్నారు. అప్పుడు అక్కడ టీడీపీకి మెజార్టీ వచ్చింది. ప్రస్తుతం ఆయన వైసీపీలో చేరారు. దీంతో ఈసారి తమకు మెజార్టీ వస్తుందని వైసీపీ భావిస్తోంది. మరింత పట్టును బిగించేందుకు ఎత్తులు వేస్తున్నారు. మండల కేంద్రం గోస్పాడులో 3,200 ఓట్లు ఉన్నాయి. గత ఎన్నికల్లో టీడీపీకి మెజార్టీ వచ్చినా.. నాయకులు పార్టీ ఫిరాయిం చడంతో వైసీపీకే అనుకూలంగా కనిపిస్తోందని విశ్లేషకులు అంటున్నారు. 6 వేల ఓట్లు ఉన్న యాళ్ళూ రులో గత ఎన్నికల్లో వైసీపీకి ఆధిక్యం కనిపించింది.

ప్రత్యర్థులను దెబ్బ తీసేందుకు

అత్యధికంగా ఓటర్లు ఉన్న దీబగుంట్ల, జిల్లెల్ల, గోస్పాడు, యాళ్ళూరు గ్రామాల్లో ప్రత్యర్థుల వ్యూహాలను దెబ్బతీసి ఓట్లు రాబట్టేందుకు టీడీపీ ప్రయత్నిస్తోంది. అభివృద్ధి అజెం డాగా అధికార పార్టీ వ్యూహాలను అమలు చేస్తోంది. మరో పక్క తమకు పట్టున్న గ్రామాల్లో మరింత బలం పుంజుకునేందుకు అడుగులు వేస్తోంది. ఇలా ప్రధాన పార్టీలు ఒక్కసారిగా గోస్పాడుపై గురిపెట్టడం హాట్ టాపిక్‌గా మారింది. అధికార పార్టీ వ్యూహాలు ఫలిస్తా యా..? వైసీపీ ఎన్నికల వ్యూహ కర్త పీకే ఎత్తులు ఏమేరకు సత్ఫలితాలు ఇస్తాయి..? అన్న చర్చ సర్వత్రా సాగుతోంది.

ఉప సమరం నంద్యాల

- పాతలెక్కలతో ప్రచార వ్యూహం
- భూమా గెలుపులో కీలకం ఈ మండలమే
- ఇప్పటికే సీఎం, ప్రతిపక్ష నేత పర్యటన



పట్టు చెదరలేదని వైసీపీ..

మండలంలో తమకు పట్టు చెదరలేదని వైసీపీ నమ్ము తోంది. ఆ పార్టీ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ వ్యూహరచన మేరకు అధినేత వైఎస్ జగన్ గోస్పాడుపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ప్రత్యర్థులకు పట్టున్న గ్రామాల్లో మెజార్టీ ఓట్లు సాధించేందుకు అధికార టీడీపీ వ్యూహాలను అమలు చేస్తోంది. ఈ ఎన్నికల్లోనూ గోస్పాడు మండల ఓటర్ల తీర్పు కీలకం అవుతుం దని రెండు పార్టీలూ నమ్ముతున్నాయి.

పట్టణ ఓటర్లపై టీడీపీ గురి..

నంద్యాల నియోజకవర్గ పరిధిలో నంద్యాల అర్బన్, రూరల్, గోస్పాడు మండలాలు ఉన్నాయి. గోస్పాడు పరిధిలో 28 వేలు, నంద్యాల రూరల్ పరిధిలో 55 వేల ఓటర్లు ఉన్నారు. అత్యధికంగా 1.35 లక్షల ఓటర్లు పట్టణంలో ఉన్నారు. ఈ ఓట్లపై అధికార పార్టీ పట్టు బిగుస్తోంది. అభివృద్ధి ద్వారా ఓటర్లకు చేరువవుతోంది. ఇప్పటికే రోడ్ల విస్తరణ, తాగునీటి పైపులైన్ నిర్మాణం, 13 వేల ఇళ్ల నిర్మాణం... వంటి పథకాలను వివరిస్తూ అధికార పార్టీ ప్రచారంలో ముందుకెళ్తోంది. ఈనెల 13న నంద్యాలలో జగన్ ఎన్నికల ప్రచార రోడ్ షో ఉంటుంది. గోస్పాడులో ఉన్న పట్టును చేజార్చుకోకుండా.. అదే క్రమంలో పట్టణ ఓటర్లను ఆకట్టుకునే దిశగా రోడ్‌షో ఉంటుందని ఆ పార్టీ నేతలు ఆశిస్తున్నారు. జగన్ పర్యటన అనంతరం ఈనెల 19 నుంచి రెండు మూడు రోజుల పాటు సీఎం చంద్రబాబు పర్యటించే అవకాశం ఉంది.

● నేను సైతం..



నంద్యాల పట్టణంలోని 22, 23 వార్డుల్లో ఏపీఆర్ఐసీ మాజీ చైర్మన్ ఏవీ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఉప ఎన్నికల ప్రచారం జోరుగా జరిగింది. ప్రచారంలో ఓ వికలాంగుడు పసుపు కండువా వేసుకొని పార్టీ పట్ల తన అభిమానాన్ని చాటుకున్నాడు. - నంద్యాల

● నందమూరి సందడి..



అనంతపురం జిల్లాకు చెందిన బాలయ్య అభిమాని అందరినీ ఆకర్షిస్తున్నాడు. బాలకృష్ణ మూడు రోజుల పర్యటన ఖరారైంది. ఈ వివరాలతో తయారైన ఓ పోస్టర్‌ను మెడలో తగిలించుకొని తెలుగుదేశం పార్టీ తరపున ప్రచారం చేస్తున్నాడు. - నంద్యాల

● బాలయ్యా.. వస్తావయ్యా..!

- ప్రచారానికి వస్తున్న బాలయ్య
- 13న అభిమాన సంఘాల సమావేశం



నంద్యాల: ఉప ఎన్నిక ప్రచారానికి హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వస్తున్నారు. పర్యటన షెడ్యూల్ ఖరారు అవ్వలేదని సమాచారం. ఈ నెల 13, 14, 15 తేదీల్లో బాలకృష్ణ ప్రచారం చేస్తారని భావించారు. కానీ ఈ తేదీల్లో బాలకృష్ణ పర్యటన ఖరారు కాలేదని అభిమాన సంఘాల నాయకులు తెలిపారు. ఈ నెల 19 నుంచి ముఖ్యమంత్రి పర్యటన ఉంటుంది. దీంతో అంతకు ముందే బాలకృష్ణ వస్తారా.. లేక ప్రచారం చివరి రోజున వస్తారా అన్నది తెలిలేదని సమాచారం. నియోజక వర్గంలోని నందమూరి అభిమాన సంఘాల సమావేశాన్ని ఈ నెల 13న భారీ ఎత్తున నిర్వహి స్తున్నారు. నంద్యాల నందమూరి అభిమాన సంఘాలకు, నాయకులకు ఎన్టీఆర్ కుటుంబం వద్ద ప్రత్యేక గుర్తింపు ఉంది. ఇక్కడి నందమూరి అభిమానుల్లో పలువురిని ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు పేరు పేరునా పలకరించేంత సాన్నిహి త్యం ఉంది. టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపుకోసం నందమూరి అభిమాన సంఘాల నాయకులను ఏకతాటిపైకి తెచ్చేం దుకు పార్టీ నాయకులు ప్రయత్నిస్తున్నారు. కళారాధన ప్రధాన కార్యదర్శి, నంది అవార్డు గ్రహీత డాక్టర్ గుర్రాల రవికృష్ణ పర్యవే క్షణలో సీనియర్ ఎన్టీఆర్, నందమూరి బాలకృష్ణ, జూనియర్ ఎన్టీఆర్, కళ్యాణ్‌రామ్, తారకరత్న అభిమాన సంఘాలను ఒక చోట సమావేశ పరుస్తున్నారు. రామకృష్ణ డిగ్రీ కళాశాలలోని వివేకానంద ఆడిటోరియంలో ఆదివారం సుమారు వెయ్యి మంది ప్రతినిధులతో సమా వేశాన్ని నిర్వ హిస్తున్నారు. ఏకగ్రీవ తీర్మాణం ద్వారా టీడీపీ అభ్యర్థి విజయం కోసం కార్యాచరణ రూపొందిస్తారని తెలిసింది. నందమూరి అభిమాన సంఘాలను ప్రచార బరిలో దించితే పార్టీకి ఊపు వస్తుందని నాయకులు భావిస్తున్నారు. బాలకృష్ణ పర్యటనకు ముందే అభిమాన సంఘాలతో నిర్వహిస్తున్న సమావేశం టీడీపీ వర్గాల్లో ఉత్సాహం నింపుతోంది.

What is 'BHARAT 22' ?

BANK PO/ CLERKS EXAM SPECIAL

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. A 'PCR' can potentially help banks in credit assessment and pricing of credit as well as in making risk-based, dynamic and countercyclical provisioning. What is PCR?
a) Computer
b) Public Credit Registry (PCR)
c) Video Game d) Public Telephone
e) None of these

2. Consequent to the change in the Repo rate, the Marginal Standing Facility (MSF) rate stands adjusted to what per cent (August,2017) ?
a) 6.25 b) 3 c) 4 d) 9 e) 10

3. Consequent to the change in the Repo rate, the Reverse Repo rate under the LAF stands adjusted to _____ percent (August, 2017).
a) 5.75 b) 12 c) 14 d) 18 e) None of these

4. Repo rate under the Liquidity Adjustment Facility (LAF) is reduced by 25 basis points from 6.25 per cent to _____ per cent (August, 2017).
a) 3.5 b) 6.0 c) 9 d) 12 e) None of these

5. Cash Management Bills will have the generic character of which of the following ?
a) Cheques b) Treasury Bills
c) DDs d) Cash Certificates
e) Gift Cheques

6. The Reserve Bank of India, in consultation with the Government of India, has issued eight tranches of Sovereign Gold Bonds for a total value of how much till date?
a) Rs. 5400 crore b) Rs.1000 Crores
c) Rs.500 Crores d) Rs.100 Crores
e) None of these

7. It is recognised that declaration of a natural calamity is in the domain of the 'Sovereign'. Here 'sovereign' means what ?
a) Central / State Governments b) NGOs
c) Family Trusts d) Private Companies
e) None of these

8. Which banks names have been excluded from the Second Schedule to the Reserve Bank of India Act, 1934 recently?
a) State Bank of Bikaner and Jaipur, State Bank of Hyderabad,
b) State Bank of Mysore, State Bank of Patiala,
c) State Bank of Travancore
d) BharatiyaMahila Bank
e) All the above six banks

9. Bank Rate stands adjusted by 25 basis points from 6.50 percent to 6.25 percent with effect from which date ?
a) August 02, 2017 b) 15.8.2017
c) 24.7.17 d) 1.7.2017
e) None of these

10. Which categories come under 'priority sector' in banks?
a) Agriculture ; Micro, Small and Medium Enterprises (MSMEs)
b) Export Credit ; Education
c) Housing ; Social Infrastructure
d) Renewable Energy e) All the above

11. What is 'BHARAT 22' ? Give details ?
a) It is a new Exchange Traded Fund (ETF)
b) Bharat 22 consists of 22 stocks of CPSE's, PSB's & strategic holding of SUUTI
c) Bharat 22 is a well diversified portfolio with 6 sectors (Basic Materials, Energy, Finance, FMCG, Industrials & Utilities).
d) All the above e) None of these

12. What is the target under priority sector lending for Small and Marginal Farmers etc.?
a) 8% b) 12% c) 4% d) 15%
e) None of these

13. During the first financial year of operation, how much Export Credit will be sanctioned as loan per borrower to units having turnover of up to Rs. 100 crore for classification as priority sector?
a) Subject to a limit of up to Rs. 25 crore
b) Rs.50 Crores c) Rs.75 Crores
d) Rs.40 Crores e) None of these

14. Upto which amount, the Educational loans sanctioned to individualswill be eligible for priority sector lending?
a) upto Rs.10 lakh irrespective of the sanctioned amount
b) Rs.50 Lakhs c) Rs.40 Lakhs
d) Rs.25 Lakhs e) None of these

15. Government had decided to open six new DRTs at which places ?
a) Ernakulam (Kerala),
b) Bengaluru (Karnataka),
c) Hyderabad (Telangana),
d) Dehradun (Uttarakhand), Chandigarh (UT) and Siliguri (West Bengal).
e) All the above

16. Bank loans up to a limit of Rs. 15 crore can be sanctioned to borrowers for which purposes?
a) Solar based power generators,
b) Biomass based power generators
c) Wind mills, micro-hydel plants and
d) For nonconventional energy based public utilities viz. street lighting systems, and remote village electrification.
e) All the above

17. Priority sector loans given to which of the following borrowers will be considered under Weaker Sections category?
a) Small and Marginal Farmers
b) Artisans, village and cottage industries where individual credit limits do not exceed? 1 lakh
c) Scheduled Castes and Scheduled Tribes
d) Distressed farmers indebted to non-institutional lenders
e) All the above

18. The term "all-inclusive interest" includes which of the following?
a) Interest (effective annual interest)
b) Processing fees c) Service charges
d) All the above e) None of these

19. What is currency of South African?
a) Pound Sterling b) Yuan
c) Rand d) Shilling e) Yen

20. Banks are allowed, at the time of sanction of project loans, to sanction a 'stand-by credit facility' to fund unforseen project cost overruns, if needed. Such 'stand by credit facilities' are sanctioned at the time of initial financial closure, but disbursed only when?
a) When there is a cost overrun.
b) When there are floods
c) When there is cyclone
d) When there is earthquake
e) None of these

21. At present in RBI, how many Dy. Governors are working?
a) N.S.Vishwanathan
b) Dr. Viral V. Acharya
c) Shri B.P.Kanungo
d) All the above three e) None of these

22. Hathkargha Samvardhan Sahayata Scheme under which Government of India assists whom?
a) Textile mill owners
b) Weavers by bearing 90% of the cost of new looms
c) Steel factories d) Zinc miners
e) Coal mines

23. Under MUDRA scheme, weavers can avail how much loan with no requirement for any security whatsoever?
a) Rs.20 Lakhs
b) Ranging from Rs. 50,000/- to Rs. 10 lakh
c) Rs.30 Lakhs d) Rs.40 lakhs
e) None of these

24. What is the prime objective of holding National Handloom Day (2017) in Guwahati?
a) Environment protection
b) To empower women and girls
c) Girls marriage d) Road transport
e) None of these

25. Weavers' Service Centres (WSCs) will henceforth serve as a one-stop centre for weavers, providing which services?
a) Banking, passport,
b) Insurance, PAN card, c) Voter ID
d) AADHAAR e) All the above

26. How many 28 WSCs are there under the Office of Development Commissioner (Handlooms), Ministry of Textiles, functioning in various parts of the country ?
a) 50 b) 28 c) 100 d) 75
e) None of these

27. Accepting the request of Dr. Arvind Panagaria to relieve him from the post of Vice-Chairperson, NITI Aayog w.e.f. 31.08.2017, who is appointed in that post?
a) Rajiv Gauba b) Dr. Rajiv Kumar
c) DurgaShanker Mishra d) NK Sinha
e) Aruna Sundararajan

28. What is the current grading pattern of NAAC for accreditation?
a) A++, A+, A, grades
b) B++, B+, B, grades
c) C grade d) D grade e) All the above

29. As per Reserve Bank of India (RBI), there were 11517 Non Banking Financial Companies (NBFCs) (as of March, 2017) registered with them. What are the different types of NBFCs?
a) Deposit accepting NBFCs (NBFC-D)
b) Systemically Important Non Deposit accepting NBFCs (NBFC-ND-SI)
c) State run NBFCs d) All the above
e) None of these

30. Under the 'Indradhanush Plan', the Government of India proposed to make available how much, out of budgetary allocations for four years (upto Financial Year 2018-19)?
a) Rs.70,000 crores b) Rs.1 Lakh crores
c) Rs.2 Lakh crores d) Rs.3 Lakh cores
e) None of these

31. 1.71 crore assets of MGNREGS have been geo-tagged so far and are in the public domain. 5.5 crore workers are already on the ABPS and the Aadhaar numbers of 9.23 crore workers have been seeded so far in NREGA Soft MIS. What is ABPS?
a) Income - Tax
b) Aadhaar-based Payment System
c) GST d) Passport e) None of these

Praturi Potayya Sarma

ANSWERS

		9) a	15) e	21) d	27) b
		10) e	16) e	22) b	28) e
1) b	5) b	11) d	17) e	23) b	29) d
2) a	6) a	12) a	18) d	24) b	30) a
3) a	7) a	13) a	19) c	25) e	31) b
4) b	8) e	14) a	20) a	26) b	

JOBS ఉద్యోగాలు

ఎన్ఐఎ

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద(ఎన్ఐఎ)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: లెక్చరర్స్(ద్రవ్యగుణ, ప్రసూతి తంత్ర & స్త్రీ రోగ, శరీర్ క్రియ& శరీర్ రచన, పంచకర్మ వైద్య), పాథాలజిస్ట్, మెడికల్ లేబొరేటరీ టెక్నాలజిస్ట్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్
వయసు: పోస్టును అనుసరించి 35 నుంచి 40 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: పోస్టును అనుసరించి (పీజీ/ఎండి)(ఆయుర్వేద/పంచకర్మ/ పాథాలజీ)/ డిగ్రీ(మెడికల్ లేబొరేటరీ) పూర్తిచేసి ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.2000(ఎస్సీ/ ఎస్టీలకు రూ.1000)
దరఖాస్తు పంపాల్సిన చిరునామా: Director, National Institute of Ayurveda, Jorawar singh Gate, Amer Road, Jaipur- 302002
వెబ్‌సైట్: www.nia.nic.in

ఐఐఎం(కోజికోడ్)

కోజికోడ్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు: 13**
పోస్టులు: జూనియర్ ఇంజనీర్(సివిల్ 2, ఎలక్ట్రికల్ 1), అసిస్టెంట్ 5, అకౌంటెంట్ 2, చీఫ్ పర్చేజ్ మేనేజర్ 1, చీఫ్ మేనేజర్(హెచ్ఆర్ 1), ఇఆర్‌పి అడ్వైజర్ 1
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 25
చిరునామా: Senior Administrative Officer(HR), Indian Institute of Management Kozhikode, IIM Kozhikode Campus PO, Kunnamangalam Kozhikode, Kerala - 673570
వెబ్‌సైట్: www.iimk.ac.in

ఎన్‌సిడిసి

నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్(ఎన్‌సిడిసి)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు: 13**
పోస్టులు: రీసెర్చ్ అసోసియేట్ 1, మెడికల్ సోషల్ వర్కర్ 6, ల్యాబ్ టెక్నీషియన్ 3, ఫీల్డ్ వర్కర్ 3
అర్హత: పోస్టును అనుసరించి పిహెచ్‌డి(లైఫ్ సైన్స్/ స్టాటిస్టిక్స్/ ఎపిడెమియాలజీ/ పబ్లిక్ హెల్త్)/ డిగ్రీ(సోషల్ వర్క్/ సోషియాలజీ/ ఆంత్రోపాలజీ/ బయోలాజికల్ సైన్స్)/ పీజీ(సోషల్ వర్క్/సోషియాలజీ/ ఆంత్రోపాలజీ/ బయోలాజికల్ సైన్స్)/ ఇంటర్ + డిప్లొమా(మెడికల్ లేబరేటరీ టెక్నీషియన్)/డిఎంఎల్‌టి పూర్తిచేసి ఉండాలి.
వయసు: 28 నుంచి 40 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: స్కిల్ టెస్ట్/ ఇంటర్వ్యూ ద్వారా
అభ్యర్థులు రిజిస్టర్ చేసుకొనే తేదీ: ఆగస్టు 23
చిరునామా: Central Seminar Hall, NCDC, 22- Sham Nath Marg, Civil Lines, Delhi - 54
వెబ్‌సైట్: www.ncdc.gov.in

ఓఎన్‌జిసి

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఓఎన్‌జిసి), సదరన్ సెక్టర్‌లో పలు పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
భర్తీ చేసే పోస్టులు: టెక్నికల్ అసిస్టెంట్ గ్రేడ్-3 (కెమిస్ట్రీ), జూనియర్ అసిస్టెంట్ టెక్నీషియన్ (డిజీల్), జూనియర్ అసిస్టెంట్ (మెటీరియల్ మేనేజ్‌మెంట్), జూనియర్ మోటార్ వెహికిల్ డ్రైవర్, జూనియర్ ఫైర్‌మ్యాన్, అసిస్టెంట్ గ్రేడ్-3 (మెటీరియల్ మేనేజ్‌మెంట్), జూనియర్ అసిస్టెంట్ (మెటీరియల్ మేనేజ్‌మెంట్).
ఎంపిక: రాత పరీక్ష ఆధారంగా
రాత పరీక్ష తేదీ: సెప్టెంబర్ 17, 2017
దరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబర్ 1, 2017
వెబ్‌సైట్: http://www.ongcindia.com/

మిరపకాయల్లో ఘాటుకు కారణమయ్యే రసాయనం?



వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

రసాయన పదార్థాలు

1. **ఏ రసాయన పానీయాన్ని సేవిస్తే అంధత్వం వస్తుంది?**
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) క్లోరోఫామ్ డి) ఏదీకాదు

2. **కాగితం మీద పాత వేలి ముద్రలను అభివృద్ధి పరచేది?**
ఎ) బెనడిక్ట్ ద్రావణం బి) నిన్ హైడ్రిన్ ద్రావణం
సి) టోలెన్స్ ద్రావణం డి) అన్నీ

3. **మానవ దేహం తట్టుకొనే గరిష్ఠ ఆల్కహాల్ గాఢత?**
ఎ) 20% బి) 10% సి) 0.9% డి) 5%

4. **రిసర్పిన్ ఔషధాన్ని దేనికి ఉపయోగిస్తారు?**
ఎ) నిద్ర రావడానికి
బి) అధిక రక్తపోటును తగ్గించేందుకు
సి) శరీర ఉష్ణోగ్రతను తగ్గించేందుకు
డి) మత్తు కోసం

5. **గాయాలు తగిలినపుడు రక్తస్రావాన్ని ఆపేందుకు దేనిని ఉపయోగిస్తారు?**
ఎ) పొటాష్ ఆలం బి) వెనిగర్
సి) రిసర్పిన్ డి) నిన్ హైడ్రిన్ ద్రావణం

6. **జిప్సం రసాయన నామం?**
ఎ) కాల్షియం క్లోరైడ్ బి) కాల్షియం ఆక్సైడ్
సి) కాల్షియం కార్బొనేట్ డి) కాల్షియం సల్ఫేట్

7. **హైపో రసాయన నామం?**
ఎ) క్లోరోఫాం బి) సోడియం క్లోరైడ్
సి) సోడియం థయో సల్ఫేట్ డి) ఏదీకాదు

8. **కోల్‌తారు, పెట్రోలియం శుద్ధిచేసేందుకు దేనిని వాడతారు?**
ఎ) హైడ్రోక్లోరికామ్లం బి) నత్రికామ్లం
సి) ఎసిటికామ్లం డి) సల్ఫ్యూరికామ్లం

9. **గ్యాస్ ఆయిల్, దేనికి సమానం?**
ఎ) పెట్రోల్ బి) ఇంజనాయిల్
సి) డీజిల్ డి) వంటగ్యాస్

10. **ఏ వస్త్రానికి ఎఫ్‌బిఏను అద్దకంగా ఉపయోగిస్తారు?**
ఎ) ఉన్ని బి) నూలు సి) నైలాన్ డి) టెర్లిన్

11. **అంటు వ్యాధుల నివారిణిగా ఏ ఔషధాన్ని వాడతారు?**
ఎ) ఆస్ప్రిన్ బి) రిసర్పైన్
సి) ఇన్సులిన్ డి) సల్ఫాథయాజోల్

12. **మధుమేహ రోగుల మూత్రంలో ఏ పదార్థం ఉంటుంది?**
ఎ) లాక్టోజ్ బి) మాల్టోజ్ సి) గ్లూకోజ్ డి) సుక్రోజ్

13. **రసాయనికంగా తెల్ల స్పిరిట్ ఒక -----**
ఎ) స్వచ్ఛమైన ఈథైల్ ఆల్కహాల్
బి) శుద్ధి చేసిన ఈథనోల్
సి) పెట్రోలియం హైడ్రో కార్బన్‌ల మిశ్రమం
డి) ఏదీకాదు

14. **-273.2°C వద్ద పదార్థ రూపం?**
ఎ) ద్రవ బి) ఘన సి) వాయు డి) పైవన్నీ

15. **గన్ పౌడర్ తయారీలో ఉపయోగించని పదార్థం?**
ఎ) చార్‌కోల్ బి) సల్ఫర్
సి) పొటాషియం నైట్రేట్ డి) టిఎన్‌టి

16. **ఆహార పదార్థాలను నిల్వ ఉంచేందుకు వాడే రసాయనం?**
ఎ) బెంజోయికామ్లం బి) టార్టారికామ్లం
సి) సోడియం కార్బొనేట్
డి) సోడియం మెటా బై సల్ఫేట్

17. **వెల్లుల్లి వాసనకు కారణం?**
ఎ) ఎసిటికామ్లం బి) సల్ఫర్ సమ్మేళనం
సి) క్లోరో సమ్మేళనం డి) ఫ్లోరిన్ సమ్మేళనం

18. **పెట్రోలియం దొరికే ప్రాంతం?**
ఎ) బురద నేల బి) అవక్షేప శిలలు
సి) అగ్ని శిలలు డి) రూపాంతర శిలలు

19. **గాసోలిన్ అంటే?**
ఎ) పెట్రోల్ బి) ముడి చమురు
సి) సహజవాయువు డి) డీజిల్

20. **చక్కెర ద్రావణం కిణ్వ ప్రక్రియలో వెలువడే వాయువు?**
ఎ) మీథేన్
బి) సల్ఫర్ డై ఆక్సైడ్
సి) కార్బన్ డై ఆక్సైడ్
డి) కార్బన్ మోనాక్సైడ్

21. **మూత్రంలో చక్కెరను కనుగొనడానికి ఉపయోగించే ద్రావణం?**
ఎ) పేహ్లింగ్ బి) టోలెన్స్
సి) బెనడిక్ట్ డి) ఏదీకాదు

22. **నిద్ర మాత్రలుగా ఉపయోగించే రసాయన నామం?**
ఎ) పొటాషియం సల్ఫేట్
బి) పొటాషియం బ్రోమైడ్
సి) సిల్వర్ బ్రోమైడ్ డి) సిల్వర్ అయొడైడ్

23. **పెయింట్స్‌ను కరిగించే నూనె ఏది?**
ఎ) పెట్రోల్ బి) కొరోసిన్ సి) టర్పెంటేన్ డి) డీజిల్

24. **కాంతి పడినపుడు మెరిసే పెయింట్‌లో ఏ రసాయనాన్ని వాడతారు?**
ఎ) బేరియం క్లోరైడ్ బి) కాల్షియం క్లోరైడ్
సి) బేరియం సల్ఫేట్ డి) కాల్షియం సల్ఫేట్

25. **ఇత్తడి పాత్రలకు పట్టే చిలుము రసాయన నామం?**
ఎ) బేరియం క్లోరైడ్ బి) ఫెర్రిక్ క్లోరైడ్
సి) కాపర్ సల్ఫేట్ డి) కాపర్ నైట్రేట్

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ

26. **ఏ రసాయనాన్ని వాడి వస్త్రాలపై సిరా, తుప్పు మరకలను తొలగిస్తారు?**
ఎ) ఎసిటికామ్లం బి) బెంజోయికామ్లం
సి) బోరికామ్లం డి) ఆక్జాలికామ్లం

27. **టెలిఫోన్ పెట్టెల తయారీలో వాడే రసాయనం?**
ఎ) ఫిలోన్ - ఫార్మాల్డిహైడ్ బి) ఎసిటాల్డిహైడ్
సి) కాప్రోలక్టమీ డి) బెంజాల్డిహైడ్

28. **హెయిర్ సాల్ట్ రసాయన నామం?**
ఎ) బేరియం క్లోరైడ్ బి) అమ్మోనియం సల్ఫేట్
సి) అల్యూమినియం సల్ఫేట్
డి) అమ్మోనియం క్లోరైడ్

29. **ఏ రసాయన పదార్థాన్ని వాడి పొలాల్లో ఆమ్లత్వాన్ని తగ్గిస్తారు?**
ఎ) సున్నం బి) అల్యూమినియం
సి) మెగ్నీషియం డి) ఏదీ కాదు

30. **ఎక్కువ వేగంతో తిరిగే యంత్ర భాగాలను తయారు చేసేందుకు వినియోగించే ఉక్కు?**
ఎ) ఇనుము బి) స్టెయిన్‌లెస్ స్టీలు
సి) టంగ్‌స్టన్ స్టీలు డి) డ్యూరాల్యుమినాన్

31. **మైలతుత్తం రసాయన నామం?**
ఎ) కాపర్ నైట్రేట్ బి) కాపర్ సల్ఫేట్
సి) కాపర్ క్లోరైడ్ డి) కాపర్ ఆక్సైడ్

32. **ముత్యపు చిప్పలు, గవ్వల్లో ఉండే రసాయన పదార్థం?**
ఎ) కాల్షియం కార్బొనేట్ బి) కాల్షియం ఆక్సైడ్
సి) కాల్షియం క్లోరైడ్ డి) కాల్షియం నైట్రేట్

33. **యూరియా రసాయన నామం?**
ఎ) కార్బమైడ్ బి) సోడామైడ్
సి) బెంజమైడ్ డి) ఏదీకాదు

34. **LSD అంటే?**
ఎ) Lyrergic Acid di ethylamide
బి) Lithium - Sodium devices
సి) Lanthamide Series diatoms
డి) Low Starch drugs

35. **Taxol అనే రసాయనం ఒక**
ఎ) యాంటి వైరటిక్ బి) యాంటి బయాటిక్
సి) యాంటి కేన్సర్ ఏజెంట్ డి) ఎనాలజిక్

36. **యాంటిఫ్రీడ్‌లో ఉపయోగించే రసాయన సమ్మేళనం**
ఎ) నీరు బి) ఈథైల్ ఆల్కహాల్
సి) గ్లైకాల్ డి) మిథనాల్

37. **సబ్బుల తయారీలో ఉపయోగించే ఆల్కహాల్ ఏది?**
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) డేకనాల్ డి) ఎరైల్ ఆల్కహాల్

38. **గ్యాసోల్ తయారీకి గ్యాసోలిన్, ------- మిశ్రమాన్ని వాడతారు**
ఎ) మిథైల్ ఆల్కహాల్
బి) టెట్రా ఈథైల్ లెడ్
సి) ఈథైల్ ఆల్కహాల్ డి) బ్యుటేన్

39. **సిల్వర్ హలైడ్‌లను ఫొటోగ్రఫిక్ ప్లేట్లలో ఉపయోగించడానికి కారణం?**
ఎ) గాలిలో ఆక్సీకరణం చెందుతాయి
బి) వర్ణరహితం
సి) కాంతితో సులువుగా క్షయకరణం జరుగుతుంది
డి) హైపో ద్రావణంలో సులువుగా కరుగుతుంది

40. **లెడ్ సంబంధిత విషపూరితానికి విరుగుడు?**
ఎ) నికెల్ బి) సిస్ - ప్లాటిన్
సి) గుడ్డులోని తెల్లసొన
డి) ఈథైల్ డైమైన్ టెట్రా ఎసిటేట్

41. **కింది వాక్యాల్లో ఏది సరైనది?**
ఎ) ద్రవ రూప సోడియాన్ని న్యూక్లియర్ రియాక్టర్‌లో మితకారిగా వాడతారు
బి) టూత్ పేస్ట్‌ల తయారీలో కాల్షియం కార్బొనేట్‌ను ఉపయోగిస్తారు
సి) బొరిడాక్స్ మిశ్రమంలో సోడియం సల్ఫేట్, లైన్‌లు ఉంటాయి.
డి) జింక్ ఆమ్లాలను పళ్లలో ఏర్పడిన ఖాళీలను పూరించేందుకు వినియోస్తారు.

42. **కింది మూలకాల్లో వేటి లవణాలు, టపాకాయలకు రంగునిస్తాయి?**
ఎ) జింక్, సల్ఫర్
బి) పొటాషియం - పాదరసం
సి) స్ట్రాన్షియం - బేరియం డి) క్రోమియం - నికెల్

43. **కింది రసాయనాలను పరిశీలించండి**
1. బెంజీన్ 2. కార్బన్ టెట్రా క్లోరైడ్
3. సోడియం కార్బొనేట్ 4. ట్రై క్లోరో ఈథిలీన్
పై వాటిలో డ్రై క్లీనింగ్ రసాయనాలుగా ఉపయోగపడేవి ఏవి?
ఎ) 1 మాత్రమే బి) 2 మాత్రమే
సి) 1, 2, 4 మాత్రమే డి) పైవన్నీ

44. **ఆర్డీఎక్స్‌కు మరో పేరు?**
ఎ) సయనోహైడ్రిన్ బి) డెక్స్ ట్రాఫ్
సి) సైక్లో హిక్సెన్ డి) సైక్లోనైట్

45. **మానవ శరీరంలో, రక్తంలో కాల్షియం పాస్ఫేట్స్‌ను క్రమబద్ధం చేసే హార్మోన్?**
ఎ) గ్లూకోజన్ బి) వృద్ధి హార్మోన్
సి) పారా థైరాయిడ్ హార్మోన్ డి) థైరాక్సిన్

46. **కింది వానిలో ఫార్మా రసాయన ఉత్పత్తుల పరిశ్రమ కానిది?**
ఎ) చెవ్రాన్ బి) నికోలస్ పిరమిడల్
సి) ఫైజర్ డి) జెడూస్ కాడిలా

47. **కింది వానిలో పేలుడు పదార్థంగా ఉపయోగించేది**
ఎ) పాస్పరస్ ట్రై క్లోరైడ్ బి) మెర్క్యురిక్ ఆక్సైడ్
సి) గ్రాఫైట్ డి) నైట్రో గ్లిసరిన్

48. **మిరపకాయల్లో ఘాటుకు కారణమయ్యే రసాయన పదార్థం?**
ఎ) అమైడ్‌లు బి) కాప్సిసిన్
సి) సల్ఫర్ డి) ఏదీకాదు

49. **అయోడిన్‌లను ఎందుకు ఉపయోగిస్తారు?**
ఎ) యాంటి డాండ్రఫ్ బి) బ్లీచింగ్ ఏజెంట్
సి) యాంటి సెప్టిక్ డి) నొప్పిని తగ్గించడానికి

50. **ఇథనాల్‌ను వేటి తయారీలో ఉపయోగిస్తారు?**
ఎ) తేమకారిణి బి) సువాసనలు
సి) షాంపూ డి) డిటర్జెంట్స్

సమాధానాలు

		15) డి	24) ఎ	33) ఎ	42) సి
1) ఎ	8) డి	16) ఎ	25) సి	34) ఎ	43) డి
2) బి	9) సి	17) సి	26) డి	35) సి	44) డి
3) సి	10) బి	18) సి	27) ఎ	36) సి	45) సి
4) బి	11) సి	19) డి	28) సి	37) డి	46) ఎ
5) ఎ	12) సి	20) సి	29) ఎ	38) సి	47) డి
6) డి	13) సి	21) ఎ	30) సి	39) ఎ	48) సి
7) సి	14) బి	22) బి	31) బి	40) డి	49) సి
		23) సి	32) ఎ	41) ఎ	50) సి

JOBS ఉద్యోగాలు

ఎస్‌జిఎంహెచ్

సంజయ్‌గాంధీ మెమోరియల్ హాస్పిటల్ (ఎస్‌జిఎంహెచ్)- **సీనియర్ రెసిడెంట్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 79
విభాగాలవారీ ఖాళీలు: సర్జరీ 7, స్కిన్ 1, ఆర్థోపెడిక్స్ 8, పాథాలజీ 2, ఐ 3, అనెస్థీషియా 14, ఫోరెన్సిక్ మెడిసిన్ 1, రేడియాలజీ 4, మెడిసిన్ 7, పీడియాట్రిక్స్ 13, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ 19
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణతతోపాటు పీజీ డిగ్రీ / డిప్లొమా/ డిఎన్‌బి గానీ రెండేళ్ల అనుభవం కానీ ఉండాలి.
వయసు: ఆగస్టు 21 నాటికి పీజీ డిగ్రీ , డిప్లొమా హోల్డర్స్‌కు 33 ఏళ్లు, పోస్ట్ డాక్టోరల్ డిగ్రీ హోల్డర్స్‌కు 35 ఏళ్లు ఉండాలి.
వేతనం: నెలకు రూ.67,700
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్లో ఇచ్చిన దరఖాస్తు ఫారాన్ని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
విభాగాలవారీ ఇంటర్వ్యూలు: ఆర్థోపెడిక్, పాథాలజీ, ఐ విభాగాలకు ఆగస్టు 29న; మెడిసిన్, సర్జరీ, స్కిన్ విభాగాలకు ఆగస్టు 30న; పీడియాట్రిక్, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ విభాగాలకు ఆగస్టు 31న; అనెస్థీషియా, ఫోరెన్సిక్ మెడిసిన్, రేడియాలజీ విభాగాలకు సెప్టెంబరు 1న
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 21
చిరునామా: Medical Superintendent, Sanjay Gandhi Memorial Hospital, MangolPuri, Delhi - 110083
వెబ్‌సైట్: www.health.delhigovt.nic.in

ఐఎస్‌ఐ

ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్ (ఐఎస్‌ఐ)- ఫుల్‌టైమ్ పర్మినెంట్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టులు: అసిస్టెంట్ / అసోసియేట్ ప్రొఫెసర్స్
క్యాంపస్: ఆర్.సి. బోస్ సెంటర్ ఫర్ క్రిప్టాలజీ అండ్ సెక్యూరిటీ ఆఫ్ ద ఇన్‌స్టిట్యూట్, కోల్‌కతా
అర్హత: క్రిప్టాలజీ & సెక్యూరిటీ విభాగంలో నైపుణ్యం ఉండాలి. పిహెచ్‌డి(కంప్యూటర్ సైన్స్) పూర్తిచేసి ఉండాలి. అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు మూడేళ్లు, అసోసియేట్ ప్రొఫెసర్‌కు ఆరేళ్ల అనుభవం ఉండాలి.
వయసు: 35 ఏళ్లు మించరాదు
ఆసక్తిగలవారు తమ దరఖాస్తును "Head, R.C.Bose Centre for Cryptology and Security, Indian Statistical Institute" at rcbose@isical.ac.in కు పిడిఎఫ్ ఫైల్ రూపంలో పంపుకోవాలి.
వెబ్‌సైట్: www.isical.ac.in/jobs.php

ఎన్‌హెచ్‌డిసి

ఎన్‌హెచ్‌డిసి లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 12
పోస్టులు: మెడికల్ ఆఫీసర్ 2, ట్రైనీ ఆఫీసర్(లా 2, కంపెనీ సెక్రటరీ 1, హెచ్‌ఆర్ 3, ఫైనాన్స్ 3), సూపర్‌వైజర్ (సేఫ్టీ) 1
అర్హత: పోస్టును అనుసరించి ఎంబిబిఎస్/ డిగ్రీ(లా)/గ్రాడ్యుయేషన్ ఇన్ కంపెనీ సెక్రటరీ/ (పీజీ/ పీజీ డిప్లొమా)(మేనేజ్‌మెంట్) / ఎంబిఏ/ పీజీ(సోషల్ వర్క్ - పర్సనల్ మేనేజ్‌మెంట్ & ఇండస్ట్రియల్ రిలేషన్స్ / హ్యూమన్ రిసోర్స్ & ఆర్గనైజేషనల్ డెవలప్‌మెంట్)/ సీఏ/ డిప్లొమా(సివిల్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ పవర్ సిస్టమ్స్ & హై ఓల్టేజ్/ పవర్ ఇంజనీరింగ్/ మెకానికల్/ ఇండస్ట్రియల్ సేఫ్టీ) పూర్తిచేసి ఉండాలి.
వయసు: జూలై 31 నాటికి 30 నుంచి 33 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
రాత పరీక్ష కేంద్రాలు: భోపాల్, ఢిల్లీ
రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
వెబ్‌సైట్: www.nhdcindia.com

'అటవీ సంరక్షణ పట్ల నిర్లక్ష్యం తగదు'

రుద్రవరం: అటవీ సంరక్షణ పట్ల నిర్లక్ష్యం తగదని నంద్యాల డీఎఫ్‌వో శివప్రసాద్ అధికారులను, సిబ్బందిని హెచ్చరించారు. రుద్రవరం రేంజిలోని బోరింగు రస్తా, ఊట్ల ప్రాంతాన్ని గురువారం సందర్శించారు. అడవిలోని వృక్షాలను పరిశీలించారు. అటవీ సంరక్షణ పట్ల నిర్లక్ష్యంగా ఉండకుండా అంకితభావంతో పని చేయాలని సూచించారు. అనుమానితులను అదుపులోకి తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రేంజర్ శ్రీరాములు, వీఆర్వో రామాంజనేయులునాయుడు, సెక్షన్ ఆఫీసర్ వెంకటసుబ్బయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

'దళిత క్రైస్తవ, ముస్లింలను షెడ్యూల్డ్ కులాల్లో చేర్చాలి'

శిరివెళ్ల: దళిత క్రైస్తవులను, ముస్లింలను షెడ్యూల్డ్ కులాల్లో చేర్చాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి జోసఫ్ డిమాండ్ చేశారు. హిందూమతం కాకుండా ఇతర మతాలను స్వీకరించిన దళితులు షెడ్యూల్డ్ కులాలకు చెందరని, 1950లో వెలువడిన రాజ్యాంగ ఉత్తర్వులను నిరసిస్తూ ఆగస్టు 10వ తేదీని బ్లాక్‌డేగా ప్రకటించుకున్నట్లు తెలిపారు. దళిత క్రైస్తవులకు షెడ్యూల్డ్ కులాలుగా పరిగణించాలని తహసీల్దార్ ఇంద్రాణికి గురువారం వినతి పత్రం అందజేశారు. 1950లో ఏర్పడిన రాజ్యాంగ ఉత్తర్వులపై అప్పటి రాష్ట్రపతి సంతకం చేసిన తరువాత 1956లో సిక్కులకు, 1990లో బౌద్ధులకు చెందిన దళితులకు షెడ్యూల్డ్ కులాల హోదాను కల్పించారని గుర్తుచేశారు. వారిలాగే దళిత క్రైస్తవులకు షెడ్యూల్డ్ కులాల హోదా కల్పించాలని కోరారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో బ్లాక్‌డే పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో శిరివెళ్ల ఆర్సీఎం చర్చి ఫాదర్ అమృతరాజ్, క్యాథలిక్ ఎవామ్‌జలిస్ ప్రతినిధులు భాస్కర్, కుమార్, మైఖేల్, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి: ఎంఈవో



కోడిగుడ్లను పరిశీలిస్తున్న ఎంఈవో అనూరాధ

చాగలమర్రి: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంఈవో అనూరాధ ఆదేశించారు. గుంతపాలెం ప్రాథమిక పాఠశాలను గురవారం సందర్శించి సంబంధిత రికార్డులను పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కోడిగుడ్డు రంగుల సీళ్లను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ నెలలో 4 రంగుల ముద్రలతో కోడిగుడ్లను పంపిణీ చేస్తారని తెలిపారు. మొదటి వారంలో పసుపు, రెండో వారంలో ఆకుపచ్చ, మూడో వారం నీలి రంగు, నాలుగో వారం ఎరుపు రంగు గుర్తు ఉన్న కోడి గుడ్లను మాత్రమే విద్యార్థులకు పంపిణీ చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో గొట్టూరు ప్రధానోపాధ్యాయుడు హరిబాబు, సీఆర్పీ అమీర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి హామీ లక్ష్యాలు సాధించాలి'



మాట్లాడుతున్న ఎంపీడీవో శ్రీలత

చాగలమర్రి: గ్రామాలలో ఉపాధిహామీ పథకం ద్వారా చేపట్టిన పనుల లక్ష్యాలను అధిగమించాలని ఎంపీడీవో శ్రీలత సూచించారు. తన కార్యాలయంలో గురువారం టీఏ, ఎఫ్ఏల సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం 90 రోజుల కార్యచరణ ప్రణాళిక అంశంపై నిర్ధేశించిన అభివృద్ధి పనుల్లో ఎప్పటికప్పుడు పూర్తయ్యేలా చూడాలన్నారు. ఉపాధిహామీ ద్వారా చేపట్టిన నీటి కుంటల నిర్మాణం, నాఫెడ్, వర్మీ కంపోస్టు నిర్మాణాలు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఫారం పాండ్స్ 367 లక్ష్యం కాగా 124 మాత్రమే చేయటంతో ఉపాధి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్ష్యాన్ని అధిగమించనందుకు జిల్లా అధికారులు నోటీసులు జారీ చేశారని తెలిపారు. సమావేశంలో ఏపీవో రామసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

ఒక టీఏ సస్పెన్షన్..
ఇతరులకు నోటీసులు

ఉపాధి పనుల లక్ష్యాలను అధిగమించనందుకు జిల్లా కలెక్టర్, ఉపాధి పీడీ ముగ్గురు టీఏలు, ఏపీవోకు నోటీసులు జారీ చేశారని ఎంపీడీవో తెలిపారు. ఫారం పాండ్స్ పనుల్లో 50 శాతం కూడా సాధించకపోవటంతో నోటీసులు జారీ చేశారని తెలిపారు. టెక్నికల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న రవిప్రసాద్‌రెడ్డి 15 శాతం మాత్రమే పనులు చేయించినందుకు జిల్లా అధికారులు సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు. ఇప్పటికైనా టీఏ, ఎఫ్ఏలు ఇప్పటికైనా నిర్లక్ష్యం వహించకూడదని సూచించారు.

సమస్యలు పరిష్కరించాలి: విద్యార్థి సంఘాలు



ధర్నా చేస్తున్న విద్యార్థి నాయకులు, విద్యార్థులు

ఆళ్లగడ్డ: ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ నాయకులు ధనుంజయుడు, రమాకాంత్, రఫి డిమాండ్ చేశారు. పట్టణంలోని పాఠశాలలను గురువారం మూసివేయించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను, సంక్షేమ హాస్టళ్లను మూసి వేతను ఆపివేయాలని, ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలను, స్కాలర్‌షిప్‌లను పెంచాలని డిమాండ్ చేశారు. మాతృభాషలో విద్యాబోధన కొనసాగించాలని, జీవో నంబర్ 14 రద్దు చేయాలని, ఏపీ సెల్ఫ్ ఫైనాన్స్ ఇండిపెండెంట్ స్కూల్‌యాక్ట్ రద్దు చేయాలని, ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను భర్తీ చేయాలని, విశ్వ విద్యాలయాలను అభివృద్ధి చేసి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని, కార్పొరేట్ విద్యా సంస్థల దోపిడీని అరికట్టాలని, సమగ్ర చట్టాన్ని తయారు చేయాలని, మధ్యాహ్న భోజనాన్ని కార్పొరేట్ సంస్థలకు ఇచ్చే ఆలోచన ఆపాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి రాజేష్, కార్యవర్గ సభ్యులు శ్రీనాథ్, ప్రవీణ్, శ్యామ్, మహేశ్వర్‌రెడ్డి, మణిశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాం'

శిరివెళ్ల: శిరివెళ్ల మేజర్ గ్రామ పంచాయతీలోని సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఈవోపీఆర్డీ శివమల్లేశ్వరప్ప, సర్పంచ్ రత్నమ్మ తెలిపారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామంలో సీజనల్ వ్యాధులు ప్రభలకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మంగళిపేటలో కొళాయి పైపు లైన్‌లను ఏర్పాటు చేసినప్పటికీ తాగునీరు అందటం లేదని కాలనీవాసులు వారి దృష్టికి తీసుకొచ్చారు. సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని సర్పంచ్ అన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచు అబ్దుల్ అజీస్, పంచాయతీ కార్యదర్శి మారుతీ ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

'నివేదికలు పంపాం'

చాగలమర్రి: రెండు నెలల క్రితం గాలి, వాన బీభత్సానికి విరిగి పడ్డ విద్యుత్ స్తంభాల స్థానాల్లో కొత్తవి ఏర్పాటు చేసేందుకు జిల్లా అధికారులకు నివేదికలు పంపించామని ఏఈ మద్దిలేటి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ బడ్జెట్ లోటు ఉండటం వల్ల విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగలు మంజూరు కావటం లేదని అన్నారు. రైతులకు విద్యుత్ కనెక్షన్ ఇచ్చేందుకు కూడా స్తంభాలు లేక పోవటంతో పనులు చేయలేక పోతున్నామన్నారు. ఉన్నతాధికారులు స్పందించి విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగలు మంజూరు చేస్తే వెంటనే ఏర్పాటు చేస్తామన్నారు.

ఎనిమిది మందిపై బైండోవర్ కేసు

రుద్రవరం: ఆలమూరు గ్రామానికి చెందిన నలుగురిపై, శ్రీరంగాపురానికి చెందిన నలుగురిపై బైండోవర్ కేసు నమోదు చేసినట్లు గురువారం ఏఎస్ఐ రామయ్య తెలిపారు. ఆలమూరు గ్రామానికి చెందిన చెన్నంశెట్టి చక్రధర్, చెన్నంశెట్టి నరేష్, పిల్లి లక్ష్మీనారాయణ, పిల్లి చంద్రపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వీరు ఇంటి స్థలం విషయంలో గొడవపడుతుండగా ముందస్తు జాగ్రత్తగా బైండోవర్ కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ తెలిపారు. గ్రామంలో శాంతిభద్రతలకు భంగం కలిగిస్తున్నారని ముందు జాగ్రత్త చర్యగా శ్రీరంగాపురానికి చెందిన నలుగురిపై బైండోవర్ కేసు నమోదు చేశామని అన్నారు. వీరిలో పార్శ మల్లేశ్వరుడు, పార్శ శంకర్, పార్శ ఈశ్వరయ్య, పార్శ జగదీష్ ఉన్నారని తెలిపారు.

వర్షం కోసం దస్తగిరిస్వామికి పూజలు

చాగలమర్రి: మండలంలోని నేలంపాడు గ్రామంలో వర్షం కోసం గ్రామస్థులు గురువారం దస్తగిరి స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వరుణ దేవుడు కరుణించాలంటూ జెండాలను వీధుల గుండా మేళతాళాల మధ్య ఊరేగించారు. అనంతరం దస్తగిరిస్వామి దర్గా వద్ద జెండాలను కొలువుదీర్చి ప్రత్యేక ఫాతెహాలు చదివించారు. వరుణుడు కరుణించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం

చాగలమర్రి: మండలంలోని కేపీ తండాకు చెందిన శారదబాయి అనే గిరిజన మహిళ కనిపించటం లేదని ఆమె భర్త నాగేంద్రనాయక్ ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ మోహన్‌రెడ్డి గురువారం తెలిపారు. మైదుకూరు మండలం గంజికుంట తండాకు చెందిన శారదబాయి కేపీ తండాకు చెందిన నాగేంద్రనాయక్‌తో నాలుగు నెలల క్రితం వివాహమైందని తెలిపారు. జూలై 31న ఆసుపత్రికి వెళ్లివస్తానని శారదబాయి చెప్పి వెళ్లిందని, అయితే అప్పటి నుంచి కనిపించడం లేదని భర్త ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. అదృశ్యం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థులు



విద్యార్థులతో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు

రుద్రవరం: జిల్లా స్పోర్ట్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో 9వ తేదీన నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో ఆదర్శ పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ ఇస్మాయిల్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు ఆ విద్యార్థులను అభినందించారు. జె.చందు అండర్-14 విభాగంలో లాంగ్‌జంప్, 100 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం, ఎం.ప్రవీణ్‌కుమార్ అండర్-16 విభాగంలో జావ్లింగ్‌త్రో, షాట్‌పుట్‌లో జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం, ఎస్. తేజశ్విని షాట్‌పుట్‌లో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారని ప్రిన్సిపాల్ తెలిపారు. కార్యక్రమంలో పీడీ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డలో..

పట్టణంలోని అనంత డిగ్రీ కళాశాల విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ కనబరిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ రామసుబ్బారెడ్డి గురువారం తెలిపారు. అండర్-14, 16, 18, 20 జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీల్లో (డిస్కస్‌త్రో, జావిలిన్, షాట్‌పుట్‌లలో) నరసింహ, చెన్నయ్య మొదటి, రెండు స్థానాలలో నిలిచారని తెలిపారు. ఈ సందర్భంగా అభినందన కార్యక్రమం నిర్వహించారు.

'ఎమ్మార్ వ్యాక్సిన్‌తో వ్యాధులు దూరం'

ఆళ్లగడ్డ: ఎమ్మార్ టీకాలతో రుబెల్లా, తట్టు తదితర వ్యాధులు దూరమవుతాయని వైద్యాధికారిణి సుజాత అన్నారు. పట్టణంలోని ఇండియన్ గ్లోబల్ పాఠశాలలో గురువారం ఎమ్మార్ వ్యాక్సిన్‌ను విద్యార్థులకు వేశారు. ఆమె మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 ఏళ్ల లోపు పిల్లలకు వ్యాక్సిన్ వేయించాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చాగలమర్రిలో..

ఎమ్మార్‌టీకా పిల్లలకు వరమని గిరిజన పాఠశాల హెచ్‌ఎం జైలాబ్దిన్ అన్నారు. ఓజీ తండాలోని గిరిజన విద్యార్థులకు వైద్య సిబ్బంది బాబయ్య, రమణమ్మ గురువారం టీకాలు వేశారు. సెప్టెంబర్ 8వ తేదీ వరకు ఈ టీకాలు వేస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
13
ఆళ్లగడ్డ
కర్నూలు । శుక్రవారం 11 ఆగస్టు 2017
ఆళ్లగడ్డ । రుద్రవరం । చాగలమర్రి । శిరివెళ్ల । ఉయ్యాలవాడ । దొర్నిపాడు

షిరిడీ సాయిబాబాకు పూజలు

రుద్రవరం: మండలంలోని చందలూరు గ్రామంలో గురువారం షిరిడీ సాయిబాబాకు ప్రత్యేక పూజలు చేశారు. కొలిచిన వారికి కొంగుబంగారంగా నిలిచి వరాలు అందిస్తారని భక్తులు నమ్మకాన్ని వ్యక్తం చేశారు. షిరిడిసాయిబాబాకు పూజలు చేయటం వల్ల సుఖ సంతోషాలు కలుగుతాయన్నారు. ఈ సందర్భంగా భక్తులు షిరిడీ సాయిబాబాకు నైవేద్యం సమర్పించారు. అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు.

పేదలపై భారం తగదు

చాగలమర్రి: గ్యాస్ సబ్సిడీ ఎత్తివేసి భారం మోపడం తగదని పొదుపు మహిళా సంఘం అధ్యక్షురాలు అమిరున్నీసాబేగం అన్నారు. గురువారం ఆమె మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీ ధరకు గ్యాస్‌ను అందిస్తామని చెప్పి సబ్సిడీని తొలగించటం ఏంటని ప్రశ్నించారు. ప్రభుత్వం గ్యాస్ సబ్సిడీని కొనసాగించి పేదలపై భారం మోపకుండా చూడాలని ఆమె కోరారు. ఇలా గ్యాస్ ధరలు పెంచితే పొగరహిత సమాజం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. మహిళలు తీవ్ర ఇబ్బందులు పడక తప్పదని ఆవేదన వ్యక్తం చేశారు. సబ్సిడీ ఎత్తివేతపై పునరాలోచించాలని ఆమె సూచించారు.


నీటి సమస్య పరిష్కారానికి చర్యలు

● ఏఈ సిద్ధారెడ్డి

చాగలమర్రి: మండలంలోని డి.వనిపెంట చెంచుగూడెం, నేలంపాడు మజరా గ్రామం ఆవుల పల్లెలో నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సిద్ధారెడ్డి తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ ప్రతి మండలానికి 2 గ్రామాల్లో వంద శాతం కొళాయిలు ఉండాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. అందులో భాగంగా చెంచుగూడెం, ఆవుల పల్లె గ్రామాలను ఎంపిక చేశామని ఆయన తెలిపారు. ఈ గ్రామాలలో వంద శాతం కొళాయిల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆయా గ్రామాలలో కొళాయిలు నిర్మించేందుకు పనులు వేగవంతం చేస్తున్నామని తెలిపారు. దీంతో త్వరలోనే నీటి కష్టాలు తీరుతాయన్నారు.

వరి సాగు ప్రశ్నార్థకమే

● ఒట్టిపోయిన కుందూనది
● సాగుకు మించి పోతున్న సమయం
● ఆందోళనలో రైతులు


ఒట్టిపోయిన కుందూ నది


వరినారు

ఉయ్యాలవాడ: మండలంలో ప్రధాన పంట వరి. ప్రతి ఏడాది మండలంలోని రైతులు ఖరీఫ్ సీజన్‌లో 850 హెక్టార్లలో వరి సాగు చేసేవారు. ప్రస్తుతం నెలకొన్న వర్షాభావ పరిస్థితుల వల్ల కుందూనదిలో నీరు లేక ఎండిపోయింది. వర్షాలు కురిసి కుందూకు నీళ్లు వస్తాయన్న ఉద్దేశంతో మండలంలోని రైతులు నారుమళ్లు వేసుకున్నారు. నారుమళ్లు వేసుకొని 45 రోజులు గడుస్తున్నా వర్షాలు లేక, కుందూకు నీరు రాక పోవటంతో వరి సాగు చేయటంలో రైతులు సందిగ్ధంలో ఉన్నారు. వరి నారు పోసిన 30 రోజుల నుంచి 45 రోజుల మధ్యలో వరి నాట్లు నాటాల్సి ఉంది. కుందూనదిలో నీళ్లు లేక పోవటంతో రైతులు వరి నాట్లు వేయటానికి వీలు లేకుండా పోయింది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆరుతడి పంటలైన మొక్కజొన్న, కంది, పెసర సాగు చేయటానికి ఇప్పటికే గడువు ముగిసింది. దీంతో రైతులు సందిగ్ధంలో ఉన్నారు. వర్షాలు కురిసి కుందూకు నీరు వచ్చినా వరి నారు గడువు ముగిశాక వరి సాగు చేస్తే దిగుబడి తక్కువగా వచ్చే ప్రమాదం ఉండటంతో రైతుల పరిస్థితి దయనీయంగా మారింది.

పదెకరాల్లో సాగు చేయడానికి నారు పోశాను



పదెకరాల్లో వరి సాగు చేయటానికి వరి నారు పోశాను. వరి నారు పోసి 45 రోజులు గడుస్తోంది. వరి నాటడానికి కుందూలో నీరు లేదు. వరి నారు పోసిన 30 రోజుల నుంచి 45 రోజుల మధ్యలో వరి నాట్లు వేయాలి. కుందూకు నీరు వచ్చిన తరువాత వరి సాగు చేస్తే దిగుబడి తగ్గే అవకాశం ఉంది. సాధారణంగా ఎకరాకు 40 నుంచి 45 బస్తాలు దిగుబడి వస్తుంది. నారు సమయం ముగిసిన తరువాత దిగుబడి తగ్గే ప్రమాదం ఉంది.

– శ్రీరాముడు, రూపనగుడి

రైతులకు అవగాహన కల్పిస్తున్నాం



ప్రస్తుతం నెలకొన్న వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రతి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాలను ఏర్పాటు చేసి వరి సాగుకు బదులు ఆరుతడి పంటలు వేసుకోవాలని రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. వరి నారు సాగు చేసిన 30 రోజుల నుంచి 45 రోజుల మధ్యలో వరి నాట్లు వేసుకోవాలి. వరి నాట్లకు సమయం ముగుస్తోంది. కుందూలో నీళ్లు లేవు. కుందూకు నీరు వదలాలన్న ప్రాజెక్టులలో నీళ్లు లేవు. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలని రైతులకు సూచించాం.

– సుధాకర్‌రెడ్డి, వ్యవసాయాధికారి, ఉయ్యాలవాడ

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

మెరుగైన వైద్యం అందిస్తున్నాం

రమణి, హోమియోపతి వైద్యురాలు



ఉయ్యాలవాడ: గ్రామీణ ప్రజలకు మెరుగైన హోమియోపతి వైద్యం అందిస్తున్నామని హోమియోపతి వైద్యురాలు రమణి అన్నారు. హోమియోపతి వైద్యం ద్వారా అన్ని రకాల జబ్బులను నయం చేస్తున్నామని అన్నారు. ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూలో ఆమె చెప్పిన మరిన్ని వివరాలు..

ప్ర: హోమియోపతి ద్వారా ఏఏ జబ్బులు నయమవుతాయి?

జ: హోమియోపతి ద్వారా మోకాళ్ల నొప్పులు, కిడ్నీలో రాళ్లు, షుగర్, చికెన్‌గున్యా తదితర వ్యాధులు నయమవుతాయి.

ప్ర: గ్రామాల్లో హోమియోపతి క్యాంపులు ఏర్పాటు చేస్తున్నారా?

జ: పెద్దయమ్మనూరు పీహెచ్‌సీ పరిధిలోని గ్రామాల్లో హోమియోపతి క్యాంపులు ఏర్పాటు చేస్తున్నాం.

ప్ర: ప్రజలకు అందుబాటులో ఉంటున్నారా?

జ: సమావేశాల సమయాల్లో తప్ప అన్ని వేళలా ప్రజలకు అందుబాటులో ఉంటున్నాం.

ప్ర: హోమియోపతి చికిత్స కోసం రోజుకు ఎంత మంది వస్తారు?

జ: ప్రతి రోజు 40 నుంచి 50 మంది వరకు వస్తారు.

ప్ర: హోమియోపతి మందులు అందుబాటులో ఉంటున్నాయా?

జ: ప్రభుత్వం నుంచి హోమియోపతి మందులు సరఫరా అవుతున్నాయి.

ప్ర: హోమియో పతి చికిత్సపై ప్రజలు ఆసక్తి చూపుతున్నారా?

జ: హోమియోపతి మందుల ద్వారా జబ్బులు నయం అవుతుండటంతో ప్రజలు ఆసక్తి చూపుతున్నారు.

ఘనంగా మహన్యాస రుద్రాభిషేకం


పూజలు చేస్తున్న మహిళలు

చాగలమర్రి: శ్రావణమాసం సందర్భంగా సాయినాథ మందిరంలో గురువారం సాయినాథుడికి మహన్యాస రుద్రాభిషేకం ఘనంగా నిర్వహించారు. మహిళలు పంచామృతాభిషేకం, పూలాభిషేకంతో ప్రత్యేక పూజలు చేశారు. సాయినాథ వ్రతం నిర్వహించి ప్రత్యేక హారతులు ఇచ్చారు. పల్లకిలో సాయినాథుడిని కొలువుదీర్చి ఊరేగించారు. అనంతరం వరుణ దేవుడు కరుణించాలంటూ ప్రత్యేక హారతులు ఇచ్చారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు జనార్దన, లక్ష్మీనారాయణ, నాగభూషణం, రఘురామ్, రమణ, సంజీవ, సుధాకర్‌రెడ్డి, నాగేశ్వరరావు, మహిళలు పాల్గొన్నారు.

పాఠశాలకు కంప్యూటర్ల అందజేత


కంప్యూటర్ల ప్రారంభం

ఉయ్యాలవాడ: మండల పరిధిలోని మాయలూరు ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థులు 5 కంప్యూటర్లు విరాళంగా ఇచ్చామని విశ్వభారతి పూర్వ విద్యార్థుల సేవా సమితి అధ్యక్షుడు జనపాల శివారెడ్డి తెలిపారు. పూర్వ విద్యార్థులైన కొర్రపాటి నాగేశ్వర్‌రెడ్డి, నాగేంద్రారెడ్డి, రాజేంద్రప్రసాదు, శంకర్, సుదర్శన్‌రెడ్డి ఈ కంప్యూటర్లు అందజేశారు. సాంకేతిక విద్యను ప్రోత్సహించటానికి పూర్వ విద్యార్థులు సొంత నిధులతో ఇన్‌స్ట్రక్టర్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు సాంకేతిక విద్య ఎంతో అవసరమన్నారు. పాఠశాలలో శుద్ధజలం అందించేందుకు మినీ మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తానని తుడుమలదిన్నె గ్రామానికి చెందిన, పాఠశాల పూర్వ విద్యార్థి తిమ్మిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పుల్లయ్య ఆచారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మన పట్టణంలో..

సినిమాలు

ప్రతాప్:	లై
భవాని:	నేనే రాజు నేనే మంత్రి
శ్రీరామ మినీ:	నక్షత్రం
ఏవీ:	దర్శకుడు
రామలక్ష్మి:	బహుబలి-2

మార్కెట్ ధరలు

కూరగాయలు	కిలో(రూ.లలో)
టమోట	40
వంకాయలు	60
బంగాళాదుంప	30
మట్టికాయలు	30
బీన్స్	40
కాకరకాయలు	30
క్యాలీఫ్లవర్	30
బెండకాయలు	30
క్యారెట్	30
క్యాబేజీ	30
ముల్లంగి	30
బీరకాయలు	40
దొండకాయలు	30
బీట్రూట్	40
పచ్చిమిర్చి	50
ఉల్లిగడ్డలు	40
చిక్కుడు కాయలు	40
అల్లం	85

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 2, 6

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పిల్లల విద్యా విషయాల్లో శుభపరిణామాలు సంభవం. విదేశీ ప్రయాణాల కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రియతముల నుంచి ముఖ్యమైన సమాచారం అందుకుంటారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): గృహరుణాలు మంజూరవుతాయి. సమావేశాలు, శుభకార్యాలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రుల కలయికతో ఇల్లు సందడిగా వుంటుంది. ఆర్థిక విషయాల్లో కుటుంబ సభ్యుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

మిథునరాశి: (మే21-జూన్21): ప్రభుత్వ ఉద్యోగులు, రాజకీయ రంగానికి చెందిన వారికి ముఖ్య సమాచారం అందుతుంది. ప్రముఖుల సహకారంతో విద్యా సంస్థల్లో ప్రవేశం అందుకుంటారు. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ప్రణాళిక లోపించడం వల్ల ఆర్థిక విషయాల్లో అంచనాలు తప్పుతాయి. విద్య, కళలు, న్యాయ, బోధన, రక్షణ రంగాల వారికి కొంత వరకు ఆర్థికంగా ప్రోత్సాహకరం. చర్చలు, ప్రయాణాలకు అను

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): ఆస్పత్రి ఖర్చులు అంచనాలు మించుతాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్, మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలపై దృష్టి సారిస్తారు. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. గతం నెమరవేసుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సమావేశాలు, వేడుకల్లో ప్రముఖులను కలుసుకుంటారు. శ్రీవారు, శ్రీమతితో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. ప్రత్యర్థులపై ఒక కన్నేసి ఉంచాలి. భాగస్వామి వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఆస్పత్రులు, హోటల్, కేటరింగ్ రంగాలకు చెందిన వారు ఆర్థిక విషయాల్లో నిదానం పాటించాలి. సహోద్యోగులతో ఆర్థిక విషయాలో చర్చకు వస్తాయి. వృత్తిపరమైన సమావేశాలు, శిక్షణా కార్యక్రమాల్లో పాల్గొంటారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి విద్యా కోర్సుల్లో చేరేందుకు పెద్దల సహకారం అందుకుంటారు. ఆర్థిక విషయాల్లో లక్ష్యాలు సాధిస్తారు. సృజనాత్మక ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. చిన్నారులు, ప్రియతముల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): కుటుంబ వ్యవహారాల్లో అంచనాలు తప్పే అవకాశం వుంది. బదిలీలు, మార్పుల కోసం చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కుటుంబ సభ్యుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. సమావేశాలు ఫలిస్తాయి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): విలువైన పత్రాలు అందుకుంటారు. నిధుల సర్దుబాటుకు సంబంధించిన చర్చలు, ప్రయాణాలు ఫలిస్తాయి.ఆర్థిక విషయాల్లో సోదరీసోదరుల సహకారం అందుకుంటారు. సన్నిహితుల ఆరోగ్యం కలవరపెడుతుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పందాలు, పోటీలు, స్పెక్యులేషన్లలో ఆచితూచి వ్యవహరించాలి. శ్రీవారు, శ్రీమతి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. బంధుమిత్రుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆస్పత్రులు, పరిశ్రమలు, వ్యవసాయ రంగాల వారు లక్ష్య సాధన కోసం అధికంగా శ్రమించాలి. ఆహార నియమాలు పాటిస్తారు. వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యసాధనపై దృష్టి కేంద్రీకరిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

నాలుగు రోజులు బ్యాంకులకు సెలవు

కర్నూలు(న్యూసిటీ): బ్యాంకులకు 12 నుంచి 15వ తేదీ వరకు సెలవులు. 12వ తేదీ రెండో శనివారం, 13న ఆదివారం, 14న సోమవారం శ్రీకృష్ణాష్టమి, 15న స్వాతంత్ర్యదినోత్సం సందర్భంగా బ్యాంకులు పనిచేయవు. గతంలో శ్రీకష్ణాష్టమి రోజున బ్యాంకులు పనిచేసేవి. అయితే రాష్ట్ర ప్రభుత్వం కృష్ణాష్టమి రోజును సెలవుదినంగా ప్రకటించింది. వరుస సెలవుల నేపథ్యంలో ఏటీఎంలలో ఎక్కువ డబ్బు ఉంచాలని ఖాతాదారులు కోరుతున్నారు.

ఆదర్శ హాస్టళ్ల ప్రారంభోత్సవం మరోసారి వాయిదా

ఆలూరు: ఆదర్శ హాస్టళ్ల ప్రారంభోత్సవం మరోసారి వాయిదా పడింది. హాస్టళ్లను 11వ తేదీ ప్రారంభించాలని తొలుత కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రిన్సిపాళ్లకు ఆదేశించారు. అయితే హాస్టల్ సిబ్బంది నియమించకపోవడం, విద్యార్థులకు అవసరమైన ప్లేట్లు, గ్లాసులు, బెడ్‌షీట్లు సమకూర్చడం పోవడంతో హాస్టళ్లను ప్రారంభించడం రెండు రోజుల్లో సాధ్యపడదని ప్రిన్సిపాళ్లు డీఈవో తహెరా సుల్తానాకు చెప్పారు. అలాగే నంద్యాల ఉప ఎన్నిక నేపథ్యంలో కోడ్ అమలులో ఉన్న విషయాన్ని డీఈవో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో హాస్టల్ ప్రారంభోత్సవం వాయిదా పడింది. వచ్చే నెల మొదటి వారంలో ప్రారంభించే అవకాశం ఉంది.

తాగునీటి కోసం బళ్లారికి కలెక్టర్, ఎస్ఈ

• ఎల్లెల్సీ నుంచా? కేసీ నుంచా?

కర్నూలు(అగ్రికల్చర్): కర్నూలు నగర ప్రజల తాగునీటి అవసరాలు తీర్చేందుకు తుంగభద్ర జలాశయం నుంచి రెండు టీఎంసీలు విడుదల చేయించుకునేందుకు కలెక్టర్ సత్యనారాయణ, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ చంద్రశేఖర్‌రావు శుక్రవారం బళ్లారి కలెక్టర్‌తో సమావేశమవుతున్నారు.

కేసీ కెనాల్ వాటా నుంచి ఇస్తే ప్రయోజనం

తుంగభద్ర జలాల్లో కేసీ కెనాల్ వాటాగా 27.7 టీఎంసీలు నిర్ణయించారు. ఎల్లెల్సీ వాటాగా 7.7 టీఎంసీలు వాడుకోవాలని నిర్ణయించారు. ఇందులో 10 టీఎంసీల నీటిని డ్యాం ద్వారా, 17 టీఎంసీలను నదీ ప్రవాహం ద్వారా వాడుకోవాలి. అనంతపురం జిల్లా అవసరాలకు డ్యాంలో ఉన్న 10 టీఎంసీలను ఏటా వాడుకుంటున్నారు. వాటికి బదులుగా 10 టీఎంసీలను శ్రీశైలం జలాశయం నుంచి కేసీ కెనాల్‌కు విడుదల చేస్తామని ప్రభుత్వం కర్నూలు, కడప ఆయకట్టు రైతులకు హామీ ఇచ్చింది. అయితే తుంగభద్ర డ్యాంకు సకాలంలో నీటి నిల్వ చేరుతున్నా శ్రీశైలం డ్యాంలో నీటి నిల్వ ఎంతకూ చేరడం లేదు. దీంతో ప్రభుత్వం శ్రీశైలం జలాశయం నుంచి కేసీ కెనాల్‌కు 10 టీఎంసీ నీరు విడుదల చేయలేక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని కేసీ కెనాల్ రైతులు, కర్నూలు, కడప జిల్లల ప్రజలు తుంగభద్ర డ్యాంలోని 10 టీఎంసీల నీటి వాటాను కేసీ కెనాల్‌కు విడుదల చేసి సాగు, తాగునీటి అవసరాలను ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారు. ప్రస్తుతం కర్నూలు నగర తాగునీటి అవసరాలకు డ్యాంలోని 10 టీఎంసీల వాటా నుంచి 2 టీఎంసీలు నది ద్వారా సుంకేసుల జలాశయానికి విడుదల చేయాలని ప్రజా ప్రతినిధులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జలవనరుల శాఖ మైనర్ ఇరిగేషన్ అధికారులు కూడా నది ద్వారానే టీబీ డ్యాంలో 10 టీఎంసీల వాటా నీటిలో 2 టీఎంసీలు విడుదల చేయాలని బోర్డు అధికారులకు ప్రతిపాదనలు పంపారు. అయితే డ్యాంలోని 10 టీఎంసీలు తమ అవసరాలకు ప్రభుత్వం కేటాయించినందున ఈ నీటి నుంచి కర్నూలుకు విడుదల చేసేందుకు ఒప్పుకోమని పక్క జిల్లా ప్రజాప్రతినిధులు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. దీంతో ప్రభుత్వం వారి వాదనలనే పరిగణలోకి తీసుకొన్నదని కర్నూలుకు ఎల్లెల్సీ వాటా నుంచి నీరు విడుదల చేసేందుకు ఆమోదం తెలిపిందని జలవనరుల ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. ఎల్లెల్సీ వాటా కింద టీబీ డ్యాంలో కేవలం 7.7 టీఎంసీలే ఉన్నాయి. ఈ నీటిని ప్రస్తుతం కర్నూలు నగరం తాగునీటి అవసరాలకు తీసుకెళ్తే తమ పరిస్థితి ఏమిటని ఆదోని, ఎమ్మిగనూరు, కోడుమూరు నియోజకవర్గాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం కలెక్టర్, ఎస్ఈ బళ్లారి కలెక్టర్‌తో నిర్వహించే సమావేశంలో నీటిని ఎల్లెల్సీ నుంచి ఇస్తారా? లేక కేసీ కెనాల్ ద్వారా ఇవ్వాలని నిర్ణయం తీసుకుంటారా? తేలనుంది.

కర్నూలు వ్యవసాయ మార్కెట్ ధరలు

సరుకు	వచ్చినది(క్వింటాళ్లు)	కనిష్ఠ ధర	గరిష్ఠ ధర
వేరుశనగ	44	2662	4630
ఉల్లి	2519	890	2800
కందులు	3	3550	3550
శనగలు	6	3650	5308

ఆదోని వ్యవసాయ మార్కెట్ ధరలు

పత్తి	328	3567	5560
వేరుశనగ	25	2020	4455
ఆముదం	12	3720	4015

శ్రీశైలం రిజర్వాయర్‌లో

841 అడుగులు ఉంటేనే: బొజ్జా

నంద్యాల టౌన్: శ్రీశైలం రిజర్వాయర్‌లో 841 అడుగులు నీరు ఉంటేనే పోతిరెడ్డిపాడు ద్వారా కేసీ కెనాల్‌కు నీరు వస్తుందని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథరామిరెడ్డి పేర్కొన్నారు. వీధి మలుపు కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దశరథరామిరెడ్డి మాట్లాడుతూ కేసీ కెనాల్‌కు సుంకేసుల నుంచి నీటిని పొందడంలో ఉన్న ఇబ్బందుల గురించి వివరించారు. గుండ్రేవుల రిజర్వాయర్ కట్టడానికి సానుకూలంగా సమగ్ర రిపోర్టు తయారైనా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. తుంగభద్ర డ్యాం నుంచి కేసీ కెనాల్‌కు నీటి వాటాగా 10 టీఎంసీలను అనంతపురం జిల్లాకు తరలించడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. రిజర్వాయర్‌లో 854 నుంచి 834 అడుగులకు తగ్గించిన విషయాన్ని వివరించారు. అంతరించి పోతున్న కేసీని పరిరక్షించడంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. సిద్దేశ్వరం అలుగు నిర్మాణానికి రాజకీయ పార్టీలు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కన్వీనర్ వైఎన్ రెడ్డి, సుబ్బయ్య, రాయుడు, తిరుపాల్‌యాదవ్, భాస్కర్‌రెడ్డి, రామచంద్రా రెడ్డి పాల్గొన్నారు.

బ్యాంకుల్లో ఖాళీలను భర్తీ చేయాలి

• స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద ఉద్యోగుల నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న బ్యాంకు ఉద్యోగులు

కర్నూలు(న్యూసిటీ): దేశవ్యాప్తంగా బ్యాంకుల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ కన్వీనర్ నాగరాజు డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని గురువారం యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ ఆధ్వర్యంలో ఉద్యోగులు భోజన విరామ సమయంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రూ. 8 లక్షల కోట్లు రికవరీకాని అప్పులు ఉన్నాయని, అప్పు ఎగవేతదారులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బ్యాంకు ఉద్యోగుల సమస్యల కోసం 22వ తేదీ దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చామని, అప్పటికీ సమస్యలను పరిష్కరించకపోతే సెప్టెంబర్ 15వతేదీ లక్ష మంది బ్యాంకు ఉద్యోగులతో చలో పార్లమెంటు కార్యక్రమాన్ని చేపడతా మన్నారు. అక్టోబర్, నవంబర్ మాసాల్లో రెండురోజుల పాటు సమ్మె ఉంటుందని, తేదీలను త్వరలో ప్రకటిస్తామ న్నారు. నిరసన కార్యక్రమంలో ఈఎఫ్‌బీ యూ కన్వీనర్ వెంకటేశ్వర్లు, ఎస్‌బీఈఅ నాయకులు విద్యాసాగర్, ఏఈబీసీసీ నాయ కులు రమణ, విశ్వనాథ్, గ్రామీణ బ్యాంకు అధికారుల నాయకులు జగదీశ్వరరెడ్డి, వివిధ బ్యాంకుల ఉద్యోగులు పాల్గొన్నారు.

హంద్రీ నీవా పంపుల ట్రయల్ రన్



ముచ్చుమర్రి ఎత్తిపోతల వద్ద ట్రయల్‌రన్ ద్వారా నీరు విడుదలవుతున్న దృశ్యం

పగిడ్యాల: ముచ్చుమర్రి ఎత్తిపోతల నుంచి హంద్రీ నీవాకు నీరు తరలించేందుకు రెండు పంపుల ద్వారా విడుదల చేసి గురువారం ట్రయల్ రన్ నిర్వహించారు. హంద్రీ నీవా ఎస్ఈ నారాయణస్వామి, డీఈ ఆదిశేషారెడ్డి ఎత్తిపోతల నుంచి ట్రయల్ రన్ చేశారు. ఆగస్టు 15నాటికి ఎత్తిపోతల నుంచి రెండు పంపుల ద్వారా హంద్రీ నీవాకు నీటిని విడుదల చేయాలని నీటిపారుదల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఇటీవల సంబంధిత శాఖ అధికారులకు ఆదేశించారు. ప్రాజెక్టులో నీరు లేనప్పటికీ పంపులను పరిశీలించేందుకు గాను ఎత్తిపోతల వద్ద నిల్వ ఉన్న ఊట నీటిని రెండు పంపుల ద్వారా ట్రయల్ రన్ చేశారు. రెండు పంపుల నుంచి 5నిమిషాల పాటు నీరు విడుదలైంది. ట్రయల్ రన్ విజయవంతం కావడంతో అధికారులు ఆనందం వ్యక్తం చేశారు. ఎత్తిపోతల వద్ద 12పంపుల్లో ఆరు పంపుల నిర్మాణం పూర్తి చేసి మోటార్లను అమర్చుతున్నారు. రెండు పంపుల మోటార్ల ఏర్పాటు పూర్తి కావడంతో ట్రయల్ రన్ ద్వారా నీరు విడుదల చేశారు.

కర్నూలు సినిమాగైడ్

ఆనంద్ సినీ కాంప్లెక్స్: నేనే రాజు నేనే మంత్రి, ఫిదా, గౌతమ్‌నంద, జయ జానకి నాయక, నక్షత్రం, **శ్రీరామ:** జయ జానకి నాయక, **రాజ్:** నేనే రాజు నేనే మంత్రి, **వెంకటేష్ కాంప్లెక్స్:** ఫిదా, నిన్నుకోరి, గౌతమ్‌నంద, **భరత్ కాంప్లెక్స్:** లై, వాసుకి, దర్శకుడు **విక్టరీ:** బాహుబలి 2



థాయ్‌లాండ్‌లోని చియాంగ్ మాయ్ పట్టణానికి సమీపంలో ఉన్న అడవుల్లో ఓ ఏనుగుల సంరక్షణ కేంద్రం ఉంది. దాని పేరు 'మేసా ఎలిఫెంట్ క్యాంప్'. అక్కడ చూస్తే.. ఓ వైపు ఏనుగులు.. ఫుట్‌బాల్‌తో బిజీగా ఆడుకుంటుంటాయి. ఇంకో వైపు గొప్ప కళాకారులకి మల్లే.. కాన్వాస్‌పై అందంగా బొమ్మలేస్తుంటాయి. మరోవైపు సందర్శకులను అంబారీపై కూర్చొపెట్టుకుని అరణ్య సోయగాల్ని చూపిస్తుంటాయి. జలకాలాడుతూ ఆనందించేవి కొన్నయితే.. భారీ దుంగలు మోస్తూ శ్రమించేవి ఇంకొన్ని.

ఎలిఫెంటాస్టిక్ ఆర్ట్

థాయ్‌లాండ్‌కు, ఏనుగులకు మధ్య ఎన్నో ఏళ్ల అనుబంధం! అందుకే థాయ్‌లాండ్ వాసులకు ఏనుగులంటే అమితమైన ప్రేమ. థాయ్‌లాండ్‌లో ఏనుగుల సంఖ్య కూడా ఎక్కువే. వాటి సంరక్షణ కోసం చియాంగ్ మాయ్‌లో 'మేసా ఎలిఫెంట్ క్యాంప్' అనే ఓ సంరక్షణ కేంద్రం ఉంది. అందులో ఏనుగుల బాగోగులు చూడటంతో పాటు, వాటికి రకరకాల విద్యలు నేర్పిస్తారు. మేసా క్యాంప్‌లోని ఏనుగులు ఫుట్‌బాల్ ఆడతాయి, రన్నింగ్ రేసులో పాల్గొంటాయి. ముఖ్యంగా అందంగా బొమ్మలేస్తాయి. సందర్శకులను ప్రేమతో ఆశీర్వదిస్తాయి.



ఒకప్పటితో పోల్చితే థాయ్‌లాండ్‌లో ఏనుగులు సంఖ్య చాలా తగ్గిపోయింది. వాటి సంఖ్యను పెంచాలనే ఉద్దేశంతోనే 'మేసా ఎలిఫెంట్ క్యాంప్' ప్రారంభమైంది. అంతేకాదు వయసు అయిపోయిన, గాయపడిన ఏనుగులకు రక్షణ కల్పించాలన్నది కూడా ఈ క్యాంప్ ఉద్దేశం. ఎన్నో స్వచ్ఛంద సంస్థలు ఈ సంరక్షణ కేంద్రానికి తమ వంతు సాయాన్ని అందిస్తున్నాయి. 'చూచార్ట్ కల్మపిజిత్' అనే పర్యావరణవేత్త 'మేసా ఎలిఫెంట్ క్యాంప్'ను స్థాపించాడు.



'మావటి' కోర్సు

సింహాలను కూడా భయపెట్టే ఏనుగులను.. చిన్న చిన్న సైగలతోనే కంట్రోల్ చేయడమంటే మాటలా? అది 'మావటి'కి మాత్రమే సాధ్యం. ఏనుగులను ఎలా అదుపులో పెట్టుకోవాలి? ఏనుగులకు ఏ వేళల్లో ఆహారం తినిపించాలి? ఎంత వరకు తినిపించాలి? వాటితో ఎలా కమ్యూనికేట్ కావాలి? ఏనుగులను ఎలా చూసుకోవాలి? మొదలైన ఎన్నో అంశాలు తెలుసుకోవాలంటే 'మేసా క్యాంప్'లో నేర్పించే 'బేసిక్ మాహౌట్ కోర్సు'లో చేరాల్సిందే.

- మేసా క్యాంప్‌లో ఉండే దాదాపు ఓ పది ఏనుగులు బొమ్మలు వేయడంలో మంచి పట్టు సాధించాయి. కాన్వాసులపై అవి చకచకా బొమ్మలు గీసేస్తుంటాయ్.
- కళాకారులు వాటికి బొమ్మలు వేయడంతో శిక్షణ ఇస్తారు. వారి సూచనల ఆధారంగా కాన్వాసులపై అందమైన బొమ్మలు వేస్తుంటాయి. కొన్ని ఏనుగులు రంగుల్ని తొండంలో నింపుకుని కాన్వాస్‌పై చిమ్మేస్తాయి. అంతే ఓ 'ఆర్ట్' రెడీ అయిపోతుంది.
- అవి వేసిన చిత్రాలు దాదాపు 17 వేలు మొదలుకొని లక్ష రూపాయల వరకు ధర పలుకుతున్నాయి.
- ఏనుగులు వేసిన చిత్రాలతో అక్కడ 'ద ఎలిఫెంట్ ఆర్ట్ గ్యాలరీ'ని ఏర్పాటు చేశారు. దేశ, విదేశీ సందర్శకులను ఇవి ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. సందర్శకులు వారికి నచ్చిన పెయింటింగ్‌లు వీటితో వేయించుకునే సదుపాయం కూడా ఉంది.
- పెయింటింగ్స్ అమ్మగా వచ్చిన డబ్బులను, ఏనుగుల సంరక్షణ కోసమే వినియోగిస్తారు.
- ప్రకృతి సిద్ధమైన రంగులను ఉపయోగిస్తారు.
- ఏనుగులకు సౌకర్యవంతంగా ఉండే బ్రష్‌లను ప్రత్యేకంగా తయారు చేశారు.
- తొమ్మిది సంవత్సరాల క్రితం చైనాకు చెందిన కళాకారుడు మొదటగా వీటికి శిక్షణ ఇచ్చారు.

జంతర్‌మంతర్

1. శఆయం ▸ ....
2. రుబవు ▸ ....
3. రువుత ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. BWLO ▸ ....
2. HROE ▸ ....
3. SWET ▸ ....

రంగులు వేయండి



మీకు తెలుసా?

ప్రపంచవ్యాప్తంగా ఎవరి ఫేస్‌బుక్ అకౌంట్ అయినా బ్లాక్ చేయచ్చు... కానీ మార్క్ జుకర్ బర్గ్ ఖాతా మాత్రం ఎవరూ బ్లాక్ చేయలేరు. కావాలంటే ప్రయత్నించి చూడండి.




ఔనా!

మన కనురెప్పలు కంటిగుడ్డుపై సులువుగా కదలాడేందుకు రోజూ కనీసం 5 నుంచి 10 ఔన్సుల ప్రత్యేకమైన ద్రవం ఉత్పత్తి అవుతుంది.



దారి కనుక్కోండి



నవ్వుల్ నవ్వుల్



యాచకుడు : అమ్మా! కాస్త అన్నం ఉంటే పెట్టండి తల్లీ!
అక్షిత : వంట పూర్తి కాలేదు. తరువాత రా!
యాచకుడు : తల్లీ! నా మొబైల్ నెంబర్ నోట్ చేసుకో! వంట పూర్తి కాగానే ఒక్క మిస్డ్ కాల్ ఇవ్వమ్మా! క్షణాల్లో వచ్చేస్తాను.
అక్షిత : !!!!!!!!!!!!!!

పదాలు గుర్తించండి



Peter Pan
Captain Hook
Never Land
Shadow
Fairy
Tinkerbell
Flying
Magic

L	Y	N	Y	L	G	H	R	T	V	Z
J	U	U	K	Q	N	Q	T	I	P	Z
C	W	V	O	W	I	H	D	N	J	R
K	A	O	F	A	Y	H	J	K	H	Z
X	W	P	D	Q	L	N	U	E	Y	O
W	A	W	T	A	F	J	Y	R	V	L
C	U	D	K	A	H	R	T	B	N	M
J	D	M	O	J	I	S	Q	E	R	D
S	T	E	M	A	G	N	V	L	M	D
H	V	W	F	V	X	E	H	L	I	W
M	A	G	I	C	R	T	U	O	X	M
A	Q	N	K	L	D	D	U	M	O	Q
O	U	N	A	P	R	E	T	E	P	K
V	N	N	E	O	B	K	C	M	P	G
L	D	A	M	H	O	X	F	E	T	E

చుక్కలు కలపండి



జవాబులు

చెప్పగలరా? : పగలు జంతర్‌మంతర్ : 1. ఆశయం 2. బరువు 3. తరువు జంబ్లింగ్ వర్డ్స్ : 1. BLOW 2. HERO 3. WEST

మహారథంపై.. రాఘవేంద్రుడి వైభవం

- అశేష భక్తజనం మధ్య ఊరేగిన ప్రహ్లాదరాయలు
- కన్నుల పండువగా వసంతోత్సవం
- ఆకట్టుకున్న యువతీ యువకుల నృత్యాలు


భక్తులను ఆశీర్వదిస్తున్న పీఠాధిపతి


ఉత్సవాల్లో పాల్గొన్న అప్త కార్యదర్శి సుయమీంద్రాచార్, మఠం అధికారులు

మంత్రాలయం: రాఘవేంద్రస్వామి 346 సప్త రాత్రోత్సవాలను పురస్కరించుకుని అశేష భక్తజనం మధ్య రాఘవేంద్రుడి రథోత్సవం వైభవంగా సాగింది. ఉత్సవ మూర్తులైన ప్రహ్లాదరాయలను వివిధ రకాల పుష్పాలతో ఆలంకరించి సంస్కృత వేద పాఠశాల వద్దకు తీసుకెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పీఠాధిపతి సుభుదేంద్రతీర్థులు బృందావనానికి ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులకు, ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి, టీడీపీ ఇన్‌చార్జి తిక్కారెడ్డికి రంగులు చల్లి వసంతోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తులను మహారథంపై అధిష్ఠించారు. హరిసర్వోత్తమ వాయి జీవోత్తమ అంటూ రాఘవుడి రథాన్ని ముందుకు కదిలించారు. ఉత్సవం మహాద్వారం మీదుగా రాఘవేంద్ర సర్కిల్ వరకు, అక్కడి నుంచి మఠం వరకు సాగింది. ఊరేగింపులో యువతీ యువకుల నృత్యాలు, విన్యాసాలు, కేరళ వాయిద్యాలు, భజన మండలి


ఆలంకరణలో ప్రహ్లాద రాయలు

భక్తిగీతాలాపనలు, చిన్నారుల కోలాటాలు, హరిదాసుల చెక్కభజనలు ఆకట్టుకున్నాయి. యోగీంద్ర కళా మండపంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చెన్నైకి చెందిన విద్వాన్ వీవీ ప్రసన్నచే పిల్లం గ్రోవి మృదంగం, హుబ్లీకి చెందిన కృష్ణందర్ వాడేకర్‌చే భక్తిగీతాలాపాన, బెంగళూరుకు చెందిన నాదతరంగణి వారి బృందంచే తాళవాయిద్య భరతనాట్యం నిర్వహించారు. కార్యక్రమంలో పండిత కేసరి రాజాఎస్ గిరిరాచార్, అప్త కార్యదర్శి సుయమీంద్రాచార్, మేనేజరు శ్రీనివాసరావు, ధార్మి అధికారి శ్రీపతి ఆచార్, అసిస్టెంట్ మేనేజరు ఐపీ నరసిం హమూర్తి, ద్వారపాలక ఆనంతస్వామి, వాదిరాజాచార్, గౌతమ్ ఆచార్, వ్యాసారాజాచార్, బెంగుళూరు ఎమ్మెల్యే బసవరాజుతోపాటు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

భక్తుల చెంతకే రాఘవేంద్రుడు: పీఠాధిపతి

రాఘవేంద్రస్వామి ఆశీర్వదించేందుకు భక్తుల వద్దకే వచ్చారని మఠం పీఠాధిపతి శ్రీసుభుదేంద్ర తీర్థులు అన్నారు. భక్తులకు ఆయన సందేశాన్ని ఇచ్చారు. తుంగభద్ర నదిలో నీళ్ల లేకపోయినా రాఘవుడి చెంతకు భక్తులు తరలి వచ్చారన్నారు. సకాలంలో వర్షాలు కురిసి కరువు లేకుండా అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆశీర్వదించారు.

నేడు సుజ్ఞానేంద్రతీర్థుల అరాధన

సుజ్ఞానేంద్ర తీర్థుల ఆరాధనోత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించనున్నారు. ఉత్సవమూర్తులైన ప్రహ్లాదరాయులను ఆశేష భక్తుల నడుమ ఊరేగనున్నారు.




మఠంలో కేరళవాయిద్యం వాయిస్తున్న కళాకారులు, మహారథోత్సవం వద్ద ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, తిక్కారెడ్డి, మహిళా మండలి వారి నృత్యాలు

రేపు పంటల దేవుడి వేడుక

తిలకించేందుకు వేలాది మంది భక్తులు రాక

దేవనకొండ: గన్నేరపూల దండలతో పంటల భవిష్యత్తును తెలియజేసే వేడుక శనివారం జరగనుంది. ఇది కొన్ని వందల సంవత్సరాల ఆచారం. ఇప్పటికీ పంటల భవితవ్యం తెలుసుకోడానికి ఈ వేడుక జరుపుతారు. దేవనకొండ మండలంలోని నల్లచెలిమల గ్రామంలో ప్రతి ఏడాది శ్రావణ మాసం మూడో శనివారం ఈ వేడుక జరుపుతారు. ఈనెల 12వతేదీ పంటల దేవుడు లక్ష్మీనరసింహస్వామి పంటల మహోత్సవం అంగరంగ వైభవంగా జరుగనుంది. ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేస్తారు. అనంతరం స్వామివారి దేవాలయం నుంచి అశ్వం ముందు నడవగా వెనుక పల్లకిలో లక్ష్మీనరసింహస్వామివారి విగ్రహాలను ఆలయానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న దొన వద్దకు ఊరేగింపుగా తీసుకెళ్తారు. అక్కడ ఆలయ అర్చకులు స్నానం చేసి స్వామివారికి పూజలు చేస్తారు. తెల్లగన్నేరు పూల దండలు మూడు పళ్లెంలో ఉంచుకుని కొండ చరియల దగ్గర స్వామివారిని జపిస్తుండగా పూల దండలు ఒకదాని వెంట ఒకటి చరియలోకి వెళ్తాయి. అనంతరం దండలు పరిసర ప్రాంతాల్లో కిందకు వస్తాయి. ఒక్కో దండను ఒక్కో సీజన్ పంటలకు గుర్తుగా పరిగణిస్తారు. దండలన్నీ వాడిపోకుండా తిరిగి వస్తే ఆ ఏడాది పంటలకు అనుకూలంగా ఉన్నట్లు భావిస్తారు. మొదటి దండ నలిగితే ఖరీఫ్ పంటలకు నష్టమని, రెండో దండ నలిగితే మాగీ పంటలకు నష్టమని, మూడో దండ నలిగితే రబీ పంటలకు నష్టమని భావిస్తారు. ఈ ఉత్సవాలు సాయంత్రం నుంచి రాత్రి 10గంటలకు జరుగనున్నాయి. దీనిని తిలకించేందుకు మండలం నుండే కాక ఇతర ప్రాంతాల నుంచి కూడా వేలాదిమంది భక్తులు తరలివస్తారు.


పూజలు అందుకుంటున్న లక్ష్మీనరసింహస్వామి

తుంగభద్రకు వరద నీరు

కౌతాళం: కర్ణాటక ఎగువ ప్రాంతాల్లో వర్షాలు కురవడంతో జిల్లా సరిహద్దులో తుంగభద్ర నదికి గురువారం వదర నీళ్లు చేరాయి. దీంతో ఒట్టిపోనియన నదికి కళ వచ్చింది. నాలుగైదు రోజులుగా కర్ణాటకలో వర్షాలు కురుస్తున్నాయి. కర్ణాటకలోని పోతనాల్ ప్రాంతం నుంచి వరద నీరు మేళిగనూరు వద్ద నదిలోకి చేరాయి. దీంతో నదితీర గ్రామాల్లో కొంతవరకు తాగునీటి సమస్య తీరనుంది. నదిపై ఆధారపడి ఏర్పాటు చేసిన రక్షిత మంచినీటి పథకాలతో తాగునీటిని అందిస్తామని అధికారులు తెలిపారు. తీరంలో సాగు చేసిన పంటలకు సైతం ఈ నీరు మేలు చేస్తుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


నదిలో చేరిన వరద నీరు

జీడీపీకి జలకళ


జీడీపీకి చేరిన వర్షపు నీరు

గోనెగండ్ల: గాజులదిన్నె ప్రాజెక్టుకు వరద నీరు వచ్చి చేరింది. రెండు రోజులుగా అడపాదడపా కురుస్తున్న వర్షాలతో ప్రాజెక్టులోకి నీటి రాక మొదలైందని ఇరిగేషన్ అధికారులు తెలిపారు. పది రోజుల క్రితం తుంగభద్ర దిగువ కాలువ నుంచి రోజుకు 97 క్యూసెక్కుల ప్రకారం జీడీపీకి నీటిని విడుదల చేశారు. ప్రస్తుతం ప్రాజెక్టులో 39 ఎంసీఎఫ్‌టీల నీరు ఉన్నట్లు అధికారులు తెలిపారు. గత ఏడాది ఈ సమయానికి 2.50 టీఎంసీల నీరు వచ్చి చేరింది. ఈ ఏడాది కేవలం 39 ఎంసీఎఫ్‌టీల నీరు మాత్రమే ఉంది. దీంతో రబీలో ఆయకట్టు రైతులకు సాగునీరు అందుతుందా.. లేదా అనే అనుమానం వ్యక్తమవుతోంది.

వీధి కుక్కలకు కు.ని ఆపరేషన్లు: మున్సిపల్ కమిషనర్

ఆదోని టౌన్: పట్టణంలో వీధి కుక్కల బెడద ఎక్కువ కావడంతో మున్సిపల్ అధికారులు నివారణ చర్యలను ప్రారంభించారు. గురువారం బుడ్డేకల్లు, మేదర్‌మసీదు ప్రాంతాలలో 35 కుక్కలను నిర్బంధించారు. వీటిని కర్నూలుకు పంపి సంతానోత్పత్తి కాకుండా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయిస్తామని మున్సిపల్ కమిషనర్ రామలింగేశ్వర్ తెలిపారు. అనంతరం నిర్బంధించిన వీధి కుక్కలకు జియో ట్యాగింగ్ జరిపి ఆయా ప్రాంతాల్లో తిరిగి వదిలేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ సంజీవరాయుడు, సిబ్బంది హమీద్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు కృషి

ఏఎస్‌డబ్ల్యూవో జాకీర్‌హుసేన్



ఆలూరు రూరల్: సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో పదో తరగతిలో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తామని ఏఎస్‌డబ్ల్యూవో జాకీర్‌హుసేన్ అన్నారు.

ప్ర: నియోజకవర్గంలో ఎన్ని సాంఘిక సంక్షేమ హాస్టళ్లు ఉన్నాయి?

జ: నియోజకవర్గంలో సాంఘిక సంక్షేమ బాలికల హాస్టళ్లు 4, బాలుర హాస్టళ్లు 4 ఉన్నాయి.

ప్ర: హాస్టళ్లలో ఎంత మంది విద్యార్థులు ఉంటున్నారు?

జ: 1400మంది విద్యార్థులు ఉన్నారు.

ప్ర: విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు అందించారా?

జ: హాస్టళ్ల విద్యార్థులకు ఇప్పటికే నోటు పుస్తకాలు, దుస్తులు అందజేశాం.

ప్ర: విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు ఇస్తున్నారా?

జ: విద్యార్థులకు సక్రమంగా కాస్మోటిక్ చార్జీలు అందిస్తున్నాం. 8 నుంచి 10వ తరగతి విద్యార్థినులకు రూ.75, అలాగే 5, 6, 7వ తరగతి విద్యార్థినులకు రూ.55, బాలురకు రూ.62 ఇస్తున్నాం.

చినుకుపడితే చిత్తడే..

బురదమయంగా వీధులు - రోగాలబారిన గ్రామస్థులు



కోయనగర్‌లో నిల్వ ఉన్న వర్షపు నీరు



బురదమయంగా ఆదోని-బళ్లారి రోడ్డు

ఆలూరు రూరల్: చినుకుపడితే వీధులు బురదమయంగా మారుతున్నాయి. సీసీ రోడ్లు, డ్రైనేజీలు లేకపోవడంతో వర్షపు నీరు రహదారులపైన నిల్వ ఉంటుంది. కొన్ని చోట్ల సీసీ రోడ్లు ఉన్నా డ్రైనేజీలు లేవు. ఆలూరు పట్టణంలోని కోయనగర్, ఆదోని ప్రధాన రహదారిలో వర్షం వస్తే నీరు రోడ్డుపై నిల్వ ఉంటోంది. వర్షపు నీరు పోయేందుకు అవకాశం లేకపోవడంతో సీసీ రోడ్లు దెబ్బతింటున్నాయి. మరో వైపు వర్షపు నీరు నిల్వ ఉండడం వల్ల దోమల బెడద ఎక్కువ కావడంతో ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారు. మండలంలోని అరికెర, ముద్దనగేరి, పెద్దహోతూరు, హుళేబీడు, అంగస్కల్, కురుకుంద, హత్తిబెళగల్, తుంబళబీడు తదితర గ్రామాల్లో సీసీ రోడ్లు లేక వీధులన్నీ బురద మయంగా మారాయి. దీంతో చిన్నారులు, వృద్ధులు, ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. దోమల బెడద ఎక్కువ కాకుండా అధికారులు దోమల మందు పిచికారీ చేయాలని ప్రజలు కోరుతున్నారు. మరోవైపు రోడ్లపై వర్షపు నీరు నిల్వ లేకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

దోమల బెడద ఎక్కువయ్యాయి



మా కాలనీలో వర్షపు నీరు నిల్వ ఉండడం వల్ల దోమల బెడద ఎక్కువైంది. దీంతో అనారోగ్యాలకు గురవుతున్నాం. వర్షపు నీరు నిల్వ లేకుండా అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలి.

- ఈరన్న, కోయనగర్, ఆలూరు

రహదారులు బురదమయంగా మారాయి



చినుకుపడితే చాలు మా గ్రామ వీధులన్నీ బురదమయంగా మారుతున్నాయి. వీధుల్లో తిరగాలంటే ఇబ్బందులు పడాల్సిందే. వర్షపు నీరు నిల్వ లేకుండా అధికారులు సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేపట్టాలి.

- ఆనంద్, అరికెర

'రైతు సంక్షేమమే బీజేపీ ధ్యేయం'

ఆదోని టౌన్: రైతు సంక్షేమమే బీజేపీ ధ్యేయమని ఆ పార్టీ కర్నూలు జిల్లా విస్తారక్ వెంకట శివనారాయణ అన్నారు. గురువారం మండలంలోని ఆరేకల్లు, పెద్దపెండేకల్లు గ్రామాలలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రధాని మోదీ రైతుల కోసం ఫసల్‌బీమా యోజన, కృషిసంచాయ్ యోజన, గ్రామ సంసద్ యోజన, పండిట్ దీన్‌దయాల్ విద్యుదీకరణ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. పథకాలను రైతులు సద్వినియోగం చేసుకుంటేనే ప్రభుత్వ ఆశయం నెరవేరుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మహాలింగప్ప, నగర అధ్యక్షుడు కునిగిరి నాగరాజు, నగర ప్రధాన కార్యదర్శి ఆధూరి విజయకృష్ణ, నాయకులు మల్లికార్జున, కొల్లప్ప, అనుగుప్త పాల్గొన్నారు.

22వేల హెక్టార్లలో ఈక్రాప్ బుకింగ్: ఏవో

ఆదోని(అగ్రికల్చర్): మండలంలోని వివిధ గ్రామాల్లో రైతులు సాగు చేసిన పంటలు 22వేల హెక్టార్లలో ఈ క్రాప్ బుకింగ్ చేసినట్లు ఏవో పాపిరెడ్డి తెలిపారు. గురువారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ 39,287 హెక్టార్లకు గాను వర్షాభావ పరిస్థితులవల 29,150 హెక్టార్లలో వివిధ పంటలు సాగయ్యాయన్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు బెట్టకు వచ్చిన పంటలకు ఊపిరినిచ్చాయని తెలిపారు. మండలంలో 10.6 మి.మీ వర్షపాతం నమోదైందని తెలిపారు. గ్రామాల్లో ఎంపీఈవోలు ఈక్రాప్ బుకింగ్ పనుల్లో ఉన్నారన్నారు. ఈ వారం లోపు పూర్తి స్థాయిలో ఏఏ పంటలు ఎంత విస్తీర్ణంలో సాగైందో గుర్తించి జేడీఏ కార్యాలయానికి నివేదిక పంపిస్తామని తెలిపారు.

ముగిసిన రాఘవేంద్రుడి ఆరాధనోత్సవాలు



ప్రహ్లాదరాయలకు పల్లకీ సేవ నిర్వహిస్తున్న భక్తులు

ఆదోని టౌన్: స్థానిక మంగరాయ దేవాలయంలో మంత్రాలయం రాఘవేంద్రస్వామి 346వ ఆరాధన ఉత్సవాలు గురువారం వైభవంగా ముగిశాయి. ఉదయం బృందావనానికి, ఉత్సవ విగ్రహానికి పండితులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. కుంకుమార్చన, పుష్పాభిషేకం, క్షీరాభిషేకం, తులసీ ఆకుల అభిషేకంలను పండితులు నిర్వహించారు. అనంతరం ప్రహ్లాదరాయలను మంగరాయ కాలనీ వీధులలో పల్లకీపై ఊరేగించారు. భక్తులు టెంకాయలు సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో అర్చకులు గురురాజారావు, దేవాలయ మేనేజర్ రవిప్రకాష్, దేశాయి చక్రవర్తి, ప్రవీణ్‌కుమార్, ఎస్.బి.గిరి, నకాతి రాఘవేంద్రరావు పాల్గొన్నారు.

ధ్వజస్తంభ, విగ్రహ ప్రతిష్ఠ పూజలు ప్రారంభం



విగ్రహాలను ఊరేగిస్తున్న గ్రామస్థులు

ఆస్పరి: మండలంలోని చిరుమాన్‌దొడ్డి గ్రామంలో బాలాంజనేయ, ఈశ్వర స్వాముల విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవాలు గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం గంగపూజ, ధ్వజారోహణ, జలాధి వాసం, అంకురార్పణ, కలశస్థాపన, సాయంత్రం గణపతి పూజలు నిర్వహించారు. మూడు రోజుల పాటు పూజలు నిర్వహించి శనివారం విగ్రహాలు, ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠిస్తున్నట్లు సర్పంచ్ సోమేశ్వరమ్మ, వైస్ ఎంపీపీ రామకృష్ణ, గ్రామ నాయకులు సోమలింగ, సుదర్శన్‌యాదవ్, రమేష్ తెలిపారు. శుక్రవారం ధాన్యాదివాసం, నవగ్రహ పూజ, రుద్రహోమం, చండీహోమం, నవగ్రహ హోమం, లక్ష్మీపూజ నిర్వహిస్తారు. శనివారం తెల్లవారుజామున బాలాంజనేయ, ఈశ్వర స్వాములకు రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతిష్ఠిస్తున్నట్లు తెలిపారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

'కన్నడ ప్రవేశ పరీక్షలకు దరఖాస్తు చేసుకోండి'

ఆదోని(అగ్రికల్చర్): కన్నడ భాష నేర్చుకోవడానికి కన్నడ సాహిత్య పరిషత్ నిర్వహించే కన్నడ ప్రవేశ, కాన, రత్న, జాణ పరీక్షలకు దరఖాస్తు చేసుకోవాలని ఆలమ్మ గంగమ్మ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురుబసవరాజు, ఆదిబసవరాజు, సిద్ధన్నగౌడ్ తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ ప్రతి ఏటా డిసెంబర్‌లో ఆదోని కన్నడ సంఘం ఆధ్వర్యంలో ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 31వ తేదీలోపు ఆసక్తిగల వారు ప్రవేశ రుసుము చెల్లించి పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. కన్నడ పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారు వివిధ పోటీ పరీక్షలకు, బ్యాంక్ పరీక్షలకు ఉపయోగపడుతుందన్నారు. వివరాలకు 9030625370, 9441760322కు ఫోన్ చేసి సంప్రదించాలన్నారు.

'ఇండోర్ స్టేడియాన్ని పరిరక్షిస్తాం'



ఇండోర్ స్టేడియంను పరిశీలిస్తున్న తహసీల్దార్, ఎంపీడీవో, ఎస్ఐ

ఆలూరు: ఇండోర్ స్టేడియానికి భద్రత ఏర్పాటు చేస్తామని స్టేడియం నిర్వహణ కమిటీ సభ్యులు తహసీల్దార్ సూర్యనారాయణ ప్రసాద్, ఎంపీడీవో విజయభాస్కర్, ఎస్ఐ ధనుంజయ్ అన్నారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో సమావేశం నిర్వహించిన అనంతరం ఇండోర్ స్టేడియాన్ని పరిశీలించారు. స్టేడియంకు వాచ్‌మెన్ లేకపోవడం వల్ల అల్లరిమూకలు అద్దాలను పగలగొట్టారని అన్నారు. స్టేడియం రక్షణ కోసం వాచ్‌మెన్‌ను ఏర్పాటు చేయాలని జిల్లా క్రీడల అభివృద్ధి శాఖాధికారులకు ప్రతిపాదనలు పంపుతున్నట్లు తెలిపారు. అలాగే క్రీడాకారులకు అవసరమైన పరికరాలు సరఫరా చేయాలని కూడా తీర్మానం చేశామని తెలిపారు. కార్యక్రమంలో ఈవో శ్రీహరి పాల్గొన్నారు.

'దూదేకులను విస్మరిస్తున్న ప్రభుత్వం'



మాట్లాడుతున్న నూర్‌బాషా సంఘం తాలుకా నాయకుడు పీర్‌సాహెబ్

ఆలూరు రూరల్: నూర్‌బాషా దూదేకులను రాష్ట్ర ప్రభుత్వం విస్మరిస్తోందని సంఘం తాలుకా నాయకుడు పీర్‌సాహెబ్, తాలుకా సహాయ కార్యదర్శి సాయిబేష్ అన్నారు. గురువారం వారు విలేఖరులతో మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు దూదేకులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. చట్టసభల్లో దూదేకులకు ఎంపీ, ఎమ్మెల్యేల స్థానాలు కేటాయించాలని వారు కోరారు. దూదేకులను విస్మరిస్తే గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు అంగస్కల్ దాదావలి, హుసేన్‌పీరా, పక్కీర్‌సాహెబ్, గౌస్‌పీరా పాల్గొన్నారు.

'అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు'

చిప్పగిరి: అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ మస్తాన్‌వలి అన్నారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఎవరైనా ఇసుక అవసరం ఉంటే అనుమతి పొందాలని సూచించారు. అక్రమంగా ఇసుకను తరలిస్తే ఎంతటి వారినైనా వదిలే ప్రసక్తేలేదని ఆయన హెచ్చరించారు. ఇప్పటికే కొన్ని ఇసుక ట్రాక్టర్లను అదుపులోకి తీసుకొని జరిమాన విధించామని అన్నారు.

'దౌల్తాపురంలో ట్యాంకర్ల ద్వారా తాగునీటి సరఫరా'

చిప్పగిరి: మండల పరిధిలోని దౌల్తాపురం గ్రామంలో ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేస్తున్నామని ఈవోఆర్డీ భాస్కర్‌రావు, సర్పంచ్ రామాంజనేయులు, పంచాయతీ కార్యదర్శి బాలన్న అన్నారు. గురువారం వారు మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి సమస్య ఉండడంతో ట్యాంకర్ల ద్వారా అండర్‌గ్రౌండ్ ట్యాంక్‌లోకి వదిలి అక్కడి నుంచి గ్రామంలోని మినీ ట్యాంకులకు పంపిణీ చేసి తాగు నీరు అందిస్తున్నామని అన్నారు. ఇలా మూడు రోజులకు ఒకసారి తాగునీరు సరఫరా చేసి ప్రజల దాహార్తిని తీరుస్తామని పేర్కొన్నారు.

'నంద్యాలలో టీడీపీదే విజయం'



ఆస్పరిలో మాట్లాడుతున్న కుమార్‌గౌడ్

ఆస్పరి: నంద్యాల శాసనసభ ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానంద రెడ్డి విజయం తథ్యమని జలవనరుల శాఖ రాష్ట్ర కమిటీ సభ్యుడు కుమార్‌గౌడ్ అన్నారు. గురువారం ఆస్పరిలో ఓ కార్యక్రమానికి హాజరై కార్యకర్తలనుద్దేశించి మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ప్రతిపక్ష పార్టీ ఈ ఎన్నికతో కనుమరుగవు తుందన్నారు. నంద్యాలలో 20వేల మెజార్టీతో భూమా గెలుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ వెంకటేశ్వర్లు, సొసైటీ డైరెక్టర్ కృష్ణాయాదవ్, టీడీపీ ఎస్సీసెల్ జిల్లా కార్యదర్శి సంజప్ప, జిల్లా నాయకుడు శ్రీనివాసులుగౌడ్, వైస్ ఎంపీపీ రామకృష్ణ, పలువురు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మట్కా కేసులో నిందితులకు జైలు



నిందితులను జైలుకు తరలిస్తున్న పోలీసులు

ఆదోని (లీగల్): పట్టణానికి చెందిన సర్దార్ షేక్ అహమ్మద్, శివశంకరస్వామిలపై నమోదైన మట్కా కేసులో నిందితులపై నేరం రుజువు కావడంతో గురువారం జుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కేపీ సాయిరామ్ ఆరు నెలలు జైలు శిక్షతో పాటు రూ.300 జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. 2014 మే 28వ తేదీన సాయంత్రం 6 గంటల సమయంలో స్థానిక సిండికేటు బ్యాంక్ ముందు మట్కా నెంబర్లు రాస్తూ పోలీసులకు పట్టుబడ్డారు. నిందితులైన సర్దార్ షేక్ అహమ్మద్, శివశంకర్‌స్వామిలపై స్థానిక టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసు విచారణ చేసిన న్యాయమూర్తి ఇరు వర్గాల వాదోపవాదనలనంతరం నిందితులపై నేరం రుజువుకావడంతో ఒక్కొక్కరికి ఆరు నెలలు జైలు శిక్షతో పాటు రూ.300 జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.

మట్కా బీటర్లపై దాడులు

ఏడుగురి అరెస్టు - రూ.17,230 నగదు, 7 సెల్‌ఫోన్లు స్వాధీనం



మట్కా బీటర్లను అరెస్టు చూపుతున్న పోలీసులు

ఆదోని: పట్టణంలోని త్రీటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చందాసాబ్ దర్గా దగ్గర మట్కా బీటర్లపై సీఐ చంద్రశేఖర్ తమ సిబ్బందితో దాడులు జరిపారు. మట్కా రాస్తున్న పింజారిగేరికి చెందిన పింజారి సల్మా అనే మహిళతో పాటు శక్తిగుడి ప్రాంతానికి చెందిన యువరాజ్ అలియాజ్ చిన్నా, పోస్టల్ కాలనీకి చెందిన వడ్డే రాము, పెద్దకడబూరు మండలం కల్లుకుంట గ్రామానికి చెందిన వడ్ల విశ్వనాథ్, ఆస్పరి మండలం నగరూరు గ్రామానికి చెందిన నాగరాజు, ఆస్పరికి చెందిన ముల్లా సలీమ్, మంత్రాలయం మండలం రాంపురం గ్రామానికి చెందిన తెలుగు నర్సయ్యలను అరెస్టు చేసి వారి నుంచి రూ.17,230 నగదుతో పాటు 7 సెల్‌ఫోన్లను, మట్కా చిటీలను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో ఎస్ఐలు విజయ్‌కుమార్, సునీల్‌కుమార్ పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు అన్నదానం



భోజనం చేస్తున్న అనాథలు

ఆదోని(అగ్రికల్చర్): పట్టణంలోని రాజరాజేశ్వరినగర్‌లోని అనాథ పిల్లల ఆశ్రమంలో ఎమ్మిగనూరుకు చెందిన ఆంధ్రజ్యోతి దివంగత విలేఖరి గిరిబాబు వర్ధంతి సందర్భంగా గురువారం ఆయన కుటుంబ సభ్యులు 90మంది విద్యార్థులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు వసుంధర, మౌనిక, జాన్, భారతి, రవి, రాజు, ప్రశాంత్ పాల్గొన్నారు.

'పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలి'



భీమాస్ కూడలిలో ఆందోళన చేస్తున్న విద్యార్థులు



హాలహర్విలో రాస్తారోకో నిర్వహిస్తున్న విద్యార్థులు

ఆదోని(అగ్రికల్చర్): ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలను పరిష్కరించాలని వామపక్ష, విద్యార్థి సంఘాలు గురువారం తలపెట్టిన విద్యా సంస్థల బంద్ విజయవంతమైంది. ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల నాయకులు ఆయా పాఠశాలల వద్దకు వెళ్లి మూసివేయించారు. భీమాస్ కూడలిలో రాస్తారోకో చేపట్టారు. పీడీఎస్‌యూ, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు నరేశాచారి, సాబిర్‌బాషా, రవి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 900 పాఠశాలలను, 437 సంక్షేమ వసతి గృహాలను మూసివేసేందుకు ప్రభుత్వం కుట్రపన్నిందన్నారు. పురపాలక పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంతో పాటు తెలుగు మాధ్యమాన్ని కూడా కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఆసిఫ్, వినోద్, నాగేంద్ర, ఇమామ్, లింగప్ప, వెంకటేష్, రాజు పాల్గొన్నారు.

హాలహర్విలో..

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు వీరేష్, శివ డిమాండ్ చేశారు. గురువారం హాలహర్వి ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. విద్యార్థులకు ప్రభుత్వం అందించే కాస్మోటిక్ చార్జీలను, స్కాలర్‌షిప్‌లను పెంచాలని, సంక్షేమ హాస్టళ్లను మూసివేసే కార్యక్రమాన్ని నిలిపి వేయాలన్నారు. అనంతరం ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలను బంద్ చేశారు. కార్యక్రమంలో పుష్పరాజు, శివ, నాగేంద్ర పాల్గొన్నారు.

హొళగుంద (ఆలూరు రూరల్)లో..

ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు ఎస్‌కే గిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం హొళగుందలో విద్యా సంస్థలను బంద్ చేయించి అనంతరం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నాయకులు గొర్రె పిల్లకు వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న అధ్యాపకులు, ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తుందని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు మహేష్, మున్నా, గిరిరాజ, అశోక్ పాల్గొన్నారు.

ఆస్పరిలో..

ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల్లో సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పాఠశాలల బంద్ విజయవంతమైంది. మండలంలోని ఆయా పాఠశాలల్లో తరగతులను బహిష్కరించి పాఠశాలలను బంద్ చేయించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు ప్రకాష్, హనుమన్న, రాజు మాట్లాడుతూ సంక్షేమ హాస్టళ్లల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు నవీన్, మధు, వీరేంద్ర, శివకుమార్, హేమంత్, కృష్ణబాబు, విజయ్, రాహుల్, రాజేష్ పాల్గొన్నారు.

ఆలూరులో..

ఆలూరు పట్టణంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను గురువారం బంద్ నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆయా పాఠశాలలకు వెళ్లి మూయించి వేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నాయకులు బాబు, ధనుంజయ్, శేఖర్, ఎస్ఎఫ్ఐ నాయకులు మైనా, దిలీప్, సోము, గోవర్ధన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యను ప్రైవేటీకరణ చేసేందుకు కుట్రపన్నుతుందని, దీంతో పేద, బలహీన వర్గాలు చదువులకు దూరమవుతారని అన్నారు. ప్రభుత్వమే కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు.



హొళగుందలో గొర్రె పిల్లకు వినతిప్రతం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు



ఆస్పరిలో నిరసన వ్యక్తం చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ఘనంగా యూటీఎఫ్ ఆవిర్భావ దినం

ఆదోని(అగ్రికల్చర్): ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ సంఘం (యూటీఎఫ్) ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం స్థానిక కార్యాలయంలో యూటీఎఫ్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా సీనియర్ నాయకుడు సలావుద్దీన్ యూటీఎఫ్ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమంతు, కృష్ణమూర్తి మాట్లాడుతూ 1974 ఆగస్టు 10వ తేదీన అమరాపురంలో యూటీఎఫ్ ఆవిర్భవించిందన్నారు. అప్పటి నుంచి నేటి వరకు ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేస్తుందని అన్నారు. సాయంత్రం జీవనజ్యోతి వృద్ధాశ్రమంలో పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసులు, భాస్కర్, బసప్ప, జంబులింగయ్య, శంకర య్య, రుద్రముని, ఆంజనేయులు, రాముడు, శ్రీకాంత్‌రెడ్డి, సుధాకర్, శేకన్న, మల్లయ్య, పాపయ్య పాల్గొన్నారు.

ఆలూరులో..

స్థానిక డీపెప్ పాఠశాల వద్ద యూటీఎఫ్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యారంగ అభివృద్ధికి, ఉపాధ్యాయుల సంక్షేమానికి పాఠశాలల మౌలిక వసతుల కల్పనకు నిరంతరం పోరాడుతుందని అన్నారు. కార్యక్రమంలో యూటీఎఫ్ సీనియర్ నాయకుడు అబ్దుల్‌సలామ్, మండల అధ్యక్షుడు సీతారామ్, ప్రధాన కార్యదర్శి కాశిమ్, నాయకులు షేక్షారావు, సుధాశేఖర్, మంగయ్య, పార్థసారథి, చంద్రశేఖర్‌నాయుడు, సురేష్‌బాబు, గిడ్డయ్య, కేశవ్, ఉమాకాంత్ పాల్గొన్నారు.

వీధి కుక్కలకు కు.ని ఆపరేషన్లు: మున్సిపల్ కమిషనర్

ఆదోని టౌన్: పట్టణంలో వీధి కుక్కల బెడద ఎక్కువ కావడంతో మున్సిపల్ అధికారులు నివారణ చర్యలను ప్రారంభించారు. గురువారం బుడ్డేకల్లు, మేదర్‌మసీదు ప్రాంతాలలో 35 కుక్కలను నిర్బంధించారు. వీటిని కర్నూలుకు పంపి సంతానోత్పత్తి కాకుండా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయిస్తామని మున్సిపల్ కమిషనర్ రామలింగేశ్వర్ తెలిపారు. అనంతరం నిర్బంధించిన వీధి కుక్కలకు జియో ట్యాగింగ్ జరిపి ఆయా ప్రాంతాల్లో తిరిగి వదిలేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ సంజీవరాయుడు, సిబ్బంది హమీద్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు కృషి

ఏఎస్‌డబ్ల్యూవో జాకీర్‌హుసేన్



ఆలూరు రూరల్: సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో పదో తరగతిలో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తామని ఏఎస్‌డబ్ల్యూవో జాకీర్‌హుసేన్ అన్నారు.

ప్ర: నియోజకవర్గంలో ఎన్ని సాంఘిక సంక్షేమ హాస్టళ్లు ఉన్నాయి?

జ: నియోజకవర్గంలో సాంఘిక సంక్షేమ బాలికల హాస్టళ్లు 4, బాలుర హాస్టళ్లు 4 ఉన్నాయి.

ప్ర: హాస్టళ్లలో ఎంత మంది విద్యార్థులు ఉంటున్నారు?

జ: 1400మంది విద్యార్థులు ఉన్నారు.

ప్ర: విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు అందించారా?

జ: హాస్టళ్ల విద్యార్థులకు ఇప్పటికే నోటు పుస్తకాలు, దుస్తులు అందజేశాం.

ప్ర: విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు ఇస్తున్నారా?

జ: విద్యార్థులకు సక్రమంగా కాస్మోటిక్ చార్జీలు అందిస్తున్నాం. 8 నుంచి 10వ తరగతి విద్యార్థినులకు రూ.75, అలాగే 5, 6, 7వ తరగతి విద్యార్థినులకు రూ.55, బాలురకు రూ.62 ఇస్తున్నాం.

చినుకుపడితే చిత్తడే..

బురదమయంగా వీధులు - రోగాలబారిన గ్రామస్థులు



కోయనగర్‌లో నిల్వ ఉన్న వర్షపు నీరు



బురదమయంగా ఆదోని-బళ్లారి రోడ్డు

ఆలూరు రూరల్: చినుకుపడితే వీధులు బురదమయంగా మారుతున్నాయి. సీసీ రోడ్లు, డ్రైనేజీలు లేకపోవడంతో వర్షపు నీరు రహదారులపైన నిల్వ ఉంటుంది. కొన్ని చోట్ల సీసీ రోడ్లు ఉన్నా డ్రైనేజీలు లేవు. ఆలూరు పట్టణంలోని కోయనగర్, ఆదోని ప్రధాన రహదారిలో వర్షం వస్తే నీరు రోడ్డుపై నిల్వ ఉంటోంది. వర్షపు నీరు పోయేందుకు అవకాశం లేకపోవడంతో సీసీ రోడ్లు దెబ్బతింటున్నాయి. మరో వైపు వర్షపు నీరు నిల్వ ఉండడం వల్ల దోమల బెడద ఎక్కువ కావడంతో ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారు. మండలంలోని అరికెర, ముద్దనగేరి, పెద్దహోతూరు, హుళేబీడు, అంగస్కల్, కురుకుంద, హత్తిబెళగల్, తుంబళబీడు తదితర గ్రామాల్లో సీసీ రోడ్లు లేక వీధులన్నీ బురద మయంగా మారాయి. దీంతో చిన్నారులు, వృద్ధులు, ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. దోమల బెడద ఎక్కువ కాకుండా అధికారులు దోమల మందు పిచికారీ చేయాలని ప్రజలు కోరుతున్నారు. మరోవైపు రోడ్లపై వర్షపు నీరు నిల్వ లేకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

దోమల బెడద ఎక్కువయ్యాయి



మా కాలనీలో వర్షపు నీరు నిల్వ ఉండడం వల్ల దోమల బెడద ఎక్కువైంది. దీంతో అనారోగ్యాలకు గురవుతున్నాం. వర్షపు నీరు నిల్వ లేకుండా అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలి.

- ఈరన్న, కోయనగర్, ఆలూరు

రహదారులు బురదమయంగా మారాయి



చినుకుపడితే చాలు మా గ్రామ వీధులన్నీ బురదమయంగా మారుతున్నాయి. వీధుల్లో తిరగాలంటే ఇబ్బందులు పడాల్సిందే. వర్షపు నీరు నిల్వ లేకుండా అధికారులు సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేపట్టాలి.

- ఆనంద్, అరికెర

'రైతు సంక్షేమమే బీజేపీ ధ్యేయం'

ఆదోని టౌన్: రైతు సంక్షేమమే బీజేపీ ధ్యేయమని ఆ పార్టీ కర్నూలు జిల్లా విస్తారక్ వెంకట శివనారాయణ అన్నారు. గురువారం మండలంలోని ఆరేకల్లు, పెద్దపెండేకల్లు గ్రామాలలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రధాని మోదీ రైతుల కోసం ఫసల్‌బీమా యోజన, కృషిసంచాయ్ యోజన, గ్రామ సంసద్ యోజన, పండిట్ దీన్‌దయాల్ విద్యుదీకరణ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. పథకాలను రైతులు సద్వినియోగం చేసుకుంటేనే ప్రభుత్వ ఆశయం నెరవేరుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మహాలింగప్ప, నగర అధ్యక్షుడు కునిగిరి నాగరాజు, నగర ప్రధాన కార్యదర్శి ఆధూరి విజయకృష్ణ, నాయకులు మల్లికార్జున, కొల్లప్ప, అనుగుప్త పాల్గొన్నారు.

22వేల హెక్టార్లలో ఈక్రాప్ బుకింగ్: ఏవో

ఆదోని(అగ్రికల్చర్): మండలంలోని వివిధ గ్రామాల్లో రైతులు సాగు చేసిన పంటలు 22వేల హెక్టార్లలో ఈ క్రాప్ బుకింగ్ చేసినట్లు ఏవో పాపిరెడ్డి తెలిపారు. గురువారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ 39,287 హెక్టార్లకు గాను వర్షాభావ పరిస్థితువల 29,150 హెక్టార్లలో వివిధ పంటలు సాగయ్యాయన్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు బెట్టకు వచ్చిన పంటలకు ఊపిరినిచ్చాయని తెలిపారు. మండలంలో 10.6 మి.మీ వర్షపాతం నమోదైందని తెలిపారు. గ్రామాల్లో ఎంపీఈవోలు ఈక్రాప్ బుకింగ్ పనుల్లో ఉన్నారన్నారు. ఈ వారం లోపు పూర్తి స్థాయిలో ఏఏ పంటలు ఎంత విస్తీర్ణంలో సాగైందో గుర్తించి జేడీఏ కార్యాలయానికి నివేదిక పంపిస్తామని తెలిపారు.

ముగిసిన రాఘవేంద్రుడి ఆరాధనోత్సవాలు



ప్రహ్లాదరాయలకు పల్లకీ సేవ నిర్వహిస్తున్న భక్తులు

ఆదోని టౌన్: స్థానిక మంగరాయ దేవాలయంలో మంత్రాలయం రాఘవేంద్రస్వామి 346వ ఆరాధన ఉత్సవాలు గురువారం వైభవంగా ముగిశాయి. ఉదయం బృందావనానికి, ఉత్సవ విగ్రహానికి పండితులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. కుంకుమార్చన, పుష్పాభిషేకం, క్షీరాభిషేకం, తులసీ ఆకుల అభిషేకంలను పండితులు నిర్వహించారు. అనంతరం ప్రహ్లాదరాయలను మంగరాయ కాలనీ వీధులలో పల్లకీపై ఊరేగించారు. భక్తులు టెంకాయలు సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో అర్చకులు గురురాజారావు, దేవాలయ మేనేజర్ రవిప్రకాష్, దేశాయి చక్రవర్తి, ప్రవీణ్‌కుమార్, ఎస్.బి.గిరి, నకాతి రాఘవేంద్రరావు పాల్గొన్నారు.

ధ్వజస్తంభ, విగ్రహ ప్రతిష్ఠ పూజలు ప్రారంభం



విగ్రహాలను ఊరేగిస్తున్న గ్రామస్థులు

ఆస్పరి: మండలంలోని చిరుమాన్‌దొడ్డి గ్రామంలో బాలాంజనేయ, ఈశ్వర స్వాముల విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవాలు గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం గంగపూజ, ధ్వజారోహణ, జలాధి వాసం, అంకురార్పణ, కలశస్థాపన, సాయంత్రం గణపతి పూజలు నిర్వహించారు. మూడు రోజుల పాటు పూజలు నిర్వహించి శనివారం విగ్రహాలు, ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠిస్తున్నట్లు సర్పంచ్ సోమేశ్వరమ్మ, వైస్ ఎంపీపీ రామకృష్ణ, గ్రామ నాయకులు సోమలింగ, సుదర్శన్‌యాదవ్, రమేష్ తెలిపారు. శుక్రవారం ధాన్యాదివాసం, నవగ్రహ పూజ, రుద్రహోమం, చండీహోమం, నవగ్రహ హోమం, లక్ష్మీపూజ నిర్వహిస్తారు. శనివారం తెల్లవారుజామున బాలాంజనేయ, ఈశ్వర స్వాములకు రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతిష్ఠిస్తున్నట్లు తెలిపారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

'కన్నడ ప్రవేశ పరీక్షలకు దరఖాస్తు చేసుకోండి'

ఆదోని(అగ్రికల్చర్): కన్నడ భాష నేర్చుకోవడానికి కన్నడ సాహిత్య పరిషత్ నిర్వహించే కన్నడ ప్రవేశ, కాన, రత్న, జాణ పరీక్షలకు దరఖాస్తు చేసుకోవాలని ఆలమ్మ గంగమ్మ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురుబసవరాజు, ఆదిబసవరాజు, సిద్ధన్నగౌడ్ తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ ప్రతి ఏటా డిసెంబర్‌లో ఆదోని కన్నడ సంఘం ఆధ్వర్యంలో ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 31వ తేదీలోపు ఆసక్తిగల వారు ప్రవేశ రుసుము చెల్లించి పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. కన్నడ పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారు వివిధ పోటీ పరీక్షలకు, బ్యాంక్ పరీక్షలకు ఉపయోగపడుతుందన్నారు. వివరాలకు 9030625370, 9441760322 కు ఫోన్ చేసి సంప్రదించాలన్నారు.

'ఇండోర్ స్టేడియాన్ని పరిరక్షిస్తాం'



ఇండోర్ స్టేడియంను పరిశీలిస్తున్న తహసీల్దార్, ఎంపీడీవో, ఎస్ఐ

ఆలూరు: ఇండోర్ స్టేడియానికి భద్రత ఏర్పాటు చేస్తామని స్టేడియం నిర్వహణ కమిటీ సభ్యులు తహసీల్దార్ సూర్యనారాయణ ప్రసాద్, ఎంపీడీవో విజయభాస్కర్, ఎస్ఐ ధనుంజయ్ అన్నారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో సమావేశం నిర్వహించిన అనంతరం ఇండోర్ స్టేడియాన్ని పరిశీలించారు. స్టేడియంకు వాచ్‌మెన్ లేకపోవడం వల్ల అల్లరిమూకలు అద్దాలను పగలగొట్టారని అన్నారు. స్టేడియం రక్షణ కోసం వాచ్‌మెన్‌ను ఏర్పాటు చేయాలని జిల్లా క్రీడల అభివృద్ధి శాఖాధికారులకు ప్రతిపాదనలు పంపుతున్నట్లు తెలిపారు. అలాగే క్రీడాకారులకు అవసరమైన పరికరాలు సరఫరా చేయాలని కూడా తీర్మానం చేశామని తెలిపారు. కార్యక్రమంలో ఈవో శ్రీహరి పాల్గొన్నారు.

'దూదేకులను విస్మరిస్తున్న ప్రభుత్వం'



మాట్లాడుతున్న నూర్‌బాషా సంఘం తాలుకా నాయకుడు పీర్‌సాహెబ్

ఆలూరు రూరల్: నూర్‌బాషా దూదేకులను రాష్ట్ర ప్రభుత్వం విస్మరిస్తోందని సంఘం తాలుకా నాయకుడు పీర్‌సాహెబ్, తాలుకా సహాయ కార్యదర్శి సాయిబేష్ అన్నారు. గురువారం వారు విలేఖరులతో మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు దూదేకులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. చట్టసభల్లో దూదేకులకు ఎంపీ, ఎమ్మెల్యేల స్థానాలు కేటాయించాలని వారు కోరారు. దూదేకులను విస్మరిస్తే గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు అంగస్కల్ దాదావలి, హుసేన్‌పీరా, పక్కీర్‌సాహెబ్, గౌస్‌పీరా పాల్గొన్నారు.

'అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు'

చిప్పగిరి: అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ మస్తాన్‌వలి అన్నారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఎవరైనా ఇసుక అవసరం ఉంటే అనుమతి పొందాలని సూచించారు. అక్రమంగా ఇసుకను తరలిస్తే ఎంతటి వారినైనా వదిలే ప్రసక్తేలేదని ఆయన హెచ్చరించారు. ఇప్పటికే కొన్ని ఇసుక ట్రాక్టర్లను అదుపులోకి తీసుకొని జరిమాన విధించామని అన్నారు.

శ్రీశైలంలో నేటి పూజలు

స్వామివారి ఆలయం: శుక్రవారం ఉదయం 3.00 గంటలకు మంగళవాయిద్యాలు, 3.15 గంటలకు సుప్రభాతసేవ, 3.30 గంటలకు గోపూజ, కాలపూజ, 3 గంటలకు మహామంగళహారతి, 3.30 గంటల నుంచి స్వామివారి దర్శనాలు ఉంటాయి.

అమ్మవారి ఆలయం: ఉదయం 4.40 గంటలకు మహామంగళహారతి 5 గంటల నుంచి అమ్మవారి దర్శనాలు జరుగుతాయి. రాత్రి 7గంటలకు ఉభయదేవాలయ ప్రాంగణంలో స్వామివారి పల్లకీసేవ జరగుతుంది.

- శ్రీశైలం

రూ.1.50 లక్షలతో ఇల్లా?

- అటవీ ప్రాంతంలో నిర్మాణం సాధ్యమేనా?
- అయోమయంలో శ్రీశైలవాసులు
- పునరావాసంపై ప్రజల్లో ఆందోళన



సున్నిపెంటలో ఇంటి స్థలాలు కేటాయించిన అటవీ శివారు ప్రాంతం ఇదే

శ్రీశైలం: శ్రీశైల క్షేత్రాన్ని తిరుమల తరహాలో అభివృద్ధి చేసే క్రమంలో ప్రభుత్వం నివాస గృహాలను సున్నిపెంటకు తరలించే చర్యలు తీసుకుంటోంది. ఈక్రమంలో శ్రీశైల దేవస్థానం జరిపిన జర్వే ఆధారంగా సుమారు 75 ఎకరాల్లో మొదటి దఫా కింద 1619 మంది లబ్ధిదారులకు ఇళ్లస్థలాలు కేటాయించడంతోపాటు పక్కాగృహాలను కూడా మంజూరు చేసింది. అయితే కేటాయించిన స్థలాల్లో లబ్ధిదారులే గృహాలు నిర్మించుకోవాలని, తద్వారా ఇంటి నిర్మాణ క్రమంలో విడతల వారీగా బిల్లులు చెల్లిస్తామని గృహనిర్మాణ శాఖాధికారులు చెబుతున్నారు. శ్రీశైలంలోని నివాస గృహాలను సున్నిపెంటకు తరలించే ప్రక్రియలో భాగంగా దేవస్థానం అధికారులు మొన్నటి దాకా పునరావా సం కింద స్థలాలు ఇచ్చి గృహాలు కూడా నిర్మించి ఇస్తామని చెప్పారు. తీరా స్థలాలు కేటాయించాక అధికారులు ఇళ్ల నిర్మాణం బాధ్యత మీదేనంటూ లబ్ధిదారులపైనే భారం మోపుతున్నారు. దీంతో పునరావాసాల నిర్మాణ వ్యవహారంపై ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. ఒక్కో గృహ నిర్మాణానికి ఎన్టీఆర్ గ్రామీణ గృహనిర్మాణ పథకం కింద రూ.1.50లక్షల చొప్పున ఎంజిఎన్ఆర్‌జిఎస్ నిధులను దశలవారీగా నాలుగు విడతల్లో మం జూరు చేస్తామంటున్నారు. దీంతో లబ్ధిదారుడు మొదట తన చేతిలో డబ్బుంటేనే ఇంటిని కట్టుకునే పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం ప్రకటించిన రూ.1.50లక్షలతో ఇల్లు ఎలా కట్టేది..? నల్లమలలో ఉన్న శ్రీశైలంలో ఈ మాత్రం నిధులతో ఇంటి నిర్మాణం సాధ్యమేనా? అనే ప్రశ్నలు లబ్ధిదారులను వేధిస్తున్నాయి. ఇంటికి కావాల్సిన ఇటుక, ఇసుక, సిమెంట్ ఇతరాత్ర సామగ్రి కొనుగోలుతోపాటు మేషన్ కూలీలను ఎలా భరించాలన్న ఆవేదన వ్యక్తమవుతోంది. ఇదిలా ఉంటే సున్నిపెంటలో ఏర్పాటు చేసి పునరావాస ప్రాంతంలో స్థలాలు చదును చేశారు. కాని విద్యుత్‌లైన్, తాగునీటి పైప్‌లైన్లు, బోర్లు, అంతర్గత రోడ్లు వంటి ఇతరాత్ర కనీస సదుపాయాలు కల్పించలేదు. అసలే అటవీ శివారు ప్రాంతం కావడంతో రాత్రివేళ వన్య మృగాలు, విషపురుగుల సంచారం అధికంగా ఉంటోంది. ఈ క్రమంలో ఎలాంటి ముందస్తు జాగ్రత్త చర్యలు, కనీస సదుపాయాలు లేకుండానే అధికారులు ఇళ్లు కట్టుకోమని చెబుతుండడంపై లబ్ధిదారులు అయోమయంలో పడ్డారు. గృహనిర్మాణ మంజూరు పత్రం పొందాక 45 రోజుల్లో ఇంటి నిర్మాణం ప్రారంభించి 180 రో జుల్లో పూర్తి చేయాల్సి ఉంటుందని ఆ శాఖ నిబంధనలు చెబుతున్నాయి. ఈనేపథ్యంలో లబ్ధిదారుల్లో మొదట స్థలాలు పొందినంత ఉత్సహం ఇంటి నిర్మాణ పత్రం పొందాక కనిపించడం లేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. దీంతో మున్ముందు పునరావాస చర్యలను శ్రీశైలవాసులు ఎలా అనుసరిస్తారన్నది ప్రశ్నార్థకమే.

మల్లన్న సేవలో
నెల్లూరు, కృష్ణా జిల్లాల దివ్యదర్శనం భక్తులు



ఆలయంలో దివ్యదర్శన భక్తులు

శ్రీశైలం: శ్రీశైల క్షేత్రాన్ని నెల్లూరు జిల్లా వెంకటాచలం, కృష్ణా జిల్లా విస్సన్నపేట మండలాలకు చెందిన దివ్యదర్శనం భక్తులు గురువారం సందర్శించి, భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను దర్శించుకున్నారు. స్వామిఅమ్మవార్ల సేవార్థం వచ్చిన భక్తబృందాలకు కృష్ణదేవరాయ గోపురం వద్ద దేవస్థా నం అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. నెల్లూరు జిల్లా భక్తబృందం రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలైన తిరుచానూరు. తిరుమల, ఒంటిమిట్ట కేంద్రాలను దర్శించుకుని శ్రీశైలం చేరుకోగా కృష్ణాజిల్లా భక్తబృందం సింగరాయకొండ, శ్రీకాళహస్తి, తిరుచానూరు, తిరుపతి, ఒంటిమిట్ట, త్రిపురాంతకం, విజయవాడ పుణ్యక్షేత్రాలను దర్శించుకుని మల్లన్నసన్నిధికి చేరారు. స్వామిఅమ్మవార్ల దర్శనానంతరం భక్తులకు వేదపండితులు సంప్రదాయబద్ధంగా వేదాశీర్వచనం వల్లించగా అధికారులు స్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలు, ప్రసాదాలు, కంకణాలు అందజేసి సత్కరించారు.

'ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలి'



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

శ్రీశైలంప్రాజెక్టు: మండలంలోని ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని శ్రీశైలం మండల ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడు జి.సుభాష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రాష్ట్ర ఎస్ఎఫ్ఐ కమిటీ పిలుపు మేరకు మండలంలోని విద్యాసంస్థలను బంద్ చేయించారు. అనంతరం తహసీల్దార్ కేవీ. శ్రీనివాసులకు వినతిపత్రాన్ని సమర్పించారు. అనంతరం సుభాష్ మాట్లాడుతూ విద్యార్థులకు రావాల్సిన స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ సెక్రటరీ గురుకుమార్, ఎం.విజయ్‌కుమార్, జి.ఫణింద్ర, కె.ఖాజాహుసేన్ పాల్గొన్నారు.

నేడు రెండో విడత వరలక్ష్మి వ్రతాలు

చెంచుమహిళలకు ప్రాధాన్యం

శ్రీశైలం: శ్రీశైలక్షేత్రంలో శ్రావణ మాసోత్సవాలను పురస్కరించుకుని దేవస్థానం సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా అధికారులు మూడో శుక్రవారం సందర్భంగా రెండో విడత వరలక్ష్మివ్రతాల నిర్వహణకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఇందులో నల్లమలలోని గిరిజన గూడేలకు చెందిన చెంచు మహిళలకు అధిక ప్రాధాన్యం ఇవ్వడంతోపాటు ఇతర మహిళలకు అవకాశం కల్పించేందుకు వీలుగా చర్యలు తీసుకున్నారు. ఈమేరకు 600మంది చెంచు మహిళలకు 200మంది ఇతర మహిళా భక్తులకు సామూహిక వరలక్ష్మివ్రతాల్లో వీలు కల్పించేందుకు తీర్మానించారు. భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల ఉభయ దేవాలయ ప్రాంగణంలో జరిగే సామూహిక వరలక్ష్మివ్రత క్రతువుల్లో సంప్రదాయబద్ధంగా ముత్తైదువులకు వేర్వేరుగా వ్రత కలశాలను ఏర్పాటు చేసి అర్చక, పండితులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహిస్తారు. వ్రత భక్తులకు అమ్మవారి శేషవస్త్రాలుగా రవికె, పూలు, గాజులు, కైలాస కంకణాలు, ప్రసాదం, శ్రీశైల ప్రభ సంచిక ఉచితంగా అందజేస్తారు. వ్రతసేవ ముగిశాక దేవస్థాన అన్నదాన మందిరంలో భోజన సదుపాయం కల్పిస్తారు. వ్రత పూజల్లో పాల్గొనేందుకు సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ(ఐటీడీఏ)వారిచే నల్లమల గిరిజన గూడేల చెంచు ముత్తైదువులను ఎంపిక చేస్తారు. దేవస్థానం నిర్వహించే ఈ కార్యక్రమాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఈవో భరత్‌గుప్తా కోరారు.

నిలకడగానే డ్యాం నీటిమట్టం

శ్రీశైలంప్రాజెక్టు: శ్రీశైలం డ్యాం నీటి మట్టం నిలకడగా ఉంది. గురువారం సాయంత్రం 6గంటల సమయానికి 778.10 అడుగులుగా జలాశయ నీటినిల్వలు 19.6518 టీఎంసీలుగా నమోదయ్యాయి. పగటి ఉష్ణోగ్రతలు గరిష్ఠంగా 30 డిగ్రీలు, కనిష్ఠంగా 23 డిగ్రీలుగా నమోదయ్యాయి. పగటి ఉష్ణోగ్రతల ప్రభావంతో జలాశయంలో 30 క్యూసెక్కుల నీరు అవిరైపోయింది. గడిచిన 24గంటల వ్యవధిలో పట్టణంలో 10.00 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

ఇద్దరి అరెస్టు

పాములపాడు: నంద్యాల ఉప ఎన్నిక సందర్భంగా చేస్తున్న తనిఖీల్లో భాగంగా వేంపెంట గ్రామ సమీపంలో మోటారు బైకుపై నాటుసారాను తరలిస్తుండగా స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ సుధాకరరెడ్డి గురువారం తెలిపారు. వెలుగోడులోని విజయదుర్గా కాలనీకి చెందిన గంగరాజు, ఈరయ్య నుంచి 20 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకుని అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. స్వాధీనం చేసుకున్న నాటుసారాను ఆత్మకూరు ఎక్సైజ్ పోలీసులకు అప్పగించినట్లు వివరించారు.

వాయిదా పడ్డ ఆదర్శ బాలికల వసతి గృహం ప్రారంభం

పాములపాడు: పాములపాడులోని ఆదర్శ పాఠశాల బాలికల వసతిగృహ ప్రారంభం వాయిదా పడినట్లు ఎంఈవో బాలాజీనాయక్ గురువారం తెలిపారు. నంద్యాల ఉప ఎన్నిక నేపథ్యంలో ఎన్నికల నియమావళి అమల్లో ఉన్న కారణంగా ఆదర్శ పాఠశాల బాలికల వసతిగృహ ప్రారంభాన్ని వాయిదా వేయాలని నిర్ణయించారు.

సామాన్యులకు గ్యాస్ భారమే

- వంటగ్యాస్ రాయితీ కోతపై పెల్లుబుకుతున్న ఆగ్రహం
- ప్రభుత్వ నిర్ణయం వెనక్కి తీసుకోవాలంటున్న గృహిణులు



శ్రీశైలంప్రాజెక్టు: కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్(ఎల్‌పీజీ)పై ఇస్తున్న రాయితీ దశలవారీగా ఎత్తివేస్తున్నట్లు ప్రకటించడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో సామాన్యుపై భారం పడనుంది. పోగరహిత గ్రామాలుగా తీర్చిద్దిడమే లక్ష్యమంటూ గ్యాస్ కనెక్షన్లను విరివిగా ఇచ్చారు. ఇప్పుడు రాయితీకి మంగళం పాడుతుండడంతో గృహిణులు మండిపడుతున్నారు. శ్రీశైలం మండలంలో శ్రీశైలం, సున్నిపెంట, లింగాలగట్టు గ్రామాలున్నాయి. ఆయా గ్రామాల పరిధిలో మొత్తం 32వేల జనాభా నివసిస్తున్నారు. హిందూస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ సంస్థ ఆధ్వర్యంలో గౌరీశంకర్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా ప్రజలకు గ్యాస్ సిలిండర్ సరఫరా అవుతోంది. శ్రీశైలంలో గ్యాస్ కనెక్షన్లు- 3వేలు, సున్నిపెంట, లింగాలగట్టులో- 7వేల గ్యాస్ కనెక్షన్లు ఉ న్నాయి. ఇందులో దీపం పథకం కింద 3,200 గ్యాస్ కనెక్షన్లు ఉండగా, మిగిలిన 6,800 జనరల్ గ్యాస్ వినియోగదారులు ఉన్నారు. ప్రస్తుతం 14.2 కేజీల బరువు కలిగిన గ్యాస్ సిలిండర్ రూ.558 ఇస్తున్నారు. ఇందులో వినియోగదారుడికి రూ.65 రాయితీ కింద బ్యాంకు ఖాతాలో జమ అవుతోంది. ఇకపై ప్రతి నెల రూ.4 చొప్పున సిలిండర్ సబ్సిడీలో ప్రభుత్వం కోత విధించనుంది. సబ్సిడీ కోతతో వినియోదారులపై అదనపు భారం పడనుంది. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై పునరాలోచించాలని మహిళలు కోరుతున్నారు.

కట్టెల పోయ్యే దిక్కు



కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ సబ్సిడీని ఎత్తివేస్తే తిరిగి కట్టెల పోయ్యినే అశ్రయించాల్సిందే. కట్టెలు కొందామన్నా ఇక్కడ దొరకడం లేదు. ఒక వేళ దొరికిన ధర ఎక్కువగా ఉంది. రాయితీ రద్దును ప్రభుత్వం విరమించుకోవాలి.

- ఆర్.రాములమ్మ, గృహిణి

రాయితీ ఎత్తివేయడం దారుణం



కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్‌పై ఇస్తున్న రాయితీని ఎత్తివేయడం దారుణం. ఇప్పటికే చౌకధరల దుకాణాల్లో కిరోసిన్ సరఫరాను నిలిపివేశారు. ఇక గ్యాస్‌పై కూడా సబ్సిడీ ఎత్తివేయడం ఎంటి. మేము ఎలా వంట చేసుకోవాలి. కేంద్రం ప్రజలు మేలు చేసే పథకాలు ప్రవేశపెట్టకపోయినా పర్వాలేదు. ఉన్న పథకాలను రద్దు చేయకుంటే చాలు. వంట గ్యాస్‌పై ఉన్న సబ్సిడీని అలాగే కొనసాగించాలి.

- ఆర్.సలోమి, గృహిణి

ప్రతి ఇంటికీ జియోట్యాగింగ్ తప్పనిసరి: ఎంపీడీవో

కొత్తపల్లి: ప్రతి ఇంటిని సర్వే చేసి పకడ్బందీగా జియో ట్యాగింగ్ చేయాలని ఎంపీడీవో కమలాకర్ పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు. గురువారం స్థానిక కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్షాకాలంలో దోమలు వ్యాప్తి చెందకుండా ఆయా గ్రామాల కార్యదర్శులు వేస్టాయిల్, సున్నం చల్లించాలని కార్యదర్శులకు సూచించారు. గ్రా మాల్లో తాగు నీటి పైపుల లీకేజీలు, చేతిపంపుల మరమ్మతులను ఎప్పటికప్పుడు సరిచేయాలని చెప్పారు. ఈ సమావేశంలో ఈవోఆర్డీ విజయభాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం

ఆత్మకూరు: ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం తలపెట్టిన విద్యాసంస్థల బంద్ ఆత్మకూరులో విజయవంతమైంది. ఈ సందర్భంగా ఈ సంఘం నాయకులు శివశంకర్, దినేష్ విద్యార్థులతో కలిసి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలను బంద్ చేయించారు. అనంతరం కేజీ రోడ్డుపై రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు శివశంకర్, దినేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విద్యా వ్యవస్థ భ్రష్టు పట్టిందని ఆరోపించారు. పాఠశాలలు, వసతిగృహాలను ఎత్తివేయాలని ప్రభుత్వం నిర్ణయించుకోవడం సరికాదని చెప్పారు. పెండింగ్‌లో వున్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాలని, ఆయా విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా వున్న అధ్యాపకుల పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు లింగస్వామి, ధర్మ, వెంకటేష్, నవీన్ పాల్గొన్నారు.


కేజీ రోడ్డుపై రాస్తారోకో నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

పాములపాడు: ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తే సహించమని ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకుడు రమేష్‌బాబు అన్నారు. గురువారం పాములపాడులో విద్యార్థి సంఘాల నాయకులు పాఠశాలలను బంద్ చేయించారు. అనంతరం రమేష్‌బాబు మాట్లాడుతూ మోడల్ స్కూల్, రెసిడెన్షియల్, వసతి గృహాల పేరుతో విద్యారంగాన్ని పెట్టుబడిదారుల చేతుల్లో పెట్టేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. సీఎం చంద్రబాబు ప్రైవేట్ వ్యక్తులకు తొత్తుగా మారారని విమర్శించారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచి పాఠశాలలు మూసివేసే ధోరణిని ఉపసంహరించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు సిద్దయ్య, సురేష్, పుల్లయ్య, అశోక్ పాల్గొన్నారు.

వెలుగోడు: ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైనట్లు నాయకులు గణేష్, నరేంద్ర, రామ్‌నాథమ్ తెలిపారు. రాష్ట్రంలో అధికారంలో వున్న టీడీపీ ప్రభుత్వం విద్యారంగాన్ని విస్మరించి కార్పొరేట్ విద్యా సంస్థలకు కొమ్ము కాస్తోందని ఆరోపించారు. ఇంతవరకు పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకపోవడం దుర్మార్గమని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు విజయ్, సురేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

'వాల్మీకుల పాదయాత్ర విజయవంతం'

పాములపాడు: వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరుతూ మంత్రాలయం నుంచి అమరావతి వరకు చేపట్టిన పాదయాత్ర విజయవంతమైనట్లు ఆ సంఘం తాలుకా అధ్యక్షుడు నాగేశ్వరరావు తెలిపారు. గురువారం పాములపాడులోని సాక్షరభారత్ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ కర్నూలు నుంచి మొదలైన పాదయాత్ర 8 జిల్లా మీదుగా కొనసాగిందని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో సీఎం చంద్రబాబు వాల్మీకులకు ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే విధంగా తీర్మానించి పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టాలని కోరారు. కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు నగేష్, వెంకటస్వామి, నాగన్న పాల్గొన్నారు.

అడవిపందుల దాడిలో మొక్కజొన్న పంట ధ్వంసం

ఆత్మకూరురూరల్: మండలంలోని కరివేన గ్రామ పరిధిలోని మొక్కజొన్న పంటలపై అడవిపందులు దాడిచేసి తీవ్ర నష్టాల్ని మిగిల్చాయి. బాధితులు తెలిపిన వివరాలివి.. గ్రామానికి చెందిన వెంకటసుబ్బయ్య, మద్దిలేటి, ము రళి, వెంకటయ్య, వెంకటశేషమ్మ, నాగయ్య, బండి సుబ్బరాయుడు, లింగస్వామి అనే రైతులకు మొక్కజొన్న పైరును సాగుచేసుకున్నారు. గురువారం రాత్రి అడవి పందుల మంద మొక్కజొన్న పంటలోకి ప్రవేశించి పంటను ధ్వంసం చేశాయి. సుమారు 20 ఎకరాల్లో పంటను ధ్వంసం చేయడంతో తీవ్రంగా నష్టపోయామని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధిత రైతులు కోరుతున్నారు.

'కొలనుభారతి సత్రంలో సామగ్రి చోరీ చేయలేదు'

కొత్తపల్లి: కొలనుభారతి క్షేత్రంలో దాతలు కట్టించిన సత్రంలోని వస్తు సామగ్రిని ఎవరూ చోరీ చేయలేదని శివపురం గ్రా మస్థులు రామకృష్ణుడు, నాగార్జునగౌడ్, జగదీష్ పేర్కొన్నారు. గురువారం వారు మాట్లాడుతూ కొలనుభారతి సత్రంపై తాము ఎలాంటి దౌర్జన్యానికి పాల్పడలేదని పేర్కొన్నారు. స్థానిక ఆలయ చైర్మన్ చంద్రశేఖర్‌యాదవ్ చేస్తున్న ఆరోపణల్లో వా స్తవం లేదన్నారు. గతంలో ఇదే సత్రంలో వాల్మీకి అన్నదాన స త్రం పేరుతో క్షేత్రానికి వచ్చే భక్తులకు అన్నదానం చేసేవారమని చెప్పారు. ఇది ఓర్వలేని ఆలయ చైర్మన్ తమపై కక్ష కట్టి గత పంచమి రోజున కాశిరెడ్డినాయన ఆశ్రమ కమిటీ వారు అన్నదానం చేస్తున్నారని తమను బలవంతంగా ఖాళీ చేయించినట్లు చెప్పారు.

కొనసాగుతున్న ఎంఆర్ వ్యాక్సిన్ల పంపిణీ

కొత్తపల్లి: ప్రభుత్వం 9 నెలల నుంచి 15ఏళ్ల పిల్లల్లో తట్టు, రుబుల్లా వ్యాధులు రాకుండా పంపిణీ చేస్తున్న ఎంఆర్ వ్యాక్సిన్ల పంపిణీ కొనసాగుతోంది. గురువారం మండలంలోని గోకవరం పీహెచ్‌సీ పరిధిలోని కొక్కెరంచ, శివపురం హెల్త్ సెంటర్లలో వైద్యాధికారి దీప్తి ఆధ్వర్యంలో ఎంఆర్ వ్యాక్సిన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గోకవరం పీహెచ్‌సీ పరిధిలో 1975 ఉండగా నేటికి 1789 మందికి ఎంఆర్ వ్యాక్సిన్లు వేశామని అన్నారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ మునెమ్మ, సూపర్‌వైజర్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరురూరల్: మండలంలోని బైర్లూటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 6594 మంది చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్లను పంపిణీ చేసినట్లు వైద్యాధికారి కృష్ణమూర్తి గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బైర్లూటి పీహెచ్‌సీ పరిధిలోని ఆయా గ్రామాల్లో వున్న 10,200 చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్లు వేయాల్సి వుండగా గురువారానికి 6594 మందికి వాక్సిన్లను వేసినట్లు పేర్కొన్నారు. సీహెచ్‌వో బస్తిపాటి వెూలాలి, హెల్త్‌ఎడ్యుకేటర్ ధనలక్ష్మి, సూపర్‌వైజర్ సర్వేశ్వరమ్మ పాల్గొన్నారు.

9,238 జతల యూనిఫాం మంజూరు: ఎంఈవో


యూనిఫాంను పంపిణీ చేస్తున్న ఎంఈవో జానకిరామ్

ఆత్మకూరు: మండలంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు 9,238 జతల యూనిఫాం మంజూరైనట్లు మండల విద్యాశాఖాధికారి జానకిరామ్ తెలిపారు. గురువారం స్థానిక ఎమ్మార్సీలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు యూనిఫాంలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 10 ఉన్నత, 5 ప్రాథమికోన్నత, 42 ప్రాథమిక పాఠశాలలకు చెందిన 1 నుంచి 8వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ఒక్కొక్కరికి రెండు జతల చొప్పున దుస్తులను మంజూరైనట్లు ఆయన తెలిపారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులను పిలించి విద్యార్థుల సంఖ్య ప్రకారం దుస్తులను పంపిణీ చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సీఆర్‌పీలు, తదితరులు పాల్గొన్నారు.

వాహన వేలంలో రూ.56,994వేల ఆదాయం

ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ సీఐ జానకిరామ్

ఆత్మకూరు: ఆత్మకూరు ఎక్సైజ్‌శాఖ పోలీసుస్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు గురువారం నిర్వహించిన వేలంలో రూ.56, 994వేల ఆదాయం వచ్చినట్లు ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ సీఐ జానకిరామ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు సంబంధిత యజమానులు సరైన రికార్డులు చూపించకపోవడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వాటిని వేలాలు వేయాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. గురువారం ఉదయం స్థానిక ఎక్సైజ్ పోలీసుస్టేషన్‌లో నంద్యాల ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ హెప్సిబారాణి ఆధ్వర్యంలో వేలాలు నిర్వహించామన్నారు. ఇందులో 21 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటోను వేలం వేసేందుకు ప్రకటించగా 18 ద్విచక్ర వాహనాలను వేలందారులు రూ.56,994 దక్కించుకున్నట్లు తెలిపారు. మిగిలిన మూడు ద్విచక్రవాహనాలు, ఒక ఆటో పూర్తిగా దెబ్బతినడం వల్ల వేలం పాడేందుకు పాటాదారులు ఆసక్తి చూపలేదన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ ఎస్ఐలు శిరీషాదేవీ, శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షిద్దాం : ఏబీవీపీ


మొక్కలు నాటుతున్న ఏబీవీపీ నాయకులు

వెలుగోడు: పర్యావరణాన్ని పరిరక్షించుకుందామని ఏబీవీపీ నాయకులు నవీన్, బ్రహ్మం అన్నారు. గురువారం పట్టణ శివార్లలోని ఆదర్శ పాఠశాల ఆవరణలో వారు మొక్కలు నాటారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ వినాశనానికి కారణమవుతున్న ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని సాధ్యమైనంతవరకు తగ్గించుకునే ప్రయత్నం చేయాలన్నారు. వినాయక చవితిని పురస్కరించుకుని మట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఆదర్శ పాఠశాల కమిటీ బాధ్యులు మాలిక్, వశీమ్, నవీన్, సుస్మిత, ప్రశాంతి పాల్గొన్నారు.

చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం ప్రారంభం

పాములపాడు: పాములపాడులో చెత్త నుంచి సంపద తయారు చేసే కేంద్రాన్ని గురువారం ప్రారంభించినట్లు ఈవోఆర్డీ మునిస్వామి తెలిపారు. పాములపాడు గ్రామశివార్లలో చెత్త నుంచి సంపద తయారు చేసే కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, అందులో తడిచెత్త, పొడిచెత్తలను వేరుచేస్తారని పేర్కొన్నారు. రైతులు వంద కేజీల పేడను వేస్తే 40 నుంచి 50 రోజుల అనంతరం 15 కేజీల సేంద్రియ ఎరువును అందిస్తామని వివరించారు. పాములపాడు గ్రామ పంచాయతీలో 500 కుటుంబాలకు ఇంటికి రెండు చొప్పున చెత్తబుట్టలను పంపిణీ చేసినట్లు చెప్పారు. దాతలు ముందుకొస్తే.. మరిన్ని బుట్టలను అందిస్తామన్నారు. కార్యక్రమంలో జీరోవేస్ట్ మేనేజ్‌మెంట్ డీపీ ఎం నిర్మల్‌దాస్, కొత్తపల్లి, పాములపాడు, జూపాడుబంగ్లా మండలాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.


కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు

'వరిగట్లపై కంది సాగు చేసుకోండి'

అవుకు: అదనపు ఆదాయం కోసం వరి గట్లపై కంది మొక్కలను సాగు చేసుకోవాలని వ్యవసాయాధికారి శ్రీకృష్ణ సూచించారు. గురువారం స్థానిక వ్యవసాయ కార్యాలయం వద్ద రైతులకు ఉచితంగా కంది విత్తనాలను పంపిణీ చేశారు. వంద కేజీల కంది విత్తనాలు వచ్చాయని, ఒక్కో రైతుకు 2 కేజీల చొప్పున ఇస్తున్నామని చెప్పారు. విత్తనాలు కావాల్సిన రైతులు వ్యవసాయాధికారి కార్యాలయానికి రావాలన్నారు.



విత్తనాలు పంపిణీ చేస్తున్న ఏవో

ఊపిరి పోసిన వర్షం

పంట మొక్కలకు జీవం

బనగానపల్లె:

ఈ ఏడాది ముందుస్తు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాస్త్రవేత్తలు చెప్పడంతో రైతుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. జూన్‌లో కొద్దిగా వర్షాలు కురవడంతో వివిధ రకాల పంటలు సాగుచేశారు. ఆ తర్వాత మేఘాలు ముఖం చాటేశాయి. వర్షాలు కురవకపోవడం, బలమైన గాలులకు భూమిలో తేమశాతం ఆవిరైపోవడంతో పంట మొక్కలు వాడుదశకు చేరుకున్నాయి. ఇటీవల కురుస్తోన్న చిరుజల్లులతో తిరిగి ప్రాణం పోసుకున్నాయి.



ఫోటో 10బీపీఎల్ 2- పత్తి పంట

మండలంలో ఖరీఫ్‌లో పంటల సాగు విస్తీర్ణం

జూన్‌లో వర్షాలు కురవడంతో మండలంలో ఖరీఫ్‌లో కంది పంట 785 హెక్టార్లలో, మినుమ 354, కొర్ర 276, పెసర 14, పత్తి 260, ఆముదం 87, మొక్కజొన్న 130, మిరప 30, వేరుశనగ 60, ప్రొద్దుతిరుగుడు 8, ఇతర పంటలు 121 హెక్టార్లలో సాగు చేశారు. ఆ తర్వాత సరైన వర్షాలు లేకపోవడంతో పంట మొక్కలు ఎండు దశకు చేరుకున్నాయి. మినుము పంట పూర్తిగా ఎండిపోవడంతో దున్నేశారు. వాస్తవానికి ఖరీఫ్‌లో జూన్ మొదటి వారంలో 65 ఎంఎం వర్షపాతం నమోదు కావాలి. 9,836 హెక్టార్లలో వివిధ రకాల పంటలు సాగు చేయాలి. కాని కేవలం 2,185 హెక్టార్లలో మాత్రమే సాగు చేశారు.

పంటలకు ఊపిరి పోసిన వర్షం

గత మూడు రోజుల నుంచి కురుస్తున్న చిరు జల్లులు వాడుదశలో ఉన్న మొక్కలకు ప్రాణం పోసింది. జూలైలో 107 ఎంఎం వర్షపాతం నమోదుకావాలి. కాని కేవలం 15.8 ఎంఎం మాత్రమే నమోదైంది. ఆగస్టు లో 115 ఎంఎం కురవాల్సి ఉండగా గత రెం డు మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాల వల్ల 22.4 ఎంఎం వర్షపాతం నమోదైంది.


ఊపిరి పోశాయి



7 ఎకరాల్లో కంది వేశాను. గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షం ఎండు దశలో ఉన్న మొక్కలకు ఊపిరి పోసింది. ఎకరాకు సుమారు 8 వేలు పెట్టుబడి పెట్టా. వర్షం కురవకపోయి ఉంటే పంట దున్నేసేవాణ్ణి.

- నాగరాజు, పసుపల రైతు

వర్షం ఊరటనిచ్చింది



కంది 2 ఎకరాలు, కొర్ర 2 ఎకరాలు, సద్ద ఎకరాలో సాగుచేస్తున్నా. మూడు పంటలు పూర్తిగా ఎండు దశలో ఉన్నాయి. గత రెండు రోజుల నుంచి కురుస్తున్న చిన్న పాటి వర్షాలు పంట మొక్కలకు జీవం పోశాయి.

- మద్దిలేటి, పసుపల రైతు

చట్టాలపై అవగాహన ఉండాలి: జడ్జి



సదస్సులో మాట్లాడుతున్న జడ్జి లావణ్య

బనగానపల్లె: అందరికి చట్టాలపై అవగాహన ఉండాలని జడ్జి లావణ్య పేర్కొన్నారు. గురువారం మండలంలోని చెర్వుపల్లెలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ ముఖ్యంగా మహిళలు చట్టాల గురించి తెలుసుకోవాలన్నారు. గ్రామాల్లో చిన్న చిన్న విషయాలకు ఘర్షణ పడి పోలీస్‌స్టేషన్ల చుట్టూ తిరగవద్దన్నారు. సామరస్యంగా సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. నందివర్గం ఎస్ఐ హనుమంత రెడ్డి మాట్లాడుతూ వాహనదారులకు లైసెన్స్ తప్పక ఉండాలన్నారు. అప్పు తీసుకునేటప్పుడు ప్రాంసరి నోటును క్షుణ్ణంగా చదివిన తర్వాతే సంతకం పెట్టాలన్నారు. న్యాయవాది ఆజాంహుస్సేన్ బాల్య వివాహాల చట్టం, మనోవర్తి చట్టాల గురించి వివరించారు.

ఫీజుల దోపిడీ అరికట్టాలని విద్యా సంస్థల బంద్



ధర్నా చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

బనగానపల్లె: ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీ అరికట్టేందుకు ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు గురువారం మండలంలో విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. ముందుగా ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి అక్బర్, డివిజన్ కార్యదర్శి మాబుహుస్సేన్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కృష్ణ, మండల అధ్యక్షుడు ప్రసాద్ ర్యాలీ నిర్వహించి పాఠశాలలను మూసి వేయించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్యార్థుల ఆత్మహత్యలకు యాజమాన్యమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు చందు, నాగేంద్ర, పవన్‌కుమార్, ప్రశాంత్, కిరణ్‌బాబు, పాండు, ప్రతాప్, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఖాదర్, మహేష్, వెంకటేష్, అమీర్, దివాకర్, శ్రీను, ఆలీ దస్తగిరి పాల్గొన్నారు.

కోవెలకుంట్ల మండలంలో..

కోవెలకుంట్ల: మండలకేంద్రంలో ఎస్ఎఫ్ఐ , ఆర్‌పీఎస్ఎస్ఎఫ్ నాయకులు విద్యార్థులతో కలిసి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు మా బు, ఆర్‌పీఎస్ఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షుడు రవికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో తాగు నీరు కరవైందని, వసతి గృహ విద్యార్థులకు ధరలకు అనుగుణంగా మెస్, కాస్మొటిక్ చార్జీలు పెంచాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి మాబుహుస్సేన్, నాగేంద్ర, పవన్ పాల్గొన్నారు.

బేతంచెర్ల మండలంలో..

బేతంచెర్ల: మండలంలో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉదయ్, మండల అధ్యక్ష, కార్యదర్శులు షేక్షావలి, మధుకిరణ్, ఏఐవైఎఫ్ నాయకులు భార్గవ్, అశోక్ మాట్లాడుతూ జీఎస్టీ విధానంలాగే విద్యావిధానం, వైద్యవిధానాన్ని ప్రవేశపెట్టి చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కిరణ్, హేమంత్, మురళీ, శ్రీకాంత్, మహేశ్వర రెడ్డి, విజయ్, శ్రీకర్ పాల్గొన్నారు.



కోవెలకుంట్లలో విద్యార్థి సంఘాల నాయకుల ర్యాలీ

తట్టు, రుబెల్లా నివారణకు టీకాలు



అవుకు మండలంలో విద్యార్థికి టీకా వేస్తున్న వైద్య సిబ్బంది

అవుకు: మండలంలోని కునుకుంట్ల, చెన్నంపల్లె, శింగనపల్లె, శివవరం, మర్రికుంట తాండా, ఇస్త్రానాయక్ తాండ, మన్నేనాయక్ తాండల్లోని పిల్లలకు గురువారం తట్టు, రుబెల్లా నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం ఆఫీసర్ దేవసాగర్ మాట్లాడుతూ మండలంలో 13,302 మంది పిల్లలకు గాను 6690 మందికి టీకాలు వేశామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ హేమానళిని, హెల్త్ సూపర్‌వైజర్లు కమాల్‌సాహెబ్, సుశీలమ్మ, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు పాల్గొన్నారు.

కొలిమిగుండ్ల మండలంలో..

కొలిమిగుండ్ల: మండల పరిధిలోని అంకిరెడ్డిపల్లె, చింతలాయిపల్లె గ్రామాల్లోని పాఠశాలల్లో 982 మంది పిల్లలకు టీకాలు గురువారం వేసినట్లు డాక్టర్ ముక్తార్ పాషా తెలిపారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ చిన్నకంబయ్య, పీహెచ్ఎన్ సరోజమ్మ, ఆరోగ్య కార్యకర్తలు కొండయ్య, రామలక్ష్మి, మాధవీ, ధనలక్ష్మి, దానమ్మ, రోజమ్మ, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పేద విద్యార్థినికి ఆర్థిక సాయం

కోవెలకుంట్ల: డిగ్రీ చదువుతున్న పేద దళిత విద్యార్థిని లక్ష్మికి మానవతా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గురువారం సీఐ శ్రీనివాస రెడ్డి రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. కోవెలకుంట్ల మండలం వల్లంపాడు గ్రామానికి చెందిన ఓబులేసు కూతురు లక్ష్మి కర్నూలులోని కేవీఆర్ డిగ్రీ కళాశాలలో బీకాం తృతీయ సంవత్సరం చదువుతోంది. చదువుకు ఆర్థిక సాయం చేయాలని ఓబులేసు మానవతా స్వచ్ఛంద సంస్థ దృష్టికి తీసుకెళ్లడంతో సీఐ ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో ఎస్ఐలు మంజునాథ్, శ్రీధర్, విజయభాస్కర్, స్వచ్ఛంద సంస్థ సభ్యులు డాక్టర్ వెంకటేశ్వర రెడ్డి, డాక్టర్ ముని, పుల్లారెడ్డి, తిమ్మారెడ్డి, భక్తవత్సల రెడ్డి, రంగారెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

మృతుడి భార్యకు..

కోవెలకుంట్ల: స్థానిక ఎల్ఎం కాంపౌండుకు చెందిన కళ్యాణ్ (40) గురువారం అనారోగ్యంతో చనిపోవడంతో అంత్యక్రియల నిర్వహణకు రూ.5వేలను ఆయన భార్య సూర్యకుమారికి బీమా మిత్ర వేదవతి అందజేశారు. కళ్యాణ్ చంద్రన్న బీమాదారుడు కావడంతో మరో రూ. 25వేలను మంజూరు చేస్తారని ఏపీఎం బాబు చెప్పారు.

బనగానపల్లెలో అప్రకటిత విద్యుత్ కోతలు

బనగానపల్లె: పట్టణంలో అప్రకటిత విద్యుత్ కోతలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు రాష్ట్రంలో ఓ వైపు మిగులు విద్యుత్ ఉంది అంటూ అధికారులు చెబుతున్నారు. అయితే బనగానపల్లెలో మాత్రం ఎప్పుడు విద్యుత్ ఉంటుందో ఎప్పుడు పోతుందో అర్థం కాని పరిస్థితి. అప్రకటిత విద్యుత్ కోతల వల్ల పట్టణంలో కొన్ని ప్రాంతాల్లో నీరు కూడా ఆలస్యంగా వదిలే పరిస్థితులున్నాయి. నిత్యం పట్టణంలో ఏదో ఒక ప్రాంతంలో విద్యుత్ కోతలు విధిస్తుండడంతో పట్టణవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో విద్యుత్ కోతలు లేకుండా చూడాలని వారు కోరుతున్నారు.

విగ్రహ ప్రతిష్ఠ పూజలు



విగ్రహాలకు పూజ చేస్తున్న వేద పండితులు

కోవెలకుంట్ల: స్థానిక బాలికోన్నత పాఠశాల పక్కన నిర్మించిన అన్నపూర్ణా సమేత కాశీవిశ్వనాథ స్వామి ఆలయంలో గురువారం విగ్రహ ప్రతిష్ఠ పూజలు మొదలుపెట్టారు. ఉదయం గంగాయనం, గణపతి పూజ, పుణ్యాహవాచనం, అఖండ దీపారాధన, యాగశాల ప్రవేశం, కలశస్థాపన, మధ్యాహ్నం మంత్రపుష్పం, మహామంగళ హారతి, సాయంత్రం ధ్వజారోహణం, అంకురార్పణం నిర్వహించారు. పూజా కార్యక్రమంలో వేద పండితులు రవిశాస్త్రి, రామకృష్ణమూర్తి, సుధీర్‌కుమార్, సుబ్రహ్మణ్యశర్మ, నరసింహ శర్మ,నారాయణ శర్మ, ప్రసాద శర్మ, మురళీశర్మ పాల్గొన్నారు.

శ్రీకృష్ణుడి ఉత్సవ విగ్రహానికి ప్రాణ ప్రతిష్ఠ



శ్రీకృష్ణుడి ఉత్సవ విగ్రహం



హోమం నిర్వహిస్తున్న వేద పండితులు

బేతంచెర్ల: నంద్యాల రహదారిలో శ్రీకృష్ణ మందిరంలో పంచలోహ విగ్రహ ఉత్సవ మూర్తికి గురువారం ప్రాణప్రతిష్ఠ చేశారు. ఈ సందర్భంగా వేద పండితులు వీరయ్యశాస్త్రి, మల్లికార్జున, బసవ రాజు, మంజునాథ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం, ప్రసాద వితరణ చేశారు. పంచలోహ విగ్రహం విలువ రూ.1.40 లక్షలు ఉంటుందని వెంకటేశ్వర్లు తెలిపారు.

'పరిశ్రమలు, గనుల ఏర్పాటుకు
పర్యావరణ అనుమతి తప్పనిసరి'



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటరెడ్డి

కొలిమిగుండ్ల: పరిశ్రమలు, గనుల ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి పర్యావరణ అనుమతి తప్పక తీసుకోవాలని భూగర్భ గనుల శాఖ బనగానపల్లె ఏడీ వెంకటరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని అంకిరెడ్డిపల్లె జడ్పీ పాఠశాల ఆవరణలో గురువారం సాయి మానస నేచర్ ప్రైవేటు లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో గనులు, పరిశ్రమల యజమానులకు పర్యావరణ అనుమతులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏడీ మాట్లాడుతూ 5.1 హెక్టార్ల భూమిని లీజు పొందడానికి జిల్లా స్థాయిలో, 25 హెక్టార్ల పైబడి 50 హెక్టార్ల లోపు లీజు పొందడానికి విశాఖపట్టణం స్థాయిలో, 50 హెక్టార్ల పైబడి భూమిని లీజు పొందడానికి ఢిల్లీ స్థాయిలో పర్యావరణ అనుమతులు పొందాల్సి ఉంటుందన్నారు. గనులు తవ్విన తరువాత గని పూర్తి అయిన తరువాత వేస్టేజీతో గనులు పూడ్చి వేయాలన్నారు. కార్యక్రమంలో రజనీ, కుమార్, శ్రీకాంత్, టీడీ పీ జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంకటసుబ్బారెడ్డి, జిల్లా కార్యదర్శి రామేశ్వర రెడ్డి, మండలాధ్యక్షుడు రామేశ్వర రెడ్డి, నాపరాయి పరిశ్రమలు, గనుల యజమానులు పాల్గొన్నారు.

కృష్ణాష్టమి
వేడుకలకు ఏర్పాట్లు

కొలిమిగుండ్ల: మండలంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రబోధ సేవా సమితి ఉత్సవ కమిటీ సభ్యులు, అంకిరెడ్డిపల్లె గీతాశ్రమం ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. 14వ తేదీ కొలిమిగుండ్ల లలితా సుందరేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీకృష్ణుడి ప్రతిమ ఏర్పాటు చేసి పూజలు నిర్వహిస్తామని, 15వ తేదీన గ్రామోత్సవం ఉంటుందని ప్రబోధ సేవా సమితి సభ్యులు తెలిపారు. అంకిరెడ్డిపల్లె గీతాశ్రమంలో స్వామి వారికి పూజలు, అన్నదానం, భజనలు నిర్వహిస్తామని ఆశ్రమ సభ్యులు తెలిపారు.

15న సద్గురు ఆరాధన,
శ్రీకృష్ణాష్టమి వేడుకలు

బేతంచెర్ల: పట్టణంలోని పూదోట మఠం అవధూత ఆనందనాథ స్వామి ఆరాధన మహోత్సవాలతో పాటు శ్రీకృష్ణాష్టమి వేడుకలను వైభవంగా నిర్వహించనున్నట్లు పూదోట మఠం కమిటీ సభ్యులు గురువారం తెలిపారు. ఉదయం నగర సంకీర్తన, భగవద్గీత సామూహిక పారాయణం ఉంటాయని తెలిపారు. సాయంత్రం సరస్వతీ విద్యామందిర్ బాలబాలికలతో ఉట్టికొట్టడం, కోలాట నృత్యం, భగవద్గీత పోటీలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమాలకు భక్తులు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

తహసీల్దారు కార్యాలయంలో
సిబ్బంది కొరత

బనగానపల్లె: స్థానిక తహసీల్దారు కార్యాలయంలో సిబ్బంది కొరత ఉంది. మండలంలో 22 మంది వీఆర్వోలకు కేవలం 10 మంది మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దారు, సీనియర్ అసిస్టెంట్, తహసీల్దారు కార్యాలయంలో ఇద్దరు జూనియర్ అసిస్టెంట్లు, సీనియర్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. జూనియర్ అసిస్టెంట్ విధులను వీఆర్వోలే నిర్వహిస్తున్నారని తహసీల్దార్ చెప్పారు.

మైదానం చదును



చదును పనుల్లో గ్రామస్థులు

బనగానపల్లె రూరల్: మండలంలోని చెర్వుపల్లె ఉర్దూ ప్రాథమిక పాఠశాల ఆవరణలోని మైదానాన్ని గ్రామస్థులు గురువారం చదును చేయించారు. కంకర చిప్పను తొలించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్ రహీం మాట్లాడుతూ గ్రామస్థులు, గ్రామ పెద్దలు సహకరించి చిప్పను పాఠశాల మైదానంలో తొలించి విద్యార్థులు ఆడుకోవడానికి మైదానాన్ని తీర్చిదిద్దామన్నారు. మైదానం అభివృద్ధికి సహకరించిన గ్రామస్థులకు ప్రధానోపాధ్యాయుడు కృతజ్ఞతలు తెలిపారు.

'భూ సమస్యలు పరిష్కరించాలి'

బనగానపల్లె: మండలంలో అధికంగా ఉన్న భూ వివాదాలు, సమస్యలను రెవెన్యూ అధికారులు పరిష్కరించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి పూలరాజు డిమాండ్ చేశారు. గురువారం ఆయన తహసీల్దారు కార్యాలయ ఆవరణలో విలేఖర్లతో మాట్లాడుతూ అధికారుల చుట్టూ నెలల తరబడి తిరుగుతున్నా కాలయాపన తప్పా సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆరోపించారు. జాప్యం చేస్తే రైతుల మధ్య ఘర్షణలు జరిగే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు వెంకటసుబ్బయ్య, బాలుడు, వెంకటలక్ష్మమ్మ, మద్దిలేటి, నారాయణ, సాయిదత్ పాల్గొన్నారు.

రైల్వేలైన్ అభివృద్ధికి భూ సేకరణ



అభివృద్ధి పనులకు సంబంధించిన కాగితాలను పరిశీలిస్తున్న తహసీల్దారు వెంకటేశ్వర్లు

సంజామల: అక్కంపల్లె సమీపంలో రైల్వేలైన్ అభివృద్ధికి తహసీల్దారు వెంకటేశ్వర్లు భూ సేకరణ చేశారు. గురువారం ఆర్ఐఎస్ఈఎస్ సామాజిక కమిటీ నిపుణులు లైన్‌కు అవసరమైన భూములను పరిశీలించారు. ఆయా గ్రామాల రైతులతో తహసీల్దారు సమావేశమయ్యారు. ఎకరా రూ.10లక్షలు విలువ చేసే భూములను కోల్పోయామని, ప్రభుత్వం అతి తక్కువ పరిహారం చెల్లించిందని, భూములు కోల్పోయిన ప్రతి రైతుకు పునరావాసం కల్పించాలని కోరారు. సమస్యను కలెక్టరుకు విన్నవించి న్యాయం చేస్తామని తహసీల్దార్ చెప్పారు.

కార్యక్రమంలో ఆర్ఐఎస్ఈఎస్ సామాజిక కమిటీ నిపుణులు దేవరాజు, శామ్యేలు, డిప్యూటీ తహసీల్దారు విజయకుమార్, ఈవోపీఆర్డీ చక్రధర్, వీఆర్వో ఎరుకలయ్య పాల్గొన్నారు.

'కొర్ర సాగులో మెలకువలు పాటించాలి'



కొర్ర పంటపై రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారి సురేష్ రెడ్డి

కొలిమిగుండ్ల: కొర్రసాగులో మెలకువలు పాటించాలని వ్యవసాయాధికారి సురేష్ రెడ్డి సూచించారు. వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో పెట్నికోటలో గురువారం కొర్ర సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. గతంలో కొర్ర ప్రదర్శనా క్షేత్రాన్ని ఏర్పాటు చేశారు. రైతులను కొర్ర పంట పొలంలోకి తీసుకెళ్లి అవగాహన కల్పించారు. రబీ అనంతరం భూమి ఖాళీగా ఉండకుండా కొర్ర పంట సాగును ప్రోత్సహిస్తున్నామన్నారు. కొర్ర పంటను తక్కువ ఖర్చుతోసాగు చేయవచ్చునని, దిగుబడి అధికంగా ఉండి లాభసాటిగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఆత్మ అధికారి ఉమామహేశ్వర రెడ్డి, ఎంపీఈవో నరసింహారెడ్డి, ఏఈవో నాగరాజు, సూర్యనారాయణ రెడ్డి, వెంకట కొండారెడ్డి, పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనం నడిపినందుకు జైలు, జరిమానా

కోవెలకుంట్ల: మద్యం తాగి బైక్ నడిపిన సుధీర్ అనే వ్యక్తిని గురువారం కోవెలకుంట్ల కోర్టులో పోలీసులు హాజరుపర్చారు. జడ్జి బాబు సుధీర్‌కు 15 రోజులు జైలు శిక్ష, రూ.500 జరిమానా విధించడంతో ఆళ్లగడ్డ సబ్ జైలుకు తరలించినట్లు ఎస్ఐ మంజునాథ్ గురువారం తెలిపారు.

ఫారంపాండ్స్ నిర్మాణాల లక్ష్యాన్ని అధిగమించాలి: ఎంపీడీవో

ప్యాపిలి: ఫారంపాండ్స్ నిర్మాణాల లక్ష్యాన్ని అధిగమించాలని ఎంపీడీవో అమృతరాజ్ అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలో దాదాపు 1,300ల ఫారంపాండ్స్ నిర్మించాలని కలెక్టర్ ఆదేశాలు ఇచ్చార న్నారు. అయితే ప్రస్తుతం దాదాపు 700 మాత్రమే పూర్తయినట్లు తెలిపారు. మిగిలిన నిర్మాణాలను నెలరోజుల్లో పూర్తి చేయాలని సూచించారు. ఉపాధి సిబ్బంది గ్రామాల్లో తిరిగి ఫారంపాండ్స్ నిర్మాణాలపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈసమావే శంలో ఏపీవో షుకూర్, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

శిథిలావస్థలో ప్రాచీన దేవాలయాలు

- అక్రమార్కుల గుప్పెట్లో మాన్యాలు
- ధూప, దీపానికి నోచుకోని ఆలయాలు
- పట్టించుకోని దేవాదాయ శాఖాధికారులు

ప్యాపిలి: మండలంలోని పలు గ్రామాల్లో ప్రాచీన దేవాలయాలు శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. అయితే పురాతన ఆలయాలను పర్యవేక్షించాల్సిన దేవాదాయ శాఖాధికారులు పట్టించుకోవడంలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

అక్రమార్కుల గుప్పెట్లో మాన్యాలు

మండలంలోని ప్యాపిలి చెన్నకేశవస్వామి ఆలయం, సుబ్రహ్మణేశ్వరస్వామి మఠం, ఓబులదేవరపల్లిలో లక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవాలయం, రాచర్లలో కాళికదేవి ఆలయం, గుడిపాడులో శివాలయం, జలదుర్గంలో చింతలనాయుడు ఆలయాలకు భూములున్నాయి. ఒక్కో ఆలయానికి 50 ఎకరాల నుంచి 100 ఎకరాల వరకు ఉన్నాయి. అయితే ఈ భూములన్నీ ఆయా గ్రామాల్లోని అక్రమార్కుల గుప్పెట్లో ఉన్నాయన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

పట్టించుకోని దేవాదాయ శాఖాధికారులు

ప్రాచీన ఆలయాల బాగోగులను చూడాల్సిన దేవాదాయ శాఖాధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్న విమర్శలున్నాయి. మాన్యం భూములను బహిరంగంగా వేలాలు నిర్వహించి ఏటా ఆదాయాన్ని పెంచాల్సి ఉంది. అయితే అధికారులు మాత్రం పెత్తందారుల ఒత్తిళ్లకు తలొగ్గి రహస్యంగా మాన్యం వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి మండలంలోని మాన్యాలను ఆయా దేవాలయాలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



ప్యాపిలిలోని చెన్నకేశవస్వామి ఆలయం

'పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి'



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

వెల్దుర్తి: ప్రతి ఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా రీసోర్స్ పర్సన్ రవిచంద్రన్, శిక్షణ మేనేజర్ గిడ్డేష్ సూచించారు. గురువారం పట్టణంలోని పాతబస్టాండులోని దుకాణదారులకు జీరో వేస్ట్ ప్రాజెక్టు, క్రాష్ ప్రోగ్రామ్ గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాయంత్రం పూట రోడ్లపై చెత్తను వేస్తున్నారని, దీని వల్ల బస్టాండు ప్రాంతం దుర్వాసన వెదజల్లుతోందన్నారు. అలాకాకుండా ప్రతి ఒక్కరూ చెత్త బుట్టను ఏర్పాటు చేసుకొని గ్రామ పంచాయతీ ట్రాక్టర్లు, రిక్షాలలోనే వేయాలన్నారు. కార్యక్రమంలో రీసోర్స్ పర్సన్లు జేమ్స్ కృపవరం, సురేంద్రరావు, పంచాయతీ కార్యదర్శులు, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

'వేడి చేసి చల్లార్చిన నీరు తాగాలి'



విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి

డోన్: విద్యార్థినులు వేడి చేసి చల్లార్చిన నీరు తాగాలని డోన్ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని బీసీ బాలికల సంక్షేమ వసతి గృహంలో మన ఆరోగ్యం- గృహ వైద్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సీజన్‌లో పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని అన్నారు. దీని వల్ల దోమలు వ్యాప్తి చెందవన్నారు. ఆయుర్వేద ఆసుపత్రి కాంపౌండర్ శ్రీనివాసులు, హాస్టల్ వార్డెన్ నాగలక్ష్మమ్మ పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం

డోన్(రూరల్): రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన విద్యాసంస్థల బంద్ డోన్ పట్టణంలో విజయవంతమైంది. పట్టణ ప్రధాన కూడలి ప్రాంతాల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రైవేటు విద్యాసంస్థలను, ప్రభుత్వ పాఠశాలలను బంద్ చేయించారు. అనంతరం తహసీల్దార్ మునిక్రిష్ణయ్యకు వినతిపత్రాలు అందజేశారు. ఈసందర్భంగా ఏఐఎస్ఎఫ్ తాలూకా కార్యదర్శి శివన్న, పీడీఎస్‌యూ నాయకులు రవి, ఎస్ఎఫ్ఐ నాయకులు హరిశంకర్ మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రైవేటు పాఠశాలలో అధిక ఫీజుల వసూళ్లను అరికట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమాల్లో ఆయా విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

వెల్దుర్తిలో.. విద్యారంగ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు హరిక్రిష్ణ, మనోహర్ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం వెల్దుర్తి పట్టణంలో చేపట్టిన విద్యాసంస్థల బంద్ ప్రశాంతంగా ముగిసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని, మెస్ చార్జీలు పెంచాలని, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అంతకుముందు సీపీఐ కార్యాలయం నుంచి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు మహేష్, పరశురాముడు, మనోహర్, లక్ష్మణ్, రాము, మధు, రవితేజ పాల్గొన్నారు.

ప్యాపిలిలో.. విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ విద్యార్థి సంఘాలు చేపట్టిన విద్యాసంస్థల బంద్ గురువారం విజయవంతమైంది. ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ సంఘాల నాయకులు వేర్వేరుగా ర్యాలీగా వెళ్లి పట్టణంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను బంద్ చేయించారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ పాఠశాలలు, వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. విద్యార్థులకు సంబంధించి ఫీజురీయంబర్స్, ఉపకార వేతనాలు విడుదల చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ సంఘాల నాయకులు అల్లిపీరా, శంకర్, నాయుడు, బాష, హేమాద్రిగౌడ్, విశ్వనాథ్ పాల్గొన్నారు.



డోన్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు, విద్యార్థులు

జీఎస్ఐ మ్యాప్ తయారీలో అధికారులు

డోన్: డోన్ మున్సిపాలిటీ జీఎస్ఐ మ్యాప్ తయారీ కోసం అధికారులు కసరత్తు చేస్తున్నారు. హైదరాబాద్‌కు చెందిన ఆర్‌వీ అసోసియేట్ ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారుల సహకారంతో మ్యాప్‌ను తయారు చేస్తున్నారు. గురువారం కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ రమణారెడ్డి, అడిషనల్ సిటీ ప్లానర్ క్రిష్ణకిషోర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రమేష్‌బాబుతో మ్యాప్‌పై చర్చించారు. ఈ సందర్భంగా ఆర్‌వీ అసోసియేట్ సాంకేతిక నిపుణులు పట్టణంలోని ప్రతి ఇంటికి సంబంధించిన అసెస్‌మెంట్, డోర్ నెంబర్‌ను ఏవిధంగా అనుసంధానం చేస్తారో వివరించారు. త్వరలో జీఎస్ఐ మ్యాప్‌ను పూర్తి చేస్తామని ఆర్‌వీ అసోసియేట్ బృందం తెలిపింది. టీపీఎస్ సునిల్‌రాజు పాల్గొన్నారు.



మ్యాప్‌ను పరిశీలిస్తున్న కర్నూలు అడిషనల్ కమిషనర్ రమణారెడ్డి

'ఎంఆర్ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలి'





చిన్నారులకు టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

డోన్(రూరల్): పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని చిన్నమల్కాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎంపీహెచ్‌ఈవో ప్రభాకర్ అన్నారు. గురువారం మండలంలోని గోవర్ధనగిరి జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తట్టు, రుబెల్లా వ్యాధులను అరికట్టేందుకు ప్రభుత్వం ఈ వ్యాక్సిన్ వేస్తుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం అబ్దుల్‌అజీమ్, హెల్త్ సూపర్‌వైజర్ చిన్నయ్య, హెల్త్ సిబ్బంది వెంకటలక్ష్మి, మరియమ్మ, పద్మావతి, పాఠశాల ఉపాధ్యాయులు అప్పారావు, రంగస్వామి, సుదర్శనం పాల్గొన్నారు.

ప్యాపిలిలో.. పిల్లల ఆరోగ్యం కోసమే ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తున్నట్లు వైద్యాధికారి చెన్నకేశవులు తెలిపారు. గురువారం మండలంలోని ప్యాపిలి, పి.ఆర్.పల్లి, ఎన్.రంగాపురం, ఓబులదేవరపల్లి, నల్లబల్లి తదితర గ్రామాల్లో పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి చెన్నకేశవులు మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వ్యాక్సిన్ వేస్తుందన్నారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ రాఘవేంద్రగౌడ్, సూపర్‌వైజర్లు మనోహర్‌రెడ్డి, రమణ, దానమ్మ, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

'కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు అందించాలి'



సమావేశంలో మాట్లాడుతున్న క్రిష్ణయ్య

డోన్(రూరల్): ట్రాన్స్‌కోలో కాంట్రాక్ట్ కింద పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అందించాలని ఏపీఈయూ 1104 యూనియన్ రీజనల్ అధ్యక్షుడు క్రిష్ణయ్య, రీజనల్ సెక్రటరీ హుసేనయ్య కోరారు. గురువారం డోన్ పట్టణంలోని సబ్‌స్టేషన్ ఆవరణలో 1104 యూనియన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జెఎల్ఎం జోనల్ స్థాయి రిక్రూట్‌మెంట్ వెంటనే చేపట్టాలని, విధి నిర్వహణలో మరణించిన కాంట్రాక్ట్ కార్మికులకు రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, విద్యుత్ సంస్థలో కాంట్రాక్ట్ కార్మికులను విలీనం చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో 1104 యూనియన్ నాయకులు ప్రసాద్, ఎస్.ఆర్.గుప్తా, వెంకటసుబ్బయ్య, భాస్కర్‌రావు, గణేష్, నాగచంద్రుడు, షబ్బీర్ పాల్గొన్నారు.

డోన్‌లో వర్షం

డోన్(రూరల్): ఉపరితల ఆవర్తనం ప్రభావంతో డోన్‌లో గురువారం సాయంత్రం వర్షం కురిసింది. దీంతో పట్టణంలోని ప్రధాన కూడలి ప్రాంతాలన్నీ చిత్తడిగా మారాయి. కాలువల్లో ప్రవహించే నీరు రోడ్ల మీదకు రావడంతో వాహనచోదకులు, పాదచారులు ఇబ్బందులు పడ్డారు.

ఉద్యమ సారథి యూటీఎఫ్

● 44వ ఆవిర్భావ దినోత్సవంలో నాయకులు



యూటీఎఫ్ జెండాను ఆవిష్కరిస్తున్న జిల్లా నాయకులు

కర్నూలు(ఎడ్యుకేషన్): ఉపాధ్యాయ ఉద్యమ సారథి ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అని యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే.సురేష్‌కుమార్, డి.రామశేషయ్య తెలిపారు. గురువారం స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సంస్థ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 44 సంవత్సరాల నుంచి నిరంతరం ప్రభుత్వ విద్యారంగ సమస్యలపైన ఉపాధ్యాయుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తోందని అన్నారు. రాష్ట్రంలో యూటీఎఫ్‌కు 1.25 లక్షల సభ్యత్వం ఉన్నదని తెలిపారు. ఈ సమావేశంలో యూటీఎఫ్ నాయకులు జయరాజు, హేమంత్, రఫిక్, మద్దిలేటి, తిమ్మన్న, పాండు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌యూ అభివృద్ధికి రూ.200 కోట్లు కేటాయించాలి

● విద్యార్థి సంఘాల డిమాండ్

కర్నూలు(ఎడ్యుకేషన్): రాయలసీమ యూనివర్సిటీ అభివృద్ధికి రూ.200 కోట్లు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ సంఘాలు డిమాండ్ చేశాయి. రాష్ట్ర శాఖ బంద్ పిలుపు మేరకు ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో గురువారం స్థానిక రాయలసీమ యూనివర్సిటీలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ వర్సిటీ నాయకులు సురేష్, రమణ మాట్లాడుతూ ఎన్నికల ముందు వర్సిటీ అభివృద్ధికి నిధులు ఇస్తామని చెప్పి ప్రస్తుతం ఆ ఊసే ఎత్తకపోవడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ విద్యార్థి సంఘాల నాయకులు గిరీష్, అనితా, దాస్, వినోద్, ఉస్మాన్, విద్యార్థులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆందోళన

'దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా ఇవ్వాలి'

కర్నూలు(ఎడ్యుకేషన్): దళిత మత స్వేచ్ఛను హరించి వేస్తున్న 1950 రాష్ట్రపతి ఉత్తర్వులను సవరించి దళిత క్రైస్తవులను షెడ్యూల్డ్ కులం(ఎస్సీ) జాబితాలో చేర్చాలని ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ బి.అబ్రహాం లింకన్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక కలెక్టరేట్ వద్ద ఫెడరేషన్ పిలుపు మేరకు ఆగస్టు 10వ తేదీన బ్లాక్ డేగా ప్రకటిస్తూ దళిత క్రైస్తవులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా అబ్రహాం లింకన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీలకు బీసీ సర్టిఫికెట్లు ఇవ్వడం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీఎఫ్ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జి.పాల్‌ప్రసాద్, డి.మోహన్, స్వామిదాస్, ఎంఆర్‌పీఎస్ నాయకుడు సోమసుందరం, మాలమహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవదాసు పాల్గొన్నారు. అనంతరం డీఆర్‌వో గంగాధర్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు.



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న దళిత క్రైస్తవులు

సీ.క్యాంప్ రైతు బజార్

గురువారం ధరలు (కిలో.. రూ.)

టమోటా	50
వంకాయ	30-36
బెండ	14
పచ్చిమిర్చి	30-36
కాకర	18
బీర	12
క్యాలీఫ్లవర్	36
క్యారెట్	44
క్యాబేజీ	24
బీన్స్	52
దొండ	16
ఆలు	20
ఉల్లి	28
చౌలేకాయలు	18
సొరకాయ	10
బుడంకాయ	10
దోసకాయ	12
చిక్కుడు	36
బీట్‌రూట్	38
ముల్లంగి	20
సీమవంకాయ	30
మునగ(1)	4
నిమ్మ(1)	2
అల్లం	60
చామ	40
క్యాప్సికం	46
ఎర్రమిర్చి	42

- కర్నూలు(అగ్రికల్చర్)

'పారిశుధ్య కార్మికులకు అవకాశం ఇవ్వాలి'

కర్నూలు(హాస్పిటల్): త్వరలో భర్తీకానున్న ట్రామాకేర్, స్ట్రెచ్చర్ బాయ్ పోస్టుల భర్తీలో విద్యార్హత ఉన్న శానిటేషన్ కార్మికులకు అవకాశం కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మునెప్ప, నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి కోరారు. ఈ మేరకు పెద్దాసుపత్రి సూపరింటెండెంట్‌ను ఆయన చాంబర్‌లో కలిసి విన్నవించారు. పారిశుధ్య కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ కార్డులు కాంట్రాక్టర్‌తో ఇప్పించాలని కోరారు. అనంతరం సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్, సీఎస్ఆర్ఎంవో డాక్టర్ శ్రీరాములు సన్మానించారు.



సూపరింటెండెంట్‌ను సన్మానిస్తున్న ఏఐటీయూసీ నాయకులు



శిథిలమైన డ్వామా కార్యాలయ ప్రాకారం




కలెక్టరేట్ భవనం.. వెనుక ఇలా..

మధ్యలో వదిలేశారు

● కళావిహీనంగా కలెక్టరేట్
● ముందుకు సాగని మరమ్మతులు

కలెక్టరేట్ కార్యాలయంలోనే చేపట్టిన మరమ్మతు పనులను మధ్యలోనే వదిలేశారు. శిథిలమైన బాహ్య గోడలకు మరమ్మతులు చేసేందుకు గత కలెక్టర్ హయంలో శ్రీకారం చుట్టారు. ఆర్అండ్‌బీ అధికారులకు పనులను అప్పగించారు. వారు ముందు భాగంలో పనులు పూర్తి చేశారు. వెనుక భాగంలో ఉన్న స్టేట్ బ్యాంక్, ఏపీఎంఐపీ బాహ్యగోడలు శిథిలావస్థకు చేరినా మరమ్మతులు మరిచారు. చేసిన పనుల్లో నాణ్యతా లోపం కనిపిస్తోంది. గోడలపై ఉన్న కొమ్మలను తొలగించి, ప్లాస్టరింగ్ చేశారు. అయితే రెండు నెలలు కూడా గడవకనే గోడలకు చెమ్మ వస్తోంది. చీలికలు ఏర్పడి చెట్లు పెరిగాయి. చిన్నచిన్న మరమ్మతులు చేసి కలెక్టరేట్ ముందు భాగాన్ని మాత్రమే అందంగా తీర్చిదిద్దారు. వర్షాకాలం కావడం, పాత పైపులైన్‌లను అలాగే ఉంచడం వల్ల నీరు లీకై గోడలకు చెమ్మ పడుతోంది. సీపీవో కార్యాలయ భవనం వెలుపల గోడలను అందంగా తీర్చిదిద్దారు. కానీ బాత్ రూంలకు వెళ్లే పైపు లైన్ లీకవుతోంది. లీకవుతున్న పైపు లైన్‌లను మార్చకుండా మరమ్మతులు చేశారు. దీంతో గోడలు మరింత దెబ్బతింటున్నాయి. లక్షల రూపాయాలు వెచ్చించి చేపట్టిన పనులు నిరుపయోగంగా మారడం విమర్శలకు తావిస్తోంది. గోడల మరమ్మతు సమయంలో పైపులైన్‌ను మార్చివుంటే సమస్య వచ్చేది కాదు. డ్వామా, వ్యవసాయశాఖ, డీఆర్‌డీఏ భవంతుల గోడలు శిథిలమై, చెట్ల పొదలతో నిండాయి. కలెక్టరేట్ పనులే ఇలా ఉంటే ఇక ఇతర పనుల పరిస్థితి ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

- కర్నూలు(కలెక్టరేట్)



పెచ్చులూడిన సీలింగ్



గోడలపై మొలిచిన చెట్లు

గణపతికి ప్రత్యేక పూజ

కర్నూలు(కార్పొరేషన్): నగర శివారులోని మయూరి గ్రీన్‌ల్యాండ్స్‌లో వెలసిన స్వయంభూ అభీష్ట జ్ఞాన గణపతి ఆలయంలో శుక్రవారం సంకష్టహరిచతుర్థి వ్రతం నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త జంపాల మధుసూదన్‌రావు గురువారం తెలిపారు. ఉదయం 10 గంటలకు ఆలయంలో లక్ష్మీగణపతి హోమం సాయంత్రం 6 గంటలకు సంకష్టహరచతుర్థి వ్రతం నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. శ్రావణమాసంలో నిర్వహించే ఈ ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు.



స్వయంభు అభీష్ట జ్ఞాన గణపతి

సత్యనారాయణ స్వామికి వెండి తొడుగు



స్వామి సన్నిధిలో దాతలు

కర్నూలు (కల్చరల్): స్థానిక కొత్తపేటలోని రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో శ్రావణ గురువారం సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక భక్తులు కొండయ్య గౌడ్, నాగరత్నమ్మ దంపతులు స్వామివారికి మూడు కిలోల వెండి తొడుగును కానుకగా అందజేశారు.

నేడు బస్సుల్లో ఖాళీ సీట్ల వివరాలు

రూటు	ఏ/సీ బస్సుల్లో		నాన్ ఏ/సీ బస్సుల్లో	
	పగలు	రాత్రి	పగలు	రాత్రి
హైదరాబాద్	29	32	250	173
బెంగళూరు	29	14	191	178
చెన్నై	0	25	65	15
విజయవాడ	0	0	236	122

రిజర్వేషన్ కోసం సెల్: 9959225826 (కర్నూలు రూరల్)

డ్రైనేజీ సమస్య పరిష్కరిస్తాం: కమిషనర్



సిల్వర్‌జూబ్లీ కళాశాల పరిసరాలు పరిశీలిస్తున్న కమిషనర్

కర్నూలు(కార్పొరేషన్): నగరంలోని సిల్వర్ జూబ్లీ కళాశాల పరిసరాల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య పరిష్కరిస్తామని మున్సిపల్ కమిషనర్ హరినాథ్‌రెడ్డి తెలిపారు. డ్రైనేజీ సమస్యలపై వచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం కమిషనర్ కళాశాల పరిసరాలను పరిశీలించారు. కొంత కాలంగా అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనిచేయక దుర్గంధం వెదజల్లడంతో ఇబ్బంది పడుతున్నట్లు విద్యార్థులు కమిషనర్‌కు తెలిపారు. కమిషనర్ స్పందిస్తూ అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటానని హామీనిచ్చారు. అలాగే కళాశాల పరిసర కాలనీల్లో డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచనున్నట్లు తెలిపారు. కళాశాలలోని 750 మంది విద్యార్థులు మొక్కలునాటి సంరక్షించాలని కమిషనర్ విద్యార్థులకు సూచించారు. మున్సిపల్ ఇంజనీరు రమణమూర్తి, ఆరోగ్య అధికారి వీరశేఖర్, ఏఈ శ్రీనివాసనాయుడు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

వర్గీకరణ సమస్య పరిష్కరించాలి: దండు



ఉపముఖ్యమంత్రి కేఈకి నాయకుల వినతి పత్రం

కర్నూలు(కార్పొరేషన్): ఎస్సీ వర్గీకరణ సమస్య ఇప్పటికైనా పరిష్కరించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్య మాదిగ కోరారు. ఈ మేరకు ఉప ముఖ్యమంత్రి కేఈ క్రిష్ణమూర్తికి గురువారం వినతి పత్రం అందజేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2000 సంవత్సరంలో తెలుగుదేశం ప్రభుత్వం రాష్ట్రపతి ఉత్తర్వుల మేరకు ఎస్సీ వర్గీకరణ అమలు చేసిందన్నారు. నాలుగు సంవత్సరాల అనంతరం 2004 లో సాంకేతిక కారణాలతో సుప్రీం కోర్టు వర్గీకరణ రద్దు చేసిందని, అమలు చేసిన 4 సంవత్సరాలలో మాదిగ ఉప కులాలకు విద్య, ఉద్యోగ రంగాల్లో న్యాయం జరిగిందని అన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే వర్గీకరణ తిరిగి అమలు చేస్తారని ఆశలు పెట్టుకున్నామని, 3 సంవత్సరాలు గడిచినా బిల్లు పార్లమెంట్‌లో చర్చకు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రధాని నరేంద్రమోదీ దృష్టికి సమస్య తీసుకెళ్లి న్యాయం చేయాలని ఉప ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు గోపి మాదిగ, పురుషోత్తం, నరసింహుడు, వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

16 నుంచి అగ్రిగోల్డ్ బాధితుల చైతన్య యాత్ర

కల్లూరు: ఇచ్ఛాపురం నుంచి అనంతపురం వరకు ఈనెల 16 నుంచి అగ్రిగోల్డ్ బాధితుల చైతన్య యాత్ర చేయనున్నట్లు అగ్రిగోల్డ్ బాధితుల చైతన్య యాత్ర చేయనున్నట్లు అగ్రిగోల్డ్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు ముప్పాళ్ల నాగేశ్వరరావు తెలిపారు. గురువారం సీఆర్ భవన్‌లో జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి కార్యదర్శి తిరుపతిరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి కే.రామాంజనేయులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముప్పాళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ అగ్రి గోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని 2015 మార్చిలో చేసిన దీక్షల ఫలితంగా ప్రభుత్వం 23న కీలక హామీ ఇచ్చిందన్నారు. సమావేశంలో అగ్రిగోల్డ్ ఏజెంట్లు రమేష్, నాగేంద్ర, మురళీధర్ పాల్గొన్నారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న నాగేశ్వరరావు

14న కబడ్డీ పోటీలు

కర్నూలు(స్పోర్ట్స్): శ్రీకృష్ణ జయంతి పురస్కరించుకొని నంద్యాల పట్టణంలోని కృష్ణదేవాలయం ఆవరణలో ఈనెల 14న పురుషులకు జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు యాదవ సంఘం పెద్దలు పోటీల నిర్వాహకులు సుబ్రహ్మణ్యం యాదవ్ తెలిపారు. విజేతలకు వరుసగా 15వేలు, 10వేలు, 8వేలు, 5 వేలు, 2 వేలు బహుమతులు, ఒక వెయ్యి, (6వ బహుమతి) ఇస్తున్నట్లు వారు తెలిపారు. 13వ తేదీలోపు రాత్రి 8 గంటలలోపు ఫోన్ ద్వారా ఎంట్రీలు పంపవచ్చన్నారు. ప్రవేశ రుసుం రూ.300 చెల్లించాలి. వివరాలకు 9441243601, 9441808626 సంప్రదించాలన్నారు.

13న జిల్లా బేస్‌బాల్ జట్ల ఎంపిక

కర్నూలు సిల్వర్ జూబ్లీ కళాశాల క్రీడా మైదానంలో ఈనెల 13న సబ్ జూనియర్ బాల బాలికలకు జిల్లా స్థాయి బేస్‌బాల్ జట్ల ఎంపిక నిర్వహిస్తున్నట్లు సంఘం కార్యదర్శి కళ్యాణ్ కుమార్ తెలిపారు. ఆసక్తిగలవారు పుట్టిన తేదీ పత్రం, ఆధార్‌కార్డు, నాలుగు ఫొటోలతో హాజరు కావాలన్నారు. వివరాలకు 9160777876లో సంప్రదించాలన్నారు.

వృద్ధులకు దుస్తుల పంపిణీ

కర్నూలు(రాజ్‌విహార్): నగరంలోని అమ్మ వృద్ధ శరణాలయంలో శ్వేత రూరల్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం వృద్ధులకు చీరలు, టవళ్లు, 25 కిలోల బియ్యం పంపిణీ చేశారు. తన పుట్టిన రోజున ఏటా సేవ కార్యక్రమాలు చేపడుతున్నట్లు సొసైటీ అధ్యక్షుడు సోమ శంకరయ్య తెలిపారు. దేవరశెట్టి గురువయ్య శరణాలయానికి రూ.1000 అందజేశారు. కార్యక్రమంలో సుబ్బరాముడు, రఘునాథరెడ్డి, భాస్కర్, గురువయ్య, వృద్ధాశ్రయం వ్యవస్థాపకురాలు భాగ్యలక్ష్మి, వరలక్ష్మి పాల్గొన్నారు.

'సర్వసభ్య సమావేశం జరపాలి'



చాంద్ బాషా

కర్నూలు(న్యూసిటీ): ప్రగతి మహిళా పరస్పర సహకార సంఘం సభ్యులకు న్యాయం జరగాలంటే సర్వసభ్య సమావేశం జరపాలని సంఘం మాజీ సీఈఓ చాంద్ బాషా డిమాండ్ చేశారు. సీఈఓ షకీలా డిపాజిటర్లను, బయ్యర్లను బెదిరిస్తూ తన మీద లేని పోని ఆరోపణలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. గురువారం నగరంలోని మయూరి హోమ్స్‌లోని తన నివాసంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ రెండు రాష్ట్రాల ప్రగతి మహిళా సంఘం సభ్యులను మోసం చేసేందుకు సీఈఓ షకీలా, డైరెక్టర్లు సిద్ధమయ్యారని ఆయన ఆరోపించారు. ఎలాంటి ప్రభుత్వం సహకారం లేకుండా కేవలం మహిళల పొదుపుపై మాత్రమే ఆధారపడి కోట్ల రూపాయలు టర్నోవర్ చేస్తున్న సంఘాన్ని తప్పుదోవ పట్టించేందుకే డైరెక్టర్లు తన మీద నిరాధారమైన ఆరోపణలు, విమర్శలు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సీఈఓగా బాధ్యతలు తీసుకున్న షకీలా సంఘం సభ్యుల దగ్గర డబ్బులు వసూలు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని ఆయన అన్నారు. బాధితులను కూడగట్టి కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహిస్తానని ఆయన స్పష్టం చేశారు.

కార్మిక చట్టాలపై అవగాహన

కర్నూలు(రూరల్): జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఆర్టీసీ కర్నూలు-1 డిపోలో గురువారం సాయంత్రం కార్మిక చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఎంఏ సోమశేఖర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు అందిస్తున్న చంద్రన్న బీమా పథకాన్ని న్యాయ సేవాధికార సంస్థ ద్వారా చట్టాలపై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. లోక్ అదాలత్ సభ్యులు కోటేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులు విధి నిర్వహణలో భాగంగా ప్రమాదానికి గురైనప్పుడు ప్రభుత్వం నుంచి పరిహారం ఎలా పొందాలనే విషయం ఆర్టీసి కార్మికులకు వివరించారు. డిప్యూటీ సీఎంఈ రమేష్‌బాబు మాట్లాడుతూ కార్మికులకు చట్టాలపై అవగాహన కల్పించడం అభినందనీయమని అన్నారు. న్యాయవాది తిరుపతయ్య, కర్నూలు-1, 2 డిపో మేనేజర్లు, అబ్దులుల్లా, జగన్‌మోహన్‌రావు, లోక్ అదాలత్ సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జడ్జి సోమశేఖర్

నిడ్జూరులో ఉచిత దంత పరీక్షలు



దంతాలు పరీక్షిస్తున్న వైద్యులు

కర్నూలు (కల్చరల్): సుంకేసుల రోడ్డులోని సెయింట్ జోసెఫ్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో గురువారం జీ పుల్లారెడ్డి డెంటల్ కళాశాల వైద్యులు ఉచిత దంత పరీక్షలు నిర్వహించారు. మొబైల్ వ్యాన్‌లో దంత పరీక్షలు చేసి, వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. దంతాల సంరక్షణ, దంత, చిగుళ్ల వ్యాధులపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. పళ్ల పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అనేక వ్యాధులు దంతాలు పరిశుభ్రంగా లేకపోవడం వల్లే సంభవిస్తాయని కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు వెంకటేశ్వర్లు, మల్లికార్జున వివరించారు.

క్రీడాకారులకు దుస్తుల పంపిణీ

కర్నూలు(స్పోర్ట్స్): ఒంగోలులో శుక్రవారం నుంచి 13వ తేదీల వరకు జరిగే రాష్ట్రస్థాయి పురుషుల క్యారమ్స్ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఆదివారం యునైటెడ్ క్లబ్‌లో ముఖ్య అతిథిగా క్లబ్ అధ్యక్షుడు కే.భీమేశ్వరరెడ్డి హాజరై క్రీడాదుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయి క్యారమ్స్ పోటీలో ప్రతిభ కనబర్చి జిల్లాకు, పాఠశాలకు గ్రామానికి పేరు తేవాలని సూచించారు. అనంతరం జిల్లా క్యారమ్స్ సంఘం కార్యదర్శి ఎస్.చెన్నకేశవరాజు జిల్లా జట్టును ప్రకటించారు. ఈ కార్యక్రమానికి క్లబ్ కల్చరల్ సెక్రటరీ కిస్టఫర్, ట్రెజరర్ సుధాకర్‌గౌడు, రగ్బీ సంఘం రాష్ట్ర కార్యదర్శి రామాంజనేయులు పాల్గొన్నారు.



క్రీడాదుస్తులు పంపిణీ చేస్తున్న యునైటెడ్ క్లబ్ అధ్యక్షుడు

ముగిసిన ఎన్ఎస్ఎస్ శిబిరం

కర్నూలు(రూరల్): కర్నూలు మండలం బీ తాండ్రపాడులో జీ పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల జాతీయ సేవా పథకం విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన ప్రత్యేక శిబిరం గురువారం ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ఎన్ఎస్ఎస్ అధికారి అన్వర్ హుసేన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తాండ్రపాడును ఎన్ఎస్ఎస్ యూనిట్ మూడు సంవత్సరాల పాటు దత్తత తీసుకుందని తెలిపారు. వచ్చే ఏడాది కూడా ఈ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగఫణి శాస్త్రి, కళాశాల సంచాలకులు డాక్టర్ పి.జయరామిరెడ్డి, ప్రధానాచార్యులు డాక్టర్ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

'రజకులకు రక్షణ చట్టం అమలు చేయాలి'

కర్నూలు(రాజ్‌విహార్): రజకుల కోసం రక్షణ చట్టం తీసుకురావాలని ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గురుశేఖర్, నాగరాజు డిమాండ్ చేశారు. నగరంలో గురువారం స్థానిక కార్మిక, కర్షక భవన్‌లో శ్రీనివాసులు అధ్యక్షతన రజకుల సమావేశం జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో రజకుల పట్ల అణచివేతలు, సాంఘిక బహిష్కరణలు, నేటికీ కొనసాగుతున్నాయన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం తరహాలో రజకులు కూడా ప్రత్యేక చట్టం తీసుకురావాలని కోరారు. పుల్లన్న, రాముడు, జయమ్మ, ఈశ్వరమ్మ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గురుశేఖర్

'వేద పాఠశాలలు ఏర్పాటు చేయాలి'

కర్నూలు(ఎడ్యుకేషన్): రాయలసీమ ప్రాంతంలోని ప్రధాన పుణ్యక్షేత్రాల్లో వేద పాఠశాలలను ఏర్పాటు చేయాలని రాయలసీమ స్టూడెంట్స్ ఫెడరేషన్ నగర అధ్యక్షుడు ఉదయ్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక మద్దూర్‌నగర్‌లోని కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నగర అధ్యక్షుడు ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ రాయలసీమలో ప్రపంచ ఖ్యాతిగాంచిన పుణ్యక్షేత్రాలు ఉన్నాయని, ప్రభుత్వం వేదపాఠశాలలను ఏర్పాటు చేయాలని కోరారు. విద్యార్థి సంఘం నాయకులు గోపాల్, సలీం, రోహిత్‌గౌడ్, అభినవ్ తదితరులు పాల్గొన్నారు.

'మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించండి'

కర్నూలు(కార్పొరేషన్): మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఆదర్శ విద్యా సంస్థల అధినేత తిమ్మయ్య పిలుపునిచ్చారు. గురువారం నగరంలోని మారుతీనగర్, నంద్యాల చెక్‌పోస్టు, ఇంజనీర్స్‌కాలనీ, జొహరాపురం కాలనీల్లో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా తిమ్మయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. నగర పాలక సంస్థ ఏఈ శ్రీనివాసనాయుడు మాట్లాడుతూ ఇంటింటికీ ఒక మొక్క నాటితే అదే వనం అవుతుందన్నారు. మొక్కలు పెంచడం వల్ల స్వచ్ఛమైన గాలి, నీడ, ఫలాలు అందుతాయన్నారు. నగరంలో రోడ్డుకిరువైపులా, ఇళ్లవద్ద, పాఠశాలలు, పార్కుల్లో మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని ఏఈ కోరారు. మొక్కలు అవసరమైన వారు ఫోన్ ద్వారా సమాచారం అందిస్తే నగరపాలక సంస్థ ద్వారా ఉచితంగా సరఫరా చేస్తామన్నారు. పండ్లు, పూలమొక్కలు, అలంకార మొక్కలు సిద్ధంగా ఉంచినట్లు ఏఈ శ్రీనివాసనాయుడు తెలిపారు. కార్యక్రమంలో ఆయా కాలనీల ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న విద్యార్థులు



మొక్కలు నాటుతున్న ఎన్‌సీసీ అధికారులు, విద్యార్థులు

'మొక్కలు నాటి సంరక్షించాలి'

కర్నూలు(ఎడ్యుకేషన్): సిల్వర్‌జూబ్లీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం మొక్కలు నాటారు. 28వ బెటాలియన్ లెఫ్టినెంట్ కల్నల్ బీవీ మధుసూదన్ మాట్లాడుతూ మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. ఎన్‌సీసీ, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో కడియం నుంచి 750 ఔషధ పూల మొక్కలు తెప్పించి మహిళా వసతి గృహంలో నాటారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ అబ్దుల్ ఖాదర్, ఎన్‌సీసీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర జగన్ పాల్గొన్నారు.

'వృద్ధులకు చట్టాలపై అవగాహన అవసరం'

కర్నూలు(న్యూసిటీ): వృద్ధులకు చట్టాలపై అవగాహన అవసరమని జిల్లా న్యాయసేవాధికార సంస్థ సభ్యులు పేలాల ప్రేమ్‌కుమార్, బాల్సన్‌బాబా తెలిపారు. గురువారం మద్దూర్‌నగర్‌లోని అమ్మ వృద్ధాశ్రమాన్ని వారు సందర్శించి వృద్ధులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృద్ధులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదే విధంగా వృద్ధులకు అవసరమైన చట్టాల గురించి వారు క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ కో-ఆర్డినేటర్ భాగలక్ష్మి, శంకరమ్మ, జ్యోతిర్మయి, కే.శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



వృద్ధులకు అవగాహన కల్పిస్తున్న సభ్యులు

టెన్నికాయిట్ ఎంపిక పోటీలు ప్రారంభం

కర్నూలు(స్పోర్ట్స్): నగరంలోని యునైటెడ్ క్లబ్ ఆవరణలో బాలబాలికలకు జిల్లా స్థాయి టెన్నికాయిట్ ఎంపిక గురువారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా క్లబ్ ట్రెజరర్ సుధాకర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులకు క్రమశిక్షణ, ఏకాగ్రత నేర్పరితనం, పట్టుదల అవసరమన్నారు. జిల్లాకు ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబర్చాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో క్లబ్ కల్చరర్ కార్యదర్శి క్రిష్టఫర్, సంజన్న, అర్బరీ కార్యదర్శి నాగరత్నమయ్య, సెపక్‌తక్రా కార్యదర్శి శ్రీనివాసులు, టెన్నికాయిట్ సంఘం కార్యదర్శి ఎంఏ రవూఫ్, పీఈటీలు చిన్న సుంకన్న, పాల్, బ్రహ్మ, రాహుల్, రవి పాల్గొన్నారు.

బాలుర జట్టు వివరాలు: రహమాన్, జయంత్, కళ్యాణ్, మధు, వెంకట్, రాకేష్.

బాలికల జట్టు వివరాలు: రోజమ్మ, లక్ష్మి, దీప గాయత్రి, అక్షయ, సాహ్నన్, గీత.



టెన్నికాయిట్ జట్టుతో అతిథులు

పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టాలి



మాట్లాడుతున్న నాగేశ్వరరావు యాదవ్

కర్నూలు(ఎడ్యుకేషన్): పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి బీసీలకు చట్ట సభలకు వెళ్లేలా అవకాశం కల్పించాలని బీసీ సంక్షేమ జాతీయ ప్రధాన కార్యదర్శి నక్కలమిట్ట శ్రీనివాసులు, బీసీ సంక్షేమ జిల్లా అధ్యక్షుడు వై.నాగేశ్వరరావు యాదవ్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. గురువారం స్థానిక బీసీ భవన్‌లో బీసీ కులాల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విదేశీయులకు అసెంబ్లీలో, పార్లమెంట్‌లో నామినేటెడ్ పదవులు ఇస్తున్నారని, ఇదే పద్ధతిలో బీసీలకు దశలవారీగా నామినేటెడ్ పద్ధతిన పదవులు కల్పించాలని కోరారు. భారతదేశం ప్రజాస్వామ్య దేశమని, అన్ని కులాల వారికి అధికారంలో వాటా ఇవ్వాలని అప్పుడే ప్రజాస్వామ్యం మనుగడ కొనసాగుతుందన్నారు. ఈ దేశంలో బీసీలుగా పుట్టడమే పాపమైందని, విదేశీయులకు ఉన్న గౌరవం, బీసీలకు లేదన్నారు. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. ఏ ఒక్క రాజకీయ పార్టీ కూడా బీసీ పక్షాన మాట్లాడడం లేదన్నారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ఉద్యోగాల్లో బీసీల ప్రాతినిధ్యం 9 శాతం దాటలేదన్నారు. వ్యాపార, వాణిజ్య పారిశ్రామిక రంగాల్లో ఒక శాతం కూడా బీసీలు లేరన్నారు. తెలంగాణాలో 119 మంది ఎమ్మెల్యేలకుగాను బీసీలు 19 మంది, ఆంధ్రప్రదేశ్‌లో 175 మందికి గానూ 33 మంది మాత్రమే ఎమ్మెల్యేలు ఉన్నారన్నారు. బీసీలను కేవలం ఓటు బ్యాంకుగానే వాడుకుంటున్నారని, ఇది మంచి పద్ధతి కాదని అన్నారు.

ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి రాంబాబు, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ హెచ్ఆర్ఎస్ రావు, జిల్లా ఆర్గనైజింగ్ అధ్యక్షుడు పనదీప్, బీసీ అధ్యక్షుడు నాగేంద్రులు, విజయ్‌కుమార్, రామక్రిష్ణ, కే.రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

'సీఎం స్పష్టమైన ప్రకటన చేయాలి"



నినాదాలు చేస్తున్న వీఆర్పీఎస్ నాయకులు

కర్నూలు(హస్పిటల్): వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించే అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టమైన ప్రకటన చేయాలని వీఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.సుభాష్‌చంద్రబోస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం పెటలోని ఓ ప్రైవేటు స్కూల్‌లో వీఆర్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గంలో దాదాపు 20వేల మంది వాల్మీకి ఓటర్లు ఉన్నారని, గత ఎన్నికల్లో టీడీపీ ఇచ్చిన హామీ మేరకు నంద్యాల ఉప ఎన్నికలు ముగిసిన వెంటనే ప్రత్యేక అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేసి వాల్మీకులను ఎస్టీలుగా గుర్తిస్తూ కేంద్రానికి సిఫార్సు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 13 నుంచి నంద్యాలలో వాల్మీకుల చైతన్య సదస్సు పార్టీలకు అతీతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో వీఆర్పీఎస్ జిల్లా నాయకులు, ఎమ్మిగనూరు వీజీఆర్ కొండయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు పెద్దహరివణం మారెన్న, రంగన్న, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

'పారిశుధ్య పనులు సక్రమంగా చేపట్టండి'

కల్లూరు: గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య పనులు సక్రమంగా చేపట్టాలని డీఎల్‌పీవో విజయకుమార్ తెలిపారు. గురువారం ఆయన మండల పరిధిలోని బస్తిపాడు, పెద్దటేకూరు గ్రామాలను ఈవోఆర్డీ నూర్జహాన్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వర్షాకాలంలో పారిశుధ్యం లోపిస్తే అంటురోగాలు ప్రబలే అవకాశం ఉందన్నారు. బస్తిపాడు, వాటర్ ట్యాంక్ నిచ్చెనకు నిధులు మంజూర య్యాయని వారంలో మరమ్మతు పూర్తిచేయాలని సూచించారు. పెద్దటేకూరు ఎస్సీ కాలనీలో డ్రైనేజీలో పూడికతీత పనులను పర్యవేక్షించారు. బస్తిపాడు సర్పంచ్ వెంకటేశ్వర్లు, చంద్రారెడ్డి, కార్యదర్శులు పాల్గొన్నారు.

'బహిరంగ మలవిసర్జన రహిత గ్రామంగా పూడూరు'

కర్నూలు(రూరల్): కర్నూలు మండలం పూడూరు పంచాయతీ (ఓడీఎఫ్) బహిరంగ మల విసర్జన రహిత గ్రామంగా ఎంపికైనట్లు ఈవోఆర్డీ రఘునాథ్ బాబు గురువారం తెలిపారు. గ్రామంలో ఇప్పటికే ప్రభుత్వ ఆదేశాల మేరకు 95 శాతం మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి అయిందని అన్నారు. ఈ రెండు రోజుల్లో మిగిలిన 5 శాతం పనులను పూర్తి చేసి వంద శాతం ఓడీఎఫ్ గ్రామంగా చేస్తామని ఆయన తెలిపారు. అందులో భాగంగా నేడు ఎంపీడీఓ నాగశివలీల, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సతీష్, సర్పంచ్ నేతృత్వంలో గ్రామాన్ని సందర్శించి నిర్మాణంలో ఉన్న మరుగుదొడ్ల పనులను పరిశీలిస్తామన్నారు. వాటిని పూర్తి స్థాయిలో చేపట్టేందుకు తగుచర్యలు తీసుకొని మండలంలో ఓడీఎఫ్‌ను పూడూరు గ్రామాన్ని ఎంపిక చేస్తున్నట్లు ఈవోఆర్డీ రఘునాథ్ చెప్పారు. మిగిలిన గ్రామాల్లో కూడా ఆ దిశగా మరుగుదొడ్ల నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని ఆయన వివరించారు.

25 నుంచి ఉద్యమ నాయకులకు శిక్షణ

కర్నూలు(రూరల్): ఈనెల 25, 26, 27 తేదీల్లో సామాజిక ఉద్యమ నాయకులకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు కుల వివక్ష పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఆనంద్‌బాబు తెలిపారు. స్థానిక కేకే భవన్ యందు గురువారం కేవీపీఎస్ కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనంద్‌బాబు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా దళితులు, గిరిజనులపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాల నేపథ్యంలో వాటిని సమర్థవంతంగా ఎదురుకొనేందుకు ఉద్యమ నాయకులకు శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. రెండున్నర సంవత్సరాల కాలంలో అణగారినవర్గాలపై దాడులు మరింతగా పెరిగాయన్నారు. ప్రభుత్వ గణాంకాల ప్రకారం ప్రతి 18 నిమిషాలకు ఒక దళితుడిపై దాడి జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. చివరిగా 'ప్రతిఘటన' అనే అంశంపై 27న సదస్సు నిర్వహిస్తామన్నారు. కావున మేధావులు, ఉద్యమ నాయకులు తప్పక హాజరు కావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి దేవసహాయం, వివిధ డివిజన్ల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు వెంటనే చేపట్టాలి: హౌసింగ్ డీఈ

కోడుమూరు(రూరల్): ఎన్టీఆర్ గృహాలు.. ప్రధాన మంత్రి ఆవాజ్ యోజన గృహ నిర్మాణాలు వెంటనే ప్రారంభించాలని హౌసింగ్ డీఈ మాలవెంకటరెడ్డి తెలిపారు. మండలంలోని ఎర్రదొడ్డి, గోరంట్ల, చిల్లబండ, ముడుమల గుర్తి గ్రామాల్లో లబ్ధిదారులతో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణాలు ప్రారంభించుకుంటే ప్రతిదశలోనూ బిల్లుల మంజూరు చేస్తామమన్నారు. గతంలో నిర్మాణంలో ఉండి సీబీఎల్ డీఎల్ స్థాయి ఇళ్లకు అదనంగా మరో రూ. 25 వేలు అందుతాయని, వారు కూడా పూర్తిచేసుకోవాలని తెలిపారు. ఏఈ ఫారుక్, హుసేన్ ఉన్నారు.

సోలార్‌లో స్థానికులకే పనులు కల్పించాలి: సీపీఎం

ఓర్వకల్లు: సోలార్ పవర్‌ప్లాంట్ నిర్మాణంలో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు, పనులు కల్పించాలని సీపీఎం పాణ్యం డివిజన్ కార్యదర్శి రామకృష్ణ డిమాండ్ చేశారు. గురువారం ఆయన ఓర్వకల్లులో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ శకునాల గ్రామ సమీపాన చేపడుతున్న సోలార్ నిర్మాణంలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు, పనులు కల్పించకుండా స్థానికేతరులకు పనులు కల్పిస్తున్నారని, తక్షణమే స్థానికులకు పనులు కల్పించకపోతే పవర్‌ప్లాంట్ నిర్మాణాన్ని అడ్డుకుంటామని హెచ్చరించారు. సారవంతమైన భూములు సోలార్ ప్లాంట్‌కు రైతులు ఇచ్చినట్లు తెలిపారు. అయితే స్థానికులకు పనులు కల్పించకపోవడంతో ఉపాధి కోసం వలసలు వెళ్తున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి స్థానికులకు పనులు కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రబాబునాయుడు, నాగన్న, మద్దిలేటి పాల్గొన్నారు.


విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న రామకృష్ణ

‘ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి’

సి.బెళగల్: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను సద్వినియోగం చేసుకోవాలని ఏపీవో కేజీ నాయక్ కూలీలకు సూచించారు. గురువారం మండల పరిధిలోని పలుకుదొడ్డి, సంగాల, తిమ్మనదొడ్డి గ్రామాల్లో చేస్తున్న ఉపాధి పనులను ఆయన పరిశీలించారు. అలాగే కూలీలు తప్పనిసరిగా మస్టర్‌లో హాజరును నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రతి ఉపాధి కూలీ తమ గృహాల ముందు మొక్కలను నాటుకోవాలని సూచించారు. అలాగే ఆధార్ నెంబరును వ్యక్తిగత బ్యాంకు ఖాతాతో లింక్ చేసుకోవాలని తెలిపారు. ఆయన వెంట ఈసీ మల్లికార్జునగౌడ్, టెక్నికల్ అసిస్టెంట్లు కిశోర్‌కుమార్, రాంశంకర్, అరుణ ఉన్నారు.

14.6 ఎంఎం వర్షపాతం నమోదు

కోడుమూరు(రూరల్): అల్పపీడన ద్రోణి ప్రభావంతో గురువారం తెల్లవారుజామున మండలంలో వర్షం కురిసింది. బుధ, గురువారాల్లో కలిపి సుమారు 4 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయింది. వరుసగా రెండు రోజులు కురిసిన వర్షం పంటలకు జీవం పోసింది. బెట్ట కొంతవరకు తీరిందని రైతులు చెబుతున్నారు. పత్తిపొలాల ఎదుగుదలకు ఎరువులు వినియోగిస్తున్నారు. పంటలు ఆశాజనక రీతిలో కనబడుతున్నాయి.


పత్తి పంటలో ఎరువులు వేస్తున్న రైతు

దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారికే వ్యక్తిగత మరుగుదొడ్లు

సి.బెళగల్: దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారికే వ్యక్తిగత మరుగుదొడ్లని ఎంపీడీవో సిద్ధలింగమూర్తి తెలిపారు. మండలంలోని 12 గ్రామ పంచాయతీల్లో ఇప్పటి వరకు 430 వ్యక్తిగత మరుగుదొడ్లు పూర్తి చేశామన్నారు. ఆయా పంచాయతీల్లో ఇంకా వివిధ దశల్లో నిర్మిస్తున్న వ్యక్తిగత మరుగుదొడ్లకు లబ్ధిదారుల ఖాతాలో బిల్లులు జమ చేస్తున్నట్లు తెలిపారు. లబ్ధిదారులు బ్యాంకు ఖాతాతో ఆధార్ లింక్‌చేసుకోవాలని సూచించారు.


ఎంపీడీవో సిద్ధలింగమూర్తి

గర్భిణులకు వైద్యపరీక్షలు తప్పనిసరి

సి.బెళగల్: గర్భిణులు ప్రతి నెల వైద్య పరీక్షలు తప్పని సరి చేయించుకోవాలని బెళగల్ ప్రాథమిక కేంద్రవైద్యాధికారి పద్మావతి, శివకుమార్‌గౌడ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని పోలకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 180 మంది గర్భిణులకు వైద్యపరీక్షలు చేపట్టామన్నారు. గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు.

పాఠశాలను తనిఖీ చేసిన విద్యాశాఖ అధికారి

కోడుమూరు(రూరల్): మండలంలోని కల్లపరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎంఈవో అనంతయ్య గురువారం తనిఖీ చేశారు. ప్రార్థనా సమయంలో హాజరైన ఆయన అనంతరం విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించారు. 9వ తేదీన విద్యార్థులకు పాఠ్యాంశ బోధనను ఉపాధ్యాయుడు గోపాల్ చెప్పిన తరగతిని ఆయన దగ్గరుండి పరిశీలించారు. ఈ సందర్భంగా హెచ్ఎం ఆయనతో మాట్లాడుతూ పాఠశాలలు ఈ సంవత్సరమే అప్‌గ్రేడేషన్ అయిందని, మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలని ఎంఈవోను కోరారు. ఉన్నతాధికారులకు నివేదిస్తానని తెలిపారు.


విద్యార్థులతో ఎంఈవో అనంతయ్య

అశ్రునయనాల మధ్య విద్యార్థి అంత్యక్రియలు

గూడూరు: పరుగు పందెంలో గెలిచి అర్ధాంతరంగా తనువు చాలించిన విద్యార్థి దస్తగిరి అంత్యక్రియలు అశ్రునయనాల మధ్య గురువారం ముగిశాయి. తెలుగుదేశం పార్టీ నాయకుడు కరుణాకర్‌రాజు, కూరగాయల చాంద్‌బాషాలతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగభూపాల్‌నాయుడు, ఫిజికల్ డైరెక్టర్ కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థుల కడసారి చూపుతో సంతాపం తెలిపారు. బుధవారం గూడూరు జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని ఆటల పోటీల్లో భాగంగా పరుగుపందెం పోటీల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి దస్తగిరి 3వ స్థానంలో విజేతగా నిలిచినా ఆ సంతోషం కొద్దిక్షణాల్లోనే ఆవిరైపోయింది. తీవ్ర అస్వస్థతకు గురై కుప్పకూలిపోయిన విద్యార్థి దస్తగిరిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగభూపాల్‌నాయుడు, ఫిజికల్ డైరెక్టర్ కృష్ణారెడ్డి, స్థానిక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యుడి సలహా మేరకు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించినా ఫలితం లేకపోయింది. విద్యార్థి దస్తగిరి కోలుకోలేక మృతి చెందాడు. ఈ సంఘటనతో గూడూరులో విషాద ఛాయలు అలుముకున్నాయి. డీఈవో తాహెరాసుల్తానా ఆదేశాల మేరకు గూడూరు జడ్పీ బాలుర పాఠశాలకు గురువారం సెలవును ప్రకటించినట్లు ప్రధానోపాధ్యాయుడు నాగభూపాల్‌నాయుడు తెలిపారు. గురువారం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం విద్యార్థి దస్తగిరి మృతదేహాన్ని గూడూరుకు తరలించారు. అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు నిర్వహించారు. తల్లిదండ్రులు, బంధువుల రోదనలు మిన్నంటాయి. ఎస్ఐ పవన్‌కుమార్, ఏఎస్ఐ గోపాల్ కేసును దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.



మృతి చెందిన విద్యార్థికి నివాళి అర్పిస్తున్న తెలుగుదేశం నాయకుడు కరుణాకర్‌రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగభూపాల్‌నాయుడు, ఫిజికల్ డైరెక్టర్ కృష్ణారెడ్డి

విద్యా సంస్థల బంద్ విజయవంతం





ఓర్వకల్లు వద్ద జాతీయ రహదారిపై రాస్తారోకో చేస్తున్న విద్యార్థులు, గూడూరులో రాస్తారోకో దృశ్యం

ఓర్వకల్లు: మండలంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపుమేరకు గురువారం ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల బంద్ విజయవంతమైంది. పాఠశాలను మూయించిన అనంతరం విద్యార్థులు జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల మూసివేత చర్యలను విరమించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్, కాస్మొటిక్ చార్జీలు, స్కాలర్‌షిప్‌లను పెంచాలని కోరారు. మాతృభాషలో విద్యా బోధన కొనసాగించాలని కోరారు. జీవో నెంబరు 14ను రద్దు చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్, రియాజ్, మధు, రాజ్‌కుమార్, మౌలాలీ, అక్బర్ విద్యార్థులు పాల్గొన్నారు.

గూడూరులో..

గూడూరు పట్టణంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైనట్లు ఏఐఎస్ఎఫ్ తాలూకా సహాయ కార్యదర్శి మహేశ్‌నాయుడు చెప్పారు. గురువారం గూడూరు పట్టణంలో ర్యాలీ నిర్వహించి పాతబస్టాండ్ ప్రాంతంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా మహేష్‌నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలను, సంక్షేమ హాస్టళ్ల మూసివేతను ఆపివేయాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు రాజేష్, నవీన్, రవి, మధు, శివ పాల్గొన్నారు.

కోడుమూరులో..

కోడుమూరు: విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మండలంలో గురువారం చేపట్టిన విద్యా సంస్థల బంద్ విజయవంతం అయ్యింది. ఇందులో భాగంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలకు బంద్‌ను ప్రకటించారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు కొత్త బస్టాండ్ నుంచి పాత బస్టాండ్ వరకు ప్రభుత్వ శవయాత్రను నిర్వహించారు. అనంతరం కోట్ల సర్కిల్‌లో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా తాలుకా కార్యదర్శి మధు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలు, సంక్షేమ హాస్టళ్లను మూసివేసే ప్రక్రియను ప్రభుత్వం మానుకోవాలన్నారు. అలాగే ధరలకు అనుగుణంగా హాస్టల్ మెస్, కాస్మొటిక్ చార్జీలను పెంచాలని, మాతృభాషలోనే బోధన సాగించాలని, ఇందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు పాఠశాల, కళాశాల ఫీజుల దోపిడీ అరికట్టాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయంబర్స్‌మెంట్‌లను వెంటనే విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు విజయ్, రవి, తేజ, చంద్ర, రంగస్వామి, సురేంద్ర, లింగారెడ్డి, సంజీవ, నాయుడు, మహేష్, లోకేష్ పాల్గొన్నారు.



కోడుమూరులో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న విద్యార్థులు

ఆరాధనోత్సవాల్లో భక్తుల సందడి

మంత్రాలయం రూరల్ : మంత్రాలయం ఆరాధనోత్సవాల్లో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కొందరు పాదయాత్ర చేస్తూ స్వామిని దర్శించుకుంటే మరి కొందరు పొర్లు దండాలు పెట్టుకుంటూ దర్శించుకోవడం చూస్తుంటాం. కానీ మండ లంలోని సూగూరు గ్రామానికి చెందిన సంపత్ ఆచారి, శివకుమార్ ఆచారి దాదాపు 10కి.మీ దూరంలో ఉన్న మంత్రాలయం రాఘవేంద్ర స్వామిని దర్శించుకునేందుకు కాళ్లకు దాదాపు అరడుగుల ఎత్తు కట్టెలను కట్టుకొని నడుచుకుంటూ మంత్రాలయానికి వచ్చారు. ఈ దృశ్యం అందర్నీ ఆకట్టుకుంది. ఆరాధనోత్సవాలను పురస్కరించుకుని మూడేళ్ల నుంచి ఇలా కాళ్లకు కట్టెలు కట్టుకోని మంత్రాలయానికి వచ్చి దర్శించుకుంటున్నట్లు తెలిపారు.

మురికి కూపంలో కరణి

- మురుగు నీరంతా రోడ్లపైనే..
- పత్తాలేని అధికారులు, పట్టించుకోని పాలకులు

చుడి గ్రామ పంచాయతీ మజరా గ్రామం కరణిలో స్వచ్ఛభారత్ అమలు కావటం లేదు. గ్రామంలో మురుగు నీరు రోడ్లపైనే పారుతోంది. దుర్వాసనతో దోమలు వ్యాప్తిచెంది ప్రజలు అల్లాడుతున్నారు. ప్రజాప్రతినిధులు అధికారుల సీసీ రోడ్ల, డ్రైనేజీ కాలువలు నిర్మించాలని కోరుతున్నారు.


గ్రామంలోని ప్రధాన వీధి దుస్థితి

కౌతాళం: మండలంలోని చుడి గ్రామ పంచాయతీ మజర గ్రామం కరణి గ్రామంలో పారిశుధ్య నిర్వహణ లేక ప్రజలు అల్లాడుతున్నారు. గ్రామంలో డ్రైనేజీ కాలువలు లేకపోవటంతో మురుగు నీరంతా రోడ్లపైనే ప్రవహిస్తోంది. దీంతో దోమలు వ్యాప్తి చెంది, రోగాలు ప్రబలుతున్నాయని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు వెళ్లే రహదారి పరిస్థితి మరింత అధ్వానంగా మారింది. ఈ రహదారి వెంటే విద్యార్థులు పాఠశాలకు వెళ్లాలి.

వర్షం వచ్చిందంటే ఇక అంతే..

వర్షం వచ్చిందంటే గ్రామ రహదారుల పరిస్థితి ఘోరంగా ఉంటుందని గ్రామస్థులు ఆవేదన చెందుతున్నారు. మురుగు నీరు, వర్షపు నీరు కలిసి ఇళ్లముందుకు వస్తోందని, దుర్వాసనతో అల్లాడుతున్నామని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలను నిర్మిస్తామని అధికారులు, పాలకులు హామీలు ఇస్తున్నారే గానీ ఇంతవరకు నిర్మించలేదని గ్రామస్థులు తెలిపారు. ఇప్పటికైనా స్పందించి గ్రామంలో నెలకొన్న పారిశుద్ధ్యం సమస్యను పరిష్కరించాలని కరణి గ్రామస్థులు కోరుతున్నారు.

సీసీ రోడ్లు నిర్మించాలి



ఊళ్లో లు నేటికి మట్టి రహదారులే ఉన్నాయి. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో మురుగు నీరంతా రహదారులపైనే ఉంటోంది. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలను నిర్మించాలి. పారిశుధ్య పనులు చేసి గ్రామాన్ని శుభ్రంగా ఉంచాలి. **- అనుమయ్య, గ్రామస్థుడు**

‘విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం’


బంద్ నిర్వహిస్తున్న విద్యార్థి సంఘం నాయకులు

కోసిగి రూరల్: విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ నాయకులు రాజు, లోకరెడ్డి ఆరోపించారు. అనంతరం కోసిగిలో విద్యాసంస్థలను మూసివేయించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను, సంక్షేమ హాస్టళ్లను మూసివేయడం దారుణ మని, ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ ఛార్జీలు, స్కాలర్‌షిప్‌లు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రకాష్, రాజు, రాంబాబు, వీరేష్, మర్రిస్వామిలు పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టళ్ల మూసివేత నిలిపివేయాలి

పెద్దకడుబూరు: ప్రభుత్వ పాఠశాలలను, సంక్షేమ హాస్టళ్ల మూసివేతను నిలిపివేయాలని ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు నాగరాజు, చంద్ర, కిరణ్ అన్నారు. శుక్రవారం పెద్దకడు బూరులో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు బంద్ చేయించి విద్యార్థి సంఘం నాయకులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధరలకు అనుగుణంగా మెస్, స్కాలర్‌షిప్పులు, కాస్మోటిక్ ఛార్జీలను పెంచా లన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్‌ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గణేష్, ఆనంద్, రంగస్వామి, మహబూబ్‌బాష, బజారి, దుబ్బన్న పాల్గొన్నారు.

కనుల పండువగా రథోత్సవం


పురవీదుల గుండా సాగుతున్న రాఘవేంద్రస్వామి రథోత్సవం

కౌతాళం: గురువారం రాఘవేంద్రస్వామి రథోత్సవ కార్యక్రమం కనుల పండువగా జరిగింది. స్వామి మూల బృందావనానికి జగన్నాథ దాసే సేవా సమితి అధ్యక్షుడు అప్పన్న ఆచారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మేళతాళాలు, డప్పు వాయిద్యాలు, భజనల నడుమ రథోత్సవం పురవీధుల గుండా సాగింది. రథోత్సవానికి భక్తులు పూజలు నిర్వహించి మొక్కుబడులు తీర్చుకున్నారు.

‘ఆర్డీఎస్ కుడి కాలువ సర్వే పనులు చేపట్టాలి’

కోసిగి: ఆర్డీఎస్ కుడికాలువ సర్వే పనులు చేపట్టాలని రైతు సంఘం డివిజన్ నాయకుడు లింగన్న డిమాండ్ చేశారు. గురువారం విలేఖరులతో మాట్లాడుతూ కాలువ సర్వే పనుల కోసం ప్రభుత్వం రూ. 9కోట్లను మంజూరు చేసిందని, అయితే నేటి వరకు పనులు పూర్తి కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

పులకించిన ఉరుకుంద క్షేత్రం

- శ్రావణ మాసం మూడో గురువారం తరలి వచ్చిన భక్తులు


ఉరుకుందలో భక్త జనసందోహం

కౌతాళం: నమో..ఈరన్న నమో. నరసింహా అంటూ స్వామి నామస్మరణంతో ఉరుకుంద క్షేత్రం పులకించింది. శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా 3వ గురువారం వేలాదిగా భక్తులు తరలిరావడంతో ఉరుకుంద క్షేత్రం భక్తజన సంద్రంగా మారింది. అర్చకులు స్వామికి సుప్రభాత సేవ, దీపారాధన, ఆకుపూజ, మహాగణారాధన, మహా మంగళహారతి పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు నిరంతర దైవ దర్శనానికి ఏర్పాట్లు చేశారు. ఉచిత, ప్రత్యేక, శీఘ్ర, అతిశీఘ్ర క్యూలైన్లన్నీ భక్తులతో నిండిపోయాయి. స్వామి దర్శనానికి దాదాపు 2గంటల సమయం పట్టింది. తుంగభద్ర దిగువ కాలువలో పుణ్యస్నానాలు చేసిన భక్తులు పిండివంటలతో నైవేద్యాన్ని సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్నారు. శ్రావణ మాస ఉత్సవాల్లో మూడో గురువారాన్ని విశిష్ఠ దినోత్సవంగా కొలవడంతో ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటకలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు. ఆదోని, కౌతాళం, కోసిగి, రహదారులలో భక్తుల రద్దీ నెలకొంది. స్వామి నామస్మరణతో ఉరుకుంద క్షేత్రం భక్తులకు నిలయంగా మారింది. ఆలయ పరిసర ప్రాంతాల్లో ఎటుచూసినా భక్తజన సందోహం నెలకొంది. కల్యాణకట్ట వద్ద రద్దీ అధికంగా ఉండటంతో ఆలయ అధికారులు అదనపు కల్యాణకట్టలను ఏర్పాటు చేశారు. స్వామి ప్రాకారోత్సవ సేవా కన్నులపండుగగా జరిగింది. పాలక మండలి చైర్మన్ చెన్నబసప్ప, ఈవో మల్లికార్జున ప్రసాద్ పాల్గొన్నారు. ఎటువంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆదోని తాలుక సీఐ దైవ ప్రసాద్ ఆధ్వర్యంలో ఎస్ఐ సుబ్రమణ్యం రెడ్డిఆ ధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తును నిర్వహించారు.భక్తుల సౌకర్యార్థం ఆంధ్ర, కర్ణాటక, ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సు సర్వీసులను ఏర్పాటు చేశారు.

విద్యార్థులకు పోటీలు


పోటీలను ప్రారంభిస్తున్న హెచ్ఎం కృష్ణమూర్తి

కౌతాళం: ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహిస్తున్నారు. మండల పరిధిలోని రౌడూరు గ్రామంలో గురువారం హెచ్ఎం కృష్ణమూర్తి ప్రారంభించారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. విజేతలకు స్వాతంత్ర్య దినోత్సవం నాడు బహుమతులను ప్రధానం చేస్తామని తెలిపారు.

16 మందిపై చీటింగ్ కేసు నమోదు

మంత్రాలయం: మండలంలోని కల్లుదేవకుంట గ్రామానికి చెందిన 16మందిపై హైకోర్టు ఉత్తర్వుల మేరకు చీటింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీనివాసనాయక్ తెలిపారు. కొందరు రైతులు మఠం భూములు సాగుచేసుకుంటూ కౌలు చెల్లించకపోవటంతో గ్రామానికి చెందిన నారాయణ రెడ్డి అనే రైతు కేసు నమోదు చేయాలని హైకోర్టును ఆశ్రయించారన్నారు. స్పందించిన హైకోర్టు కౌలు చెల్లించని 16మంది రైతులపై కేసు నమోదు చేయాలని మంత్రాలయం పోలీస్‌స్టేషన్‌కు ఉత్తర్వులు పంపిందని తెలిపారు. దీంతో కురువ నాగన్న, బారికి పెద్ద అనుమప్ప, నరసింహ భీమయ్య, లింగయ్య, రంగయ్య, బసప్ప, శివన్నలతో పాటు మరో ఎనిమిది మందిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

‘విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలి’


రికార్డులను పరిశీలిస్తున్న ఎంఈవో

మంత్రాలయం రూరల్: మండలంలోని 52బసాపురం, కాచాపురం, నారాయణపురం గ్రామాల్లో పాఠశాలలను ఎంఈవో ఈరన్న గురువారం తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరును పరిశీలించి ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తున్నారా లేదా అని హెచ్ఎంను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం పథకంలో నాణ్యమైన పోషక విలువలు కలిగిన భోజనాన్ని వడ్డించాలని వంట ఏజెన్సీలకు సూచించారు. అలాగే నెలకు మూడుసార్లు కోడిగుడ్లు ఇవ్వాలని తెలిపారు. అనంతరం నంద్యాల ఉప ఎన్నికల దృష్ట్యా కలెక్టర్, డీఈవో ఆదేశాల మేరకు మాధవరం సమీపంలోని ఆంధ్ర, కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో చెక్‌పోస్టు వద్ద వాహనాలను తనిఖీ చేశారు.

వర్మీకంపోస్టు యార్డు ఏర్పాటుకు స్థల పరిశీలన

మంత్రాలయం రూరల్: మండలంలోని వగరూరు, తిమ్మాపురం గ్రామాల్లో డంపింగ్‌యార్డు వర్మికంపోస్టు యార్డు ఏర్పాటు కోసం గురువారం ఎంపీడీవో మధుసుదన్‌రెడ్డి స్థలాన్ని పరిశీలించారు. అ క్టోబరు 2లోపు మరుగుదొడ్లు నిర్మించుకుంటే ఓడీఎఫ్ నిధులు మంజూరవుతాయని తెలిపారు. వి. తిమ్మాపురం గ్రామంలో స్థల పరిశీలన చేపట్టారు. ఈవోఆర్డీ మల్లికార్జున, పంచాయతీ కార్యదర్శి తబిత ఉన్నారు.

యూటీఎఫ్ ఆవిర్భావ వేడుకలు

కోసిగి: గురువారం యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. సీఐటీయూ కార్యాలయం వద్ద నాయకులు రామకృష్ణారెడ్డి, భాస్కర్, లక్ష్మన్న జెండా ఆవిష్కరించారు. 44 సంవత్సరాల నుంచి ఏపీలో ఉపాధ్యాయుల సమస్యల కోసం ఎంతో కృషి చేస్తుందన్నారు.

'పాఠశాలలు ఎంపిక'

పగిడ్యాల: సర్వశిక్షాభియాన్ ఆధ్వర్యంలో నూతనంగా ప్రవేశపెట్టిన ఆనందలహరి అభ్యాసన కార్యక్రమానికి మండలంలోని సంకిరేణిపల్లె, వనములపాడు గ్రామాల్లోని పాఠశాలలను ఎంపిక చేసినట్లు ఎంఈవో సుభాన్ తెలిపారు. ఆనందలహరి కార్యక్రమంలో భాగంగా 1 నుంచి 5వ తరగతి విద్యార్థులకు ఆటపాటలతో విద్యను అందిస్తామన్నారు. ప్రాథమిక విద్యను గ్రామాల్లో బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని, ఉపాధ్యాయులకు బోధించాల్సిన అంశాలపై త్వరలోనే శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు.

శిలాఫలకం వేశారు..

సీసీ రోడ్ల నిర్మాణాలు మరిచారు

మూడేళ్లుగా ప్రారంభం కాని పనులు

ఇబ్బంది పడుతున్న గ్రామస్థులు

పగిడ్యాల: గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మించేందుకు ప్రభుత్వం ఏటా రూ. లక్షల రూపాయల నిధులను మంజూరు చేస్తోంది. అయితే పాలకులు, అధికారుల నిర్లక్ష్యంతో శిలాఫలకాలకే పరిమితమవుతుండడంతో గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నికల సమయంలో హడావిడి చేస్తూ అభివృద్ధి పనులు చేపట్టేందుకు శిలాఫలకాలు ఆవిష్కరించి ఆ తర్వాత పట్టించుకోవడం లేదని పాలకుల పనితీరుపై ప్రజలు మండిపడుతున్నారు. మండలంలోని పగిడ్యాల మజరా గ్రామమైన బీరవోలులో 2014లో అప్పటి ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి సీసీ రోడ్లకు రూ.3లక్షలు, డ్రైనేజీల నిర్మాణానికి రూ.30.60లక్షలు మంజూరు చేశారు. దీంతో అధికారు లు, స్థానిక ప్రజాప్రతి నిధులు శిలాఫలకాలు ఆవిష్కరించారు.



బీరవోలులో సీసీ రోడ్డుకు నోచుకోని కాలనీ

అప్పటి నుంచి ఇప్పటి వరకు పనులు చేపట్టకపోవడంతో గ్రామస్థులు ఇబ్బంది పడుతున్నారు. చిన్నపాటి వర్షం కురిసినా కాలనీల్లో నీరు నిల్వ ఉండడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. దీంతోపాటు కొన్ని కాలనీల్లో సీసీ రోడ్లు నిర్మించి డ్రైనేజీ కాలువల నిర్మాణం చేపట్టకపోవడంతో రోడ్లపైన, ఇళ్ల ముందే మురుగు నీరు నిల్వ ఉంటుంది. దీంతో దోమలకు నిలయంగా మారి రోగాల బారిన పడాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలనీల్లో రోడ్లు నిర్మించేందుకు 5నెలల క్రితం కంకర, ఇసుకను తీసుకవచ్చి నప్పటికీ పనులు ప్రారంభించకపోవడంతో తమ కాలనీల్లో రోడ్డు నిర్మిస్తారా లేదా అని పలువురు వాపోతున్నారు. మూడేళ్ల గడిచి నప్పటికీ పనులు చేపట్టకపోవడంతో నిధులు వెనక్కి వెళ్లే అవకాశాలు ఉన్నా యని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. సంబంధితాధికారులు చర్యలు తీసుకుని ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో రోడ్ల నిర్మాణం పనులు చేపట్టాలని కోరుతున్నారు.



రోడ్ల నిర్మాణం కోసం వేసిన శిలాఫలకం

రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం లేదు



గతంలో కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టేందుకు అధికారులు, పాలకులు అట్టహాసంగా శిలాఫలకాలు ఆవిష్కరించారు. ఏళ్లు గడిచిపోతున్నా అధికారులు పనులు చేపట్టకపోవడంతో చిన్నపాటి వర్షం కురిసినా కాలనీల్లో నీరు నిల్వ ఉంటుంది. అధి కారులు చర్యలు తీసుకుని పనులు చేపట్టాలి.

- వెంకటేశ్వర్లు, బీరవోలు

నిధులు వెనక్కి పోతాయి



నిధులు మంజూరైనప్పటికీ అధికారులు సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించలేదు. పనులు చేపట్టాలని గతంలో మండల స్థాయి అధికారుల దృష్టికి తీసుకవెళ్లడంతో ఇసుక, కంకరను తీసుకవచ్చారే తప్ప పనులు ప్రారంభం కాలేదు. రోడ్ల నిర్మాణాల్లో ఇలాగే జాప్యం జరిగితే మంజూరైన నిధులు వెనక్కి వెళ్లే అవకాశాలు ఉన్నాయి.

- వెంకటయ్య, బీరవోలు

'విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి'

నందికొట్కూరు రూరల్: విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని విద్యార్థి సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం నందికొట్కూరులో చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ నాయకత్వంలో పాఠశాలలు, కళాశాలల బంద్ వేయించి ర్యాలీ నిర్వహించారు. పటేల్‌సెంటర్‌లో రాస్తారోకో చేపట్టి అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు శ్రీనివాసులు, నవీన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలు, వసతి గృహాల మూసివేత నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, మెస్‌చార్జీలు పెంచాలని, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించాలన్న ప్రయత్నాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళన తీవ్రం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రసన్నకుమార్, చందు, రాంబాబు, లాజర్, ఆది, నవీన్, అశోక్ పాల్గొన్నారు.



పటేల్‌సెంటర్‌లో అర్ధనగ్న ప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం

జూపాడుబంగ్లాలో..

ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఏఐఎస్ ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ నాయకులు ఆధ్వర్యంలో పాఠశాలలను మూసి వేయించి నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో సమ స్యలను పట్టించుకోవడం లేదని ఏఐఎస్ఎఫ్ నాయకులు సిద్ధయ్య, సురేష్, పుల్లయ్య ఆరోపించారు. రాష్ట్ర విద్యార్థి సంఘాల పిలుపులో భాగంగా గురువారం జూపాడుబం గ్లాలోని పాఠశాలలను మూసి వేయించారు. కార్యక్రమంలో అశోక్‌నాయక్, రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



జూపాడుబంగ్లాలో నిరసన తెలుపుతున్న విద్యార్థి సంఘాల నాయకులు

మరుగుదొడ్ల నిర్మాణాలను పరిశీలించిన ఎంపీడీవో

జూపాడుబంగ్లా: మండలంలోని తర్తూరు, చాబోలు గ్రామాల్లో గురువారం ఎంపీడీవో సుబ్బారెడ్డి మరుగుదొడ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఆయా గ్రామాల్లో ఇంటింటికి తిరిగి మరుగుదొడ్లను పరిశీలించి, బిల్లులు సక్రమంగా అందుతున్నాయా అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. మండలంలో 8గ్రామాలు ఓడీఎఫ్ కింద ఎంపికయ్యాయని, అన్ని గ్రామాల్లో వంద శాతం నిర్మాణాలు పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతామన్నారు. లబ్ధిదారులు నిర్మించుకోలేని పరిస్థితుల్లో ఉంటే స్వచ్ఛంధ సంస్థలతో మరుగుదొడ్లను నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రవికాంత్, ఏపీవో శంకర్‌రావు పాల్గొన్నారు.



మరుగుదొడ్లను పరిశీలిస్తున్న ఎంపీడీవో సుబ్బారెడ్డి

'13న జిల్లాస్థాయి యంగ్‌ముడో పోటీలు'

నందికొట్కూరు టౌన్: నందికొట్కూరు త్రైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో 13వ తేదీ నుంచి జిల్లాస్థాయి యంగ్‌ముడో పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుడు మాస్టర్ రాంబాబు తెలిపారు. పట్టణంలోని రవీంద్ర భారతి పాఠశాల ఆవరణలో ఉదయం 10గంటలకు పోటీలు ప్రారంభమవుతాయని, ఈ కార్యక్రమానికి బైరెడ్డి యువసేన అధ్యక్షుడు బైరెడ్డి సిద్దార్ధరెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతున్నారన్నారు. జిల్లాలోని నలుమూలల నుంచి యంగ్‌ముడో పోటీలకు విద్యార్థులు హాజరవుతున్నారని పేర్కొన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు పోటీల్లో పాల్గొనాలని కోరారు.

'కాచి చల్లార్చిన నీటిని తాగాలి'

నందికొట్కూరు టౌన్: పట్టణానికి నీటి సరఫరా బోర్ల ద్వారా జరుగుతున్నందున ప్రజలు కాచి చల్లార్చిన నీటిని తాగాలని మున్సిపల్ కమిషనర్ కేఎల్ఎన్ రెడ్డి అన్నారు. వర్షాభావం వల్ల ఎస్ఎస్ ట్యాంకు, మల్యాల చెరువు అడుగంటిపోయిందని, మల్యాల వద్ద ఉన్న 7బోర్లల్లో మూడు మాత్రమే పని చేస్తున్నాయని తెలిపారు. నీటిని శుద్ధి చేసి ప్రజలకు సరఫరా చేస్తున్నామని, ప్రజలు కాచి వడబోసి చల్లార్చి తాగాలన్నారు.

చిన్నారులకు రుబెల్లా వ్యాక్సినేషన్

నందికొట్కూరు టౌన్: పట్టణంలోని నీళ్లట్యాంకు వద్ద ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు ఆరోగ్యశాఖ ఆశా కార్యకర్తలు రుబెల్లా వ్యాక్సిన్‌ను వేశారు. దాదాపు 30 మంది చిన్నారులకు వ్యాక్సినేషన్ వేసినట్లు కార్యకర్తలు తెలిపారు. అలాగే పట్టణంలోని నవనంది పాఠశాలలో విద్యార్థులకు పాఠశాల యజమాన్యం రూబెల్లా వ్యాక్సినేషన్‌ను వేయించారు. వ్యాక్సినేషన్ వేసిన అనంతరం విద్యార్థులకు వ్యాక్సిన్ నమోదు పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీధర్, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ కేంద్రంలో వ్యాక్సినేషన్ వేస్తున్న ఆశా కార్యకర్తలు

సినిమా గైడ్

నందికొట్కూరు

శాంతి	: లై
శివశంకర్	: నేనే రాజు.. నేనే మంత్రి
అప్సర	: ఫిదా
శ్రీరామ	: జయ జానకి నాయకా
శ్రీకృష్ణ	: నక్షత్రం

దొంగలకు అండ్రాయిడ్ యాప్‌తో చెక్

నందికొట్కూరు టౌన్: ఇంటికి తాళం వేస్తే ఇళ్లు గుల్ల అనే భయపడే వారికి రాష్ట్ర పోలీస్‌శాఖ అధికారులు ఎల్‌హెచ్‌ఎంఎస్ (లాకడ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్) అనే యాప్ ద్వారా దొంగలకు చెక్ పెట్టనున్నారు. ఈ యాప్‌పై నందికొట్కూరు పోలీస్‌స్టేషన్‌లో ఇన్‌చార్జి ఎస్ఐ సుబ్రహ్మణ్యం పట్టణ వాసులకు అవగాహన కల్పించారు. యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని యాక్టివేట్ చేసుకుంటే ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లాల్సి వస్తే యాప్ ద్వారా రిక్వెస్ట్‌లోకి వెళ్లి సమాచారం అందిస్తే పోలీసులు వచ్చి ఇంట్లో సీసీ కెమెరాలు అమర్చుతారన్నారు. స్థానిక స్టేషన్లల్లోనే మానిటరింగ్ సిస్టమ్ ద్వారా నిఘాను ఉంచుతామన్నారు. ఆండ్రాయిడ్ సెల్‌ఫోన్లు ఉన్న ప్రతి ఒక్కరూ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. ఈ యాప్‌పై పోలీసులు ఇంటింటికి తిరుగుతూ అవగాహన కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో బంగారు షాపు యజమానులు, కౌన్సిలర్లు, పట్టణ వాసులు, పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.



యాప్‌పై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ సుబ్రహ్మణ్యం

అభివృద్ధికి ఓటు వేయండి: ఏరాసు

నంద్యాల రూరల్: నంద్యాలలో జరిగే ఉప ఎన్నికల్లో అభివృద్ధికి ఓటు వేయాలని పాణ్యం మండల టీడీపీ ఇన్‌చార్జి, మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి ప్రజలను కోరారు. గురువారం మండలంలోని పోలూరు గ్రామంలో ఆయన తెలుగుదేశం పార్టీ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏరాసు మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధికి చంద్రబాబు అవిరామంగా కృషి చేస్తున్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో ప్రజలు టీడీపీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో పెసరాయి ప్రతాప్‌రెడ్డి, ఎంపీపీ ప్రభాకర్, సర్పంచ్ సుధాకర్, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు జోజిరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధికి అండగా నిలవండి: కేఈ ప్రతాప్


ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న కేఈ ప్రతాప్

నంద్యాల: నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులకు ఓటర్లు అండగా నిలబడి అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని డోన్ టీడీపీ ఇన్‌చార్జి కేఈ ప్రతాప్ అన్నారు. గురువారం 15వ వార్డులో కౌన్సిలర్ అన్నం శశిరేఖ, మాజీ టీడీపీ ఫ్లోర్ లీడర్ ఏవీఆర్ ప్రసాద్ ఆధ్వర్యంలో గిరినాథ్ సర్కిల్, గోపాల్‌నగర్, రెవెన్యూ క్వార్టర్స్ ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఉప ఎన్నికల ప్రచార కార్యాలయాన్ని వార్డులో ప్రారంభించారు. ఈ సందర్భంగా కేఈ ప్రతాప్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి జరుగుతుంటే వైసీపీ నాయకులు అడ్డు పడాలని చూస్తున్నారని విమర్శించారు. ఎన్ని కుయుక్తులు పన్నినా వైసీపీ అభ్యర్థి భారీ తేడాతో ఓడిపోవడం ఖాయమని కేఈ ప్రతాప్ అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

సాంస్కృతిక పోటీల్లో గిరిజన విద్యార్థుల ప్రతిభ

పాణ్యం: ప్రపంచ 23వ ఆదివాసీ దినోత్సవ సాంస్కృతిక పోటీల్లో పాణ్యం గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపాల్ మేరీ సలోమి గురువారం తెలిపారు. ఈ నెల 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా కర్నూలు సునయన ఆడిటోరియంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన సాంస్కృతిక పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానం సాధించినట్లు తెలిపారు. విజేతలకు ఆల్ ఇండియా నంద్యాల సేవాసంఘ్ ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, డీటీడబ్ల్యూ సుభాషణ్ రావు విద్యార్థులకు బహుమతులు అందజేశారన్నారు. విద్యార్థులను పాఠశాల వార్డెన్ థామస్, సీఆర్‌టి అసిస్టెంట్ బాషా, పీఈటీ రవికుమార్, సిబ్బంది అభినందించారు.

మన ఓటు మనకే: బైరెడ్డి


ప్రచారం నిర్వహిస్తున్న బైరెడ్డి

నంద్యాల టౌన్: రాయలసీమ వాసుల ఓటు రాయలసీమ అభివృద్ధి కోసం పాటుపడే రాయలసీమ పరిరక్షణ సమితి పార్టీకే వేయాలని పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో భాగంగా బైరెడ్డి పట్టణంలోని సాయిబాబానగర్‌లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బైరెడ్డి మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతానికి తీవ్ర అన్యాయం చేస్తున్న టీడీపీ, వైసీపీ అభ్యర్థులకు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. రాయలసీమలో అనేక సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరించడంలో టీడీపీ, వైసీపీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. రాయలసీమ జలదోపిడీకి గురై కరువు సీమగా మారిందన్నారు. రాయలసీమ ప్రాంత వాసులుగా రాయలసీమ అభివృద్ధికి పాటుపడే ఆర్‌పీఎస్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో ఆర్‌పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

చినుకు పడితే బతుకు ‘బస్టాండే’

బండిఆత్మకూరు బస్టాండ్‌లో నిలిచిపోతున్న వర్షపు నీరు


బండిఆత్మకూరు బస్టాండ్‌లో నిలిచిన వర్షపు నీరు

బండిఆత్మకూరు: మండల కేంద్రం బండిఆత్మకూరు బస్టాండ్ వద్ద చినుకుపడితే చాలు చిత్తడిగా మారుతుంది. కొద్దిపాటి చినుకులు రాలినా బస్టాండ్ ప్రాంతంలో రోడ్డుకు ఇరువైపులా వర్షం నీటి నిల్వతో కుంటలను తలపిస్తున్నాయి. శ్రీశైలం, మహానంది పుణ్య క్షేత్రాలకు ఈ రహదారి ప్రధానమైనది కావటంతో ప్రతిరోజూ వందలాది వాహనాలు వచ్చి పోతుంటాయి. వర్షం వచ్చినప్పుడల్లా రోడ్డుపైనా, పక్కన గుంతల్లో నిలిచిన నీరు ప్రజలపైకి వెదజల్లినట్లుగా పడుతోంది. ఇక్కడ నిలిచిన నీటి నుంచి రెండు రోజుల అనంతరం దుర్వాసన వెలువడుతుంది. ప్రతి రోజూ అన్ని శాఖల మండల స్థాయి అధికారులు ఈ నీటి నిల్వలను చూస్తారే తప్ప సమస్యలను ఏ మాత్రం పట్టించు కోవటం లేదు. ఎంపీడీవో, పంచాయతీ రాజ్ అదనపు అభివృద్ధి అధికారి (ఈవోపీఆర్‌డీ), పంచాయతీ రాజ్ ఇంజనీర్లు సమస్యను చూస్తున్నారే తప్ప పట్టించు కోవటం లేదని మండల ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా బండిఆత్మకూరు బస్టాండ్‌లో సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

నీటిని బయటకు పంపాలి: శ్రీనివాసరెడ్డి



బండిఆత్మకూరు బస్టాండ్‌లో నిలిచిపోయిన వర్షపు నీటిని బయటకు పంపాలి. ఏ కొద్దిపాటి చినుకులు రాలినా రోడ్డుకు ఇరువైపులా నీటి కుంటలను తలపించే విధంగా నీరు నిలిచిపోతోంది. వాహన రాకపోకల ధాటికి వర్షపు నీరు బురదమయమై ప్రజలపైకి వెదజల్లుతోంది. అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలి.

బైండోవర్ కేసుల నమోదు

గడివేముల: గడివేముల మండలం కొర్రపోలూరు గ్రామానికి చెందిన మూలింటి హసన్, ఉసేన్‌షా, రహమ్ తుల్లా, అలిబాషా, సోమపురం గ్రామానికి చెందిన సయ్యద్ బాషా, జాకీర్ ఉసేన్, నూర్‌బాషాలపై బైండోవర్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామాంజనేయరెడ్డి గురువారం తెలిపారు. వీరు కొర్రపోలూరు రెవెన్యూ గ్రామంలోని పొలం విషయం లో తరచూ గొడవ పడుతుంటే బైండోవర్ కేసు నమోదు చేసి తహసీల్దార్ ముందు హాజరు పరిచినట్లు తెలిపారు.

ఏవీ సుబ్బారెడ్డి ప్రచారం



నంద్యాల టీడీపీ నాయకుడు, ఏపీఆర్‌పీసీ మాజీ చైర్మన్ ఏవీ సుబ్బారెడ్డి గురువారం పట్టణంలోని 22,23వ వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. అనంతరం మండలంలోని కొత్తపల్లె, బిల్లలాపురం గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో శాలివాహన ఫెడరేషన్ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, రజక ఫెడరేషన్ చైర్మన్ రాజమండ్రి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

- నంద్యాల రూరల్

‘ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీలు భర్తీ చేయాలి’



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

నంద్యాల రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ఎండీ రఫీ డిమాండ్ చేశారు. గురువారం పీడీఎస్‌యూ, ఏఐఎస్ఎఫ్ పిలుపు మేరకు పట్టణంలోని పాఠశాలలు, కాలేజీలు అన్నీ స్వచ్ఛంద బంద్ ప్రకటించాయి. ఈ సందర్భంగా రఫీ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మూసివేసిన సాంఘిక సంక్షేమ హాస్టళ్లను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు రావాల్సిన పెండింగ్ స్కాలర్‌షిప్‌లను వెంటనే మంజూరు చేయాలన్నారు. కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థల్లో అనామతుగా వసూలు చేస్తున్న అధిక ఫీజులను అరికట్టాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలన్నారు. బంద్ విజయవంతానికి సహకరించిన యజమానులకు ధన్యవాదాలు తెలిపారు.

‘వినాయక చవితి మహోత్సవాలు విజయవంతం చేయాలి’


మంత్రి అఖిలకు కార్యక్రమం గురించి వివరిస్తున్న గణేష్ కమిటీ నాయకులు

నంద్యాల టౌన్: నంద్యాలలో ఈ నెల 25వ తేదీ నుంచి 29వ తేదీ వరకు నిర్వహించే వినాయక చవితి మహోత్సవాలను విజయవంతం చేయాలని కోరుతూ రాష్ట్ర మంత్రి అఖిలప్రియకు గణేష్ మహోత్సవ సమితి సభ్యులు కోరారు. టీడీపీ పార్టీ కార్యాలయంలో కలిసి మంత్రికి కార్యక్రమం గురించి వివరించారు. గణేష్ మహోత్సవ కార్యక్రమంలో తప్పకుండా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంగిశెట్టి విజయ్‌కుమార్, కృష్ణమాచార్యులు, సత్యనారాయణ, సుధాకర్, శంకర్, నాగేంద్ర పాల్గొన్నారు.

చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రానికి మార్కింగ్


మార్కింగ్ ఇస్తున్న దృశ్యం

గడివేముల: గడివేముల మండలంలోని కె.బొల్లవరం గ్రామంలో చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రానికి గురువారం ఎంపీడీవో శ్రీనివాసులు, ఈవోఆర్డీ జాస్మీన్ మార్కింగ్ ఇచ్చారు. త్వరగా నిర్మాణాన్ని పూర్తి చేయాలని నిర్వాహకులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుభద్రమ్మ, పీఎస్ అంకలాప్పనాయుడు పాల్గొన్నారు.

సమాచారం

బండిఆత్మకూరు మండల అధికారుల ఫోన్ నంబర్లు

గృహ నిర్మాణ శాఖ ఇంజనీర్	7093931284
పంచాయతీ రాజ్ ఇంజనీర్	8886111487
ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీర్	9642641846
మండల వ్యవసాయాధికారి	8886613103
ఎస్ఐ	9440795532 , 08514- 232433
వెలుగు ఏపీఎం	9177101437
బీసీ వసతి గృహ అధికారి	9908747425
తహసీల్దార్	8333988977
ఏఈ ట్రాన్స్‌కో	9440813402
పశువైద్యాధికారి	8790997527
ఈవోపీఆర్డీ	9866288704
ఏపీవో	7702074787
అటవీ రేంజ్ ఆఫీసర్	7093008664
కస్తూర్బా స్కూల్ స్పెషల్ ఆఫీసర్	9493548637
మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్	9966467780
మండల అభివృద్ధి అధికారి	9704234590
ఓంకారం క్షేత్ర ఈవో	9440323285
వైద్యాధికారి (నారాయణపురం)	9493353539
వైద్యాధికారి (బండిఆత్మకూరు)	7702299949
సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం	08514- 252840

అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు: సీఐ

తుగ్గలి: అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సీఐ విక్రమ్‌సింహ హెచ్చరించారు. జొన్నగిరి పోలీస్‌స్టేషన్‌ను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను, కేసుల వివరాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది క్రమశిక్షణతో పనిచేయాలన్నారు. గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలలకు పాల్పడితే సమాచారం ఇవ్వాలని కోరారు. బెల్టుషాపులు నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నరసయ్య, కానిస్టేబుళ్లు నరేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్న పాలకులు

● పాఠశాలలు, కళాశాలల్లో సమస్యలు పరిష్కరించాలి ● వామపక్ష విద్యార్థి సంఘాల ఆందోళన



పత్తికొండలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా


దేవనకొండలో ధర్నా చేస్తున్న నాయకులు, విద్యార్థులు

పత్తికొండటౌన్: కార్పొరేట్ విద్యా సంస్థలకు పెద్దపీట వేస్తూ ప్రభుత్వ విద్యారంగాన్ని పాలకులు నిర్వీర్యం చేస్తున్నారని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు శివశంకర్, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి సురేంద్ర ఆరోపించారు. వామపక్ష విద్యార్థి సంఘాల రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా గురువారం పట్టణంలో ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు బంద్ విజయవంతంగా జరిగింది. ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వేర్వేరుగా పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తూ నాలుగు స్తంభాల కూడలిలో నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లను ప్రభుత్వం మూసివేయడంతో పేద విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా ఫీజుల దోపీడీకి పాల్పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. యూనివర్సిటీల్లో అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమాల్లో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు సురేంద్ర, పట్టణ కార్యదర్శి ఉపేంద్ర, నాయకులు రాజు, హరి, రామాంజి, విష్ణు, ఎస్ఎఫ్ఐ డివిజన్ ఉపాధ్యక్షుడు సిద్ధలింగప్ప, నాయకులు రంగస్వామి, భాస్కర్, రామాంజనేయులు, రవి తదితరులు పాల్గొన్నారు.

దేవనకొండలో..

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలను బంద్ చేయించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం వద్ద గాంధీ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యుడు జనార్దన్, మండల ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీనివాసులు, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మద్దికెరలో..

మద్దికెర గ్రామంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలను ఏఐఎస్ఎప్, ఎస్ఎఫ్ఐ నాయకులు గురువారం బంద్ చేయించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యావ్యవస్థను నిర్వీర్యం చేయడానికి ప్రయత్నిస్తోందని, ఇది మంచి పద్ధతి కాదని అన్నారు.

'శాశ్వత కరువు ప్రాంతంగా ప్రకటించాలి'

పత్తికొండటౌన్: పత్తికొండ ప్రాంతాన్ని శాశ్వత కరువు ప్రాంతంగా ప్రకటించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి భీమలింగప్ప, వైసీపీ జిల్లా కార్యదర్శి శ్రీరంగడు, ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాజాసాహెబ్, రైతు సంఘం డివిజన్ కార్యదర్శి రంగారెడ్డి డిమాండ్ చేశారు. కన్యకాపరమేశ్వరి కల్యాణ మండపంలో గురువారం ఏపీ రైతుసంఘం ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ రైతాంగానికి ఎకరాకు రూ.20వేలు, పంటవేయని రైతులకు ఎకరాకు రూ.10వేలు చొప్పున పరిహారం చెల్లించాలని కోరారు.


సమావేశంలో మాట్లాడుతున్న భీమలింగప్ప

అలాగే ఉచితంగా ఎరువులు, విత్తనాలను అందించాలని కోరారు. చెరువులకు హంద్రీనీవా జలాలను నిలపాలని, పందికోన రిజర్వాయర్ కుడి,ఎడమ కాలువలను పూర్తి చేసి ఆయకట్టుకు నీరు అందించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సోమశేఖర్, రైతుసంఘం నాయకులు వీరన్న, వెంకటేశ్వర్లు, సీపీఐ, సీపీఎం వైసీపీ నాయకులు కారన్న, సురేంద్ర, హనుమ్ప, వీరశేఖర్, వెంకటేశ్వరరెడ్డి, నెట్టికంఠయ్య, బజారప్ప, వ్యవసాయ కార్మికసంఘం నాయకులు తిమ్మయ్య, యువస్పందన నాయకులు లక్ష్మన్న, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

'గణేశ్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకుందాం'

పత్తికొండటౌన్: గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకుందామని ఉత్సవ కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. గుండప్ప హోటల్‌లలో గురువారం ఉత్సవ కమిటీ సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ పోలీస్, గ్రామ పంచాయతీ అధికారులతో చర్చించి వినాయకులను ఒకే చోట నిమజ్జనం చేసేందుకు కృషి చేస్తామన్నారు. నిర్వాహకులు ముందస్తుగా ఉత్సవ కమిటీని సంప్రదించాలని వారు సూచించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నాయకులు సురేష్‌కుమార్, రంగాగౌడ్, రామ్మోహన్, బీటీ గోవింద్, సీసీ రంగన్న, సోమశేఖర్, ఆస్పరి రవిచంద్ర, కరణం నరేష్, దండి మల్లికార్జున, శ్రీనివాసులు, రామాంజనేయులు, చిన్న, బజారప్ప, ఇమ్రాన్, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డు నిర్మాణానికి భూమిపూజ

దేవనకొండ: మండలంలోని నెల్లిబండ గ్రామంలో గురువారం ఎంపీడీవో మహబూబ్‌బాషా, ఎపీవో కృష్ణమోహన్, గ్రామ సర్పంచ్ క్రిష్ణవేణి ఆధ్వర్యంలో డంపింగ్‌యార్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. గ్రామానికి చెందిన ఈడిగ రంగస్వామిగౌడ్ 10 సెంట్ల స్థలాన్ని గ్రామపంచాయితీకి విరాళంగా ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్‌యార్డు డైరెక్టర్ మల్లికార్జునగౌడ్, టెక్నికల్ అసిస్టెంట్ వన్నూర్‌వలి తదితరులు పాల్గొన్నారు.


భూమి పూజ చేస్తున్న ఎంపీడీవో

'గిరిజనులను విస్మరిస్తే పాలకులకు పుట్టగతులుండవు'

పత్తికొండటౌన్: గిరిజనులను విస్మరిస్తే పాలకులకు పుట్టగతులు ఉండవని గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి రాముడు హెచ్చరించారు. స్థానిక సీఆర్ భవన్‌లో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరిజనుల అభివృద్ధి కోసం రాజ్యాంగం కల్పించిన హక్కులను, రూపొందించిన చట్టాలను పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. ఎస్టీ కార్పొరేషన్ ద్వారా గిరిజన యువతకు స్వయం ఉపాధి పథకాలు అందడం లేదని, గత పదేళ్లలో ఒక ఎస్టీ బ్యాక్‌లోగ్ పోస్టును భర్తీ చేయలేదని అన్నారు. గిరిజనులు అన్ని రంగాల్లో వెనుకడి ఉన్నారని అన్నారు. గిరిజన సంక్షేమాన్ని ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని ఆయన ఆరోపించారు. గిరిజన సమస్యలపై ఈనెల 28న అనంతపురం పట్టణంలో మహాధర్నా చేపట్టామని, ఈ కార్యక్రమానికి గిరిజనులు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కారన్న, స్థానిక గిరిజన సమైఖ్య నాయకులు దుగ్గెన్న, వై.రామాంజనేయులు, రామాంజి, చిన్న తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఫ్రెషర్స్ డే

దేవనకొండ: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఫ్రెషర్స్ డే ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ విద్యార్థులు, జూనియర్ విద్యార్థులను స్వాగతించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సుధాకర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ గోవిందురాజులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


డ్యాన్స్ చేస్తున్న అమ్మాయిలు

బంగారు గనుల తవ్వకాలపై రైతులతో చర్చలు


రైతులతో మాట్లాడుతున్న జియోమైసూరు కంపెనీ ప్రతినిధులు

తుగ్గలి: బంగారం కోసం అన్వేషిస్తున్న జియో మైసూరు కంపెనీ వారు గనుల తవ్వకం కోసం భూములు కొనుగోలుపై రైతులతో సమావేశం నిర్వహించారు. పగిడిరాయిలో జియోమైసూరు కంపెనీ కార్యాలయంలో పగిడిరాయి, జొన్నగిరి తదితర గ్రామాల రైతులతో జియోమైసూరు చైర్మన్, ఎండీ చాల్స్‌డేవిస్, జెడ్‌డేవిస్ మాట్లాడుతూ కంపెనీ తరపున భూములు కొనుగోలు చేసి బంగారుగనుల తవ్వకాలను ప్రారంభిస్తామని, ఎకరాకు రూ.6లక్షల నుంచి రూ.8లక్షల దాకా ఎకరాకు చెల్లిస్తామని తెలిపారు. అయితే రైతులు ఇంకా ఎక్కువ మొత్తంలో చెల్లించాలని కోరడంతో కంపెనీ భాగ్యస్వాములతో చర్చించి వారి అనుమతి మేరకు రైతులతో భూములను కొనుగోలు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో కంపెనీ ప్రతినిధులు సుందర్‌సింగ్, హనుమప్రసాద్, అర్జున్‌ప్రసాద్, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

వీడిన యువకుడి అదృశ్యం కేసు మిస్టరీ

పత్తికొండ: దళారీ వ్యాపారం చేస్తున్న తమ కొడుకు అనిల్‌కుమార్ అదృశ్యమయ్యాడని మద్దికెర మండలం ఎం.అగ్రహారం గ్రామానికి చెందిన లక్ష్మన్న, లీలావతి దంపతులు మద్దికెర పోలీస్‌స్టేషన్‌లో కొన్ని నెలల క్రితం ఫిర్యాదు చేశారు. వీరి ఫిర్యాదు మేరకు పోలీసులు అనిల్‌కుమార్ కోసం గాలింపు చర్యలు చేపట్టి గురువారం ఉరవకొండ వద్ద ఉన్న అనిల్‌కుమార్ పత్తికొండ పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చినట్లు సీఐ విక్రమసింహ తెలిపారు. రూ.70లక్షల దాకా బకాయిలు ఉన్నట్లు చిప్పగిరి పోలీస్‌స్టేషన్‌లో అనిల్‌కుమార్‌పై గతంతో కేసు నమోదైనట్లు సీఐ తెలిపారు.

పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్న బాధిత రైతులు

అనిల్‌కుమార్‌ను పత్తికొండ పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చారన్న విషయం తెలుసుకున్న బాధిత రైతులు పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు. తమకు సొమ్ము చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సీఐ విక్రమసింహను కోరారు. బాధిత రైతులకు బకాయి వివరాలు సీఐ తెలసుకున్నారు. అనిల్‌కుమార్‌ను తల్లిదండ్రులకు అప్పగించినట్లు సీఐ తెలిపారు. ఇరువర్గాలతో చర్చించి సమస్య పరిష్కరిస్తామని ఆయన తెలిపారు.

'ఈ-క్రాప్ ద్వారా పంటల గుర్తింపు'

మద్దికెర: ఖరీఫ్‌లో రైతులు ఏఏ పంటలు సాగు చేశారో ఈ-క్రాప్ పద్ధతి ద్వారా గుర్తింస్తామని వ్యవసాయ శాఖాధికారి కిరణ్‌కుమార్ తెలిపారు. మద్దికెర, ఎం.అగ్రహారం గ్రామాల్లో గురువారం ఈ-క్రాప్ బుకింగ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఏఏ పంటలు సాగు చేశారో ఆ పంట వివరాలను ఆన్‌లైన్ చేయించుకోవాలని సూచించారు. రైతులు సాగు చేసిన పంటలను ఈ-క్రాప్ బుకింగ్ చేసుకోకపోతే పంటనష్ట పరిహారం అందని తెలిపారు. మండలంలో 6వేలహెక్టార్లలో వివిధ పంటలను ఖరీఫ్‌లో సాగు చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఏఈవోలు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.


క్రాప్ బుకింగ్ చేస్తున్న అధికారి

అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు: సీఐ

తుగ్గలి: అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సీఐ విక్రమ్‌సింహా హెచ్చరించారు. జొన్నగిరి పోలీస్‌స్టేషన్‌ను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను, కేసుల వివరాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది క్రమశిక్షణతో పనిచేయాలన్నారు. గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే సమాచారం ఇవ్వాలని కోరారు. బెల్టుషాపులు నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నరసయ్య, కానిస్టేబుళ్లు నరేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్న పాలకులు

● పాఠశాలలు, కళాశాలల్లో సమస్యలు పరిష్కరించాలి ● వామపక్ష విద్యార్థి సంఘాల ఆందోళన



పత్తికొండలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా


దేవనకొండలో ధర్నా చేస్తున్న నాయకులు, విద్యార్థులు

పత్తికొండటౌన్: కార్పొరేట్ విద్యా సంస్థలకు పెద్దపీట వేస్తూ ప్రభుత్వ విద్యారంగాన్ని పాలకులు నిర్వీర్యం చేస్తున్నారని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు శివశంకర్, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి సురేంద్ర ఆరోపించారు. వామపక్ష విద్యార్థి సంఘాల రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా గురువారం పట్టణంలో ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు బంద్ విజయవంతంగా జరిగింది. ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వేర్వేరుగా పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తూ నాలుగు స్తంభాల కూడలిలో నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లను ప్రభుత్వం మూసివేయడంతో పేద విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. యూనివర్సిటీల్లో అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమాల్లో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు సురేంద్ర, పట్టణ కార్యదర్శి ఉపేంద్ర, నాయకులు రాజు, హరి, రామాంజి, విష్ణు, ఎస్ఎఫ్ఐ డివిజన్ ఉపాధ్యక్షుడు సిద్దలింగప్ప, నాయకులు రంగస్వామి, భాస్కర్, రామాంజనేయులు, రవి తదితరులు పాల్గొన్నారు.

దేవనకొండలో..

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలను బంద్ చేయించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం వద్ద గాంధీ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యుడు జనార్దన్, మండల ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీనివాసులు, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మద్దికెరలో..

మద్దికెర గ్రామంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలను ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు గురువారం బంద్ చేయించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యావ్యవస్థను నిర్వీర్యం చేయడానికి ప్రయత్నిస్తోందని, ఇది మంచి పద్ధతి కాదని అన్నారు.

ఘనంగా ఫ్రెషర్స్ డే

దేవనకొండ: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఫ్రెషర్స్ డే ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ విద్యార్థులు, జూనియర్ విద్యార్థులను స్వాగతించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సుధాకర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ గోవిందరాజులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


డ్యాన్స్ చేస్తున్న అమ్మాయిలు

బంగారు గనుల తవ్వకాలపై రైతులతో చర్చలు


రైతులతో మాట్లాడుతున్న జియోమైసూరు కంపెనీ ప్రతినిధులు

తుగ్గలి: బంగారం కోసం అన్వేషిస్తున్న జియో మైసూరు కంపెనీ వారు గనుల తవ్వకం కోసం భూములు కొనుగోలుపై రైతులతో సమావేశం నిర్వహించారు. పగిడిరాయిలో జియోమైసూరు కంపెనీ కార్యాలయంలో పగిడిరాయి, జొన్నగిరి తదితర గ్రామాల రైతులతో జియోమైసూరు చైర్మన్, ఎండీ చాల్స్‌డేవిస్, జెడ్‌డేవిస్ మాట్లాడుతూ కంపెనీ తరపున భూములు కొనుగోలు చేసి బంగారుగనుల తవ్వకాలను ప్రారంభిస్తామని, ఎకరాకు రూ.6లక్షల నుంచి రూ.8లక్షల దాకా ఎకరాకు చెల్లిస్తామని తెలిపారు. అయితే రైతులు ఇంకా ఎక్కువ మొత్తంలో చెల్లించాలని కోరడంతో కంపెనీ భాగ్యస్వాములతో చర్చించి వారి అనుమతి మేరకు రైతులతో భూములను కొనుగోలు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో కంపెనీ ప్రతినిధులు సుందర్‌సింగ్, హనుమప్రసాద్, అర్జున్‌ప్రసాద్, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

'శాశ్వత కరువు ప్రాంతంగా ప్రకటించాలి'



సమావేశంలో మాట్లాడుతున్న భీమలింగప్ప

పత్తికొండటౌన్: పత్తికొండ ప్రాంతాన్ని శాశ్వత కరువు ప్రాంతంగా ప్రకటించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి భీమలింగప్ప, వైసీపీ జిల్లా కార్యదర్శి శ్రీరగడు, ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాజాసాహెబ్, రైతు సంఘం డివిజన్ కార్యదర్శి రంగారెడ్డి డిమాండ్ చేశారు. కన్యకా పరమేశ్వరి కల్యాణ మండపంలో గురువారం ఏపీ రైతుసంఘం ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ రైతాంగానికి ఎకరాకు రూ.20వేలు, పంటవేయని రైతులకు ఎకరాకు రూ.10వేలు చొప్పున పరిహారం చెల్లించాలని కోరారు. అలాగే ఉచితంగా ఎరువులు, విత్తనాలను అందించాలని కోరారు. చెరువులకు హంద్రీనీవా జలాలను నిలపాలని, పందికోన రిజర్వాయర్ కుడి,ఎడమ కాలువలను పూర్తి చేసి ఆయకట్టుకు నీరు అందించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సోమశేఖర్, రైతుసంఘం నాయకులు వీరన్న, వెంకటేశ్వర్లు, సీపీఐ, సీపీఎం వైసీపీ నాయకులు కారన్న, సురేంద్ర, హనుమప్ప, వీరశేఖర్, వెంకటేశ్వర్‌రెడ్డి, నెట్టికంఠయ్య, బజారప్ప, వ్యవసాయ కార్మికసంఘం నాయకులు తిమ్మయ్య, యువస్పందన నాయకులు లక్ష్మన్న, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వీడిన యువకుడి అదృశ్యం కేసు మిస్టరీ

పత్తికొండ: దళారీ వ్యాపారం చేస్తున్న తమ కొడుకు అనిల్‌కుమార్ అదృశ్యమయ్యాడని మద్దికెర మండలం ఎం.అగ్రహారం గ్రామానికి చెందిన లక్ష్మన్న, లీలావతి దంపతులు మద్దికెర పోలీస్‌స్టేషన్‌లో కొన్ని నెలల క్రితం ఫిర్యాదు చేశారు. వీరి ఫిర్యాదు మేరకు పోలీసులు అనిల్‌కుమార్ కోసం గాలింపు చర్యలు చేపట్టి గురువారం ఉరవకొండ వద్ద ఉన్న అనిల్‌కుమార్ పత్తికొండ పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చినట్లు సీఐ విక్రమసింహ తెలిపారు. రూ.70లక్షల దాకా బకాయిలు ఉన్నట్లు చిప్పగిరి పోలీస్‌స్టేషన్‌లో అనిల్‌కుమార్‌పై గతంతో కేసు నమోదైనట్లు సీఐ తెలిపారు.

పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్న బాధిత రైతులు

అనిల్‌కుమార్‌ను పత్తికొండ పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చారన్న విషయం తెలుసుకున్న బాధిత రైతులు పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు. తమకు సొమ్ము చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సీఐ విక్రమసింహను కోరారు. బాధిత రైతులకు బకాయి వివరాలు సీఐ తెలుసుకున్నారు. అనిల్‌కుమార్‌ను తల్లిదండ్రులకు అప్పగించినట్లు సీఐ తెలిపారు. ఇరువర్గాలతో చర్చించి సమస్య పరిష్కరిస్తామని ఆయన తెలిపారు.

'గణేశ్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకుందాం'

పత్తికొండటౌన్: గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకుందామని ఉత్సవ కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. గుండప్ప హోటల్‌లో గురువారం ఉత్సవ కమిటీ సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ పోలీస్, గ్రామ పంచాయతీ అధికారులతో చర్చించి వినాయకులను ఒకే చోట నిమజ్జనం చేసేందుకు కృషి చేస్తామన్నారు. నిర్వాహకులు ముందస్తుగా ఉత్సవ కమిటీని సంప్రదించాలని వారు సూచించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నాయకులు సురేష్‌కుమార్, రంగాగౌడ్, రామ్మోహన్, బీటీ గోవింద్, సీసీ రంగన్న, సోమశేఖర్, ఆస్పరి రవిచంద్ర, కరణం నరేష్, దండి మల్లికార్జున, శ్రీనివాసులు, రామాంజనేయులు, చిన్న, బజారప్ప, ఇమ్రాన్, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

'గిరిజనులను విస్మరిస్తే పాలకులకు పుట్టగతులుండవు'

పత్తికొండటౌన్: గిరిజనులను విస్మరిస్తే పాలకులకు పుట్టగతులు ఉండవని గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి రాముడు హెచ్చరించారు. స్థానిక సీఆర్ భవన్‌లో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరిజనుల అభివృద్ధి కోసం రాజ్యాంగం కల్పించిన హక్కులను, రూపొందించిన చట్టాలను పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. ఎస్టీ కార్పొరేషన్ ద్వారా గిరిజన యువతకు స్వయం ఉపాధి పథకాలు అందడం లేదని, గత పదేళ్లలో ఒక ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టును భర్తీ చేయలేదని అన్నారు. గిరిజనులు అన్ని రంగాల్లో వెనుకడి ఉన్నారని అన్నారు. గిరిజన సంక్షేమాన్ని ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని ఆయన ఆరోపించారు. గిరిజన సమస్యలపై ఈనెల 28న అనంతపురం పట్టణంలో మహాధర్నా చేపట్టామని, ఈ కార్యక్రమానికి గిరిజనులు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కారన్న, స్థానిక గిరిజన సమైఖ్య నాయకులు దుగ్గన్న, వై.రామాంజనేయులు, రామాంజి, చిన్న తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డు నిర్మాణానికి భూమిపూజ

దేవనకొండ: మండలంలోని నెల్లిబండ గ్రామంలో గురువారం ఎంపీడీవో మహబూబ్‌బాషా, ఏపీవో కృష్ణమోహన్, గ్రామ సర్పంచ్ క్రిష్ణవేణి ఆధ్వర్యంలో డంపింగ్‌యార్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. గ్రామానికి చెందిన ఈడిగ రంగస్వామిగౌడ్ 10 సెంట్ల స్థలాన్ని గ్రామపంచాయితీకి విరాళంగా ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్‌యార్డు డైరెక్టర్ మల్లికార్జునగౌడ్, టెక్నికల్ అసిస్టెంట్ వన్నూర్‌వలి తదితరులు పాల్గొన్నారు.


భూమి పూజ చేస్తున్న ఎంపీడీవో

'ఈ-క్రాప్ ద్వారా పంటల గుర్తింపు'

మద్దికెర: ఖరీఫ్‌లో రైతులు ఏఏ పంటలు సాగు చేశారో ఈ-క్రాప్ పద్ధతి ద్వారా గుర్తిస్తామని వ్యవసాయ శాఖాధికారి కిరణ్‌కుమార్ తెలిపారు. మద్దికెర, ఎం.అగ్రహారం గ్రామాల్లో గురువారం ఈ-క్రాప్ బుకింగ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఏఏ పంటలు సాగు చేశారో ఆ పంట వివరాలను ఆన్‌లైన్ చేయించుకోవాలని సూచించారు. రైతులు సాగు చేసిన పంటలను ఈ-క్రాప్ బుకింగ్ చేసుకోకపోతే పంటనష్ట పరిహారం అందని తెలిపారు. మండలంలో 6వేలహెక్టార్లలో వివిధ పంటలను ఖరీఫ్‌లో సాగు చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఏఈఓలు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.


క్రాప్ బుకింగ్ చేస్తున్న అధికారి

'జిల్లా మహాసభలు జయప్రదం చేయండి'

ఎమ్మిగనూరు: ఈనెల 12వ తేదీ శనివారం కోడుమూరులో జరిగే మానవ హక్కుల వేదిక జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేంద్రబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు కోరారు. గురువారం విలేఖర్లతో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను ఇబ్బంది పెట్టే చట్టాలు అమలు చేస్తున్నాయన్నారు. మతోన్మాద రాజకీయాలు అన్న ఆంశంపై హెచ్ఆర్ఎఫ్ కార్యవర్గ సభ్యుడు శివ నాగేశ్వరరావు, తెలుగు రాష్ట్రాల్లో హక్కుల ఉద్యమాలు అనే ఆంశంపై హెచ్ఆర్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీఎస్ కృష్ణ ప్రసంగిస్తారన్నారు. ఈ సమావేశానికి ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు.

మురికి నీటిలోనే పుణ్యస్నానం

- వట్టిపోయిన తుంగభద్ర
- ప్రత్యామ్నాయ ఏర్పాట్లు నిల్..

మంత్రాలయం ఆరాధనోత్సవాలకు వచ్చిన భక్తులకు తుంగభద్రలో నీరు లేకపోవటంతో మురికినీరే దిక్కయింది. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంతో ఆలయ అధికారులు విఫలమ య్యారని భక్తులు ఆరోపిస్తున్నారు. అలాగే లాడ్జీల నిర్వాహకులు పదింతలు ధరలు పెంచేయ టంతో భక్తులు నిలువుదోపిడీకి గురవుతున్నారు.



పైపులైన్ లీకేజీ నీరు నింపుకునేందుకు గుమికూడిన భక్తులు



వొట్టిపోయిన తుంగభద్ర నది

ఎమ్మిగనూరు: ప్రసిద్ధ పుణ్యక్షేత్రంలో భక్తుల పుణ్యస్నానాలకు నీరు కరువైంది. సాధారణంగా మంత్రాలయానికి వచ్చే భక్తులు ముందుగా పవిత్ర తుంగభద్ర నదిలో పుణ్య స్నానం అచరించి గ్రామ దేవత మంచాలమ్మ దేవిని దర్శించుకొని, రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకోవడం ఆనవాయితీ. ఈ ఏడాది తుంగభద్ర నది ఒట్టిపోవడంతో భక్తులకు పుణ్యస్నానాలు కరువయ్యాయి. నదిలో ఎక్కడో మూలన నిలిచిన నీటిలో కొంతమంది భక్తులు అవస్థలు పడుతూ అక్కడికి వెళ్లి స్నానాలు చేయాల్సిన దుస్థితి. కొంతమంది భక్తులు ముందు జాగ్రత్తగా అద్దెకు తీసుకున్న గదుల్లో స్నానాలు చేసి దర్శనానికి వస్తున్నారు. పవిత్ర తుంగభద్ర నది పుణ్యస్నానాలు లేకపోవడంతో అనేక మంది భక్తులు తీవ్ర ఆవేదనకు లోనవుతున్నారు. ఆరాధనోత్సవాల సందర్భంగా తుంగభద్ర డ్యామ్ నుంచి నదికి నీరు వదులుతారని అనుకున్నా వదలకపోవడంతో భక్తులు తీవ్ర నిరాశకు గురయ్యారు.

ఉదయమం మాత్రమే పైపుల ద్వారా నీరు..

భక్తుల పుణ్యస్నానాల కోసం నదితీరంలో మఠం అధికారులు రెండు పైపులు ఏర్పాటు చేసినప్పటికీ వాటిలో కేవలం ఉదయం మాత్రమే నీరు వదులుతున్నారు. దీంతో ఉదయం పూట వచ్చే భక్తులు మాత్రమే అక్కడ స్నానాలు చేస్తున్నారు. అటు తరువాత సాయంత్రం వరకు వచ్చే భక్తులకు చెంబు నీరు దొరకడం గగనమైంది. గురువారం వచ్చిన భక్తులు నదితీరంలో ఏర్పాటు చేసిన ఓ పైపు నుంచి చిన్నపాటి నీటి ధార వస్తుండటంతో వాటినే పట్టుకొని మొఖం, కాళ్లు కడుక్కొని కాసిన్నీ నీళ్లు తలపై వేసుకోని ఇదే పుణ్యస్నానం అనుకుంటూ దర్శనానికి వెళ్లడం కనిపించింది. ప్రత్యామ్నాయ చర్యలు చేపటడంలో అధికారులు విఫలమయ్యారనే విమర్శలు సైతం భక్తులు చేస్తున్నారు.

భక్తుల నిలువు దోపిడీ..

మంత్రాలయంలో రాఘవేంద్రస్వామి ఉత్సవాలు సందర్భంగా లాడ్జీల ధరలకు రెక్కలు వచ్చాయి. సాధారణ అద్దె కన్నా పదింతల అద్దె వసూలు చేస్తున్నారు. దీంతో భక్తులు నిలువు దోపిడీకి గురవుతున్నారు. పెద్ద మొత్తంలో అద్దెలు కట్టుకోలేక కొంతమంది మఠం ముందే ఆరుబయట నిద్రిస్తున్నారు. మంత్రాలయంలో రాఘవేంద్రస్వామి మఠానికి సంబంధించిన వసతి గృహాలు ఉన్నాయి. ఇవి కాదని కొన్ని ప్రైవేట్ లాడ్జీలు ఉన్నాయి. వ్రావ్రూలుగా లాడ్జీల్లో రూ. 500లు మొదలుకోని రూ. 2వేల వరకు అద్దెలు ఉన్నాయి. ఆరాధనోత్సవాల సందర్భంగా విచ్చలవిడిగా అద్దెలు పెంచేశారు. రూ. 500ల గదిని ఏకంగా రూ. 2వేలు, 3వేలు, ఏసీ గ దులైతే రూ. 5వేలు కు వసూలు చేస్తూ భక్తులను నిలువు దోపిడీ చేస్తున్నారు. స్నానాలు చేసేందుకు సైతం గంటకు రూ. 500ల నుంచి వెయ్యి వరకు వసూలు చేస్తుండటం గమనార్హం. ఇంత పెద్ద ఎత్తున అద్దెలు వసూలు చేస్తున్న అటు అధికారులు గానీ, ఇటు మఠం అధికారులు గానీ స్పందించ కపోవడం పట్ల రాఘవేంద్రస్వామి భక్తులు ఆవేదన చెందుతున్నారు.

కనకవీడులో ఎంఆర్ వ్యాక్సిన్



వ్యాక్సిన్ వేస్తున్న వైద్య సిబ్బంది

నందవరం: మండలంలోని కనకవీడు గ్రామంలో గురువారం ఎంపీ ఎలిమెంటరీ స్కూల్‌లో 382మంది విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. హెల్త్ ఆఫీసర్ వరలక్ష్మి, నాగరత్న దేవి మాట్లాడుతూ 15సంవత్సరాల లోపు పిల్లలు తట్టు, రూబెల్లా వ్యాధికి సంబంధించిన వ్యాక్సిన్ వేయించుకోవాలన్నారు. హెచ్ఎం జ్ఞాన ప్రకాష్, హెల్త్ అసిస్టెంట్లు లక్ష్మన్, సరస్వతి, దీప, సునీత, దేవమణి పాల్గొన్నారు.

గోనెగండ్లలో 34.2ఎం.ఎం వర్షపాతం



గోనెగండ్లలో కురుస్తున్న వర్షం

గోనెగండ్ల: మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో గురువారం తెల్లవారుజామున వర్షం కురిసింది. దాదాపు 34.2ఎం.ఎం వర్షపాతం నమోదైనట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన పంటలు సకాలంలో వర్షాలు లేక వేరుశనగ, పత్తి, మిరప, ఆముదాలు ఎండుముఖం పట్టాయి. గురువారం కురిసిన వర్షానికి పంటలకు ఊపిరి పోసినట్లైంది. అయితే ఈ వర్షం భూగర్భజలాలకు సరిపోదని రైతులు అంటున్నారు.

నూతన సీడీపీవో నియామకానికి ప్రతిపాదనలు పంపాం : పీడీ



పీడీ జుబేదాబేగం

ఎమ్మిగనూరు రూరల్: ఎమ్మిగనూరు ఐసీడీఎస్ పరిధిలో నూతన సీడీపీవో నియామకం కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు పీడీ జుబేదాబేగం పేర్కొన్నారు. గురువారం ఎమ్మిగనూరు ఐసీడీఎస్ కార్యాలయంలో ఆమె అంగన్‌వాడి కేంద్రాల్లో నిర్వహించిన సీమంతాల రికార్డులను పరిశీలించారు. ఇక్కడ పనిచేస్తున్న సీడీపీవో నాగమణి ప్రస్తుతం సెలవుల్లో ఉన్నార న్నారు. ఆమె స్థానాన్ని పూర్తి చేసేందుకు కొత్త సీడీపీవో కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని త్వరలోనే కొత్త సీడీపీ వోను నియమిస్తామన్నారు. సిబ్బంది భాగ్యలక్ష్మి, సూపర్‌వైజర్ లక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

'ప్రభుత్వ వైద్యులపై చర్య తీసుకోవాలి'



ఆసుపత్రి వద్ద విద్యార్థి సంఘాల ఆందోళన

ఎమ్మిగనూరు టౌన్: వేలకు వేలు జీతాలు తీసుకుంటూ రోగులపట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్న ప్రభుత్వ వైద్యులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘం నాయకులు గురువారం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అందోళన చేపట్టారు. గురువారం కాన్పులు కష్టం ప్రైవేటే మార్గం శీర్షికన ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనానికి స్పందించారు. ఎన్ఎస్‌యూఐ, పీడీఎస్‌యు, ఎస్ఎఫ్ఐ, వైఎస్సార్ ఎస్‌యూ నాయకులు ఆసుపత్రికి చేరుకోని అందోళన చేపట్టారు. కాన్పుల కోసం వచ్చిన గర్భవతులను సొంత లాభం కోసం ప్రైవేట్ ఆసుపత్రులకు తరలిస్తున్నారని మండిపడ్డారు ఉన్నతాధికారులు చర్యలు తీసుకోని పేదలకు సక్రమంగా వైద్యం చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

'నంద్యాలలో టీడీపీ విజయం తథ్యం'

నందవరం: నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయం తథ్యమని సాగునీటి సంఘం అధ్యక్షుడు సోమలగూడూరు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. గురువారం విలేఖరులతో మాట్లాడుతూ వైసీపీకి కాలం చెల్లిందన్నారు. నంద్యాల అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ ఆఖండ మెజార్టీతో గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. చంద్రబాబును రోడ్డుపై కాల్చిన తప్పులేదని జగన్ అనటం చూస్తుంటే ప్యాక్షనిజానికి ఊతమిస్తున్నట్లు తెలుస్తోందన్నారు.

'పేదలకు అన్యాయం చేయడం తగదు'

ఎమ్మిగనూరు రూరల్: పట్టణంలోని ముస్లిం మైనార్టీల స్థలాలను ఖాళీ చేయించి వారికి అన్యాయం చేయడం తగదని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు బీజీ మాదన్న అన్నారు. గురువారం మాట్లాడుతూ గత 20ఏళ్ల క్రితం మైనార్టీలకు మాజీ మంత్రి బీవీ మోహన్‌రెడ్డి పట్టాలు ఇచ్చారన్నారు.

'పెద్దపార్కులో వసతులు కల్పించండి'

ఎమ్మిగనూరు టౌన్: పట్టణంలోని పెద్దపార్కులో వసతులు కల్పించాలని విద్యార్థులు గురువారం మున్సిపల్ కమిషనర్‌కు విన్నవించారు. పార్కులో చదువుకోవటానికి విద్యార్థులు వస్తున్నారని, పిల్లలు ఆడుకునేందుకు అధిక సంఖ్యలో వసు_న్నారని, అయితే ఇక్కడ కొందరు పంచాయతీలు చేస్తున్నారని తెలిపారు. వీరు ఇతరులకు ఇబ్బందులు కలిగిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం

- పాఠశాలలను బంద్ చేయించిన విద్యార్థి సంఘాల నాయకులు



గోనెగండ్లలో ఆందోళన చేస్తున్న నాయకులు, విద్యార్థులు

ఎమ్మిగనూరు టౌన్ /గోనెగండ్ల /నందవరం: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యు రాష్ట్ర సమితి పిలుపు మేరకు చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. గురువారం పట్టణంలోని అయా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలను బంద్ చేయించారు. విద్యార్థులతో కలిసి సోమప్ప సర్కిల్‌లో ధర్నా నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యు నాయకులు రంగస్వామి, విజేంద్ర, కిరణ్, సోమశేఖర్, మహేంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం వల్ల విద్యారంగం నిర్వీర్యమైందని ఆరోపించారు. హాస్టళ్లను ఎత్తివేయడంతో పేద విద్యార్థులు చదువులకు దూరమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. సమీవుల్లా, ప్రభాకర్, వీరేష్, కల్యాణ్, నబీ, చిన్న, తదితరులు పాల్గొన్నారు.

గోనెగండ్లలో..

విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే వరకు సమైక్యంగా ఉద్యమం చేస్తామని ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ నాయకులు పేర్కొన్నారు. గోనెగండ్లలో ఎమ్మిగనూరు-కర్నూలు రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. రంగస్వామినాయుడు, నరేంద్రగౌడు, రామకృష్ణ, చంద్రశేఖర్, సురేష్, ఆశోక్, కాశీంవలి, యల్లప్ప, దామోదర్, జీవ, సురేష్, జయపుత్ర, రంగన్న పాల్గొన్నారు.

నందవరంలో..

మండలలోని పాఠశాలను ఏఐఎస్ఎఫ్ తాలుకా ఆర్గనైజింగ్ కార్యదర్శి నవీన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ మూసివేయించారు. ఆయన మాట్లాడుతూ ధరలకు అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కాస్మొటిక్, మెస్ చార్జీలను పెంచాలని, పీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలన్నారు. జీవో నెం. 14ను వెంటనే రద్దు చేయాలన్నారు. ఎపీ సెల్ఫ్ ఫైనాన్స్ స్కూల్ యాక్టు 2017ను రద్దు చేయాలని, ఖాళీగా పోస్టులను భర్తీ చేయాలన్నారు. శేఖర్, కేశప్ప, గిరి, వీరేష్, మహేష్, భీమేష్, వినోద్, ఈరన్న, నరసింహులు, ఉపేంద్ర పాల్గొన్నారు.

'సమాజాభివృద్ధికి పాటుపడాలి'

గోనెగండ్ల: సమాజాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని యూటీఎఫ్ మండలప్రధాన కార్యదర్శి నరసింహులు, జిల్లా సంఘం నాయకుడు నవీన్‌పాటిల్ యాదవ్ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ప్రాంగణం ఆవరణంలో యూటీఎఫ్ 44వ అవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించి జెండాను ఆవిష్కరించారు. అమరజీవుల ఆశయాల కోసం కృషి చేయాలని, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం యుటీఎఫ్ పాటుపడుతుందని వారన్నారు. మునెప్ప, పాల్, రామకృష్ణ, రంగస్వామి, రామచంద్ర, జిక్రియా పాల్గొన్నారు.

'జిల్లా మహాసభలు జయప్రదం చేయండి'

ఎమ్మిగనూరు: ఈనెల 12వ తేదీ శనివారం కోడుమూరులో జరిగే మానవ హక్కుల వేదిక జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేంద్రబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు కోరారు. గురువారం విలేఖర్లతో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను ఇబ్బంది పెట్టే చట్టాలు అమలు చేస్తున్నాయన్నారు. మతోన్మాద రాజకీయాలు అన్న అంశంపై హెచ్ఆర్ఎఫ్ కార్యవర్గ సభ్యుడు శివ నాగేశ్వరరావు, తెలుగు రాష్ట్రాల్లో హక్కుల ఉద్యమాలు అనే అంశంపై హెచ్ఆర్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీఎస్ కృష్ణ ప్రసంగిస్తారన్నారు. ఈ సమావేశానికి ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు.

మురికి నీటిలోనే పుణ్యస్నానం

- వట్టిపోయిన తుంగభద్ర
- ప్రత్యామ్నాయ ఏర్పాట్లు నిల్..

మంత్రాలయం ఆరాధనోత్సవాలకు వచ్చిన భక్తులకు తుంగభద్రలో నీరు లేకపోవటంతో మురికినీరే దిక్కయింది. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంతో ఆలయ అధికారులు విఫలమ య్యారని భక్తులు ఆరోపిస్తున్నారు. అలాగే లాడ్జీల నిర్వాహకులు పదింతలు ధరలు పెంచేయ టంతో భక్తులు నిలువుదోపిడీకి గురవుతున్నారు.



పైపులైన్ లీకేజీ నీరు నింపుకునేందుకు గుమికూడిన భక్తులు



వొట్టిపోయిన తుంగభద్ర నది

ఎమ్మిగనూరు: ప్రసిద్ధ పుణ్యక్షేత్రంలో భక్తుల పుణ్యస్నానాలకు నీరు కరువైంది. సాధారణంగా మంత్రాలయానికి వచ్చే భక్తులు ముందుగా పవిత్ర తుంగభద్ర నదిలో పుణ్య స్నానం అచరించి గ్రామ దేవత మంచాలమ్మ దేవిని దర్శించుకొని, రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకోవడం ఆనవాయితీ. ఈ ఏడాది తుంగభద్ర నది ఒట్టిపోవడంతో భక్తులకు పుణ్యస్నానాలు కరువయ్యాయి. నదిలో ఎక్కడో మూలన నిలిచిన నీటిలో కొంతమంది భక్తులు అవస్థలు పడుతూ అక్కడికి వెళ్లి స్నానాలు చేయాల్సిన దుస్థితి. కొంతమంది భక్తులు ముందు జాగ్రత్తగా అద్దెకు తీసుకున్న గదుల్లో స్నానాలు చేసి దర్శనానికి వస్తున్నారు. పవిత్ర తుంగభద్ర నది పుణ్యస్నానాలు లేకపోవడంతో అనేక మంది భక్తులు తీవ్ర ఆవేదనకు లోనవుతున్నారు. ఆరాధనోత్సవాల సందర్భంగా తుంగభద్ర డ్యామ్ నుంచి నదికి నీరు వదులుతారని అనుకున్నా వదలకపోవడంతో భక్తులు తీవ్ర నిరాశకు గురయ్యారు.

ఉదయమం మాత్రమే పైపుల ద్వారా నీరు..

భక్తుల పుణ్యస్నానాల కోసం నదితీరంలో మఠం అధికారులు రెండు పైపులు ఏర్పాటు చేసినప్పటికీ వాటిలో కేవలం ఉదయం మాత్రమే నీరు వదులుతున్నారు. దీంతో ఉదయం పూట వచ్చే భక్తులు మాత్రమే అక్కడ స్నానాలు చేస్తున్నారు. అటు తరువాత సాయంత్రం వరకు వచ్చే భక్తులకు చెంబు నీరు దొరకడం గగనమైంది. గురువారం వచ్చిన భక్తులు నదితీరంలో ఏర్పాటు చేసిన ఓ పైపు నుంచి చిన్నపాటి నీటి ధార వస్తుండటంతో వాటినే పట్టుకొని మొఖం, కాళ్ల కడుక్కొని కాసిన్నీ నీళ్ల తలపై వేసుకొని ఇదే పుణ్యస్నానం అనుకుంటూ దర్శనానికి వెళ్లడం కనిపించింది. ప్రత్యామ్నాయ చర్యలు చేపటడంలో అధికారులు విఫలమయ్యారనే విమర్శలు సైతం భక్తులు చేస్తున్నారు.

భక్తుల నిలువు దోపిడీ..

మంత్రాలయంలో రాఘవేంద్రస్వామి ఉత్సవాలు సందర్భంగా లాడ్జీల ధరలకు రెక్కలు వచ్చాయి. సాధారణ అద్దె కన్నా పదింతల అద్దె వసూలు చేస్తున్నారు. దీంతో భక్తులు నిలువు దోపిడీకి గురవుతున్నారు. పెద్ద మొత్తంలో అద్దెలు కట్టుకోలేక కొంతమంది మఠం ముందే ఆరుబయట నిద్రిస్తున్నారు. మంత్రాలయంలో రాఘవేంద్రస్వామి మఠానికి సంబంధించిన వసతి గృహాలు ఉన్నాయి. ఇవి కాదని కొన్ని ప్రైవేట్ లాడ్జీలు ఉన్నాయి. వుూవుూలుగా లాడ్జీల్లో రూ. 500లు మొదలుకోని రూ. 2వేల వరకు అద్దెలు ఉన్నాయి. ఆరాధనోత్సవాల సందర్భంగా విచ్చలవిడిగా అద్దెలు పెంచేశారు. రూ. 500ల గదిని ఏకంగా రూ. 2వేలు, 3వేలు, ఏసీ గ దులైతే రూ. 5వేలు కు వసూలు చేస్తూ భక్తులను నిలువు దోపిడీ చేస్తున్నారు. స్నానాలు చేసేందుకు సైతం గంటకు రూ. 500ల నుంచి వెయ్యి వరకు వసూలు చేస్తుండటం గమనార్హం. ఇంత పెద్ద ఎత్తున అద్దెలు వసూలు చేస్తున్న అటు అధికారులు గానీ, ఇటు మఠం అధికారులు గానీ స్పందించ కపోవడం పట్ల రాఘవేంద్రస్వామి భక్తులు ఆవేదన చెందుతున్నారు.

కనకవీడులో ఎంఆర్ వ్యాక్సిన్



వ్యాక్సిన్ వేస్తున్న వైద్య సిబ్బంది

నందవరం: మండలంలోని కనకవీడు గ్రామంలో గురువారం ఎంపీ ఎలిమెంటరీ స్కూల్‌లో 382మంది విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. హెల్త్ ఆఫీసర్ వరలక్ష్మి, నాగరత్న దేవి మాట్లాడుతూ 15సంవత్సరాల లోపు పిల్లలు తట్టు, రూబెల్లా వ్యాధికి సంబంధించిన వ్యాక్సిన్ వేయించుకోవాలన్నారు. హెచ్ఎం జ్ఞాన ప్రకాష్, హెల్త్ అసిస్టెంట్లు లక్ష్మన్, సరస్వతి, దీప, సునీత, దేవమణి పాల్గొన్నారు.

గోనెగండ్లలో 34.2ఎం.ఎం వర్షపాతం



గోనెగండ్లలో కురుస్తున్న వర్షం

గోనెగండ్ల: మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో గురువారం తెల్లవారుజామున వర్షం కురిసింది. దాదాపు 34.2ఎం.ఎం వర్షపాతం నమోదైనట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన పంటలు సకాలంలో వర్షాలు లేక వేరుశనగ, పత్తి, మిరప, ఆముదాలు ఎండుముఖం పట్టాయి. గురువారం కురిసిన వర్షానికి పంటలకు ఊపిరి పోసినట్లైంది. అయితే ఈ వర్షం భూగర్భజలాలకు సరిపోదని రైతులు అంటున్నారు.

'ప్రభుత్వ వైద్యులపై చర్య తీసుకోవాలి'



ఆసుపత్రి వద్ద విద్యార్థి సంఘాల ఆందోళన

ఎమ్మిగనూరు టౌన్: వేలకు వేలు జీతాలు తీసుకుంటూ రోగులపట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్న ప్రభుత్వ వైద్యులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘం నాయకులు గురువారం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అందోళన చేపట్టారు. గురువారం కాన్పులు కష్టం ప్రైవేటే మార్గం శీర్షికన ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనానికి స్పందించారు. ఎన్ఎస్ యూఐ, పీడీఎస్‌యు, ఎస్ఎఫ్ఐ, వైఎస్సార్ ఎస్‌యూ నాయకులు ఆసుపత్రికి చేరుకోని అందోళన చేపట్టారు. కాన్పుల కోసం వచ్చిన గర్భవతులను సొంత లాభం కోసం ప్రైవేట్ ఆసుపత్రులకు తరలిస్తున్నారని మండిపడ్డారు ఉన్నతాధికారులు చర్యలు తీసుకోని పేదలకు సక్రమంగా వైద్యం చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

'నంద్యాలలో టీడీపీ విజయం తథ్యం'

నందవరం: నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయం తథ్యమని సాగునీటి సంఘం అధ్యక్షుడు సోమలగూడూరు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. గురువారం విలేఖరులతో మాట్లాడుతూ వైసీపీకి కాలం చెల్లిందన్నారు. నంద్యాల అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ ఆఖండ మెజార్టీతో గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. చంద్రబాబును రోడ్డుపై కాల్చిన తప్పులేదని జగన్ అనటం చూస్తుంటే ప్యాక్షనిజానికి ఊతమిస్తున్నట్లు తెలుస్తోందన్నారు.

'పేదలకు అన్యాయం చేయడం తగదు'

ఎమ్మిగనూరు రూరల్: పట్టణంలోని ముస్లిం మైనార్టీల స్థలాలను ఖాళీ చేయించి వారికి అన్యాయం చేయడం తగదని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు బీజీ మాదన్న అన్నారు. గురువారం మాట్లాడుతూ గత 20ఏళ్ల క్రితం మైనార్టీలకు మాజీ మంత్రి బీవీ మోహన్‌రెడ్డి పట్టాలు ఇచ్చారన్నారు.

నూతన సీడీపీవో నియామకానికి ప్రతిపాదనలు పంపాం : పీడీ



పీడీ జుబేదాబేగం

ఎమ్మిగనూరు రూరల్: ఎమ్మిగనూరు ఐసీడీఎస్ పరిధిలో నూతన సీడీపీవో నియామకం కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు పీడీ జుబేదాబేగం పేర్కొన్నారు. గురువారం ఎమ్మిగనూరు ఐసీడీఎస్ కార్యాలయంలో ఆమె అంగన్‌వాడి కేంద్రాల్లో నిర్వహించిన సీమంతాల రికార్డులను పరిశీలించారు. ఇక్కడ పనిచేస్తున్న సీడీపీవో నాగమణి ప్రస్తుతం సెలవుల్లో ఉన్నార న్నారు. ఆమె స్థానాన్ని పూర్తి చేసేందుకు కొత్త సీడీపీవో కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని త్వరలోనే కొత్త సీడీపీ వోను నియమిస్తామన్నారు. సిబ్బంది భాగ్యలక్ష్మి, సూపర్‌వైజర్ లక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

'పెద్దపార్కులో వసతులు కల్పించండి'

ఎమ్మిగనూరు టౌన్: పట్టణంలోని పెద్దపార్కులో వసతులు కల్పించాలని విద్యార్థులు గురువారం మున్సిపల్ కమిషనర్‌కు విన్నవించారు. పార్కులో చదువుకోవటానికి విద్యార్థులు వస్తున్నారని, పిల్లలు ఆడుకునేందుకు అధిక సంఖ్యలో వసు_్తన్నారని, అయితే ఇక్కడ కొందరు పంచాయతీలు చేస్తున్నారని తెలిపారు. వీరు ఇతరులకు ఇబ్బందులు కలిగిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

'సమాజాభివృద్ధికి పాటుపడాలి'

గోనెగండ్ల: సమాజాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు పాటు పడాలని యూటీఎఫ్ మండలప్రధాన కార్యదర్శి నరసింహులు, జిల్లా సంఘం నాయకుడు నవీన్‌పాటిల్ యాదవ్ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ప్రాంగణం ఆవరణంలో యూటీఎఫ్ 44వ అవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించి జెండాను ఆవిష్కరించారు. అమరజీవుల ఆశయాల కోసం కృషి చేయాలని, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం యుటీఎఫ్ పాటుపడుతుందని వారన్నారు. మునెప్ప, పాల్, రామకృష్ణ, రంగస్వామి, రామచంద్ర, జిక్రియా పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం

- పాఠశాలలను బంద్ చేయించిన విద్యార్థి సంఘాల నాయకులు



గోనెగండ్లలో ఆందోళన చేస్తున్న నాయకులు, విద్యార్థులు

ఎమ్మిగనూరు టౌన్ /గోనెగండ్ల /నందవరం: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యు రాష్ట్ర సమితి పిలుపు మేరకు చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. గురువారం పట్టణంలోని అయా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలను బంద్ చేయించారు. విద్యార్థులతో కలిసి సోమప్ప సర్కిల్‌లో ధర్నా నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యు నాయకులు రంగస్వామి, విజేంద్ర, కిరణ్, సోమశేఖర్, మహేంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం వల్ల విద్యారంగం నిర్వీర్యమైందని ఆరోపించారు. హాస్టళ్లను ఎత్తివేయడంతో పేద విద్యార్థులు చదువులకు దూరమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. సమీవుల్లా, ప్రభాకర్, వీరేష్, కల్యాణ్, నబీ, చిన్న, తదితరులు పాల్గొన్నారు.

గోనెగండ్లలో..

విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే వరకు సమైక్యంగా ఉద్యమం చేస్తామని ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ నాయకులు పేర్కొన్నారు. గోనెగండ్లలో ఎమ్మిగనూరు-కర్నూలు రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. రంగస్వామినాయుడు, నరేంద్రగౌడు, రామకృష్ణ, చంద్రశేఖర్, సురేష్, ఆశోక్, కాశీంవలి, యల్లప్ప, దామోదర్, జీవ, సురేష్, జయపుత్ర, రంగన్న పాల్గొన్నారు.

నందవరంలో..

మండలలోని పాఠశాలను ఏఐఎస్ఎఫ్ తాలుకా ఆర్గనైజింగ్ కార్యదర్శి నవీన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ మూసివేయించారు. ఆయన మాట్లాడుతూ ధరలకు అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కాస్మొటిక్, మెస్ చార్జీలను పెంచాలని, పీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలన్నారు. జీవో నెం. 14ను వెంటనే రద్దు చేయాలన్నారు. ఎపీ సెల్ఫ్ ఫైనాన్స్ స్కూల్ యాక్టు 2017ను రద్దు చేయాలని, ఖాళీగా పోస్టులను భర్తీ చేయాలన్నారు. శేఖర్, కేశప్ప, గిరి, వీరేష్, మహేష్, భీమేష్, వినోద్, ఈరన్న, నరసింహులు, ఉపేంద్ర పాల్గొన్నారు.